అనుదినం... జనస్వరం

www.navatelangana.com

నవతెలంగాణ

శనివారం 10-08-2024

సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 10 సంచిక : 222 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 18 పేజీలు వెల : 6.50

తెలంగాణ ఉద్యోగులను రిలీవ్ చేయండి

- ఏపీ సీఎస్‌కు టీఎన్జీవో వినతి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఆంధ్రప్రదేశ్‌లో పనిచేస్తున్న తెలంగాణ ఉద్యోగులను రిలీవ్ చేయాలని టీఎన్జీవో డిమాండ్ చేసింది. ఈ మేరకు ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) నీరబ్‌కుమార్‌ను శుక్రవారం అమరావతిలో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ముజీబ్, అసోసియేట్ అధ్యక్షులు కస్తూరి వెంకటేశ్వర్లు, ముత్యాల సత్యనారాయణగౌడ్ కలిసి వినతిపత్రం సమర్పించారు. కమల్ నాథన్ కమిటీ ద్వారా విభజన చేయడం వల్ల 2014 నుంచి ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణ ఉద్యోగులు పనిచేస్తున్నారని తెలిపారు. వారిని తెలంగాణకు బదిలీ చేయడం కోసం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ఆయన సానుకూలంగా స్పందించారనీ, చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో నాయకులు కె శ్రీకాంత్, మహేందర్, ఖాజా, రజనీ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛదనం-పచ్చదనం విజయవంతం చేసిన ప్రజలకు, అధికారులకు కృతజ్ఞతలు

- మంత్రి సీతక్క

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో ఐదు రోజుల పాటు స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేసిన రాష్ట్ర ప్రజలకు, అధికారులకు, సిబ్బందికి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ(సీతక్క) కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. ఐక్యంగా పనిచేస్తే అనుకున్న ఫలితాలు సాధిస్తామనటానికి స్వచ్ఛదనం-పచ్చదనం స్పెషల్ డ్రైవ్ నిదర్శనమన్నారు. పంచాయతీల్లో ప్రజల భాగస్వామ్యం పెంచేందుకు ఈ కార్యక్రమాన్ని తమ ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిందని తెలిపారు. రాష్ట్రంలో ఈ డ్రైవ్ కింద 47,209 కిలోమీటర్ల రోడ్లను క్లీన్ చేశారనీ, 28,325 కిలోమీటర్ల మేర డ్రెయినేజీ కాలువలను శుభ్రపరిచారని తెలిపారు. 57,720 ప్రభుత్వ స్థలాలు, కార్యాలయాల్లో పారిశుధ్య పనులు చేశారనీ, 3872 పాడుబడ్డ ఇండ్లను, పాత గోడలను తొలగించారని పేర్కొన్నారు. 45.98 లక్షల ఇండ్లకు ఆరు మొక్కల చొప్పున 2.20 కోట్ల మొక్కలను పంపిణీ చేశామని తెలిపారు. రోడ్లకు ఇరువైపులా అవెన్యూ ప్లాంటేషన్ కింద 12,217 ప్రాంతాలను గుర్తించి 41.35 లక్షల మొక్కలను నాటేలా సిద్ధం చేశారని వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు వ్యాసరచనల పోటీలు నిర్వహించామని తెలిపారు.

అమన్ అదుర్స్

- రెజ్లింగ్‌లో భారత్‌కు తొలి పతకం
- భారత్ ఖాతాలో ఆరు ఒలింపిక్స్ మెడల్స్



పారిస్: భారత పురుష రెజ్లర్ అమన్ సెహ్రావత్ అదరగొట్టాడు. 57 కేజీల విభాగం కాంస్య పోరులో డారియన్ క్రజ్ (ప్యూర్టోరికా)పై 13-5 తేడాతో ఘన విజయం సాధించాడు. దీంతో ఈ ఒలింపిక్‌లో భారత్ తరఫున రెజ్లింగ్‌లో తొలి పతకాన్ని అమన్ సాధించాడు. ఈ గెలుపుతో ఇప్పటి వరకు భారత్ ఖాతాలో మొత్తం ఆరు ఒలింపిక్స్ మెడల్స్ చేరాయి. ఇందులో ఒక రజతం, ఐదు కాంస్యాలు ఉన్నాయి.

రెజ్లింగ్‌లో ఇంతవరకు ఒక్కపతకం లేకపోవడంతో భారత్ ఆశలన్నీ అమన్‌పైనే పెట్టుకుంది. దీంతో పతక పోరులో అతడు అద్వితీయంగా ఆడాడు. తొలి నుంచి ఆధిపత్యం ప్రదర్శించిన 21 ఏండ్ల అమన్ కీలక సమయంలో పాయింట్లు సాధించాడు. తొలి పీరియడ్‌లో ప్రత్యర్థి డారియన్ క్రజ్ మూడు పాయింట్లు పొందగా, అమన్ 6 పాయింట్లతో ముందజ వేశాడు. ఇక రెండో భాగంలో అమన్ ఏకంగా ఏడు పాయింట్లతో తిరుగులేని విజయం నమోదు చేశాడు.

ఇంజనీరింగ్ కాలేజీల పిటిషన్లు డిస్మిస్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సీట్ల పెంపునకు రాష్ట్ర ఉన్నత విద్యా శాఖ అనుమతివ్వడం లేదంటూ పలు ప్రయివేటు ఇంజనీరింగ్ కాలేజీలు దాఖలు చేసిన పిటిషన్లను హైకోర్టు డిస్మిస్ చేసింది. సీట్ల పెంపుదల, సీట్ల తగ్గింపు వంటి అధికారం రాష్ట్రానికే ఉందని జస్టిస్ భాస్కర్‌రెడ్డి తీర్పు చెప్పారు. ఇది ప్రభుత్వ విధాన నిర్ణయమని పేర్కొన్నారు. ఆయా కాలేజీల్లో ఏ కోర్సులకు అనుమతివ్వాలో, ఏ కాలేజీలకు అనుమతి ఇవ్వరాదో, ఏ సీట్లను పెంచాలో, ఏ సీట్లను తగ్గించాలో అనేది పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వ అధికారమని తీర్పు చెప్పారు. తమ అప్లికేషన్లను ఉన్నత విద్యాశాఖ తిరస్కరించిందని దాఖలైన 25కుపైగా కాలేజీల పిటిషన్లను కొట్టివేశారు. కంప్యూటర్ కోర్సు, దాని అనుబంధ కోర్సులను, సీట్లను పెంచుకోవడానికి జెన్‌టీయు ఎన్వోసీ ఇచ్చిందనీ, ఆ తర్వాతే ఏఐసీటీఈకి దరఖాస్తు చేసుకుంటే.. అది తనిఖీలు నిర్వహించి మౌలిక వసతులు, బోధనా సిబ్బంది ఉన్నారని చెప్పి పర్మిషన్లు ఇచ్చిందన్నారు. ఉన్నత విద్యా శాఖ అనుమతితో వాటిని ప్రారంభించాలన్న షరతు కారణంగా అప్లికేషన్లు పెట్టుకుంటే ప్రభుత్వం తిరస్కరించదని పిటిషనర్ల న్యాయవాదులు వాదన. అవసరాలకు అనుగుణంగా డిమాండ్‌కు తగ్గట్టుగా సీట్ల పెంపు, కుదింపు వంటి నిర్ణయాలు ప్రభుత్వం తీసుకుంటుందని ప్రభుత్వ న్యాయవాది వాదన. అనంతరం పిటిషన్లను హైకోర్టు కొట్టివేసింది.

యావజ్జీవ శిక్ష రద్దు చేసిన హైకోర్టు

హత్య కేసు నిందితుడికి మహబూబ్‌నగర్ కోర్టు 2015లో విధించిన యావజ్జీవ శిక్షను హైకోర్టు రద్దు చేసింది. శాంతమ్మ అనే మహిళ మృతదేహాన్ని అప్పాయిపల్లిలో 2014లో గుర్తించారు. వడ్డె రాజు అనే వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకుని ఆమెకు చెందిన వస్తువులను సీజ్ చేశారు. ఈ కేసులో పోలీసులు రాజును విచారించి ఇతర మహిళల హత్య కేసులో కూడా పాల్గొన్నట్టు అతను ఒప్పుకున్నట్టుగా తేల్చారు. దీనిపై దాఖలు చేసిన చార్జిషీట్ మేరకు ప్రాసిక్యూషన్ వాదనను కింది కోర్టు ఆమోదించింది. దీనిపై రాజు దాఖలు చేసిన అప్పీల్‌ను అనుమతిస్తూ హైకోర్టు తీర్పు వెలువరించింది. కింది కోర్టు తీర్పును రద్దు చేసింది. కింది కోర్టు తీర్పుతో పదేళ్లుగా జైల్లోనే ఉన్న రాజును విడుదల చేయాలని ఉత్తర్వులు జారీ చేసింది.

రోడ్డెక్కిన పాడి రైతులు

- 3నెలలుగా బిల్లుల బకాయిలు
- పాలడబ్బాలతో జాతీయ రహదారిపై ఆందోళన



నవతెలంగాణ - స్టేషన్ ఘనపూర్

పాల బిల్లుల చెల్లింపు విషయంలో తీవ్ర జాప్యాన్ని నిరసిస్తూ విజయ పాడి రైతులు రోడ్డెక్కారు. జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలో ప్రధాన జాతీయ రహదారిపై పాలడబ్బాలతో శుక్రవారం పెద్దఎత్తున నిరసన చేపట్టారు. సుమారు మూడు నెలలుగా బిల్లులు చెల్లించకపోవడంతో పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం నియోజక వర్గ పరిధి చిల్పూరు మండలం క్రిష్ణాజీగూడెం సొసైటీ అధ్యక్షులు సాదం రమేష్ మాట్లాడారు. పాడి పరిశ్రమపై ఆధారపడి జీవనం సాగిస్తున్న రైతులకు మూడు నెలల బిల్లుల బకాయిలు ఉన్నాయని తెలిపారు. 15 రోజులకు చెల్లించే పాల బిల్లు ఐదు విడుతలు (75 రోజులుగా) పెండింగ్‌లో ఉండిపోయాయని, ఈనెల 30వ తేదీ దాటితే మరో విడుత పెండింగ్ అవుతుందని తెలిపారు. ఇన్ని రోజులుగా డబ్బులు ఇవ్వకుండా ఉంటే తాము బతుకులెట్లా అని ఆవేదన వ్యక్తం చేశారు. బిల్లులు సకాలంలో చెల్లించకపోవడంతో దాణా కొనుగోలు, ఇతర ఖర్చులకు అప్పులు చేయాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. బిల్లులు చెల్లించే వరకూ ధర్నాను విరమించేది లేదని జాతీయ రహదారిపై బైటాయించారు. 15రోజుల్లో పెండింగ్ పాల బిల్లులు విడుదల చేయకపోతే పాడి రైతులందరినీ ఏకంచేసి ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాడి రైతులు మునిగెల వెంకన్న, నక్క ప్రశాంత్, గోనెల నాగరాజు, వీర్ల రాజయ్య, లక్ష్మణ్ రెడ్డి, అట్ల అంజిరెడ్డి, కోల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

బీసీలను విస్మరించినందుకే సంకీర్ణానికి పడిపోయారు

- ఇప్పటికైనా కులగణన చేపట్టాలి : జంతర్ మంతర్‌లో ఓబీసీల మహాధర్నా

న్యూఢిల్లీ : ఓబీసీలు ప్రధాని, ముఖ్యమంత్రుల పదవులు అడగడం లేదని, కులాల లెక్కలే తియ్యమంటున్నామని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ అన్నారు. గత పదేళ్లుగా ఓబీసీలను విస్మరించినందుకే 400 సీట్లతో సంపూర్ణ మెజార్టీతో అధికారంలోకి వస్తామని ప్రగల్భాలు పలికిన బీజేపీ సంకీర్ణ ప్రభుత్వంతో సరిపెట్టుకోవాల్సి వచ్చిందని విమర్శించారు. కులగణన ఎజెండాగా ఎన్నికల్లో వెళ్లిన ఇండియా ఫోరాన్ని నమ్మిన ప్రజలు ఓట్లతో తమ మద్దతు తెలిపారని చెప్పారు. శుక్రవారం నాడిక్కడ జంతర్ మంతర్‌లో ఓబీసీ మహా ధర్నా నిర్వహించారు. ఈ ఆందోళనకు ఎంపీ మల్లు రవి, ఇతర పార్టీల నేతలు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఓబీసీ నేతలు జాజుల మాట్లాడుతూ.. దేశంలో, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోనూ సమగ్ర కులగణన చేపట్టాలని, బీసీలకు జనాభా లెక్కల ప్రకారం రిజర్వేషన్లు పెంచాలని డిమాండ్ చేశారు. కులాల లెక్కలు చేయాలని బీసీ సమాజమంతా కోరుతుంటే ఇవేమీ పట్టనట్లు ప్రభుత్వాలు వ్యవహరించడం సరికాదన్నారు. కులాల లెక్కలు తీస్తే ప్రభుత్వాలు ఏమైనా పడిపోతాయా? అని ప్రశ్నించారు. బీసీల కులగణన చేస్తే రిజర్వేషన్లు పెంచాల్సి వస్తుందనే మోడీ సర్కార్ నిర్లక్ష్యం వహి స్తుందని దుయ్యబట్టారు. ఇప్పటికైనా ప్రధాని మోడీ బీసీలపై దృష్టి సారించాలన్నారు. ఎస్‌సి వర్గీకరణ లాగే బీసీ కులగణన చేపట్టాలని డిమాండ్ చేశారు. అలాగే కేంద్రంలో బిసిలకు ప్రత్యేక మంత్రి త్వశాఖ, చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు, మహిళా బిల్లులో బీసీ మహిళకు సబ్ కోటా కల్పించాలన్నారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలో కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీలకు 42 శాతం స్థానిక ఎన్నికలు రిజర్వేషన్లు కల్పించిన తరువాతే, గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

అనుదినం... జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
శనివారం 10-08-2024
సంపుటి : 10 సంచిక : 222 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 18 పేజీలు వెల : 6.50

కలం బలం నిరూపిస్తున్న పత్రిక



రచయిత పరుచూరి గోపాలకృష్ణ

నేను నిత్యం చదివే దిన పత్రిక నవతెలంగాణ. దిన పత్రిక అంటే నిన్న ఏం జరిగిందో, రేపు ఏమి జరగబోతోందో ప్రజలకు తెలియజేసే దర్పణం లాంటిది. ఇది దాని ధర్మం కూడా. నిజాన్ని నిజంగా, నిర్భయంగా తెలియజేయడం ఆ పత్రికలో పనిచేసే వారి విధ్యుక్త ధర్మం. అలా వారు పనిచేసేలా చెయ్యడం ఆ పత్రిక యాజమాన్య ధర్మం. ఈ మూడు ధర్మాలను పాటిస్తున్న ...17 లో

9వ వార్షికోత్సవం





తెలంగాణ ఫ్యూచర్ స్టేట్..

మన లక్ష్యాన్ని సూచించే కొత్త నినాదమిదే

- అదే మన ట్యాగ్‌లైన్ : సీఎం రేవంత్
- కాలిఫోర్నియాలో ఏఐ యూనికార్న్ కంపెనీ ప్రతినిధులతో సీఎం భేటీ
- తెలంగాణ పెట్టుబడులకు అనుకూలం : మంత్రి శ్రీధర్‌బాబు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఇకపై మన రాష్ట్రాన్ని 'తెలంగాణ ఫ్యూచర్ స్టేట్...' అని పిలుద్దామంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. హైదరాబాద్ పునర్ నిర్మాణంలో భాగంగా తమ ప్రభుత్వం చేపడుతున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ హబ్, నెట్ జీరో సిటీలాంటి ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులతో తెలంగాణ 'ది ఫ్యూచర్ స్టేట్'కు పర్యాయపదంగా ...17 లో

రెడ్ సెల్యూట్

కామ్రేడ్..

కమ్యూనిస్టు యోధునికి కన్నీటి వీడ్కోలు

కోల్‌కతా : పశ్చిమబెంగాల్ మాజీ ముఖ్యమంత్రి, సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు బుద్ధదేవ్ భట్టాచార్యకు అశేష ప్రజానీకం అశ్రునివాళులర్పించారు. పార్టీ కార్యాలయం నుంచి ఎన్‌ఆర్‌ఎస్ మెడికల్ కళాశాల ఆస్పత్రి వరకూ ఆయన భౌతికకాయం వెంట భారీగా తరలివచ్చారు. 'రెడ్ సెల్యూట్ కామ్రేడ్ బుద్ధదేవ్' అంటూ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం బుద్ధదేవ్ భౌతికకాయాన్ని పరిశోధన నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని ఎన్‌ఆర్‌ఎస్ మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్‌కు అప్పగించారు. సీపీఐ(ఎం) ఎర్ర జెండాతో కప్పివున్న బుద్ధదేవ్ భౌతికకాయాన్ని గురువారం దక్షిణ కోల్‌కతాలోని పామ్ అవెన్యూలో ఆయన ఉండే రెండు గదుల నివాసం నుంచి మార్చురీ పీస్ వరల్డ్‌కు తీసుకెళ్లారు. శుక్రవారం ఉదయం ఆయన పార్థివ దేహాన్ని పార్టీ కార్యాలయానికి తీసుకువచ్చారు. సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు మాణిక్ సర్కార్, ప్రకాశ్ కరత్, బృందాకరత్, ఎంఎ బేబీ, నీలోత్పల్ బసు, రామచంద్రడోమ్, రాష్ట్ర కార్యదర్శి ఎమ్‌డి సలీమ్, సీనియర్ నాయకులు హన్నన్‌మొల్లా తదితరులు నివాళులర్పించారు. పూలమాలలు, ఎర్ర గులాబీలతో అనేక మంది కార్యకర్తలు తరలివచ్చారు. అంతిమ యాత్రలో పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు సహా అశేష జన వాహిని కదిలింది. భట్టాచార్య భార్య మీరా కన్నీళ్లతో పార్టీ నాయకులు,...10 లో



ఎస్‌సీ, ఎస్‌టీ రిజర్వేషన్లకు క్రీమీలేయర్ వర్తించదు


బీజేపీ ఎంపీలకు ప్రధాని మోడీ భరోసా



సుప్రీం తీర్పును వ్యతిరేకిస్తూ వందమంది బీజేపీ ఎంపీల సంతకాలతో వినతి

న్యూఢిల్లీ : ఎస్‌సీ, ఎస్‌టీ రిజర్వేషన్లకు క్రీమీ లేయర్ సూత్రం వర్తించదని బీజేపీ ఎంపీలకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ శుక్రవారం హామీ ఇచ్చారు. బీజేపీలోని ఎస్‌సీ, ఎస్‌టీలకు చెందిన లోక్‌సభ, రాజ్యసభ సభ్యులు శుక్రవారం పార్లమెంట్ హౌస్‌లో మోడీతో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ప్రధాని వద్ద ఇటీవల నలుగురు సుప్రీంకోర్టు జడ్జీలు చేసిన సూచనను ఎంపీలు ప్రస్తావించారు. ఎస్‌సీల్లో వర్గీకరణ విచారణ సందర్భంగా ఏడుగురు జడ్జీలు ఉన్న విస్తృత ధర్మాసనంలో నలుగురు జడ్జీలు ఎస్‌సీ ఎస్‌టీ రిజర్వేషన్లలోనూ క్రీమీ లేయర్ సూత్రాన్ని వర్తింపచేయాలని సూచించిన సంగతి తెలిసిందే. దీన్ని ఎంపీలు ప్రధాని వద్ద ప్రస్తావించగా మోడీ స్పందిస్తూ ఇది కేవలం ఒక పరిశీలన మాత్రమే అని చెప్పారు. ఎస్‌సీ, ఎస్‌టీ రిజర్వేషన్లలో క్రీమీ లేయర్‌ను వర్తింపచేయమని స్పష్టం చేశారు. ఈ విషయాన్ని సమావేశం అనంతరం కేంద్ర మాజీ మంత్రి, బీజేపీ ఎంపీ ఫగ్గన్ సింగ్ కులస్తే ఎక్స్ పోస్టు ద్వారా తెలిపారు. ఈ సమావేశంలో...6 లో

యూట్యూబ్‌పై పెత్తనమా?



అది ప్రజల గొంతుక

- సెన్సార్‌షిప్ మంచిది కాదు
- స్వీయ నియంత్రణే మేలు
- ప్రసార సేవల బిల్లుపై మీడియా ప్రముఖుల ఆందోళన
- కొందరికే ముసాయిదా పంపడం ఏమిటని నిలదీత

ప్రసార రంగానికి ఏకీకృత చట్టపరమైన ఫ్రేమ్‌వర్క్‌ను తీసుకురావటం కోసం ప్రభుత్వం గతేడాది నవంబర్‌లో బ్రాడ్‌కాస్టింగ్ సర్వీసెస్ (నియంత్రణ) బిల్లు, 2023 ముసాయిదాను విడుదల చేసింది. ప్రభుత్వం ఎంపిక చేసిన బిల్లు కొత్త ముసాయిదా.. యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్, ఎక్స్ వంటి సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లలో స్వతంత్ర వార్తల సృష్టికర్తల(న్యూస్ క్రియేటర్స్)ను నియంత్రించేలా తీసుకురాబడిందనీ, ఈ ముసాయిదాపై కేంద్రం కావాలనే లీకులు ఇస్తున్నదని మీడియా సంస్థలు ఆరోపిస్తున్నాయి. కేంద్రం తీరుపై ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నాయి.

న్యూఢిల్లీ : 'మీరు చెప్పేది ఇష్టం లేక ప్రభుత్వం మీ సంస్థను మూసేస్తుందేమోనని నిరంతరం భయపడుతుంటే అది భయానక వాతావరణాన్ని సృష్టించడమే అవుతుంది' అని ఎన్డీటీవీ మాజీ సంపాదకుడు రవిష్ కుమార్ వ్యాఖ్యానించారు. ప్రసార సేవల (నియంత్రణ) బిల్లు కారణంగా ఎదురయ్యే సవాళ్ళ, ప్రభావాలపై డిజిపబ్ న్యూస్ ఇండియా ఫౌండేషన్ సంస్థ ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో ఆయన ప్రసంగించారు. ప్రసార బిల్లు రెండో ముసాయిదాను కొందరు ఎంపిక చేసిన మీడియా సంస్థలకు గత నెలలో విడుదల చేశారు. ధృవ్ రథి, రవిష్ కుమార్ వంటి డిజిటల్ కంటెంట్ రూపకర్తలను డిజిటల్ న్యూస్ ...8 లో

హక్కులను కాపాడండి

పార్లమెంట్ సభ్యులు,
రాజకీయ పార్టీలకు జర్నలిస్టు సంఘాల పిలుపు
13 డిమాండ్లతో చార్టర్ విడుదల 8లో..

ఆ ప్రమాదానికి సీఎం రేవంతే పూర్తి బాధ్యత వహించాలి

ఆయన అసమర్థత వల్లే ఈ ఘటన



వివరాలు 17లో

తెలిసినా తెలియనట్టు నటించారా..?
'సుంకిశాల'పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
న్యాయ విచారణకు ఆదేశించాలని డిమాండ్



2లో..

అమన్ అదుర్స్

రెజ్లింగ్‌లో భారత్‌కు తొలి పతకం
భారత్ ఖాతాలో ఆరు ఒలింపిక్స్ మెడల్స్

కేసీఆర్ మానస పుత్రిక సుంకిశాల

నిర్మాణ లోపంతోనే కుప్పకూలింది

నష్టాన్ని నిర్మాణ సంస్థే భరిస్తుంది..ప్రభుత్వానికి నష్టం లేదు
బీఆర్ఎస్ హయాంలో కట్టిన మిగతా ప్రాజెక్టుల పరిస్థితీ తేలాలి : మంత్రులు ఉత్తమ్,తుమ్మల
సుంకిశాలలో ప్రమాద స్థలం పరిశీలన



నవతెలంగాణ - పెద్దవూర

కేసీఆర్ మానస పుత్రిక సుంకిశాల ప్రాజెక్టు, దాని గురించి తండ్రీతనయులకు, కాంట్రాక్టర్లకే తెలుసని ...17 లో

ముగిసిన పార్లమెంట్

సమావేశాలు

136 శాతం ఉత్పాదకత
లోక్‌సభ కార్యకలాపాలు 115 గంటలు
రాజ్యసభ 90.35 గంటలు



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ముగిశాయి. వాస్తవానికి ముందుగా విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం ఆగస్టు 12 వరకు సమావేశాలు జరగాల్సి ఉండగా, మూడ్రోజుల ముందుగానే ముగిశాయి. ఈ మూడు రోజుల్లో శని, ఆదివారాల్లో పార్లమెంట్‌కు సెలవు. సోమవారం ...8 లో

ఆ భూములపై పెద్దల కన్ను

కీలక నేతల అండతో రియల్ వ్యాపారుల పాగా

ప్రభుత్వ భూముల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం చెబుతున్నా క్షేత్రస్థాయిలో ఆ పరిస్థితులు కనిపించడం లేదు. ప్రభుత్వ పెద్దల అనుచరుల ఆగడాలకు సర్కారు భూములు మాయమవుతున్నాయి. డిమాండ్ ఉన్న ప్రాంతాల్లోని ప్రభుత్వ భూములపై దృష్టి సారించిన రియల్ ఎస్టేట్ వ్యాపారులు.. ప్రభుత్వ పెద్దల అండతో కొండలను సైతం పిండి చేసి ఆ భూములను కబ్జా చేసేందుకు కుట్రలు చేస్తున్నారు. కొండలు, గుట్టలు, చెరువులని కూడా చూడకుండా ఆ భూములు తమకు అవసరం అనుకుంటే వాటి స్వరూపాలనే మార్చేస్తున్నారు. వీటి పట్ల అధికారులు కూడా చూసీచూడనట్టుగా ఉండటంతో కబ్జాదారుల పని సులువైపోయింది. ప్రభుత్వ భూముల్లో పేదోడు గుడిసె వేసుకుంటే జులుం ప్రదర్శించే అధికారులు.. బడా నేతలు వందల ఎకరాల ప్రభుత్వ భూములను కబ్జా చేసి నిర్మాణాలు చేపడుతుంటే ఎందుకు అడ్డుకోవడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. కబ్జాకు గురవుతున్న భూములను కాపాడాలని కోరుతున్నారు.

రూ. కోట్ల విలువ చేసే వందల ఎకరాల స్వాహాకు కుట్ర
నిర్మాణాలు చేపడుతున్నా కన్నెత్తి చూడని అధికారులు
నోటీసులు, పీవోటీ అంటూ కాలయాపన
ప్రభుత్వ భూములు కాపాడాలని ప్రజల డిమాండ్



నవతెలంగాణ-రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం నాగన్‌పల్లి రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 189లో సుమారు 191 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. ఇందులో కొంత భూమిని నాటి ప్రభుత్వం దళితులకు వ్యవసాయం కోసం అసైన్డ్ చేసింది. మిగతా భూమిలో కొంత ఇండ్ల జాగాలకు కేటాయించింది. మరో 60 నుంచి 70 ఎకరాల వరకు మిగులు భూమిగా ఉంది. అలాగే, అబ్దుల్లాపూర్‌మెంట్ మండలం అనాజ్‌పూర్ రెవెన్యూ ...17 లో

నవతెలంగాణ

పతనం సంపూర్ణ వ్యక్తిగా మారిస్తే.. చర్చ సన్నద్ధుడిని చేస్తుంది. రాయడం వల్ల నిర్దిష్టత చేకూరుతుంది - ఫ్రాన్సిస్

శనివారం 10 ఆగస్టు 2024
www.navatelangana.com

సంపాదకీయం

ఉద్యమ పథికులు



అది టూరిస్టు బస్సూ కాదు, వాళ్ళు టూరిస్టులంతకంటే కాదు. సింగరేణి పరిరక్షణ యాత్ర లక్ష్యం దానిని కాపాడుకోవడం ఒక్కటే కాదు. బొగ్గు బ్లాకులను వేలం వేస్తే, అక్షరాల సింగరేణిని 'కరిమింగిన వెలగపండు'లా మిగిలితే ముందు ఆ కార్మికులకు జరిగే నష్టం, మన తెలంగాణకు జరిగే నష్టం వివరించడం ఒకటికాగా, దానికి కారణమైన కేంద్ర ప్రభుత్వ విధానాలను, దానికి వంతపాడే గత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వాల విధానాలను అర్థం చేయించడం మరో కీలక లక్ష్యం. ఆ విధానాలను వ్యతిరేకించి ఓడించకుండా కార్మికుల రోజువారీ సమస్యలు సైతం పరిష్కారం కావడం కష్టమనే అంశాన్ని అర్థం చేయించడం కీలక విషయం. అప్పుడేకదా మోడీ సర్కార్ ఎటు నడుస్తుందో, దేశాన్ని ఏ కార్పొరేట్ భోషాణాల లాబీల్లోకి తీసుకుని పోతోందో కార్మికులకు, సాధారణ ప్రజలకు అర్థమయ్యేది.

> బూర్జువా పార్టీలన్నీ ఏకోన్ముఖంగా సింగరేణి వేలం పాటకు 'సై' అంటున్నాయి. వారి కార్మిక సంఘాల నాయకత్వం వారి పార్టీల వైఖరి తప్పని తెల్సినా, వారి మాట జవదాటలేరు. అయితే ఇక్కడ సమస్య పార్టీలదీ కాదు, యూనియన్ నాయకులదీ కాదు. సమస్య తెలంగాణ అస్థిత్వానిది. నాలుగు కోట్ల ప్రజల జీవితాలకి సంబంధించి నది. ఒకరి జెండా ఒకరు మోయాల్సిన అవసరం లేదు. ఏ సంఘం, ఏ పార్టీ జెండా వారే ఎత్తుకుని రంగంలోకి దూకాల్సిన సమయమిది.

"అందరూ శ్రీ వైష్ణవులే.. మధ్యలో రొయ్యల బుట్ట మాత్రం మాయమైంద"న్నట్టు ప్రస్తుత తెలంగాణ రాజకీయం నడుస్తోంది. "మా సింగరేణిని ప్రయివేటీకరించవద్దని" కేసీఆర్ అంటాడు. రేవంత్‌రెడ్డి సర్కారూ అదే పల్లవి అందుకుంటుంది. ఆశ్చర్యకరంగా మోడీ "సింగరేణిని ప్రయివేటీకరించం" అంటాడు. మరి, వారి వారి అస్మదీయులకు వేలంపాటలో కట్టబెట్టిందీ, కట్టబెడుతోంది ఎవరు? ఈ పని దేశవ్యాప్తంగా చేసేదెవరు? దేశవ్యాప్తంగా ఉన్న 500పై చిలుకు బొగ్గు బావుల్లో 300 ఇప్పటికే వేలం పాటలో ఇచ్చేశాం అని మొన్ననే కేంద్ర గనుల మంత్రి సర్వశ్రీ కిషన్‌రెడ్డి చెప్పగా విన్నవారు విస్తుపోయారు. పైగా దానివల్ల రాష్ట్రాల రెవెన్యూ పెరుగుతుందని మరో చౌకబారు వాదన చేశారు. ఆయన చెప్పిన వేల కోట్ల రూపాయల ఆదాయం ఏ రాష్ట్రానికి పెరిగిందో చెప్పి ఉంటే సంతోషించేవారం. అంటే తవ్వే బొగ్గులో రాష్ట్ర ప్రభుత్వానికి "రెవెన్యూ షేరింగ్" ద్వారా వచ్చే ఆదాయం, అంటే 30 ఏండ్లపాటు రానున్న ఆదాయం గురించి మన బొగ్గు శాఖామాత్యులవారు సెలవిచ్చేది!

పాలకులు, వారి యజమానులు ఎప్పటికప్పుడు వచ్చే విమర్శలనుబట్టీ తమ విధానాలను సరిచేసుకుంటూ ముందుకు పోతారనేందుకు మోడీనే పెద్ద ఉదాహరణ. మన్మోహన్ సర్కార్ పూర్తిగా బద్నామ్ అయ్యింది "కోల్ గేట్" కుంభకోణం తోనే. ఇప్పుడున్న పెట్టుబడిదారుల బృందాలన్నీ ఆనాడున్నాయి. థర్మల్ స్టేషన్లను అనుమతించి, దానికవసరమైన బొగ్గు తవ్వుకునేందుకు క్యాప్టివ్ మైన్స్ ఇచ్చారు. దేశంలోని కోల్‌మైన్స్ చట్టాన్ని సవరించకుండానే ఇష్టారాజ్యంగా బొగ్గుతవ్వుకున్నారు. మన్మోహన్ సర్కార్‌కు ఒళ్ళంతా మసి అంటింది.

నేడు కోల్ బేరింగ్ ఏరియాస్ (అక్విజిషన్ అండ్ డెవలప్‌మెంట్) యాక్ట్ (1957)ను సవరించారు. కోకింగ్ కోల్‌మైన్స్ (నేషనలైజేషన్ యాక్ట్ 1972), కోల్‌మైన్ నేషనలైజేషన్ యాక్ట్ (1973) సవరించారు. సమస్య ఏమంటే పార్లమెంటులో ఈ సవరణలు పాస్ చేసుకునే సమయంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్లమెంటు సభ్యులు ఏ పక్క నిల్చుని ఉన్నారు? దీనిపై ఆ పార్టీల విధానమేమిటి? సింగరేణి గురించి బట్టలు చించుకుంటూ మాట్లాడే ఈ రెండు పార్టీల నేతలు దీనికి సమాధానం సింగరేణి కార్మికులకు, రాష్ట్ర ప్రజలకు వివరణిస్తే తెలంగాణ సమాజం సంతోషిస్తుంది.

కొత్తగా నిర్మిస్తున్న యదాద్రి పవర్ ప్లాంట్ తప్ప మన రాష్ట్రంలోని థర్మల్ స్టేషన్లన్నీ దాదాపు పిట్‌హెడ్ స్టేషన్లే (బొగ్గు బావి సమీపంలోని పవర్‌ప్లాంట్లే). బొగ్గు రవాణా ఖర్చు తక్కువ. విద్యుదుత్పత్తి చౌక. రాష్ట్ర ప్రజానీకానికి చౌకైన విద్యుత్ అందించడంలో సింగరేణి పాత్ర కీలకం. ఒకసారి వేలంలో పాడుకున్న వ్యక్తి లేదా సంస్థ బొగ్గు తవ్వుతారో లేదో తెలీదు. తవ్విన బొగ్గు ఇక్కడే అమ్మాలనే రూల్ లేదు. అమ్మినా సింగరేణిచ్చిన రేటుకే ఇస్తారనే గ్యారంటీ లేదు. ఇన్ని 'ఇఫ్'లు, 'బట్'ల మధ్య రాష్ట్ర విద్యుత్‌రంగం దెబ్బతింటూంటే దానికి సింగరేణి బొగ్గు బ్లాకుల వేలమే కారణం.

దాదాపు బూర్జువా పార్టీలన్నీ ఏకోన్ముఖంగా బొగ్గు బ్లాకుల వేలం పాటకు 'సై' అంటున్నాయి. వారి కార్మిక సంఘాల నాయకత్వం వారి పార్టీల వైఖరి తప్పని తెల్సినా, వారి మాట జవదాటలేరు. అయితే ఇక్కడ సమస్య పార్టీలదీ కాదు, యూనియన్ నాయకులదీ కాదు. సమస్య తెలంగాణ అస్థిత్వానిది. నాలుగు కోట్ల ప్రజల జీవితాలకి సంబంధించినది. ఒకరి జెండా ఒకరు మోయాల్సిన అవసరం లేదు. ఏ సంఘం, ఏ పార్టీ జెండా వారే ఎత్తుకుని రంగంలోకి దూకాల్సిన సమయమిది.

సకల జనుల సమ్మెతో రోజుల తరబడి రాష్ట్రాన్ని స్తంభింపజేసి 29వ రాష్ట్ర ఏర్పాటుకు బాటలు పరిచిన కార్మికవర్గం, నేడు తెలంగాణ పునాదులనే పెకలించచూస్తున్న పాలకులపై తిరగబడలేమా? సింగరేణిని కాపాడుకుంటే అది అంతటితో ఆగదు. నేషనల్ మోనిటైజేషన్ పైప్‌లైన్ బద్దలౌతుంది. పాలకులు చెప్పే మాటలకు, చేతలకు పొంతన లేదన్న విషయం బహిర్గతమవుతుంది. అదే జరిగితే బస్సు యాత్ర సఫలమైనట్టే లెక్క.

ప్రభుత్వోద్యోగుల్ని ఆరెస్సెస్‌లో చేరేందుకు అనుమతించాలా?



రామ్ పునియానీ

రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆరెస్సెస్) ప్రపంచంలోనే అతిపెద్ద సంస్థ. హిందూ రాజ్య స్థాపన దాని లక్ష్యం. కానీ అది మోసపూరితంగా ఒక సాంస్కృతిక సంస్థ అని చెప్పుకుంటుంది. అది మన రాజ్యాంగంలో వక్కాణించబడిన భారత జాతీయవాదానికి విరుద్ధంగా హిందూ జాతీయవాదం కోసం కృషి చేస్తుంది. ఇది హిందువులను ఒక జాతిగా పరిగణిస్తుంది కాబట్టి దానికి అనుగుణంగానే తన లక్ష్యాలను నిర్దేశించుకుంది. భారత రాజ్యాంగాన్ని రద్దుచేసి, మనదేశాన్ని హిందూ రాజ్యంగా మార్చాలని బీజేపీకి చెందిన నాయకులు పదే పదే డిమాండ్ చేస్తున్నారు. ఆరెస్సెస్ సర్సంగ్ చాలక్ కె.సుదర్శన్ 2000 సంవత్సరంలో ఆరెస్సెస్ అధినేతగా ఎన్నికైన సందర్భంగా ఇదే విషయాన్ని ప్రకటించాడు. బీజేపీ స్వయం సమృద్ధి చెందిందని, ఎన్నికల ప్రచారంలో ఆరెస్సెస్ మద్దతు తమకు అవసరం లేదని, 2024 ఎన్నికలకు ముందు బీజేపీ అధ్యక్షుడు జే.పీ.నడ్డా ప్రకటన చేశాడు. కానీ 2019 ఎన్నికల వరకు బీజేపీకి, ఆరెస్సెస్ మద్దతుగా నిలిచింది. ఆరెస్సెస్ ప్రతిజ్ఞ, ప్రార్థనలు తన లక్ష్యం గురించి మనకు ఏమి చెప్తాయి?

భారతీయ జనతాపార్టీ (బీజేపీ)ని, దాని రాజకీయ సంతతిని రూపొందించడంలో ఆరెస్సెస్ పాత్రను, ఆరెస్సెస్ నాయకుల రచనలు, వారి చర్యల ద్వారా తేలిగ్గా అర్థం చేసుకోవచ్చు. బీజేపీకంటే ముందుగా ఉన్న భారతీయ జనసంఘ్ స్థాపనలో హిందూ మహాసభ నాయకుడైన శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ, ఆరెస్సెస్‌తో కలిసి పని చేసిన విషయం అందరికీ తెలిసిందే. ఆరెస్సెస్ ప్రధాన సిద్ధాంతకర్త, నాటి ఆరెస్సెస్ అధినేత ఎం.ఎస్.గోల్వాల్కర్ (గురూజీ), జనసంఘ్ లేక బీజేపీలో శిక్షణ పొందిన ఆరెస్సెస్ స్వయం సేవకులు, ప్రచారకుల పాత్రను గురించి వివరించాడు.

గోల్వాల్కర్ ఇలా రాశాడు: "ఉదాహరణకు, మాలో కొంతమంది స్నేహితులకు వెళ్లి రాజకీయాల్లో పనిచెయ్యాలని చెపితే, వారికి దానిలో ఆసక్తి ఉందని లేదా రాజకీయాలు వారికి ప్రేరణ అని అర్థం కాదు. నీరు లేని చోట చేపలు చనిపోయిన విధంగా వారు రాజకీయాల కోసం మరణించరు. ఒకవేళ రాజకీయాల నుండి విరమించుకోవాలని వారికి చెప్పినా గానీ వారికెలాంటి అభ్యంతరం ఉండదు. వారి విచక్షణతో ఎలాంటి అవసరం ఉండదు." జనసంఘ్ లేదా బీజేపీ, ఆరెస్సెస్ సూచనలను తప్పకుండా అనుసరించాలనే విషయాన్ని ఇది స్పష్టంగా తెలియజేస్తుంది.



> గోల్వాల్కర్ ఇలా రాశాడు: "ఉదాహరణకు, మాలో కొంతమంది స్నేహితులకు వెళ్లి రాజకీయాల్లో పనిచెయ్యాలని చెపితే, వారికి దానిలో ఆసక్తి ఉందని లేదా రాజకీయాలు వారికి ప్రేరణ అని అర్థం కాదు. నీరు లేని చోట చేపలు చనిపోయిన విధంగా వారు రాజకీయాల కోసం మరణించరు. ఒకవేళ రాజకీయాల నుండి విరమించుకోవాలని వారికి చెప్పినా గానీ వారికెలాంటి అభ్యంతరం ఉండదు. వారి విచక్షణతో ఎలాంటి అవసరం ఉండదు." జనసంఘ్ లేదా బీజేపీ, ఆరెస్సెస్ సూచనలను తప్పకుండా అనుసరించాలనే విషయాన్ని ఇది స్పష్టంగా తెలియజేస్తుంది.

గురూజీ ఇంకా ఇలా చెప్పాడు: "మా స్వయం సేవకుల్లో కొందరు (కార్యకర్తలు) రాజకీయాల్లో పనిచేసే విషయం మాకు తెలుసు. అక్కడ వారు బహిరంగ సభలు, ప్రదర్శనలకు సంబంధించిన పని చెయ్యాలి, నినాదాలు ఇవ్వాల్సి ఉంటుంది."

ఆ లక్ష్యాలకు అనుగుణంగానే ఆరెస్సెస్, స్వయం సేవకుల్ని పెంచి పోషించి, శిక్షణ ఇచ్చిన తరువాతనే అనేక సంస్థల్ని ప్రారంభించింది. మహాత్మాగాంధీ హంతకుడైన నాథూరామ్ గాడ్సే ఒక శిక్షణ పొందిన ఆరెస్సెస్ ప్రచారకుడు. ఆరెస్సెస్ సభ్యత్వానికి సంబంధించి ఎలాంటి రికార్డులు ఆ సమయంలో దాచిపెట్టలేదు కాబట్టి గాంధీజీ హత్యకు సంబంధించి ఆధారాలేవీ దొరక్కుండా ఆరెస్సెస్ జాగ్రత్త పడింది. హంతకుడు, ఆరెస్సెస్ ముఖ్యుడైన నాథూరామ్ గాడ్సేను సంఘ్ నుండి బహిష్కరించలేదు లేదా అతడు ఆ సంస్థను వదిలిపెట్టి వెళ్లలేదని నాథూరామ్ గాడ్సే కుటుంబం విశ్వసిస్తుంది.

> ఆరెస్సెస్ ఒక 'సాంస్కృతిక సంస్థ' అనే ముసుగు, అనేకమంది భావోద్వేగాలను ఆకర్షించడం ద్వారా ఆరెస్సెస్ విస్తరించడానికి ఉపయోగపడుతుంది. ఆరెస్సెస్ స్వభావం గురించి స్వాతంత్ర్య ఉద్యమ పోరాటంలో పాల్గొన్న ముఖ్యమైన నాయకులకు స్పష్టత ఉంది. పంజాబ్ శరణార్థుల కోసం వాఘా వద్ద ఏర్పాటు చేసిన ఒక ప్రధాన రవాణా శిబిరంలో ఆరెస్సెస్ కార్యకర్తలు ప్రదర్శించిన వారి సామర్థ్యం, క్రమశిక్షణ, ధైర్యసాహసాలను గాంధీజీ పరివారంలోని ఒక సభ్యుడు ప్రశంసించాడు.'హిట్లర్ నాజీలు, ముస్సోలినీ నాయకత్వంలోని ఫాసిస్టులు కూడా అలానే ఉంటారనే' విషయాన్ని మర్చిపోకూడదని గాంధీజీ వెంటనే తిరిగి చమత్కరించాడు. ఆరెస్సెస్, ఒక నిరంకుశ దృక్పథం గల మత సంస్థ అని గాంధీ వర్ణించాడు.

హిందూ జాతీయవాదంపై విజ్ఞాన సంపన్నుడైన షంసుల్ ఇస్లాం ఇలా పేర్కొన్నాడు: "ఆరెస్సెస్ కేంద్ర ప్రచురణ సంస్థ అయిన సురుచి ప్రకాశన్, ఝండేవాలన్, న్యూఢిల్లీ 1977లో 'పరమ్ వైభవ్ కే పాత్ పర్' అనే గ్రంథాన్ని ప్రచురించింది. దానిలో వివిధ లక్ష్యాల సాధన కోసం ఆరెస్సెస్ స్థాపించిన 40కి పైగా సంస్థల వివరాలను ఇచ్చారు. మూడు ప్రధాన సంస్థల్లో బీజేపీ ఒక రాజకీయ సంస్థగా ఉంది. ఏబీవీపీ, హిందూ జాగరణ్ మంచ్, విశ్వహిందూ పరిషత్, స్వదేశీ జాగరణ్ మంచ్, సంస్కార్ భారతి లాంటి సంస్థలు ఆ జాబితాలో ఉన్నాయి.

అదేవిధంగా ఆరెస్సెస్ ప్రార్థన, ప్రతిజ్ఞలు, సంఘ్ అనుచరులు హిందూ దేశానికి కట్టుబడి ఉన్నట్టు స్పష్టం చేస్తాయి. ఆరెస్సెస్ ప్రార్థన ఇలా: "ఓ ప్రభువా, హిందూ రాజ్యంలో అంతర్భాగంగా ఉన్న మేము నీకు గౌరవంతో వందనం చేస్తున్నాం/నీ కోసం మేము నడుం బిగించాం/దీని సాధన కోసం మాకు మీ ఆశీర్వాదాలివ్వండి." ప్రతిజ్ఞ కూడా అంతే సూటిగా ఉంది: "నా పవిత్రమైన హిందూ మతం, హిందూ సమాజం, హిందూ సంస్కృతిని పెంపొందించడం ద్వారా భారతవర్ష గొప్పతనాన్ని సాధించడానికి నేను ఆరెస్సెస్ సభ్యుడిని అయ్యాను."

ఆరెస్సెస్ ఒక 'సాంస్కృతిక సంస్థ' అనే ముసుగు, అనేకమంది భావోద్వేగాలను ఆకర్షించడం ద్వారా ఆరెస్సెస్ విస్తరించడానికి ఉపయోగపడుతుంది. ఆరెస్సెస్ స్వభావం గురించి స్వాతంత్ర్య ఉద్యమ పోరాటంలో పాల్గొన్న ముఖ్యమైన నాయకులకు స్పష్టత ఉంది. పంజాబ్ శరణార్థుల కోసం వాఘా వద్ద ఏర్పాటు చేసిన ఒక ప్రధాన రవాణా శిబిరంలో ఆరెస్సెస్ కార్యకర్తలు ప్రదర్శించిన వారి సామర్థ్యం, క్రమశిక్షణ, ధైర్యసాహసాలను గాంధీజీ పరివారంలోని ఒక సభ్యుడు ప్రశంసించాడు.'హిట్లర్ నాజీలు, ముస్సోలినీ నాయకత్వంలోని ఫాసిస్టులు కూడా అలానే ఉంటారనే' విషయాన్ని మర్చిపోకూడదని గాంధీజీ వెంటనే తిరిగి చమత్కరించాడు. ఆరెస్సెస్, ఒక నిరంకుశ దృక్పథం గల మత సంస్థ అని గాంధీ వర్ణించాడు.

ఆరెస్సెస్‌కు ఫాసిజం లక్షణాలు ఉన్నాయని నెహ్రూ అభిప్రాయం. "ఆరెస్సెస్ చాలా రహస్యంగా ఉంటుంది. దాని ఫలితంగానే అది ఫాసిస్ట్ మార్గాల్లో అభివృద్ధి చెందింది. అది కచ్చితంగా ప్రజల శాంతియుత సహజీవనానికి విఘాతం కలిగిస్తుందని" భారత ప్రథమ రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ అభిప్రాయపడ్డాడు.

సర్దార్ వల్లభాయ్ పటేల్ ఇలా అన్నాడు: "గాంధీజీ హత్య కేసుకు సంబంధించి మా వద్ద ఉన్న నివేదికల ప్రకారం ఆరెస్సెస్, హిందూ మహాసభల కార్యకలాపాల ఫలితంగా ముఖ్యంగా ఆరెస్సెస్ కార్యకలాపాలు దేశంలో ఇలాంటి ఘోరమైన విషాదం చోటు చేసుకునే వాతావరణాన్ని సృష్టించాయి.

ఆరెస్సెస్ కార్యకలాపాలు ప్రభుత్వం, రాజ్యం ఉనికికి ముప్పును కలిగించాయి. నిషేధం విధించినప్పటికీ కూడా ఆ కార్యకలాపాలు తగ్గుముఖం పట్టలేదని మా నివేదికలు చెబుతున్నాయి. వాస్తవానికి, సమయం గడిచేకొద్దీ ఆరెస్సెస్ వర్గాలు మరింత ధిక్కారాన్ని ప్రదర్శిస్తూ, విధ్వంసపూరిత చర్యలకు పాల్పడుతున్నాయి."

ఆరెస్సెస్ మూడుసార్లు నిషేధించబడి, సాంస్కృతిక సంస్థ అనే ముసుగును ధరించడం ద్వారా ఆ నిషేధం నుండి బయటపడిన విషయాన్ని మనం గుర్తుచేసుకోవాలి. ప్రభుత్వోద్యోగులు రాజకీయాల్లో పాల్గొనడంపై విధించిన నిషేధం, మన(బ్యూరోక్రసీ) ఉద్యోగస్వామ్యం రాజ్యాంగ విలువలకు కట్టుబడి ఉందనీ, రాజకీయ పక్షపాతం లేకుండా ఉందనే విషయాన్ని నిర్ధారిస్తుంది. ఆరెస్సెస్ కార్యక్రమాల్లో పాల్గొనే ప్రభుత్వోద్యోగులపై విధించిన ఈ నిషేధం యాభై సంవత్సరాలకు పైగా అమలులో ఉంది. ఇలా జరగడం ఇది మూడోసారి.

జనతాపార్టీ, అటల్ బిహారీ వాజపేయిలు కూడా రాజకీయ వ్యవహారాలకు నాయకత్వం వహించారు కానీ ఈ నిషేధాన్ని ఎత్తివేయలేదు. నరేంద్ర మోడీ గడిచిన పది సంవత్సరాలకు పైగా అధికారంలో ఉంటున్నాడు. ఆయన ఇప్పుడు ఈ నిర్ణయం ఎందుకు తీసుకుంటున్నాడు? ఆరెస్సెస్ అధినేత మోహన్ భగవత్, అత్యున్నత నాయకుని పై విమర్శలు చేస్తున్న తరువాతే ఈ నిర్ణయమా? భారతీయ సంస్కృతికి, ఆరెస్సెస్ అందిస్తున్న సేవలను సాంస్కృతిక కార్యకర్తలు, సామాజిక శాస్త్రవేత్తలు అంచనా వేయాల్సిన అవసరం ఉంది. ఆరెస్సెస్ ఒక సాంస్కృతిక సంస్థ అనే ముసుగును తొలగించి, భారత రాజ్యాంగం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం దాని రాజకీయ ఎజెండాను అవగాహన చేసుకోవాల్సిన అవసరం ఉంది. ఇది అత్యున్నతమైన రాజకీయ వేషం.

("ఇండియన్ కరెంట్స్" సౌజన్యంతో)

అనువాదం: బోడపట్ల రవీందర్, 9848412451




సంగిరెడ్డి హనుమంత రెడ్డి
9490204545

'ఒక దేశం - ఒక పన్ను' నేటి కేంద్ర ప్రభుత్వ నినాదం. వస్తుసేవల ఒకే కేంద్ర పన్ను (జి.యస్.టి.) చట్టాన్ని, మరో స్వాతంత్ర వేడుకలా 2017 జులై 1 అర్ధరాత్రి నుండి 5, 12, 18, 28 శాతాల పన్నుతో అస్తవ్యస్తంగా అమలు చేసింది. 1,300 వస్తువులను, 500 సేవలను ఈజాబితాలో చేర్చింది. ఉమ్మడి జాబితా అంశాలరాష్ట్రాల పన్ను వాటాను, రాష్ట్రాల జాబితా అంశాల పన్నును కేంద్రమే వసూలు చేస్తుంది.ఏది వస్తువు, ఏది సేవ,ఏ వస్తువుపై, ఏ సేవపై పన్ను వేయాలి అన్న అంశాలపై కార్పొరేట్ అవగాహనను పాటించింది.

నిత్య జీవితావసరాల సరఫరాతో పాటు ప్రజల చదువులు, ఆరోగ్యం, రోగనిరోధం, వైద్యం, చికిత్స ప్రభుత్వాల బాధ్యత.ఈ బాధ్యత నుండి ప్రభుత్వాలు తప్పుకున్నాయి. వీటి ఖర్చులను 99శాతం ప్రజలు భరించలేరు. ఈ భద్రతారంగ వ్యాపారమే బీమా. ప్రభుత్వరంగ బీమా సంస్థలు తక్కువ ప్రీమియంతో ఎక్కువ సౌకర్యాలు అందిస్తాయి. లాభాల నుండి దేశాభివృద్ధికి నిధులిస్తాయి. బీమా రంగ లాభాలను దోచు కోటానికి ప్రయివేటు బీమా సంస్థలు పుట్టాయి. వస్తువాహనాల భద్రత బాధ్యత కూడా ప్రభుత్వాలదే. వస్తువులకు, వాహనాలకు నష్టం చేయని ప్రమాద నివారణ జాగ్రత్తలను, సౌకర్యాల కల్పనలను ప్రభుత్వాలు చేపట్టాలి. ప్రజారోగ్యం, వస్తు వాహనాల భద్రతలను కాపాడలేని ప్రభుత్వాలే బీమా ఖర్చులను భరించాలి. ప్రభుత్వాలు ఈ ఖర్చులను ప్రజలపైనే రుద్దుతున్నాయి. స్పృహ జాగ్రత్తలు తెలిసినవారే జీవిత, వస్తు వాహనాల బీమా చేసుకుంటారు. బీమా వస్తువూ కాదు, సేవా కాదు. ప్రభుత్వాలు వదిలేసిన బాధ్యత. ప్రజలు మోస్తున్న బరువు. వీటిపై జీఎస్టీ విధించకూడదు.మోడీ సర్కారు జీవిత, ఆరోగ్య బీమా ప్రీమియంపై 18శాతం జీఎస్టీ విధించింది.ఏ దేశంలోనూ బీమాపై ఇంత పన్ను లేదు. దీనితో మోడీ సర్కారు ఏడాది ఆదాయం 24 వేల కోట్లు. ఒక్క ఆరోగ్య బీమా ప్రీమియంలపైనే 2023-24 ఆర్థిక సంవత్స రానికి 8,263 కోట్లు వసూలయిందని కేంద్రమంత్రి లోకసభకు తెలిపారు.

శిస్తు(క్షు)ల 'వికసిత భారత్'



మన దేశంలో ప్రాథమిక హక్కయిన విద్య ప్రయివేటీకరించబడింది. సామ్రాజ్యవాద ప్రపంచీకరణలో కార్పొరేటీకరించబడింది. విద్యార్థులను మార్కుల యంత్రాలుగా, డాలర్ల సంపాదకులుగా మానవత్వం నుండి మనిషితత్వం వైపుగా పాశవిక స్థితికి దిగజార్చుతున్నారు. విద్యాసంస్థల్లో బోధించే విద్య పోటీ పరీక్షలకు పనికిరాదు. పదిరకాల ప్రవేశ పరీక్షలకు కోచింగ్ కేంద్రాలు తయారయ్యాయి. 2024కు మూడొంతుల విద్యార్థులకు అనగా పది కోట్ల మందికి ప్రవేశ పరీక్షలు అవసరాలుగానేగాక జీవన విధానంగా మారాయి. ప్రభుత్వాలు ఉపాధి కల్పన నుండి తప్పుకున్నాయి. ఫలితంగా అతి తక్కువ వృత్తి విద్యలకు, ఉద్యోగాలకు పెద్ద సంఖ్యలో విద్యార్థుల మధ్య పోటీ అనివార్యమయింది. 2015లో రూ.24 వేల కోట్లుగా ఉన్న కోచింగ్ మార్కెట్ 2022కు రూ.58 వేల కోట్లకు పెరిగింది. 2028కి రూ.1.33 లక్షల కోట్లకు చేరుతుందని అంచనా. మోడీ సర్కారులో ఇది విపరీతంగా పెరిగింది. పిల్లలకు చదువు చెప్పడం ప్రభుత్వాల సామాజిక బాధ్యత. ఇది వస్తుసేవల పరిధిలోకి ఎలా వస్తుంది? 2014కు ముందు విద్యపై జీఎస్టీ లేదు. కోచింగ్ కేంద్రాల నుండి కోచింగ్ రుసుముల ఆదాయ పన్ను వసూలు చేయాలి. కోళ్లఫారాలుగా నడుపబడుతున్న కార్పొరేట్ విద్యాసంస్థల నుండి ఆదాయ పన్ను వసూలు చేసే ధైర్యం ప్రభుత్వాలు చేయలేవు. చేస్తే పాలక పక్షాల చందాలు, ఎన్నికల ప్రచారం, ఓట్ల సమీకరణ దెబ్బతింటాయి.

విద్యపై 2021లో 2,215 కోట్లు, 2024లో 5,517 కోట్లు18శాతంతో జీఎస్టీ వసూలైంది.మూడేండ్లలో 149శాతం పెరిగింది. 2023-24 విద్యా సంవత్సర లెక్కల ప్రకారం విద్యా సంస్థల నుండి ఉత్తీర్ణులైనవారిలో 51శాతం మాత్రమే ఉద్యోగాలకు పనికి వస్తారు. ఉద్యోగ ప్రావీణ్యతలను పెంచుకోడానికి 2014 కు ముందు జీఎస్టీ లేదు. 2023 లో 18శాతం జీఎస్టీతో ఈ ఖర్చు 34 వేల కోట్లు. విద్యార్థుల ప్రయాణ ఖర్చు, భద్రత సౌకర్యాలు, వసతిగృహాల శుభ్రత, నిర్వహణ ఖర్చు, తిండి పై 18శాతం జీఎస్టీ విధించారు. వీటిపై 2014కు ముందు జీఎస్టీ లేదు. ఎరేజర్లపై 5శాతం, పెన్సిళ్ళు, వాటి ముక్కులు చెక్కే పరికరాలు, జామెట్రి బాక్సులపై 12శాతం జీఎస్టీ, ప్రాథమిక విద్యపై 3శాతం, ఉన్నత విద్యపై 4శాతం ఎడ్యుకేషన్ సెస్సు విధిస్తారు. విద్యపై 2024లో 62,250 కోట్ల జీఎస్టీ వసూలైంది. విద్యార్థులు విద్యపై 2024 విద్యా సంవత్సరంలో 26.3 లక్షల కోట్లు ఖర్చుపెట్టారు. ఈ ఖర్చు భరించలేనివారెందరో! ఉత్పాదక శక్తిసామర్థ్యాల దేశ నిర్మాతలు, భావి భారత పౌరులు ఎలా తయారవుతారు? ఇన్ని ఖర్చులతో విద్యను కొన్న విద్యార్థులు పౌరజ్ఞానం, సామాజిక బాధ్యతలు గల పౌరులుగా తయారవుతారా?

సామాన్యుల ప్రయాణ సాధనాలైన రైల్వే వస్తువులు, బ్యాగులు, విద్యార్థుల పెన్నులు, మాధ్యమాల పరికరాలు, ముడి ప్రింటు, శబ్దనమోదు పరికరాలు, లైసెన్సులు, అచ్చయిన సమాచారం, ప్యాకేజి పెట్టెలపై12 నుండి 18శాతానికి జీఎస్టీ పెంచింది. లోహాలు, తుక్కు, ప్లాస్టిక్, పాలిథీన్ లపై 5 నుండి 18శాతానికి, విద్యుత్తును పొదుపుచేసే సోలార్ కుక్కర్లు, జీవన అత్యవసరాలైన ఇంధన పునరుత్పత్తి పరికారాలపై 5 నుండి 12శాతానికి, పిల్లల పాల డబ్బాలపై 0 నుండి 12శాతానికి జీఎస్టీ విధించింది. సంపన్నులు కొనే బంగారుపై 3శాతం, విలువ రాళ్లపై 0.25 శాతం మాత్రమే ప్రత్యేక స్థాయి పన్నులు వేయడం విచిత్రం.

బీమాపై పన్నును పూర్తిగా తొలగించాలని కేంద్ర మంత్రులు నితిన్ గడ్కరి, ప్రహ్లాద్ జోషి ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్‌కు రాసిన లేఖల్లో చిత్తశుద్ధిని చూడలేము. తమను కలిసిన ఉద్యోగ ఓటర్ల తృప్తికి, మోడీపై తమ అసంతృప్తితో రాసినవే ఈ ఉత్తరాలు. నిర్మల నిస్సహాయురాలని మోడీ సూత్రధారి అని ఈ వరిష్ఠ బీజేపీ నాయకులకు తెలియదా? వీరు తమ శాఖలలో ఆశ్రితపక్షపాతులే. ప్రజా పక్షపాతులు కారు. మంత్రివర్గ సమావేశంలో వీరు బడ్జెట్‌ను ఆమోదించారు. బడ్జెట్‌లో అన్యాయాలు వీరికి అప్పుడు కనిపించలేదా?

నాడు హిట్లర్...నేడు యోగి!



డాక్టర్ కె.సుధాకర్‌రెడ్డి
8985037713

హిట్లర్ నాజీ, ఫాసిస్టు పాలన ఎంతటి భయంకరంగా ఉండేదో ప్రపంచం ఇంకా మరిచిపోలేదు. మనుషుల్ని విభజించి నాటిన విషబీజం అరవై లక్షల మంది యూదుల ఉచకోతకు కారణమైంది. హిట్లర్ ఆనాడు జర్మనీ నేషనలిజం పేరుతో జర్మనీలోని యూదుల వ్యాపార కేంద్రాలన్నిటి పై డేవిడ్ నక్షత్రాన్ని ప్రదర్శించాలని, వారి శరీరం పైన కూడా వారి పేర్లు ప్రదర్శించాలని హుకుం జారీ చేశారు. డేవిడ్ నక్షత్రం యూదు మతస్తుల గుర్తు. తదనంతరం యూదులను గుర్తించి వారి వ్యాపార కేంద్రాలను స్వాధీనం చేసుకోవ డం, ఆ తర్వాత వారిని నిర్బంధ కేంద్రాలకు పంపడం, అరవై లక్షలమంది యూదులను హతమార్చడం, రెండు కోట్ల మంది ప్రజలు,సైనికులు ప్రాణాలు కోల్పోవటం చరిత్ర చెప్పే సత్యం. సరిగ్గా అలాంటి విభజనకు బీజేపీ పాలిత ప్రభుత్వాలు ఆజ్యం పోస్తున్నాయి. నాడు మనుషులను విభజిస్తే, నేడు యూపీలోని యోగి ప్రభుత్వం హిందూ, ముస్లింలను విభజిస్తూ పాలిస్తోంది.


కన్వర్ యాత్ర. ప్రతి ఏటా శ్రావణ మాసంలో హిందువులు పవిత్రంగా భావించే గంగా జలాన్ని హరిద్వార్ నుండి కావడిలో కాలినడకన తెచ్చి తమ గ్రామాల్లోని శివాలయాల్లో అభిషేకం కోసం భక్తులు ఢిల్లీ హరిద్వార్ జాతీయ రహదారిపై లక్షల సంఖ్యలో భక్తులు కాలి నడకన ప్రయాణించటం పరిపాటి. ఈ యాత్ర ఈనాటిదికాదు. శతాబ్దాలుగా సాగుతున్న యాత్ర. ఈ యాత్రలో పంజాబ్, రాజస్థాన్, హరి యాణా, ఢిల్లీ,యూపీ, మధ్యప్రదేశ్ ,జార్ఖండ్, ఒరిస్సా రాష్టాల నుండి కూడా కన్వర్ యాత్రలో పాల్గొనటం ఆనవాయితీ. హరిద్వార్ నుండే కాకుండా గంగోత్రి, బీహార్‌లోని హజారీబాగ్ దగ్గరలోని గంగానది నుండి కూడా కావడి పాత్రల్లో జలాన్ని సేకరించటం ఎప్పుడూ జరుగుతున్నదే. కానీ ఈ యేడు ఉత్తరప్రదేశ్ బీజేపీ యోగి ప్రభుత్వం ఒక ఫర్మానా జారీ చేసింది. ఢిల్లీ -హరిద్వార్ జాతీయ రహదారి పొడవునా వున్నా దాబాలు,హోటళ్లు, పండ్లు, కూరగాయలు బండ్లపైన ఆఖరికి రేషన్ దుకాణాల పైన యజమానులు, అందులో పనిచేసే వర్కర్ల పేర్లు ప్రముఖంగా ప్రదర్శించాలని ఉత్తర్వు లిచ్చింది.దీన్నిచూసి ఉత్తరాఖండ్ ప్రభుత్వం కూడా ఇదే ఆర్డర్ ఇచ్చింది. ఇలాంటి ఆర్డర్ ఇవ్వటంలో ఏ అంశాలు ఆ ప్రభుత్వాలను ప్రేరేపించినవో పరిశీలిస్తే ఇందులో ప్రధానంగా రాజకీయ,ఆర్థిక కోణాలతో పాటు మతవిభజన కూడా ఇమిడి వున్నట్టుగా తెలుస్తోంది.

ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో యూపీ, ఉత్తరాఖండ్ బీజేపీ పభుత్వాలకు ఆ మాటకొస్తే మోడీ,షాలకు అక్కడి ఓటర్లు వారు ఊహించని ఫలితాలనిచ్చారు. ఈ యాత్ర మార్గంలో వున్నా షహారన్పూర్ డివిజన్‌లో తుడిచి పెట్టుకుపోయింది. అంతేకాకుండా శామిలి, ముజఫర్‌గర్ సీట్లలో ఇండియా బ్లాక్ గెలుచుకొంది. మీరట్‌లో మాత్రం బీజేపీ తక్కువ మెజారిటీ సాధించింది.కాంగ్రెస్ గెలుచుకున్న ముజఫర్‌నగర్ సీట్ హరిద్వార్ దగ్గర్లో ఉండటం ఇటీవల ఉత్తారాఖండ్‌లో జరిగిన ఉప ఎన్నికల్లో హరిద్వారాను అనుకోని వున్న మంగ్లర్ ,బద్రీనాథ్ అసెంబ్లీ సీట్లలో కాంగ్రెస్ గెలవటం, త్వరలో యూపీలో పది సీట్లలో జరిగే ఉప ఎన్నికల్లో బీజేపీ గెలవాలంటే మెజార్టీ, మైనార్టీ విభజన తెచ్చి మతకలహాలు రెచ్చగొట్టి లబ్ధిపొందాలని చూస్తున్నట్టు అర్థమవుతోంది. అందుకే బీజేపీ కుట్రలో భాగంగా ఏ హోటళ్లపైనా, కూరగాయలు, పండ్ల బండ్ల పైన, ఆఖరికి రేషన్ దుకాణాలపైనా యజమానులు పేర్లు రాయాలని తద్వారా ఉద్రేకాలను, ముస్లిం యజమానులు వ్యాపారం మూసివేసి పెద్ద పెద్ద, ఇతర మతస్తుల వ్యాపారాలకు ఆర్థిక లాభం చేకూర్చమే ఈ ఉత్తర్వులకు సారాంశమని రాజకీయ పరిశీలకుల అంచనా.

> ఉత్తారాఖండ్‌లో జరిగిన ఉప ఎన్నికల్లో హారిద్వారాను అనుకోని వున్న మంగ్లర్ ,బద్రీనాథ్ అసెంబ్లీ సీట్లలో కాంగ్రెస్ గెలవటం, త్వరలో యూపీలో పది సీట్లలో జరిగే ఉప ఎన్నికల్లో బీజేపీ గెలవాలంటే మెజార్టీ, మైనార్టీ విభజన తెచ్చి మతకలహాలు రెచ్చగొట్టి లబ్ధిపొందాలని చూస్తున్నట్టు అర్థమవుతోంది. అందుకే బీజేపీ కుట్రలో భాగంగా ఏ హోటళ్లపైనా, కూరగాయలు, పండ్ల బండ్ల పైన, ఆఖరికి రేషన్ దుకాణాలపైనా యజమానులు పేర్లు రాయాలని తద్వారా ఉద్రేకాలను, ముస్లిం యజమానులు వ్యాపారం మూసివేసి పెద్ద పెద్ద, ఇతర మతస్తుల వ్యాపారాలకు ఆర్థిక లాభం చేకూర్చమే ఈ ఉత్తర్వులకు సారాంశమని రాజకీయ పరిశీలకుల అంచనా.

2023 యాత్రలో మొత్తం కావడి యాత్రలో వివిధ ప్రాంతాల్లో సుమారు రెండు కోట్ల మంది భక్తులు పాల్గొన్నారు.అందులో కోటి మంది ఢిల్లీ - హరిద్వార్ జాతీయ రహదారి నుండే ప్రయాణించారు.ఈ మార్గంలో బీజేపీ నాయకుడు, ఛాందసవాది అయిన యాశ్వీర్ షామిలి రోడ్డులో ఒక ఆశ్రమాన్ని నడుపుతున్నాడు. ఇది ముజఫర్‌నగర్ దగ్గర్లోని బాంగ్రాలో వుంది. ఈయన మూడేండ్ల క్రితం ఒక 50 దాబాలను గుర్తించి, అవి ముస్లింలు యజమానులవని, శాఖాహారం పేరుతో హిందూ దాబాలుగా నడుపుతున్నారని, ఆ హోటళ్లలో కన్వర్ యాత్రికులు భోజనం చేస్తే కరప్ట్ అవుతారని, కాబట్టి వాటిని యాత్ర జరిగినన్ని రోజులు మూసెయ్యటమో లేక ముస్లింల పేరు హోటళ్లపై రాయాలని ముజఫర్ నగర్ పోలీసుకు పిటిషన్ ఇచ్చాడు.కానీ పోలీసులు పట్టించుకోలేదు.దీంతో ఆయన ముజఫర్‌నగర్‌లో ధర్నా చేసి మతాన్ని రెచ్చగొట్టేలా విద్వేష ప్రచారానికి ఆందోళనను చేపట్టి శాంతిభద్రతల సమస్యను సృష్టించాడు.దీంతో పోలీసులు 2022లో ముస్లిం హోటళ్ల యజమానులు పేర్లు, వర్కర్ల పేర్లు సేకరించారు.ఇక్కడ గమనించాల్సిన విషయమేమంటే హిందూ వర్కర్లు ముస్లింల దాబాల్లో, ముస్లిం వర్కర్లు హిందువుల దాబాల్లో పనిచేయటం. 2023లో పోలీసులు ముస్లిం దాబాలను అనధికారంగా మూసివేయించారు. ఈసారి ఏకంగా యోగి ఒక అడుగు ముందుకేసి హోటళ్లు, దాబాలే కాకుండా పండ్లు, కూరగాయల తోపుడు బండ్లు,రేషన్ దుకాణాల పైన యజమానులు,వర్కర్ల పేర్లు ప్రదర్శించాలి అని ఉత్తర్వులిచ్చారు. దీన్ని చూసి ఉత్తరాఖండ్ ప్రభుత్వం కూడా ఇదే తరహా ఉత్తర్వులు జారీచేసింది. వాస్తవానికి యాత్ర సజావుగా జరగటానికి ముస్లింల సహాయ సహకారాలందిస్తున్నారు. జనాభా ఎక్కువగా వున్న ప్రాంతాలు, యాత్ర మార్గంలో ముస్లిములు మంచినీరు, భోజనాలు, మెడిసిన్స్ ఏర్పాటు చేయటం గత పదేండ్ల నుండి అక్కడ జరుగుతోంది. కానీ యోగి ప్రభుత్వం మాత్రం హిందూ, ముస్లింల మధ్య విద్వేషాలు నింపే ప్రయత్నం ఏకధాటిగా కొనసాగిస్తూనేవుంది.

ఇదిలా ఉండగా ఈ అంశంపై సుప్రీంకోర్టును పిటిషన్ దాఖలైంది. ఇద్దరు సభ్యులు గల బెంచ్ యోగి ప్రభుత్వం ఇచ్చిన ఆర్డర్ రాజ్యాంగ విరుద్ధమైనదని కొట్టివేసింది. కేవలం దాబాలు హోటల్స్ కేవలం శాఖాహారమా, మాంసాహారము తెలుపుతూ దాబాలు, హోటల్స్ ప్రదర్శించాలని ఉత్తర్వు లిచ్చింది. ఈ బెంచ్‌లో సభ్యుడైన ఎస్‌వి యెన్ భట్టి తాను కేరళ హైకోర్టులో జడ్జిగా పనిచేసే సమయంలో ముస్లింల హోటల్స్‌లోనే శాఖాహార భోజనం చేసేవాడినని, శుచికి, శుభ్రతకు, రుచిగా భోజనం ఉండేదని వ్యాఖ్యానించడం కొసమెరుపు.





అడవిపై ఆదివాసీలకే హక్కు

- వారికి జనాభా ప్రకారం నిధులు కేటాయించాలి
- చట్టం ప్రకారం పోడు పట్టాలివ్వాలి
- వారికి న్యాయం చేసే బాధ్యత సీతక్కదే : చాడ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఆదివాసీలు అడవిని బిడ్డలా కాపాడుకుంటారనీ, అడవిపై వారికే హక్కు ఉంటుందని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి నొక్కి చెప్పారు. అడవులను నరికివేస్తున్నారనే నెపంతో అక్కడి నుంచి వారిని తరలించే కుట్రను పాలకులు మానుకోవాలని సూచించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని సీపీఐ రాష్ట్ర కార్యాలయంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చాడ మాట్లాడుతూ..యూపీఏ ప్రభుత్వ హయాంలో వామపక్షాల ఒత్తిడితో అటవీ హక్కుల చట్టం వచ్చిందని గుర్తుచేశారు. ఆ చట్టం ఫలితంగానే చాలా మందికి పోడు భూముల పట్టాలు లభించాయని తెలిపారు. అయితే, చాలా మందికి కేసీఆర్ ప్రభుత్వం పోడు పట్టాలివ్వకుండా మోసం చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వమైనా పోడు పట్టాల సమస్యను పరిష్కరించాలనీ, అర్హులను గుర్తించి ఒక్కొక్కరికి పదెకరాలు ఇవ్వాలని కోరారు. పోడు భూముల పట్టాల సమస్యతో పాటు ఆదివాసీ, గిరిజనుల సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత మంత్రి సీతక్కపై ఉందని చెప్పారు. ఆదివాసీ, గిరిజనులకు జనాభా ప్రాతిపదికన బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. అభివృద్ధి, అడవుల రక్షణ పేరుతో ఆదివాసీ, గిరిజనులకు అడవులను దూరం చేయడం తగదని పాలకులకు సూచించారు. తెలంగాణ గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమావత్ అంజయ్యనాయక్ మాట్లాడుతూ..ఆదివాసీ, గిరిజన చట్టాలు పేపర్లమీదనే ఉంటున్నాయనీ, చాలా వరకు అమలు కావడం లేదని వాపోయారు. బడ్జెట్‌లో అరకొర నిధులనే కేటాయిస్తున్నారనీ, అందులోనూ పాలకులు అంతంతే ఖర్చుపెట్టి ఇతర పనులకు దారి మళ్లిస్తున్న తీరును వివరించారు. తండాలను, ఆదివాసీ గూడాలను పంచాయతీలుగా చేశారు తప్ప అక్కడ కనీస సౌకర్యాలు కూడా కల్పించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ ప్రాంతాల్లో కనీస సౌకర్యాలు కల్పించాలనీ, విద్య, వైద్య సౌకర్యాలను అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో శివర, రాజు, శంకర్, భిక్ష్యానాయక్, దేవరాజ్‌నాయక్, ఉప్పలయ్య, గణేశ్, స్వరూప, లత, జమ్మ రుక్మా కేశై, తదితరులు పాల్గొన్నారు.

ఎండుతున్న రిజర్వాయర్లు

- నీరు బంగాళాఖాతంలోకి..: మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రైతుబంధు ఇవ్వని కాంగ్రెస్ సర్కారు కనీసం నీళ్లను కూడా ఎత్తి పోయడం లేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి విమర్శించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆయన బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌తో కలిసి మీడియా సమావేశంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతేడాది మాజీ సీఎం కేసీఆర్ పాలమూరు-రంగా రెడ్డి ఎత్తిపోతల పథకంలో ఒక పంపును ప్రారంభించారని గుర్తు చేశారు. నార్లాపూర్, ఏదుల, వట్టెంల లో 3 చొప్పున పంపులు సిద్ధంగా ఉన్నాయనీ, దాదాపు 30 టీఎంసీల నీరు స్టోర్ చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. కాళేశ్వరం విఫ లయత్నం అన్న కాంగ్రెస్ అక్కడి నుంచే నీళ్లు తీసుకొస్తున్నదని తెలిపారు. పాల మూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం లో కాలువల నిర్మాణం కోసంగత బీఆర్ఎస్ ప్రభుత్వం పిలిచిన టెండర్లను కాంగ్రెస్ సర్కారు రద్దు చేసిందని విమర్శించారు. ఉన్నదాన్ని ఉపయోగించుకోకుండా కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని ముందుకు తెచ్చారని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించారు.

ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ 60 టీఎంసీల నీళ్లను 90 రోజుల్లో తెచ్చుకునే విధంగా కేసీఆర్ పాలమూరు-రంగారెడ్డి పథకాన్ని రూపొందించారని తెలిపారు. ఈ పథకంలోని నార్లాపూర్, ఏదుల, వట్టెం, కర్వెన పథకాలను సీఎం రేవంత్ రెడ్డి ఎన్నడూ సందర్శించ లేదని విమర్శించారు. రోజుకు 30 టీఎంసీలకుపైగా నీళ్లు సముద్రంలో కలుస్తుంటే తెలంగాణ రిజర్వాయర్లు వెలవెలబోతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.

రేవంత్ రెడ్డి పాల మూరు మీద ఎందుకు ప్రేమ చూప డం లేదు ? అని ప్రశ్నించారు. కాంగ్రె స్ ప్రభుత్వం, మంత్రులు కాళేశ్వరం, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాలను తెల్ల ఏనుగులుగా పేర్కొనడం అవగాహనా రాహిత్యమన్నారు.

'బ్రిటీష్ దుష్టపాలనకు వ్యతిరేకంగా క్విట్ ఇండియా ఉద్యమం'

హైదరాబాద్: బ్రిటిష్ దుష్టపాలనకు వ్యతిరేకంగా క్విట్ ఇండియా ఉద్యమం ఉవ్వెత్తున లేచిందని టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షులు జగ్గారెడ్డి గుర్తు చేశారు. దేశ స్వాతంత్ర్య పోరాటం లో ఆనాడు క్విట్ ఇండియా ఉద్యమం ఎంతో కీలకమైందని చెప్పారు.

వీధికుక్కల దాడిలో బాలుడు మృతి

ఇబ్రహీంపట్నం మండలం రాయపోలులో ఘటన



నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

వీధి కుక్కల దాడిలో గాయపడిన బాలుడు చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతిచెందిన ఘటన రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం రాయపోలు గ్రామంలో జరిగింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. రాయపోలు గ్రామానికి చెందిన శివ, మాధురి దంపతులకు ఓ కూతురు, కుమారుడు ఉన్నారు. కొడుకు క్రియన్ష్ (4) ఇదే గ్రామంలో పుడమి పాఠశాలలో చదువుతున్నాడు. కాగా, గత నెల 12వ తేదీన స్కూలు వద్ద బాలునిపై కుక్కలు దాడి చేశాయి. ఆ దాడిలో తీవ్రంగా గాయపడిన క్రియన్ష్‌ను చికిత్స నిమిత్తం హైదరాబాద్ నారాయణగూడలోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అనంతరం నీలోఫర్ ఆస్పత్రికి తరలించగా.. 3 రోజుల క్రితం బాలునికి తీవ్రమైన జ్వరం రావడంతో ఎల్బీనగర్ లోని ఓ ప్రయివేట్ ఆస్పత్రికి తరలించారు. ఆరోగ్యం కొంత కుదుట పడిందన్న ఆలోచనతో మళ్ళీ బాలుడిని నీలోఫర్‌లో అడ్మిట్ చేశారు. చివరకు ఆరోగ్య పరిస్థితి విషమించి గురువారం అర్ధరాత్రి మృతిచెందాడు. బాలుని మృతితో రాయపోలు గ్రామం శోకసంద్రమైంది. చిన్నారులు పాఠశాలలకు వెళ్లాలంటేనే భయాందోళనకు గురవుతున్నారు. వీధి కుక్కలను నివారించేందుకు అధికార యంత్రాంగం తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు.

'అవినీతి'కట్టలు

మున్సిపల్ రెవెన్యూ ఆఫీసర్ ఇంట్లో ఏసీబీ సోదాలు

- రూ.2.93 కోట్ల నగదు..
- మొత్తం రూ.6.07 కోట్ల అక్రమాస్తులు గుర్తింపు
- నగదు నిల్వలతో షాకైన అధికారులు
- ఏకకాలంలో నాలుగుచోట్ల సోదాలు



నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో ఇన్‌చార్జి రెవెన్యూ ఆఫీసర్ నరేందర్ ఇంట్లో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. శుక్రవారం తెల్లవారుజామున జరిపిన ఈ తనిఖీల్లో ఆయన ఇంట్లో రూ.2.93కోట్ల నగదు నిల్వలు చూసి ఏసీబీ అధికారులు షాకయ్యారు. కట్టలుగా నగదు ఉండటంతో వాటిని లెక్కించడానికి అప్పటికప్పుడు కౌంటింగ్ మిషన్లను తెప్పించారు. ఏసీబీ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ఏండ్లుగా నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో ఇన్‌చార్జి రెవెన్యూ ఆఫీసర్‌గా విధులు నిర్వర్తిస్తున్న దాసరి నరేందర్‌కు ఆదాయానికి మించి ఆస్తులున్నట్టు ఫిర్యాదులు అందడంతో నిజామాబాద్ రేంజ్ ఏసీబీ అధికారులు అతని ఇంట్లో దాడులు నిర్వహించారు. దాంతోపాటు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం, కోటగల్లి, నిర్మల్‌లోని బంధువుల ఇండ్లలోనూ సోదాలు చేపట్టారు. ఈ సోదాల్లో రూ.6.07 కోట్ల విలువ చేసే అక్రమాస్తులున్నట్టు అధికారులు గుర్తించారు. నరేందర్ ఇంట్లో గుర్తించిన రూ.2.93 కోట్ల నగదుతో పాటు అతని భార్య బ్యాంకు అకౌంట్‌లో రూ.1.10 కోట్లు, అర కిలోకు పైగా బంగారు ఆభరణాలను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా 1.98 కోట్ల విలువ చేసే 17 స్థిరాస్తులను గుర్తించినట్టు ఏసీబీ అధికారులు అధికారికంగా ప్రకటించారు. అనంతరం నరేందర్‌ను విచారించేందుకు కస్టడీలోకి తీసుకున్నట్టు తెలుస్తోంది. ఉమ్మడి జిల్లాలో ఈ స్థాయిలో అక్రమాస్తులతో ఉద్యోగి పట్టుబడటం ఇదే మొదటిసారి కావడం చర్చనీయాంశంగా మారింది.

నిమ్స్‌ను సందర్శించిన తమిళనాడు హెల్త్ సెక్రెటరీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తమిళనాడు ఆరోగ్యశాఖ కార్యదర్శి సుప్రీయ సాహు శుక్రవారం హైదరాబాద్‌లోని నిమ్స్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలో అందిస్తున్న సేవల గురించి నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ బీరప్పను అడిగి తెలుసుకున్నారు. డయాలసిస్ విభాగంలో టెలి డయాలసిస్ విధానం ద్వారా దూర ప్రాంతాల్లోని గ్రామీణ కిడ్నీ రోగులకు అందిస్తున్న సేవలను డాక్టర్ గంగాధర్ వివరించారు. వెల్‌నెస్ సెంటర్‌లో సివిల్ సర్వెంట్స్‌కు అందిస్తున్న సేవలను బీరప్ప ఆమెకు వివరించారు. సుప్రీం సాహు సందర్శన సందర్భంగా ఆమెతో పాటు తెలంగాణ ఆరోగ్య, కుటుంబ సంక్షేమ కమిషనర్ ఆర్.వి.కర్ణన్, ప్రొఫెసర్ రామమూర్తి, ప్రొఫెసర్ స్వర్ణలత, సీనియర్ వైద్యులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లకు క్రీమీలేయర్ వర్తించదు

(మొదటిపేజీ తరువాయి)

కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘావాల్, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజూ, ఇతర ఎంపీలు పాల్గొన్నారు. కాగా, ఈ విషయాన్ని ఇటీవల పార్లమెంట్ సమావేశాల్లో మంత్రి మేఘావాల్ కూడా వెల్లడించారు. ఎస్సీ, ఎస్టీల్లో క్రీమీలేయర్ అనేది సుప్రీంకోర్టు న్యాయ మూర్తుల పరిశీలన మాత్రమేనని, ఈ విషయంలో ప్రజల్ని ప్రతిపక్షాలు తప్పుదోవ పట్టించవద్దని కోరారు.

'డిండి'ని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి

ఇప్పటికే చాలా ఆలస్యం.. ఇక ఊరుకునేది లేదు

నిర్లక్ష్యం చేస్తే ప్రజా పోరాటాలకు సిద్ధం : సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి

నల్లగొండ జిల్లా కేంద్రంలో సదస్సు



నవతెలంగాణ -నల్లగొండ కలెక్టరేట్

డిండి ఎత్తిపోతల పథకం డీపీఆర్ ఆమోదించకుండా కావాలనే గత ప్రభుత్వం ఎనిమిదేండ్లుగా పెండింగ్‌లో పెట్టిందని, ఈ ప్రభుత్వమైనా యుద్ధ ప్రాతిపదికన ప్రాజెక్టును పూర్తి చేయాలని సీపీఐ(ఎం)రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. డిండి ఎత్తిపోతల పథకం డీపీఆర్‌ను వెంటనే ఆమోదింప జేయాలని, నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా కేంద్రంలోని పెద్ద గడియారం చౌరస్తాలో సదస్సు ఏర్పాటు చేశారు. పార్టీ జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో జూలకంటి మాట్లాడారు. 2015లో పథకం ప్రారంభమైతే నేటి వరకు కనీసం డీపీఆర్‌ను ఆమోదించలేదని, పర్యావరణ అనుమతులు కూడా తీసుకోలేదని అన్నారు. 27 కిలోమీటర్ల టన్నెల్ తవ్వాల్సి ఉండగా.. ఇప్పటి వరకు ఎటువంటి ప్రతిపాదనా కాలేదన్నారు. ప్రస్తుత ప్రభుత్వమైనా సమస్యను పరిష్కరించేందుకు ముందుకు రావాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి, జిల్లాలోని ఇద్దరు మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మాజీ మంత్రి జానారెడ్డి దృష్టికి విషయాన్ని తీసుకెళ్లినట్టు చెప్పారు. వారంతా రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి ప్రాజెక్టును పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ ప్రాజెక్టు 400 నుంచి 500 గ్రామాలకు తాగు నీరు, 3.50 లక్షల ఎకరాలకు సాగునీరు అందివ్వాల్సి ఉందని, జిల్లాకు ప్రాణం వంటిదని అన్నారు. నాలుగు నియోజకవర్గాల రైతాంగానికి ఉపయోగపడే ప్రాజెక్టు విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా ఊరుకునే ప్రసక్తే లేదని, పెద్దఎత్తున ప్రజా ఉద్యమం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

రిటైర్డ్ ఇంజినీర్ ఇంద్రసేనారెడ్డి, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ.. డిండి ఎత్తిపోతల పథకంపై ప్రజలను చైతన్య పరుస్తూ ప్రభుత్వానికి హెచ్చరిక చేయడమే ఈ సదస్సు ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఇప్పటికే ఎస్ఎల్‌బీసీ, మూసీ ప్రాజెక్టులను సందర్శించామని తెలిపారు. మూసీ ప్రాజెక్టు కాలువలు పూడుకుపోయి దుర్గంధం వెదజల్లుతోందని, వెంటనే మరమ్మతులు చేపట్టి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. ఫ్లోరైడ్ సమస్యలు పరిష్కారం కావాలంటే డిండి ఎత్తిపోతల పథకం అమల్లోకి రావాలని, సత్వరమే పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. సింగరాయపల్లి, గొట్టిముక్కల, చింతపల్లి, శివన్నగూడెం తదితర ప్రాజెక్టుల నిర్మాణానికి నిధులు కేటాయించలేదని ఆరోపించారు. నాగార్జునసాగర్ ఎస్ఎల్బీసీ, డిండి ప్రాజెక్టులు అందుబాటులోకొస్తే జిల్లా సస్యశ్యామలం అవుతుందని చెప్పారు. ఆరు నెలల్లోపు డీపీఆర్ ఫైనల్ చేసి.. ప్రాజెక్టు పూర్తిస్థాయి వివరాలు వెల్లడించాలని డిమాండ్ చేశారు. ఈ సదస్సులో సీనియర్ నాయకులు బొంతల చంద్రారెడ్డి, జిల్లా నాయకులు నారి ఐలయ్య, బండా శ్రీశైలం, పాలడుగు నాగార్జున, ప్రభావతి, సయ్యద్ హాషం, సిహెచ్.లక్ష్మినారాయణ, దోనూరు నర్సిరెడ్డి, దొడ యాదీరెడ్డి, మహ్మద్ సలీం, కంబాలపల్లి ఆనంద్, నల్లా వెంకటయ్య, నాంపల్లి చంద్రమౌళి, కర్నాటి మల్లేశం, చాపల మారయ్య, అవిశెట్టి శంకరయ్య, జిట్ట నగేష్ పాల్గొన్నారు.

ఆదివాసీ మహిళ ప్రసవ వేదన

ఆదివాసీ మహిళలకు నేటికీ ప్రసవ వేదన తప్పడం లేదు. సరైన రోడ్లు, రవాణా సౌకర్యం లేక ప్రసవానికి అవస్థలు పడుతూనే ఉన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఇలాంటి ఘటనలు ఎన్నో ఉన్నాయి. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం రోజే ఓ తల్లికి గర్భశోకం మిగిలింది. శుక్రవారం కుమురం భీం-ఆసిఫాబాద్ జిల్లాలో గర్భిణీకి పురిటి నొప్పులు రాగా సరైన రవాణా సౌకర్యం లేక ఆలస్యం అవ్వడంతో అంబులెన్స్ వద్దకు రాగానే ఆడబిడ్డకు జన్మనిచ్చింది. అంతలోనే ఆ శిశువు మృతిచెందింది. కడుపులో ఉన్న మరో బిడ్డ పరిస్థితి విషమంగా ఉన్నట్టు వైద్యులు చెప్పారు.

కాలి నడకన వాగు దాటి ప్రసవం

- ఆస్పత్రికెళ్లేసరికే పుట్టిన ఆడ శిశువు మృతి
- కడుపులో మరో శిశువు పరిస్థితి విషమం



నవతెలంగాణ-ఆసిఫాబాద్

ఆసిఫాబాద్ మండలం వెంకటాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని టిమ్రన్ మోవాడ్ బండగూడకు చెందిన ఆదివాసీ మహిళ ఆత్రం ధర్మబాయికి 7వ నెలలోనే నొప్పులు వచ్చాయి. వెంటనే కుటుంబీకులు 108కి ఫోన్ చేశారు. గ్రామానికి రావాలంటే మధ్యలో ఉన్న వాగుపై బ్రిడ్జి లేకపోవడంతో 108 వాహనం వాగు వరకు వచ్చి ఆగింది. దీంతో గర్భిణీ గ్రామం నుంచి 1.5 కిలోమీటర్ నడుచుకుంటూ వచ్చి వాగు దాటింది. ఈ సమయంలో వాగులో నీటి ప్రవాహం ఎక్కువగా ఉండటంతో కొంత భయానికి గురైన మహిళకు అంబులెన్స్ ఎక్కే సమయంలో నొప్పులు ఎక్కువయ్యాయి. వెంటనే సిబ్బంది అప్రమత్తమై డెలివరీ చేశారు. ఆడబిడ్డ పుట్టింది. కానీ, మరో శిశువు కడుపులో ఉందని గమనించి వెంటనే జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రికి వచ్చేసరికి పుట్టిన శిశువు మరణించడం, కడుపులో ఉన్న శిశువు పరిస్థితి కూడా కొంత విషమంగా ఉండటంతో వైద్యులు మంచిర్యాల ప్రభుత్వ ఆస్పత్రికి పంపించారు. ఓ వైపు పుట్టిన బిడ్డ చనిపోవడం.. మరో వైపు కడుపులో ఉన్న బిడ్డ పరిస్థితి విషమంగా ఉండటంతో ఆ తల్లి కన్నీరుమున్నీరైంది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వాగుపై బ్రిడ్జి నిర్మించి తమ కష్టాలు తీర్చాలని ఆదివాసీ గ్రామ ప్రజలు కోరుతున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు ఇప్పటికైనా స్పందిస్తారో లేదో చూడాలి.

సీపీగెట్‌లో 61,246 మంది ఉత్తీర్ణత

అమ్మాయిలు 40,677, అబ్బాయిలు 20,569 మంది అర్హత

- పీజీ కోర్సుల్లో 42,192 సీట్లు : ఉన్నత విద్యామండలి చైర్మెన్ లింబాద్రి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కామన్ పోస్ట్ గ్రాడ్యుయేట్ ఎంట్రెన్స్ టెస్ట్ (సీపీగెట్)-2024 ఫలితాలను ఉన్నత విద్యామండలి చైర్మెన్ ఆర్ లింబాద్రి శుక్రవారం హైదరాబాద్‌లో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎనిమిది విశ్వవిద్యాలయాల్లో 51 సబ్జెక్టుల్లో ప్రవేశాలకు గతనెల ఆరు నుంచి 16 వరకు రాతపరీక్షలు జరిగాయని చెప్పారు. సీపీగెట్‌కు 73,342 మంది దరఖాస్తు చేశారనీ, వారిలో 64,765 మంది పరీక్షలు రాశారని వివరించారు. రాసిన వారిలో 61,246 (94.57 శాతం) మంది ఉత్తీర్ణులయ్యారని అన్నారు. ఇందులో 24,935 మంది అబ్బాయిలు దరఖాస్తు చేస్తే, 21,757 మంది పరీక్ష రాశారని చెప్పారు. వారిలో 20,569 (94.54 శాతం) మంది అర్హత సాధించారని వివరించారు. 48,407 మంది అమ్మాయిలు దరఖాస్తు చేయగా, 43,008 మంది పరీక్షలకు హాజరయ్యారని అన్నారు. వారిలో 40,677 (94.58 శాతం) మంది ఉత్తీర్ణత పొందారని చెప్పారు. ఎనిమిది విశ్వవిద్యాలయాల పరిధిలో 278 కాలేజీల్లో వివిధ పీజీ కోర్సుల్లో 42,192 సీట్లు అందుబాటులో ఉన్నాయని వివరించారు.

పీజీలో మిగిలిన సీట్లు 26,692 : పాండురంగారెడ్డి

పీజీ కోర్సుల్లో గత విద్యాసంవత్సరంలో 47,211 సీట్లున్నాయనీ, వాటిలో 20,519 (43.46 శాతం) మంది చేరారని సీపీగెట్ కన్వీనర్ ఐ పాండురంగారెడ్డి చెప్పారు. 26,692 (56.54 శాతం) సీట్లు మిగిలాయని వివరించారు. పీజీ కోర్సుల్లో 42,192 సీట్లున్నాయనీ, ఇంకా పెరిగే అవకాశముందని చెప్పారు. ఈడబ్ల్యూఎస్ కోటా కింద పది శాతం అదనంగా సీట్లు కలుస్తాయని అన్నారు. ఓయూ పరిధిలో కొన్ని కాలేజీల్లో సీట్లు పెరుగుతాయని వివరించారు. మొత్తం 50 వేల సీట్ల వరకు అందుబాటులో ఉంటాయని చెప్పారు.

12 నుంచి సీపీగెట్ కౌన్సెలింగ్ : లక్ష్మినారాయణ

ఈనెల 12 నుంచి సీపీగెట్ కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుందని ఓయూ రిజిస్ట్రార్ లక్ష్మినారాయణ అన్నారు. 21 వరకు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్‌తోపాటు ధ్రువపత్రాల పరిశీలన జరుగుతుందని వివరించారు. 27 నుంచి 30 వరకు వెబ్‌ఆప్షన్ల నమోదుకు అవకాశముంటుందని చెప్పారు. వచ్చేనెల నాలుగున మొదటి విడత సీట్లు కేటాయిస్తామని అన్నారు. అదేనెల తొమ్మిది వరకు కేటాయించిన కాలేజీల్లో రిపోర్టు చేయాలని వివరించారు. వచ్చేనెల 15 నుంచి సీపీగెట్ రెండో విడత కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుందని చెప్పారు. సబ్జెక్టుల వారీగా వివరాల కోసం www.osmania.ac.in, cpget.tsche.ac.in, www.ouadmissions.com వెబ్‌సైట్లను సంప్రదించాలని సూచించారు. విద్యార్థులందరూ కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలతోపాటు విద్యార్హతకు సంబంధించినవి పత్రాలను సిద్ధం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉన్నత విద్యామండలి వైస్ చైర్మెన్ ఎస్కే మహమూద్, కార్యదర్శి శ్రీరాం వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

సీపీగెట్ వివరాలు

వివరాలు	అబ్బాయిలు	అమ్మాయిలు	మొత్తం
దరఖాస్తులు	24,935	48,407	73,342
పరీక్షకు హాజరు	21,757	43,008	64,765
ఉత్తీర్ణత	20,569	40,677	61,246
శాతం	94.54	94.58	94.57

అటవీ హక్కుల చట్టాన్ని

నిర్వీర్యం చేస్తే సహించం

ఆదివాసీల అభివృద్ధే మా ప్రభుత్వ లక్ష్యం

ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకల్లో మంత్రి సీతక్క

గిరిజనుల అభివృద్ధే లక్ష్యంగా కృషి : స్పీకర్ ప్రసాద్‌కుమార్

సాంప్రదాయ వాయిద్యాలు, నృత్యాలతో సందడి



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

యూపీఏ హయాంలో తీసుకొచ్చిన అటవీహక్కుల చట్టానికి తూట్లుపొడిచేందుకు కేంద్రంలోని మోడీ సర్కార్ ప్రయత్నిస్తోందని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ(సీతక్క) ఆందోళన వ్యక్తం చేశారు. ఆ చట్టాన్ని నిర్వీర్యం చేస్తే చూస్తూ ఊరుకోబోమని ఆమె హెచ్చరించారు.ఆదివాసీలు, గిరిజనుల అభివృద్ధే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందని స్పష్టం చేశారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా శుక్రవారం హైదరాబాద్‌లోని బంజారాహిల్స్ కొమరం భీం ఆదివాసీ భవనంలో రాష్ట్ర ప్రభుత్వం, గిరిజన సంక్షేమ శాఖ సంయుక్తంగా నిర్వహించిన వేడుకలకు అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్‌కుమార్‌తో కలిసి మంత్రి సీతక్క హాజరయ్యారు. ఆదివాసీ సాంప్రదాయ వాయిద్యాలు, నృత్యాలతో కళాకారులు మంత్రికి ఘన స్వాగతం పలికారు. అక్కడే ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను తిలకించారు. గిరిజన యోధులైన కొమరం భీం, రాంజీ గోండు విగ్రహాలకు పుష్పాంజలి ఘటించారు. తొలితరం స్వాతంత్ర సమరయోధుడు, ఆదివాసీల ఆరాధ్యుడు రాంజీ గొండు చిత్రపటాన్ని ఆవిష్కరించారు. నీట్ పరీక్షల్లో విశేష ప్రతిభ కనబరిచిన గిరిజన విద్యార్థులను ప్రత్యేకంగా సన్మానించారు. క్రీడల్లో నైపుణ్యం ప్రదర్శిస్తున్న విద్యార్థులను సత్కరించారు. ఆదివాసీ ఫుడ్స్ పేరుతో వ్యాపారం చేస్తున్న చిరు వ్యాపారులను సన్మానించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది బడ్జెట్‌లో ఎస్టీల సంక్షేమం కోసం రూ.17వేల కోట్లకు పైగా నిధులు కేటాయించామని చెప్పారు. గత ప్రభుత్వాల మాదిరిగా కాకుండా వారికి కేటాయించిన నిధులను వారి అభివృద్ధి కోసమే ఖర్చు చేస్తామని హామీ ఇచ్చారు. ఆదివాసీ గూడేలకు అభివృద్ధి ఫలాలు అందిన ప్పుడే సమాజం పురోగమిస్తుందని తెలిపారు. గత ప్రభుత్వంలో ఆదివాసీ గిరిజనులకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు.

ఎక్కడో కొండా కోనల్లో, వాగులు, వంకల వద్ద నివసించే ఆదివాసులు హైదరాబాద్ వంటి నగరాల్లో తమ హక్కులపై చర్చించే స్థాయికి ఎదగడం అభినందనీయమని సీతక్క ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. తమ అభివృద్ధిని నిర్దేశించుకునేలా ఆదివాసీ దినోత్సవాన్ని జరుపుకోవాలని ఆకాంక్షించారు. అయితే గిరిజనులు, ఆదివాసీలు ఎన్నో పోరాటాలు, త్యాగాలు చేసినప్పటికీ...ఆ జాతులు అనుకున్న స్థాయిలో అభివృద్ధి చెందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తరతరాలుగా కులాలు, జాతుల పేర అణగారిన వర్గాలపై అణచివేత కొనసాగిందని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో ఆదివాసీ గిరిజనుల అభివృద్ధి కోసం అవసరమైన ప్రణాళికల ను మేధావులు, ఉన్నతాధికారులు రచిస్తే అమలు చేయడానికి తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఎస్టీల అభ్యున్నతికి అవసరమైన నిధులను కేటాయిస్తామన్నారు. పేదరిక నిర్మూలనే లక్ష్యంగా.. అధికారులు, మేధావులు, ప్రభుత్వం కలిసి పనిచేస్తే సమానత్వం సాధ్యమవుతుందని చెప్పారు. ఆదివాసీ ప్రాంతాల్లో విద్యా, వైద్యం, ఉపాధి, రవాణా, తాగునీరు వంటి మౌలిక సదుపాయాలను అందించే విధంగా కలిసి పనిచేద్దామని పిలుపునిచ్చారు. గత పదేండ్లలో బీఆర్ఎస్ పరిపాలనా తీరు వల్ల ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధికి ఆమడ దూరంలో ఉండిపోయాయని సీతక్క ఆవేదన వ్యక్తం చేశారు. ఐటీడీఏ పరిధిలో అమల్లో ఉన్న జీవో నెంబర్ 3 ను గత ప్రభుత్వం రద్దు చేసిన కారణంగా.. స్థానిక గిరిజనులు ఉద్యోగ అవకాశాలను కోల్పోయారని గుర్తు చేశారు. ఎస్టీలకు 10శాతం రిజర్వేషన్లు ఇచ్చినా కోర్టు కేసుల్లో అవి నలిగిపోయా యన్నారు. బడ్జెట్‌లో గత ప్రభుత్వం వేల కోట్లు కేటాయించినా.. నిధులను పక్కదారి పట్టించి ఆదివాసీలకు తీరని అన్యాయం చేసిందని తెలిపారు. అందుకే గిరిజనులు, ఆదివాసీలను అభివృద్ధిపథంలో నిలిపేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తున్నదని చెప్పారు. బడ్జెట్‌లో కేటాయించిన ప్రతి రూపా యినీ ఏజెన్సీ ప్రాంతాలు, గిరిజన గ్రామాలకు వెచ్చించి ఆదిమ జాతి ప్రజల అభివృద్ధికి తోడ్పాటునిస్తామని చెప్పారు.

మూడో సారి గద్దెనెక్కిన మోడీ ప్రభుత్వం అటవీ హక్కుల చట్టాన్ని సవరించి చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నిస్తోందని మండిపడ్డారు. గ్రామసభల అనుమతులు లేకుండానే ఆదివాసీ గిరిజన ప్రాంతాల్లో యథేచ్ఛగా మైనింగ్ చేసేలా కేంద్రం చట్ట సవరణ చేయడాన్ని మంత్రి తప్పుబట్టారు. ఢిల్లీలో అనుమతి తీసుకుంటే చాలు.. గ్రామ పంచాయతీ అనుమతుల్లేకుండా అటవీ ప్రాంతాల్లో మైనింగ్ విధ్వంసం జరగొచ్చన్న విధంగా కేంద్రం చర్యలున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అటవీ ప్రాంతాల్లో మైనింగ్‌కి విచ్చలవిడిగా అనుమతిస్తున్న కేంద్ర ప్రభుత్వం.. అడవిలో ఉన్న గ్రామాలకు రోడ్లు వేసేందుకు ఎందుకు అనుమతులివ్వడం లేదని ప్రశ్నించారు. కొన్ని కార్పొరేట్ కంపెనీలకు సంపద కట్టబెట్టేందుకు వీలుగా మోడీ సర్కార్ మైనింగ్ అనుమతులను ఇష్టారాజ్యంగా ఇస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది భవిష్యత్ తరాలకు వినాశకరంగా మారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రయత్నాలను అడ్డుకునేందుకు అంతా కలిసి కట్టుగా పోరాటం చేయాల్సిన అవసరముంద న్నారు. ఆదివాసుల మూలంగానే అడవులు మిగులుతున్నాయని చెప్పారు. అడవులను కాపాడుతున్న ఆదివాసీ బిడ్డలపై తప్పుడు ప్రచారాం మానుకో వాలని హితవు పలికారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ ఆది వాసీల అభివృద్ధికి నిరంతరం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని చెప్పారు.

కార్యక్రమంలో ప్రభుత్వ విప్ రామచంద్రు నాయక్, కాంగ్రెస్ ఎమ్మెల్యే మురళి నాయక్, ట్రైకార్ చైర్మెన్ బెల్లయ్య నాయక్, ఆదిలాబాద్ పార్ల మెంటు ఇంచార్జ్ ఆత్రం సుగుణ, గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి డాక్టర్ శరత్, గురుకులాల కార్యదర్శి కె. సీతాలక్ష్మి, ఇతర ఉన్నతాధికారులు, మేడారం సమ్మక్క సారలమ్మ ఆలయ పురోహితులు పాల్గొన్నారు.

పెద్దాపూర్ గురుకులంలో మరో విద్యార్థి మృతి

పక్షం రోజుల్లో రెండు మరణాలు

- ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మరో ఇద్దరు విద్యార్థులు
- సిబ్బంది నిర్లక్ష్యంపై కోరుట్ల ఎమ్మెల్యే ఆగ్రహం
- పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, ప్రభుత్వవిప్ లక్ష్మణ్‌కుమార్



అనిరుధ్ మృతదేహాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సంజయ్



నిజామాబాద్‌లో చికిత్స పొందుతున్న మోక్షిత్

నవతెలంగాణ-మెట్‌పల్లి

జగిత్యాల జిల్లా మెట్‌పల్లి మండలం పెద్దాపూర్ గురుకుల పాఠశాలలో శుక్రవారం మరో విద్యార్థి మృతి చెందాడు. జులై 26న కూడా ఓ విద్యార్థి చనిపోయాడు. ఆ ఘటనను మరువకముందే అస్వస్థతతో మరో విద్యార్థి మృతి చెందడం కలకలం రేపుతోంది. వరుస ఘటనలతో విద్యార్థుల తల్లిదండ్రులు భయాందోళన చెందుతున్నారు. తోటి విద్యార్థులు, పాఠశాల సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం.. రాజన్న సిరిసిల్ల జిల్లా, ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్‌కు చెందిన అడ్మాల కృష్ణారెడ్డి-ప్రియాంక దంపతుల కొడుకు అడ్మాల అనిరుధ్ (11) గురుకుల పాఠశాలలో ఆరో తరగతి చదువుతున్నాడు. గురువారం రాత్రి భోజనం అనంతరం విద్యార్థులందరూ పడుకోగా.. అర్ధరాత్రి 12 గంటల తరువాత అనిరుధ్ కడుపులో నొప్పిగా ఉందని ఏడుస్తూనే తోటి మిత్రులకు చెప్పాడు. ఉదయం 5గంటల సమయంలో వ్యాయామ ఉపాధ్యాయుడు అందరినీ నిద్రలేపారు. కానీ, అనిరుధ్ కడుపులో బాగా నొప్పిగా ఉందంటూ ఏడవడంతో కేర్ టేకర్ మదనయ్య వెంటనే కోరుట్ల ప్రభుత్వాస్పత్రికి తీసుకెళ్లారు. పరిస్థితి విషమంగా ఉండటంతో వైద్యుల సూచన మేరకు అక్కడి నుంచి జగిత్యాల ప్రభుత్వాస్పత్రికి తరలించగా అప్పటికే విద్యార్థి మృతి చెందినట్టు వైద్యులు నిర్ధారించారు. విషయం తెలుసుకున్న విద్యార్థి తల్లిదండ్రులు ఆస్పత్రికి చేరుకొని విగతజీవిగా ఉన్న కొడుకును చూసి బోరున విలపించారు. తమ కొడుక్కు ఎలాంటి అనారోగ్య సమస్యలూ లేవని తల్లిదండ్రులు, బంధువులు తెలిపారు. కాగా, అస్వస్థతకు గురైన అదే తరగతికి చెందిన మరో ఇద్దరు విద్యార్థులు మల్యాల మండలం తక్కళ్లపల్లికి చెందిన హేమంత్, మెట్‌పల్లి మండలం ఆత్మకూరుకు చెందిన మొండి మోక్షిత్‌ను ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ మహిపాల్‌రెడ్డి మెట్‌పల్లి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మోక్షిత్ ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం నిజామాబాద్ ప్రయివేట్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. మెట్‌పల్లి ఆర్డీఓ శ్రీనివాస్ పాఠశాలలోనే ఉండి పరిస్థితిని సమీక్షిస్తున్నారు.

పిల్లలను ఇంటికి తీసుకెళుతున్న తల్లిదండ్రులు



గురుకుల పాఠశాలలో వరుస ఘటనలతో భయాందోళనకు గురైన తల్లిదండ్రులు విద్యార్థులను ఇంటికి తీసుకెళ్తున్నారు. అధికారులు ప్రత్యేక సెలవులు ఇచ్చి.. పాఠశాలలో సమస్యలను పరిష్కరించి, విద్యార్థుల మృతికి కారణాలు తెలుసుకొని, పునరావృతం కాకుండా చర్యలు తీసుకుని భరోసా ఇస్తేనే తిరిగి పాఠశాలకు పంపిస్తామని తల్లిదండ్రులు చెబుతున్నారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ పాఠశాలను సందర్శించి ఘటన వివరాలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి, తల్లిదండ్రుల అనుమానాలను నివృత్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

సిబ్బంది నిర్లక్ష్యంపై ఎమ్మెల్యే సంజయ్ ఆగ్రహం

కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ పాఠశాలను సందర్శించి ఘటనపై ఆరా తీశారు. విద్యార్థి మృతిపై సిబ్బంది నిర్లక్ష్య సమాధానంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సిబ్బందికి పాఠశాలలో జరిగిన విషయం తెలియకపోవడం పట్ల ఎమ్మెల్యే విస్మయం వ్యక్తం చేశారు. విద్యార్థులు చనిపోతున్నా సిబ్బంది తీరులో మార్పు రాలేదన్నారు. విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని అడిషనల్ కలెక్టర్‌ను కోరారు.

ల్యాబ్‌టెక్నీషియన్ గ్రేడ్-2 పోస్టులకు 282 మంది ఎంపిక : టీజీపీఎస్సీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రజారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ, మెడికల్ ఎడ్యుకేషన్‌లో ల్యాబ్‌టెక్నీషియన్ గ్రేడ్-2 పోస్టులకు తాత్కాలికంగా 282 మంది అభ్యర్థులను ఎంపిక చేశామని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) ప్రకటించింది. ఈ మేరకు టీజీపీఎస్సీ కార్యదర్శి ఈ నవీన్ నికోలస్ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ పోస్టులకు ఎంపికైన అభ్యర్థులకు రీలింక్విష్‌మెంట్ (ఒకటి కంటే ఎక్కువ పోస్టులకు ఎంపికై వాటిలో ఒక పోస్టును ఉంచుకుని మిగిలిన వాటిని వదులుకోవడం) సౌకర్యం కల్పించామని, పది మంది వినియోగించుకున్నారని తెలిపారు.తర్వాత ల్యాబ్‌టెక్నీషియన్ గ్రేడ్-2 పోస్టులకు 282 మంది అభ్యర్థులను ఎంపిక చేశామని తెలిపారు. జాబితాను www.tspsc.gov.in వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉందని వివరించారు. 200 ల్యాబ్‌టెక్నీషియన్ గ్రేడ్-2 పోస్టుల భర్తీకి 2017, డిసెంబర్ 18న నోటిఫికేషన్‌ను టీజీపీఎస్సీ జారీ చేసిన విషయం తెలిసిందే.

పెట్టుబడులకు ముందుకు రండి

ఐటీ కంపెనీలకు సీఎం రేవంత్‌రెడ్డి పిలుపు



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తెలంగాణలో పెట్టుబడులకు ముందుకు రావాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అమెరికాలోని ఐటీ సర్వీసెస్ కంపెనీల ప్రతినిధులకు పిలుపునిచ్చారు. హైదరాబాద్ అభివృద్ధిలో భాగంగా చేపడుతున్న ప్రాజెక్టుల్లో ప్రవాసులు భాగస్వామ్యం కావాలని కోరారు. శుక్రవారం అమెరికాలో ఐటీ సంస్థల అసోసియేషన్ ఐటీ సర్వ్ అలయన్స్ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్‌బాబు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. 'ఎన్నో ఏండ్లుగా కష్ట పడి చారిత్రాత్మకమైన హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్‌ను నిర్మించుకున్నాం. ఇప్పుడు మనందరం కలిసి ప్రపంచ స్థాయి నాలుగో నగరంగా ఫ్యూచర్ సిటీని తయారు చేసుకుంటున్నాం. హైదరాబాద్లో ఇప్పుడు మీరు పెట్టుబడి పెట్టే ప్రతి రూపాయి తప్పకుండా మీ భవి ష్యత్తుకు పెట్టుబడిగా ఉపయోగపడుతుంది' అని భరోసానిచ్చారు. మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. రాబోయే దశాబ్దంలో హైదరాబాద్‌ను పునర్నిర్మించే భారీ వ్యూహం తో తమ ప్రభుత్వం ఫ్యూచర్ సిటీ, మెట్రో విస్తరణ, మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టులను చేపట్టిందన్నారు. హైదరాబాద్ అర్టిఫిషియల్ ఇంటెలి జెన్స్ టెక్నాలజీ సెంటర్‌గా అభివృద్ధి చెందుతుందనీ, ప్రపంచ స్థాయి ప్రమాణాలున్న భవిష్యత్తు నగరంగా మారుతుందని చెప్పారు. హైదరాబాద్‌తో పాటు టైర్ 2 పట్టణాల్లోనూ సేవా రంగాలను వృద్ధి చేయటంతో పాటు తయారీ రంగాన్ని విస్తరించి అన్ని ప్రాంతాల అభివృద్ధికి సమతు ల్యత పాటిస్తున్నామని చెప్పారు. రాబోయే దశాబ్దంలో తెలంగాణ ఆర్థిక వ్యవస్థను ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దా లని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యంగా ఎంచుకున్నారనీ, ఈ వృద్ధిని సాధించేందుకు అందరూ కలిసి రావాలని శ్రీధర్‌బాబు పిలుపునిచ్చారు.

ఐటీ సర్వ్ అలయెన్స్ వార్షికోత్సవానికి సీఎంకు ఆహ్వానం


అమెరికాలోని అన్ని ప్రతిష్టాత్మక ఐటీ కంపెనీల గొంతుకగా ఈ అలయెన్స్‌కు ప్రత్యేక గుర్తింపు ఉంది. ఈ ఏడాది చివర్లో వేగాస్‌లో ఐటీ సర్వ్ అలయెన్స్ తమ వార్షిక ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తోంది. అమెరికా మాజీ అధ్యక్షులు సహా పలువురు పేరొందిన లీడర్లు ఈ ఉత్సవాల్లో పాల్గొంటారు. బిల్ క్లింటన్, బుష్, హిల్లరీ క్లింటన్, స్టీవ్ ఫోర్బ్స్ లాంటి ప్రపంచ దిగ్గజాలు హాజరవుతారు. ఈ ఉత్సవాలకు హాజరుకావాలని అలయెన్స్ ప్రతినిధులు సీఎం ఏ.రేవంత్ రెడ్డిని ఆహ్వానించారు.

క్రికెటర్ సిరాజ్‌కు ఇంటి స్థలం .. జీవో జారీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

టీ20 ప్రపంచకప్‌లో విజేతగా నిలిచిన భారత జట్టు సభ్యులు, పేసర్ మహ్మద్ సిరాజ్‌కు ఇంటి స్థలం కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జూబ్లీహిల్స్‌లో 600 చదరపు గజాల స్థలాన్ని కేటాయించింది. టీ20 ప్రపంచకప్ సాధించిన తర్వాత హైదరాబాద్ చేరుకున్న సిరాజ్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.

ఆయనకు టీమ్ ఇండియా జెర్సీని కూడా బహూకరించాడు. సిరాజ్‌ను అభినందించిన సీఎం హైదరాబాద్‌లో ఇంటిస్థలం, ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఇంటి స్థలం కేటాయిస్తూ జీవో జారీ చేసింది.



హక్కులను కాపాడండి

పార్లమెంట్ సభ్యులు, రాజకీయ పార్టీలకు జర్నలిస్టు సంఘాల పిలుపు

న్యూఢిల్లీ : పెరుగుతున్న ముప్పుల నుంచి పత్రికా స్వేచ్ఛను, జర్నలిస్టు హక్కులను కాపాడేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని పార్లమెంట్ సభ్యులు, రాజకీయ పార్టీలకు నేషనల్ అలయన్స్ ఆఫ్ జర్నలిస్ట్స్ (ఎన్ఏజే), ఢిల్లీ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (డీయూజే), ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజెఎఫ్), దేశవ్యాప్తంగా ఉన్న అనుబంధ సంఘాలు పిలుపునిచ్చాయి. ఈ మేరకు 13 డిమాండ్లతో చార్టర్‌ను విడుదల చేశాయి. తాజా 18వ లోక్‌సభ ఏర్పడిన తరువాత ప్రస్తుతం తొలి బడ్జెట్ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో ఈ డిమాండ్లను విడుదల చేశాయి. 17వ లోక్‌సభలో కాకుండా ఈ కొత్త లోక్‌సభలో ఏ పార్టీకి సొంతంగా మెజారిటీ లేదని, కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వం ఉందని గుర్తు చేశాయి. దేశంలో పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు దేశ ప్రజలు నిర్ణయాత్మక తీర్పు ఇచ్చారని ప్రొఫెషనల్ జర్నలిస్టుల ట్రేడ్ యూనియన్లుగా తాము బలంగా విశ్వసిస్తున్నట్లు సంఘాలు పేర్కొన్నాయి. ప్రతీ ప్రజాస్వామ్య వ్యవస్థలోనూ మీడియా, జర్నలిజం నిర్మాణాత్మక పాత్ర పోషిస్తాయని మనందరికి తెలుసునని తెలిపాయి. అయితే దురదృష్టవశాత్తూ గత పదేండ్లుగా దేశంలో భావ ప్రకటనా స్వేచ్ఛ, పత్రికా స్వేచ్ఛపై దాడులు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశాయి. దేశంలో ప్రజాస్వామ్య సంప్రదాయాలను పునరుద్ధరింపచేసేందుకు తాజా ఎన్నికల్లో ప్రజలు నిర్ణయాత్మక తీర్పు ఇచ్చినప్పటికీ మీడియాపై దాడి మాత్రం యథాతథంగా కొనసాగుతోందని ఆందోళన వెలుబుచ్చాయి. కాబట్టి దేశంలో పత్రికా స్వేచ్ఛ, భావప్రకటనా స్వేచ్ఛ, జర్నలిస్టు హక్కులను ప్రభావితం చేసే తీవ్రమైన సమస్యలను మీ దృష్టికి తీసుకొస్తున్నట్లు, వీటిని పార్లమెంట్‌లో లేవనెత్తాలని ఎంపీలను, రాజకీయ పార్టీలను జర్నలిస్టు సంఘాలు అభ్యర్థించాయి. ముఖ్యంగా సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లు, చిన్న, స్వతంత్ర వార్తా ప్రసారకర్తలను నియంత్రించడానికి ఉద్దేశించిన బ్రాడ్‌కాస్టింగ్ సర్వీసెస్ (రెగ్యులేషన్) బిల్లు 2023 యొక్క తాజా ముసాయిదాలోని వివాదాస్పద, రహస్య నిబంధనలపై చర్చలు నిర్వహించాలని జర్నలిస్టుల యూనియన్‌లు ఎంపీలు, పార్టీలకు పిలుపునిచ్చాయి. అలాగే జర్నలిస్టులపై దుర్వినియోగం అవుతున్న రాజద్రోహం, పరువు నష్టం, ఉపా వంటి అన్ని చట్టాలపై సమీక్షించి, వాటి రద్దు చేయాలని డిమాండ్ చేశాయి. అక్రిడేషన్ ఉన్న మీడియా వ్యక్తులకు విరివిగా ప్రవేశం కల్పించాలని కోరాయి. అదేవిధంగా మొదటి, రెండో ప్రెస్ కమిషన్ల తరహాలో స్వతంత్ర మీడియా కౌన్సిల్‌ను, మీడియా కమిషన్ ఆఫ్ ఇండియాను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశాయి. అలాగే కేంద్రం కొత్తగా తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే కొన్ని ఏండ్ల నుంచి వేతనాల పెరగక సమస్యలు ఎదుర్కొంటున్న ఉద్యోగులకు ఉపశమనం కలిగించే విధంగా తాజా వేజ్ బోర్డును ఏర్పాటు చేయాలని, గౌరవప్రదమైన పెన్షను, రిస్క్ ఇన్సూరెన్స్ స్కీమ్‌ను కూడా కల్పించాలని కోరాయి. రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్‌లో పొందుపర్చిన అన్ని భాషలను ప్రోత్సహించేలా ప్రభుత్వ చర్యలు ఉండాలని డిమాండ్ చేశాయి. జర్నలిస్టులను ఏకపక్ష అరెస్టులు, విచారణ నుంచి రక్షించడానికి ఒక ప్రత్యేక చట్టాన్ని డిమాండ్ చేశాయి. ఇంటర్నెట్ నిషేధం చట్టాన్ని దుర్వినియోగాన్ని అరికట్టాలని డిమాండ్ చేశాయి. ఫ్రీలాన్స్ జర్నలిస్టులు, స్ట్రింగర్లు, కన్సల్టెంట్ల సంక్షేమం, సామాజిక భద్రతకు సరైన చట్టపరమైన నిబంధనలు రూపొందించాలని సంఘాలు డిమాండ్ చేశాయి.

యూట్యూబ్‌పై పెత్తనమా?

(మొదటిపేజీ తరువాయి)

బ్రాడ్‌కాస్టర్లుగా ఈ ముసాయిదా బిల్లు పరిగణిస్తోంది. తద్వారా వివిధ వేదికలు, మాధ్యమాలకు చెందిన డిజిటల్ రూపకర్తల కోసం నూతన నిబంధనలు, నియమాలను నిర్దేశిస్తోంది. ఈ బిల్లుతో సంబంధమున్న కీలక భాగస్వాములకు దాని ముసాయిదాను అందజేయకపోవడంపై కూడా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

పాత్రికేయుల సమావేశంలో రవిష్ కుమార్‌తో పాటు పాల్గొన్న 'క్వింట్' సహ-వ్యవస్థాపకురాలు, డిజిపబ్ ప్రధాన కార్యదర్శి రితూ కపూర్, 'ది కారవాన్' సంపాదకుడు, ఎడిటర్స్ గిల్డ్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు అనంత్ నాథ్, ఇంటర్నెట్ ఫ్రీడమ్ ఫౌండేషన్ సహ-వ్యవస్థాపకుడు, న్యాయవాది అపర్ గుప్తా కూడా బిల్లుపై ఆందోళన వ్యక్తం చేశారు. బిల్లుపై సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖను సంప్రదించేందుకు డిజిపబ్ ప్రయత్నిస్తోందని, అయితే ఎన్ని లేఖలు రాసినా సమాధానం లేదని రితూ కపూర్ చెప్పారు.

గత కొన్ని సంవత్సరాలలో ఐటీ నిబంధనలు, డాటా రక్షణ చట్టం, టెలికం బిల్లు, నూతన ప్రెస్ చట్టం, నూతన క్రిమినల్ చట్టాలు వంటి విధానాలు, చట్టాలు ప్రవేశపెట్టిన నేపథ్యంలో ప్రసార బిల్లును పరిశీలించాల్సిన అవసరం ఏర్పడిందని అనంత్ నాథ్ తెలిపారు. సమాచారాన్ని నియంత్రించేందుకు, అందులో మార్పులు చేసేందుకు తీసుకొస్తున్న వ్యవస్థలో ప్రసార బిల్లు కేవలం ఒక భాగం మాత్రమేనని అన్నారు. 'ఇప్పటికే ఐదు వేర్వేరు చట్టాలు, చర్యల ద్వారా సమాచారాన్ని నియంత్రిస్తున్నారు. ఇదెలా ఉందంటే ఎవరైనా ప్రతిపక్ష పార్టీ నాయకుడిని జైలులో పెట్టారనుకోండి. సీబీఐ కేసులో ఆయనకు బెయిల్ వచ్చినా ఐటీ, ఈడీ కేసులు ఉంటాయి కదా..! అచ్చం అలాగే వుంది.' అని వ్యాఖ్యానించారు. నియంత్రణ విషయంలో తుది నిర్ణయం ప్రభుత్వానికి వదిలేయకూడదని అన్నారు. ఏదైనా నియంత్రణ అవసరమైతే అది స్వీయ నియంత్రణే అయి ఉండాలని, దానికి మించి ఇతర నియంత్రణ వ్యవస్థలు ఉండకూడదని చెప్పారు.

ముసాయిదా బిల్లును కేవలం కొందరికి మాత్రమే పంపడంపై వక్తలు అభ్యంతరం వ్యక్తం చేశారు. బిల్లును ఎవరెవరికి పంపారో సాధ్యమైనంత త్వరగా బహిర్గతం చేయాలని, ముసాయిదా బిల్లును ప్రజలకు అందుబాటులో ఉంచాలని రవిష్ కుమార్ కోరారు. లోక్‌సభ ఎన్నికల తర్వాత జరిపిన సర్వేలు, వచ్చిన వ్యాఖ్యలు డిజిటల్ జర్నలిస్టుల సత్తా ఏపాటిదో, వారి ప్రభావం ఎంతో నిరూపించాయని రితూ కపూర్ గుర్తు చేశారు. ఎన్నికల తరుణంలోనే ముసాయిదాను తీసుకొచ్చారన్న వాస్తవాన్ని విస్మరించకూడదని చెప్పారు. తమ ఆందోళన కేవలం బిల్లుపై మాత్రమే కాదని, దానిని తీసుకొచ్చిన తీరుపై కూడా అని తెలిపారు. 'గత కొన్ని సంవత్సరాలుగా మీడియా సంస్థలు, యూట్యూబ్ ఛానల్స్‌పై దాడులు జరుగుతున్నాయి. ఎలాంటి హెచ్చరికలు లేకుండా చర్యలు తీసుకుంటున్నారు. ఈ బిల్లు సెన్సార్‌షిప్‌కు దారితీస్తుందేమోనన్నదే మా ఆందోళన' అని ఆమె అన్నారు. గ్రామాల్లో సైతం యూట్యూబ్ ద్వారా లక్షలాది మంది క్రియేటర్లు కార్యక్రమాలు రూపొందిస్తూ డబ్బు సంపాదించుకుంటున్నారని, లఢక్ నుండి కన్యాకుమారి వరకూ ప్రతి యూట్యూబర్‌పై ఈ బిల్లు దాడి చేస్తుందని రవిష్ కుమార్ చెప్పారు. 'సమాచారాన్ని మదింపు చేసేందుకు కమిటీని ఏర్పాటు చేసుకోవడం ప్రతి యూట్యూబర్‌కు ఎలా సాధ్యం? అలాగే ఫిర్యాదుల కోసం అధికారిని ఎలా నియమించుకోగలరు? మా వంటి వ్యక్తులకు యూట్యూబే వేదిక. ప్రధాన స్రవంతి మీడియా మాకు ఉద్యోగాలు ఇవ్వలేదు. మా నోరు మూసే మార్గం కోసం ప్రభుత్వం అన్వేషిస్తోంది. అయితే వారు తెలుసుకోవాల్సిన విషయం ఒకటుంది. యూట్యూబ్ ద్వారా మేమే దాని నోరు మూయించగలం. మీడియా వార్తలపై వారు దృష్టి కేంద్రీకరించి, పరిశీలించి ఉంటే పరిస్థితి మరింత మెరుగ్గా ఉండేది. బడా మీడియా సంస్థలు ఈ బిల్లుపై ఎందుకు నోరు మెదపడం లేదు? తమ భావ ప్రకటనా స్వేచ్ఛపై వారికి ఆందోళన లేదా?' అని ప్రశ్నించారు. లక్షలాది మంది యువత ప్రజా ప్రయోజనాలకు సంబంధించిన వార్తలను కోరుకుంటున్నారని, అందుకే వారు డిజిటల్ రూపకల్పన వైపు మళ్లి యూట్యూబ్ సంస్థలను ఏర్పాటు చేసుకుంటున్నారని రవిష్ కుమార్ తెలిపారు. యూట్యూబ్ నుండే వాస్తవ సమాచారాన్ని ప్రజలు కోరుకుంటున్నారని చెప్పారు. దీంతో ఇప్పుడు ప్రభుత్వం తమను నియంత్రించాలని అనుకుంటోందని, ఇబ్బందుల కారణంగా గోడీ మీడియా వెబ్‌సైట్ల నుండి వైదొలిగిన లక్షలాది మందిని తిరిగి వాటిలోకి పంపుతున్నారని ఆయన అన్నారు.



వాయనాడ్ బాధిత కుటుంబాలకు

రూ. 10 వేల తక్షణ సాయం

తిరువనంతపురం : వాయనాడ్ జిల్లాలోని ముండక్కై, చురల్‌మల కొండచరియలు విరిగిపడిన ఘటనలో ప్రతీ బాధిత కుటంబానికి రూ. 10 వేల తక్షణ ఆర్థిక సాయం అందచేస్తామని ముఖ్యమంత్రి పినరయి విజయన్ ప్రకటించారు. ముండక్కై, చురల్ మాల ప్రాంతంలో విపత్తు వల్ల నష్టపోయిన వారందరికీ ఈ సహాయం అందుతుందని, ప్రమాదంలో కట్టుబట్టలతో ప్రాణాలతో మిగిలిన వారికి రాష్ట్ర ప్రభుత్వం ఈ తక్షణ సాయం చేస్తుందని ముఖ్యమంత్రి చెప్పారు. దీని ప్రకారం ప్రస్తుతం పునరావాస శిబిరంలో ఉంటున్న ఒక్కో కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయంగా పది వేల రూపాయలు అందజేస్తారు.

మరో నాలుగు మృతదేహాలు లభ్యం

కొండచరియలు విరిగిపడిన ఘటనలో శుక్రవారం మరో నాలుగు మృతదేహాలు లభ్యమయ్యాయి. కాంతన్‌పర, సూచిపర కలిసే అనకాప్‌లో ఈ మృతదేహాలను గాలింపు బృందం గుర్తించింది. మృతదేహాలు గుర్తుపట్టలేని విధంగా ఉన్నాయని బృందం తెలిపింది. కాగా, మృతదేహాలను గుర్తించిన ఈ ప్రాంతం పూర్తిగా అటవీప్రాంతం. నిటారుగా ఉన్న కొండలు, జలపాతాలు ఉన్న ఈ ప్రాంతంలో గాలింపు చర్యలు కష్టంగా మారాయి. అయినా అటవీ శాఖ, పోలీసులు, అగ్నిమాపక దళం, ఎన్‌డీఆర్ఎఫ్ అధికారులు, వాలంటీర్లు ఆ ప్రాంతంలో సోదాలు కొనసాగిస్తున్నారు. ఈ ప్రాంతంలో మరిన్ని మృతదేహాలు లభ్యమయ్యే అవకాశం ఉందని నిర్ధారణ కావడంతో సోదాలు ముమ్మరం చేశారు. అలాగే, కొండచరియలు విరిగిపడిన పుంఛిరిమట్టు, ముండక్కై, చురల్‌మల తదితర ప్రాంతాల్లోనూ పెద్దఎత్తున సోదాలు కొనసాగుతున్నాయి.

బుద్ధదేవ్‌కు సీఐటీయూ, వ్యకాస నేతల నివాళి




నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

సీపీఐ(ఎం) నేత, పశ్చిమబెంగాల్ మాజీ సీఎం బుద్ధదేవ్ భట్టాచార్య మృతి పట్ల సీఐటీయూ, వ్యవసాయ కార్మిక సంఘం నేతలు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. శుక్రవారం కోల్‌కతాలో ఆయన భౌతికకాయంపై అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బి.వెంకట్, సీఐటీయూ జాతీయ కోశాధికారి ఎం.సాయిబాబు, రాష్ట్ర అధ్యక్షులు చుక్కరాములు, ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, తదితరులు పుష్పగుచ్ఛాన్ని వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..బుద్ధదేవ్‌తో తమకున్న అనుభవాలను పంచుకున్నారు. పశ్చిమబెంగాల్ వామపక్ష సంఘటన ప్రభుత్వంలో మూడు దశాబ్దాల పాటు మంత్రిగా, ముఖ్యమంత్రిగా విధానాల రూపకల్పనలో బుద్ధదేవ్ విశిష్ట పాత్ర పోషించారని కొనియాడారు. కార్మికులకు, వ్యవసాయ కార్మికులకు అనుకూలంగా అనేక చట్టాలు చేసి అండగా నిలిచారని చెప్పారు. పారిశ్రామికీకరణకు, కార్మిక హక్కుల కోసం అలుపెరుగని కృషి చేసిన విషయాన్ని గుర్తుచేశారు. పార్టీ విలువలకు కట్టుబడి పద్మవిభూషణ్ లాంటి పురస్కారాలను సైతం తృణీకరించిన గొప్ప నేత అని కొనియాడారు. ఆయన తణీకరించిన గొప్ప నేతని కొనియాడారు. ఆయన కన్నుమూత పశ్చిమ బెంగాల్ కమ్యూనిస్టు, వామపక్ష ఉద్యమంతో పాటు దేశంలో జరుగుతున్న వామపక్ష పునరేకీకరణ ఉద్యమాలకు తీరని లోటన్నారు. ఆయన లేని లోటుని ఎవరూ పూడ్చలేరని చెప్పారు. ఆయన మరణం పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. బుద్ధదేవ్ భట్టాచార్య భౌతికకాయాన్ని సందర్శించి నివాళి అర్పించిన వారిలో సీఐటీయూ ఆలిండియా కౌన్సిల్ సభ్యులు ఎస్వీ రమ, పి.జయలక్ష్మీ, భూపాల్, జె.వెంకటేష్, ఎం.పద్మశ్రీ, కళ్యాణం వెంకటేశ్వరరావు, జె.మల్లికార్జున్, టి.వీరారెడ్డి, కె.ఈశ్వర్ రావు, ఆర్.కోటంరాజు, వంగూరు రాములు, వీఎస్.రావ్, బి.మధు, జె.చంద్రశేఖర్, ఆర్.త్రివేణి, ఎ.నాగేశ్వరరావు ఉన్నారు.

స్వేచ్ఛా ప్రపంచంలోకి మనీశ్ సిసోడియా

- సుప్రీం బెయిల్ మంజూరు
- శిక్ష పేరుతో బెయిల్‌ను నిలుపుచేయలేం
- సీబీఐ, ఈడీలనుద్దేశించి కీలక వ్యాఖ్యలు
- నియంతృత్వానికి చెంప పెట్టు : ఆప్



న్యూఢిల్లీ : ఢిల్లీ మద్యం విధానం కేసులో మనీ లాండరింగ్ అభియోగాలను ఎదుర్కొంటున్న ఆప్ నేత, ఢిల్లీ డిప్యూటీ ముఖ్యమంత్రి మనీశ్ శిసోడియాకు సుప్రీం కోర్టు శుక్రవారం బెయిల్ మంజూరు చేసింది. ఆ వెంటనే ఆయన తీహార్ జైలు నుండి విడుదలయ్యారు. ఈ కేసులో గతేడాది ఫిబ్రవరిలో ఆయనను సిబిఐ అరెస్టు చేసింది. దాదాపు 17 నెలలుగా ఆయన జైల్లోనే వున్నారు. ఈ నేపథ్యంలో ఆయన బెయిల్‌పై విచారణ సందర్భంగా సుప్రీం సీబీఐ,ఈడీలనుద్దేశించి కీలక వ్యాఖ్యలు చేసింది. వ్యక్తిగత స్వేచ్ఛకు సంబంధించి ప్రతి రోజూ కీలకమైనదేనని, లెక్కలోకి వస్తుందని పేర్కొంది. సత్వర విచారణ, వ్యక్తిగత స్వేచ్ఛ హక్కులు అత్యంత పవిత్రమైనవని వ్యాఖ్యానించింది. ఒక వ్యక్తి చేసిన నేరం చాలా తీవ్రమైనదన్న కారణంగా ఆ వ్యక్తికి శిక్షగా బెయిల్‌ను నిలుపుచేయలేమని పేర్కొంది. అపరిమితమైన కాలం ఆయనను జైల్లో వుంచడం వల్ల రాజ్యాంగంలోని 21వ అధికరణ కింద ఆయన స్వేచ్ఛ హక్కు ఉల్లంఘించబడిందని జస్టిస్ గవాయ్ వ్యాఖ్యానించారు.

ఈడీ, సీబీఐలు దాఖలు చేసిన కేసుల్లో శిసోడియాకు బెయిల్ మంజూరు చేస్తూ సుప్రీం ఉత్తర్వులు జారీ చేసింది. రూ.10లక్షల పూచీకత్తుపై ఆయనను విడుదల చేయాలని ఆదేశించింది. ఆప్ నేత తన పాస్‌పోర్ట్‌ను అప్పగించాలని, ప్రతి సోమవారం పోలీసు స్టేషన్‌కు వచ్చి రిపోర్ట్ చేయాలని ఆదేశాలు జారీ చేసింది.

ఢిల్లీ సెక్రెటేరియట్‌కు వెళ్లకుండా శిసోడియాను నిషేధించాలని ఈడీ, సీబీఐ చేసిన అభ్యర్థనను జస్టిస్ గవాయ్ తోసిపుచ్చారు. సమాజంలో ఆయనకు లోతైన మూలాలు వున్నాయని, ఆయన ఎక్కడకూ పారిపోలేరని, సాక్షలను లేదా సాక్ష్యాధారాలను ప్రభావితం చేయలేరని కోర్టు పేర్కొంది. విచారణ సమీప భవిష్యత్తులో ముగిసే అవకాశాలు అస్సలు కనిపించడం లేదని పేర్కొంది. 493మంది సాక్షులు వున్నారని,వెయ్యికి పైగా డాక్యుమెంట్లు వున్నాయని, వాటికి సంబంధించి లక్షకు పైగా పేజీలు వున్నాయని అన్నారు.

విచారణను జాప్యం చేయడానికి విచారణా కోర్టులో పనికిమాలిన దరఖాస్తులను శిసోడియా దరఖాస్తు చేశారని ఈడీ, సీబీఐలు చేసిన వాదనను కోర్టు కొట్టిపారేసింది. సీబీఐ కేసులో 13, ఈడీ కేసులో 14 అప్లికేషన్లు ఆయన పెట్టుకున్నారని జస్టిస్ గవాయ్ తెలిపారు. అనారోగ్యంతో వున్న తన భార్యను చూసేందుకు అనుమతి కోరడం, గల్లంతైన డాక్యుమెంట్లకు సంబంధించిన సమాచారం వరకు అనేక అంశాలపై ఆయన అప్లికేషన్లు పెట్టారని చెప్పారు. విచారణా కోర్టు వీటన్నింటినీ అనుమతించిందని, ఏ ఒక్కదాన్ని పనికిరానిదని కొట్టివేయలేదని జస్టిస్ గవాయ్ గుర్తు చేశారు. గతేడాది ఫిబ్రవరి 26న ఆప్ నేతను సీబీఐ అరెస్టు చేసింది. మార్చి 9న ఈడీ మనీ లాండరింగ్ కేసులో అరెస్టు చేసింది.

17నెలల తర్వాత జైలు నుంచి..

ఎలాంటి విచారణ లేకుండా 17నెలల పాటు జైల్లో మగ్గిన మనీశ్ శిసోడియా, సుప్రీం ఉత్తర్వులు వెలువడిన వెంటనే శుక్రవారం సాయంత్రం తీహార్ జైలు నుంచి విడుదలై స్వేచ్ఛా వాయువులు పీల్చుకున్నారు. ఈ ఉత్తర్వుల తర్వాత బాబా సాహెబ్ అంబేద్కర్‌కు రుణపడినట్టు భావిస్తున్నానని శిసోడియా వ్యాఖ్యానించారు. పెద్దసంఖ్యలో ఆప్ మద్దతుదారులు జైలు వద్దకు చేరుకుని తమ ప్రియతమ నేతకు స్వాగతం పలికారు. జైలు బయట వారినుద్దేశించి శిసోడియా మాట్లాడారు. ఢిల్లీ ప్రజల సంక్షేమం కోసం నేను బయటకు వచ్చానని వ్యాఖ్యానించారు. ఇన్ని నెలల పోరాటంలో ఇంతమంది తనతో వున్నందుకు ఆనందంగా వుందని అన్నారు. కేజ్రివాల్, కేజ్రివాల్ అన్న నినాదాల మధ్య ఆయన మాట్లాడారు. నియంతృత్వానికి చెంపపెట్టుగా, రాజ్యాంగమన్న అధికారాన్ని ఉపయోగించిన సమున్నత న్యాయస్థానానికి తాను కృతజ్ఞుడినని వ్యాఖ్యానించారు.రాజ్యాంగం, ప్రజాస్వామ్యం ఈ రెండింటి శక్తి సామర్ధ్యాల వల్లనే తాను బెయిల్ పొందగలిగానని పేర్కొన్నారు. మన నేత అరవింద్ కేజ్రివాల్ కూడా ఇదే అధికారంతో బయటకు వస్తారని ఆకాంక్షించారు.

"ఈనాడు నిజం గెలిచింది. అంతిమంగా గెలుపు సాధించేది నిజమొక్కటే." అని ఢిల్లీ ముఖ్యమంత్రి అధికార హ్యాండిల్ అయిన టీమ్ కేజ్రివాల్ ఎక్స్‌లో పోస్టు చేసింది. ఇదే కేసులో కేజ్రివాల్ కూడా తీహార్ జైల్లోనే వున్నారు.

ముగిసిన పార్లమెంట్ సమావేశాలు

(మొదటిపేజీ తరువాయి)

పార్లమెంట్ సమావేశాలు జరగాల్సి ఉంది. కానీ శుక్రవారంతోనే పార్లమెంట్ సమావేశాలను ముగించేశారు.

లోక్‌సభ 136 శాతం ఉత్పాదకత జరిగింది. అలాగే 115 గంటల పాటు కార్యకలాపాలు జరిగాయి. కేంద్ర బడ్జెట్‌పై 27.19 గంటల పాటు చర్చ జరిగింది. 181 మంది సభ్యులు ఈ చర్చలో పాల్గొన్నారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ జులై 30న చర్చకు సమాధానమిచ్చారు. జులై 30 నుంచి ఆగస్టు 5 వరకు ఎంపిక చేసిన మంత్రిత్వ శాఖలు, డిపార్ట్‌మెంట్ల డిమాండ్స్ అండ్ గ్రాంట్స్‌పై చర్చ జరిగింది. అనంతరం డిమాండ్స్ అండ్ గ్రాంట్స్‌ను ఆమోదించారు. ఆగస్టు 5న కేంద్ర బడ్జెట్‌కు సంబంధించిన బిల్లును లోకసభ ఆమోదించింది.

ఈ సమావేశాల్లో 12 బిల్లులు ప్రవేశపెట్టగా, నాలుగు బిల్లులు ఆమోదం పొందాయి. ఫైనాన్స్ బిల్లు, కేటాయింపు బిల్లు, జమ్మూ కాశ్మీర్ విభజన బిల్లు, ఇండియన్ ఎయిర్‌క్రాఫ్ట్ బిల్లును ఆమోదించారు. 15 రోజుల పాటు జరిగిన ఈ సమావేశంలో 86 ప్రశ్నలను సభ్యులు సభలోనే అడగగా, కేంద్ర మంత్రులు సమాధానం ఇచ్చారు. అలాగే వివిధ అత్యవసర, ప్రజా ప్రాముఖ్యత కలిగిన 400 అంశాలను సభ్యులు లేవనెత్తారు. రూల్ 377 కింద 358 అంశాలను లేవనెత్తారు. 73ఏ కింద 25 స్టేట్‌మెంట్‌లు, ప్రభుత్వ పనికి సంబంధించి పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి రెండు స్టేట్‌మెంట్‌లు, బంగ్లాదేశ్, ఒలింపిక్స్‌లో రెజ్లర్ వినేష్ ఫోగట్ అనర్హత వంటి మూడు అంశాలపై సంబంధిత మంత్రులు స్టేట్‌మెంట్లు సహా మొత్తం 30 స్టేట్‌మెంట్‌లు ఇచ్చారు.

ఒలింపిక్ క్రీడల కోసం ఇండియా సన్నాహాలకు సంబంధించి రూల్ 193 కింద స్వల్పకాలిక చర్చ జరిగింది. దేశంలోని వివిధ ప్రాంతాల్లో కొండచరియలు విరిగిపడటం, వరదల కారణంగా ప్రాణ, ఆస్తి నష్టంపై రూల్ 197 కింద కాలింగ్ అటెన్షన్ మోషన్‌పై చర్చ జరిగింది. ఈ సమావేశాల్లో 65 ప్రయివేట్ బిల్లులను ప్రవేశపెట్టారు. దేశంలో విమానచార్జీల నియంత్రణకు తగిన చర్యలపై ఎంపీ షఫీ పరంబిల్ ప్రవేశపెట్టిన ప్రయివేట్ మెంబర్ బిల్లుపై చర్చ జరిగింది.



రాజ్యసభలో కేంద్ర బడ్జెట్‌పై 21.48 గంటల పాటు చర్చ జరిగింది. వ్యవసాయం, పట్టణ వ్యవహారాలు, విద్యుత్ మంత్రిత్వ శాఖలు, డిపార్ట్‌మెంట్ల డిమాండ్స్ అండ్ గ్రాంట్స్‌పై చర్చ జరిగింది. బంగ్లాదేశ్ పరిస్థితులపై కేంద్ర మంత్రి స్టేట్‌మెంట్ ఇచ్చారు. రాజ్యసభ మొత్తం 90.35 గంటల పాటు లోక్‌సభ కార్యకలాపాలు జరిగాయి. ఈ పార్లమెంట్ సమావేశాలను నీట్ లీకేజీ వ్యవహారం, రైల్వే భద్రత, ధరలు పెరుగుదల తదితర అంశాలు ఉభయ సభలను కుదిపేశాయి.

విద్యా మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు వ్యతిరేకంగా జైరాం రమేష్ ప్రివిలేజ్ మోషన్

కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు వ్యతిరేకంగా జైరాం రమేష్ ప్రివిలేజ్ మోషన్ ప్రవేశపెట్టారు. శుక్రవారం రాజ్యసభలో కొన్ని ఎన్‌సీఈఆర్‌టీ పుస్తకాల నుంచి రాజ్యాంగం ఉపోద్ఘాతం తొలగించినందుకు విద్యా మంత్రికి వ్యతిరేకంగా జైరాం రమేష్ ప్రివిలేజ్ మోషన్‌ను ప్రవేశపెట్టారు. కొన్ని ఎన్‌సీఈఆర్‌టీ పాఠ్యపుస్తకాల నుంచి ఉపోద్ఘాతం తొలగించడం గురించి సభను తప్పుదారి పట్టించారని ఆరోపిస్తూ, విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌పై కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేష్ రాజ్యసభలో ప్రివిలేజ్ మోషన్ నోటీసును సమర్పించారు.

ఎదురుచూపులు

- ఇంకా రుణమాఫీ కానీ రైతులు 30 లక్షల మంది
- అన్నదాతకు అనుమానాలెన్నో
- సర్కారుకు సవాలెన్నో
- ఆగస్టు 15 తర్వాతే వారిపై ఫోకస్



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రైతు రుణమాఫీ ప్రక్రియ కొనసాగుతున్నది. ఇప్పటికే రెండు దఫాలుగా రుణమాఫీ జరిగింది. ఈనెల 14న మూడో దఫా ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గంలో ప్రారంభించాలని సర్కారు నిర్ణయించింది. కానీ రెండు దఫాల్లో రుణమాఫీ కాని రైతులు 30 లక్షల మంది ఉన్నట్టు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. దీనిపై రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కూడా భరోసా ఇచ్చారు. కానీ రుణమాఫీ కాని రైతులను మాత్రం ఆందోళన నీడలా వెంటాడుతున్నది. మూడో దశ రుణమాఫీ ముగిసిన తర్వాత ఇంకెంత మంది రుణమాఫీ కాని రైతులు తేలుతారో తెలియదు. ఈ లెక్కన రుణమాఫీ కాని రైతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నది. ఈ క్రమంలో రైతులు తమకు రుణమాఫీ అవుతుందో, లేదో, అయితే ఎప్పటిలోగా అవుతుందో, సాకులు చూపించి ఎగ్గొడుతుందా? ఇలాంటి అనుమానాలెన్నో రైతులను తొలిచివేస్తున్నాయి. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే తమ రుణం మాఫీ అవుతుందన్న భరోసాతో రెన్యూవల్ చేసుకుంటూ వస్తున్నారు. తీరా సాంకేతిక సమస్యలు సదరు రైతులను ఇబ్బందుల్లోకి నెట్టాయి. దీంతో అన్నదాతలు ఆందోళనలో ఉన్నారు. 30 లక్షల మందిలో కొన్ని బ్యాంకులు చేసిన పొరపాట్లు ఉండగా, మరికొన్ని ప్రభుత్వ మార్గదర్శకాలు కూడా ప్రతిబంధకంగా మారాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బ్యాంకులు నిర్లక్ష్యంగా రైతుల డేటాను తప్పుడుగా పంపించారనే ఆరోపణలున్నాయి. ముఖ్యంగా అత్యధికంగా రుణాలిస్తున్న ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు రైతుల జాబితాను తప్పుగా పంపించాయనీ, దానికి అంతర్గత విచారణ చేపట్టిన సంగతి తెలిసిందే. వాణిజ్య బ్యాంకులు కూడా సరైన సమాచారం పంపకపోవడం వల్ల కూడా కొంత మంది రైతులకు రుణమాఫీ కాలేదని రైతులు చెబుతున్నారు. ఇన్ని చిక్కుముడుల మధ్య సర్కారుకు సవాలెన్నో ఎదురు కానున్నాయి. ఇప్పటికే రేషన్‌కార్డు, పాస్‌బుక్ అని నిబంధన పెట్టింది. ఆ తర్వాత పాస్‌బుక్‌ను మాత్రమే ప్రాతిపదికగా తీసుకుంటామని ప్రకటించింది. కానీ చాలా బ్యాంకులు రేషన్‌కార్డు, పాస్‌బుక్‌ను పరిగణనలోకి తీసుకుని జాబితా రూపొందించినట్టు తేలింది. కొంత మంది రైతులకు సంబంధించిన బ్యాంక్ అకౌంట్‌కు ఆధార్ కార్డు లింక్ కాలేదు. కొంత మంది రైతుల ఫోన్ నెంబర్లు లింక్ చేయించుకోలేదని తెలిసింది. బ్యాంక్ ఖాతాను రెగ్యులర్‌గా ఉపయోగించకపోతే అది స్తంభించడం కూడా జరుగుతుంది. రెన్యూవల్ చేయకపోతే రుణం కూడా ఎక్కువగా చూపిస్తున్నది. వీటన్నింటిని పరిశీలించిన తర్వాతే సర్కారు ముందుకు పోవాలని భావిస్తున్నది. రుణమాఫీ కాని రైతుల సమస్యల పరిష్కారం కోసం సర్కారు ప్రాథమికంగా కొన్ని నిర్ధారణలకు వచ్చినట్టు తెలిసింది. తొలుత కుటుంబ నిర్ధారణ చేయాల్సి ఉంటుంది. తెల్ల రేషన్‌కార్డు లేని వారికి తహసీల్దార్ నిర్ధారణకు ఆదేశించాలా? లేక రైతు సెల్ఫ్ సర్టిఫికేట్ ఇవ్వాలా? చివరకు గ్రామ సభల్లో రుణమాఫీ కాని రైతులను ఎంపిక చేయాలా? అనే అంశాలను సర్కారు ప్రాథమికంగా చర్చించినట్టు అధికార వర్గాలు చెప్పాయి.

ఇరాక్‌లో వివాహ వయస్సు ఇక 9 ఏండ్లే!

- వివాదాస్పద బిల్లును తీసుకువచ్చిన ప్రభుత్వం
- ఆందోళన వ్యక్తం చేస్తున్న హక్కుల కార్యకర్తలు

బాగ్దాద్ : బాలికల వివాహ వయస్సును 9ఏండ్లకు తగ్గించాలని ప్రతిపాదిస్తూ ఇరాక్ ప్రభుత్వం ఒక బిల్లును తీసుకువచ్చింది. 1959 పర్సనల్ స్టేటస్ లా ప్రకారం ప్రస్తుతం వివాహానికి చట్టబద్ధమైన వయస్సు 18సంవత్సరాలుగా వుంది. దీన్ని 9ఏళ్ళకు తగ్గించనున్నారు. ఇదే గనక అమల్లోకి వస్తే ఇక బాల్య వివాహాలు ఎక్కువవుతాయని, మహిళల హక్కులు దెబ్బతింటాయని మహిళా హక్కుల కార్యకర్తలు ఆందోళన చెందుతున్నారు. ఇరాక్ న్యాయ శాఖ తీసుకువచ్చిన ఈ వివాదాస్పద బిల్లు పర్సనల్ స్టేటస్ లాను సవరించాలని భావిస్తోంది. ప్రతిపాదిత బిల్లుపై ఇప్పటికే సామాజిక కార్యకర్తలు నిరసనలు చేపట్టారు. బాగ్దాద్‌లో ఆందోళనలు, ప్రదర్శనలకు పిలుపిచ్చారు. ఈ బిల్లు అమల్లోకి వస్తే దేశం ముందుకు కాకుండా వెనక్కి వెళుతుందని మానవ హక్కుల పర్యవేక్షక సంస్థ పరిశోధకులు సారా శాన్‌బార్ వ్యాఖ్యానించారు. ఈ సవరణ గనక అమలైతే కుటుంబ వ్యవహారాల్లో పురుషుల ఆధిపత్యం మరింత ఎక్కువవుతుందని ఇరాకీ వుమెన్స్ నెట్‌వర్క్ సభ్యురాలు వ్యాఖ్యానించారు. కుటుంబ వ్యవహారాలను పరిష్కరించుకోవడానికి మతపెద్దలు కావాలా లేక పౌర న్యాయ వ్యవస్థ వుండాలా అని తేల్చుకోవడానికి పౌరులకు ఈ బిల్లు అవకాశం కల్పిస్తోంది. అయితే ఈ బిల్లు వల్ల వారసత్వం, విడాకులు, పిల్లల కస్టడీ వంటి అంశాల్లో మహిళల హక్కులు కాలరాయడానికి దారి తీస్తుందని విమర్శకులు పేర్కొంటున్నారు.

బాలికల రక్షణ పట్ల ఉదాసీనత వీడాలి

- లేదంటే సర్కారుతో తేల్చుకుంటాం
- అసెంబ్లీని తప్పుదోవ పట్టించిన మంత్రి సీతక్క
- పనికి మాలిన ప్రభుత్వ 'భరోసా'

శాఖల మధ్య సమన్వయమేది?:

మహిళా, ట్రాన్స్‌జెండర్ సంఘాల జేఏసీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బాలికల రక్షణ పట్ల రాష్ట్ర ప్రభుత్వం ఉదాసీనత వీడాలని మహిళా, ట్రాన్స్ జెండర్ సంఘాల జేఏసీ డిమాండ్ చేసింది. బాలికలపై లైంగిక దాడులకు కారణమవుతున్న వ్యవస్థలోని లోపాలని సరిదిద్దాలని కోరింది. లేకపోతే తామే సర్కారుతో తాడోపేడో తేల్చుకుంటామని హెచ్చరించింది. భువనగిరి గురుకులంలో ఆత్మహత్యలకు పాల్పడిన భవ్య, వైష్ణవి మొదలు మలక్‌పేటలో అంధ బాలికల వసతి గృహంలో ఏడేండ్ల బాలికపై లైంగికదాడి వరకు బాధితులే ఆయా ఘటనలకు బాధ్యులన్నట్టుగా వ్యవహరించే తీరును ప్రభుత్వం మానుకోవాలని డిమాండ్ చేసింది. ఈ మేరకు శుక్రవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన మీడియా సమావేశంలో జేఏసీ నాయకులు సంధ్య, సజయ, అంకురం సమిత్ర, ఎస్.కృష్ణకుమారి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జేఏసీ నాయకులు ఘటనను నిర్ధారించుకున్న తర్వాత అన్ని వసతిగృహాలను సందర్శించినట్టు తెలిపారు. లైంగిక దాడులకు దారితీసే ప్రమాదమున్న పరిస్థితులను ఆ నాయకులు 10 రోజుల పాటు పరిశీలించారని తెలిపారు. అదే సమయంలో అసెంబ్లీలో నిజనిర్ధారణ చేసుకోకుండా అంధ బాలికపై లైంగికదాడి జరగలేదని మంత్రి సీతక్క ఎలా చెబుతారని? వారు ప్రశ్నించారు. అధికారముంటే మసిబూసి మారెడు కాయచేస్తారా? బాధిత పాపతో మాట్లాడారా? లేక ఆ అమ్మాయి తల్లిదండ్రులతో మాట్లాడారా? అంటూ ఆగ్రహం



వ్యక్తం చేశారు. ఉద్యమ నేపథ్యమున్న సీతక్క మంత్రి అయ్యారని సంతోషించామనీ, అలాంటి సీతక్క ఇలాంటి ప్రకటన చేస్తారా? అని విస్మయం వ్యక్తం చేశారు. ప్రభుత్వ భరోసా కేంద్రంలోనూ బాధిత బాలికతో, బాలిక తల్లిదండ్రులతో సున్నితంగా వ్యవహరించ లేదని తప్పుపట్టారు. సైకియాట్రిస్ట్ లేకుండా మైనర్ బాలికను ప్రశ్నించారని ఆరోపించారు. సదరు హాస్టల్ వార్డెన్‌ను సస్పెండ్ చేసినంత మాత్రాన సరిపోదని తెలిపారు. వికలాంగులశాఖ, విద్యాశాఖ, మహిళా శిశు సంక్షేమశాఖల మధ్య సమన్వయలోపంతో వికలాంగ హాస్టళ్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. ఆడపిల్లల హాస్టళ్లలో పురుష సిబ్బందిని పెట్టకూడదన్న నిబంధన కూడా అమలు కావడం లేదని విమర్శించారు. అనేక లోపాలతో ఉన్న వసతి గృహాలు చిన్నారుల భద్రతను ప్రశ్నార్థకంగా మార్చాయని చెప్పారు. వ్యవస్థలోని లోపాలను సరిదిద్దే వరకు ప్రభుత్వం వెంటపడుతామని హెచ్చరిం చారు. తగిన కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు.

భూములివ్వాలని సీఎం సోదరుడు బెదిరిస్తుండు

- కేటీఆర్‌ను కలిసిన కొడంగల్ రైతులు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాతినిథ్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గంలో ఫార్మా కంపెనీల కోసం భూములు ఇవ్వాలంటూ సీఎం రేవంత్ రెడ్డి అన్న తిరుపతిరెడ్డి బెదిరింపులకు పాల్పడుతున్నారని కొంత మంది రైతులు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వద్ద గోడు వెళ్లబోసుకున్నారు. తమకు అండగా నిలవాలని వారు కోరారు. శుక్రవారం హైదరాబాద్ లో కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డితో కలిసి వారు కేటీఆర్‌ను కలిశారు. ఫార్మా కంపెనీలతో కాలుష్యం పెరుగుతందనీ, తమకు వద్దని చెబుతున్నా వినిపించుకోవడం లేదని బీఆర్ఎస్ మహిపాల్ ముదిరాజ్, ఇతర నాయకులు కేటీఆర్ వద్ద ఆవేదన వ్యక్తం చేశారు.హకీంపేట్, పోలెపల్లి, లకచర్ల గ్రామాల్లో దాదాపు మూడు వేల ఎకరాల భూమిని రైతుల నుంచి బలవంతంగా తీసుకునేందుకు ప్రయత్నిస్తున్నారని వారు కేటీఆర్ కు వివరించారు. వ్యవసాయమే తమ జీవనాధారమనీ, భూములను లాక్కుంటే తమ జీవితాలు సర్వనాశనం అవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయంలో బీఆర్ఎస్ బాధిత రైతులకు అండగా ఉంటుందని కేటీఆర్ భరోసా ఇచ్చారు.

జీవో నంబర్ 46 అభ్యర్థులకు ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చాలి

- లేదంటే ప్రభుత్వాన్ని వదిలిపెట్టం : కేటీఆర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన విధంగా జీవో నంబర్ 46 అభ్యర్థులకు న్యాయం చేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రభుత్వాన్ని కోరారు. లేకపోతే ప్రభుత్వాన్ని వదిలిపెట్టేది లేదని హెచ్చరించారు. శుక్రవాహం హైదరాబాద్‌లోని నందినగర్‌లోని నివాసంలో జీవో నంబర్ 46 అభ్యర్థులు బీఆర్ఎస్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, రాకేష్ రెడ్డిలతో కలిసి కేటీఆర్ కలిశారు. ఎన్నికలకు ముందు జీవో నంబర్ 46 ను రద్దు చేస్తామని నమ్మబలికితే కాంగ్రెస్ పార్టీ గెలిచేందుకు సహకరించామనీ, కానీ గెలిచిన తర్వాత పట్టించుకోవటం లేదని అభ్యర్థులు కేటీఆర్ ముందు వాపోయారు. అయితే ఈ సమస్యకు సంబంధించి గతంలో సీఎస్‌తో మాట్లాడిన అంశాన్ని కేటీఆర్ వారికి గుర్తు చేశారు. అదే విధంగా ప్రభుత్వం వెంటనే ఇచ్చిన హామీ ప్రకారం వారి సమస్యను పరిష్కరించాలని కోరారు. అందుకు బీఆర్ఎస్ నుంచి కావాల్సిన సహకారాన్ని అందిస్తామని స్పష్టం చేశారు. తమ సమస్య తీరే వరకు అండగా ఉంటామని ధైర్యమిచ్చిన కేటీఆర్‌కు అభ్యర్థులు కృతజ్ఞతలు తెలిపారు.

ఫొటో ద్వారా సమాజాన్ని చూడొచ్చు

- ట్రైబలోగ్రఫీ ఫొటో ఎగ్జిబిషన్ ప్రారంభంలో మంత్రి డాక్టర్ సీతక్క



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఒక అంశంపై పుస్తకం చదివితే మొత్తం చరిత్ర తెలుస్తుందనీ, అలాగే ఒక ఫొటోను చూస్తే ఆ సమాజంలోని ప్రజల స్థితిగతులు, సామాజిక పరిస్థితులు, ప్రజల జీవనం విధానం తెలుస్తాయని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ(సీతక్క) చెప్పారు. హైదరాబాద్‌లోని మాదాపూర్‌లో గల స్టేట్ ఆర్ట్ గ్యాలరీలో ఆదివాసీ జీవన విధానంపై ప్రముఖ ఫొటోగ్రాఫర్ సతీశ్‌లాల్ 'ట్రైబలోగ్రఫీ' ఫొటో ఎగ్జిబిషన్‌ను మంత్రి సీతక్క ప్రారంభించారు. ఆర్ట్ గ్యాలరీలో కలియతిరిగి ఫొటోలను ఆసక్తిగా తిలకించారు.

ఆదివాసీల జీవన విధానాన్ని తన కెమెరాలో ఒడిసి పట్టిన ఫొటోగ్రాఫర్ సతీశ్‌లాల్‌ను అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. .భారతదేశమంటేనే భిన్నత్వంలో ఏకత్వం అనీ, ఒకరినొకరు అనుకరించకుండా భిన్నత్వాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఎన్నో రకాల ఆదిమ జాతుల ఛాయాచిత్రాలు అదే సత్యాన్ని చెబుతున్నాయన్నారు.

ఎమ్మెల్సీ కవిత 11 కిలోల బరువు తగ్గారు

- కేటీఆర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఢిల్లీ మద్యం కేసులో ఆప్ నేత మనీశ్ సిసోడియాకు బెయిల్ వచ్చిందనీ, అరవింద్ కేజ్రీవాల్, కవితకు కూడా వస్తుందని భావిస్తున్నామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఛార్జ్‌షీట్ వేశాక జైల్లో ఉంచాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. కవితకు బెయిల్ ఇవ్వాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేసినట్టు తెలిపారు. జైల్లో కవిత 11 కిలోల బరువు తగ్గారనీ, బీపీ, ఇతర ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని కేటీఆర్ తెలిపారు.

ఆదివాసీ హక్కుల సంరక్షణకు సమరం

- గిరిజనుల సమస్యలపై ఉద్యమించాలి : తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీరాం నాయక్, తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారు రవికుమార్
- సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు
- ఘనంగా ఏటూరునాగారంలో ఆదివాసీ దినోత్సవం
- మూఢాచారాలకు దూరంగా ఉండాలి :ఐటీడీఏ పీఓ రాహుల్
- పలు జిల్లాల్లో ఎమ్మెల్యేలు, కలెక్టర్లు హాజరు



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి/విలేకరులు

పోడు భూములకు పట్టాలు, ఆదివాసీ హక్కులు సంరక్షణ కోసం ప్రపంచ ఆదివాసీ దినోత్సవం స్ఫూర్తితో ఆదివాసీలు సమరం సాగించాలని తెలంగాణ గిరిజన సంఘం (టీజీఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీరాం నాయక్, తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం (టీఏజీఎస్) రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారు రవికుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకొని టీఏజీఎస్, టీజీఎస్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ర్యాలీలు, సభలు నిర్వహించారు. ములుగు జిల్లా ఏటూరునాగారం బస్టాండ్ నుంచి ఐటీడీఏ వరకు గిరిజన సంప్రదాయ డోలీ నృత్యాలు, లక్ష్మీ దేవర డప్పు చప్పుళ్లతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఐటీడీఏ ఆవరణలో కొమురంభీం విగ్రహానికి నాయకులు పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా బండారు రవికుమార్ మాట్లాడుతూ.. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం స్ఫూర్తితో పోడు భూములకు పట్టాలు, ఆదివాసీ హక్కుల సంరక్షణ కోసం ఉద్యమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. సాగులో ఉన్న ప్రతి ఎకరానికి పత్రాలు ఇవ్వాలన్నారు. వలస ఆదివాసీ గూడాల ప్రజలను గిరిజనులుగా గుర్తించి గిరిజన కుల సర్టిఫికెట్ ఇవ్వాలని, గూడాల్లో తాగునీరు, తదితర సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఐటీడీఏ పరంగా గిరిజన గూడాలను అభివృద్ధి చేయాలన్నారు. గిరిజన గూడాల్లో హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించి హెల్త్ క్యాంపులు నిర్వహించాలని తెలిపారు. గిరిజన గ్రామాలు అన్నింటికీ రోడ్లు, కరెంటు సౌకర్యం కల్పించాలని కోరారు. షెడ్యూల్డ్ ప్రాంతంలో జీవో 3 ప్రకారం అన్ని ప్రభుత్వ శాఖల్లోని ఖాళీ ఉద్యోగాలన్నింటినీ స్థానిక గిరిజన అభ్యర్థులతో భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవాన్ని నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గొంది రాజేష్, ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జేజేర్ దామోదర్, నాయకులు దుగ్గి చిరంజీవి, తోలేం కిష్టయ్య, చిరంజీవి, వంక రాములు, కృష్ణ బాబు, సౌమ్య, శాంత కుమారి, ప్రవీణ్, కమలతో పాటు గిరిజనులు పాల్గొన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో డీఎల్ఆర్ గార్డెన్ నుంచి గిరిజన భవన్ వరకు ఆదివాసీ ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో దాదాపు 3 కి.మీ మేర చంటి పిల్లలతో సహా ర్యాలీ నిర్వహించారు. మార్గమధ్యంలో మహాత్మా గాంధీ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గిరిజన భవన్‌లో జెండావిష్కరణ చేసి కొమురం భీమ్‌కు నివాళులు అర్పించారు. ఖమ్మం జిల్లా కేంద్రంలో అన్ని గిరిజన సంఘాల ఆధ్వర్యంలో గిరిజన భవన్ నుంచి నిర్వహించిన ర్యాలీని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో శ్రీరాం నాయక్ మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను సకాలంలో అమలు చేయాలని, ఐక్య ఉద్యమాల ద్వారానే గిరిజన హక్కులు కాపాడబడతాయని అన్నారు. గిరిజన సంస్కృతీ సంప్రదాయాలను ఐక్యంగా కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య వీరభద్రం, సమాచార హక్కు చట్టం మాజీ కమిషనర్ డాక్టర్ గుగులోత్ శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలో ఐటీడీఏ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆదివాసీ దినోత్సవానికి స్థానిక ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్, జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్, ఐటీడీఏ పీవో రాహుల్, జిల్లా ఎస్పీ రోహిత్‌రాజ్ పాల్గొన్నారు. ఆదివాసీ అమరవీరుల స్థూపాలకు పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం గిరిజన భవన్‌లో ఏర్పాటు చేసిన ఆదివాసీల సంప్రదాయ నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆదివాసీ తెగ అంతరించిపోకుండా వారి సంస్కృతీ సంప్రదాయాలను ప్రపంచ దేశాలకు అందేలా కాపాడాలని అన్నారు. ఆదివాసీ విద్యార్థులు బాగా చదువుకొని మారుతున్న టెక్నాలజీని అందిపుచ్చుకోవాలని, మూఢవిశ్వాసాలకు దూరంగా ఉండాలని ఐటీడీఏ పీఓ కోరారు. ఈ కార్యక్రమంలో డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అధికారి మణెమ్మ, ఏసీఎంఓ రమణయ్య, ఏటీడీఓ అశోక్, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ తదితరులు పాల్గొన్నారు. సీపీఐ(ఎం) భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పాత మార్కెట్ సెంటర్‌లో కొమరం భీమ్ విగ్రహానికి రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆళ్లపల్లి బస్టాండ్ సెంటర్ నుంచి ఆదివాసీలు భారీ ర్యాలీ నిర్వహించారు. ఇల్లందులో కొత్త బస్టాండ్ వద్దనున్న కొమురం భీమ్, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. టేకులపల్లి మండలం బోడు గ్రామంలో కొమురం భీమ్ విగ్రహాన్ని ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆవిష్కరించారు. పినపాకలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కొమురం భీమ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. పాల్వంచ మండలం రాజాపురం గ్రామంలో ఆదివాసీలు ఏర్పాటు చేసిన కొమరం భీమ్ విగ్రహాన్ని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆవిష్కరించి మాట్లాడారు. రంగారెడ్డి జిల్లా ఆమనగల్ పట్టణంలో చెంచు సేవా సంఘం రాష్ట్ర నాయకులు మండ్లి రాములు, స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హాజరై కొమురం భీమ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రజా పాలనతో అడవి బిడ్డల బతుకుల్లో వెలుగులు నిండుతాయని అన్నారు. నల్లగొండ జిల్లా హాలియా పట్టణంలో త్రివేణి ఒకేషనల్ కాలేజీలో ప్రపంచ ఆదివాసీ గిరిజన దినోత్సవ సభను నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు కోర్ర శంకర్ నాయక్ మాట్లాడుతూ.. గిరిజన హక్కులను కాపాడటంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. మెదక్ జిల్లా టేక్మాల్ మండల కేంద్రంలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో బంజారా సేవాలాల్ సంఘం ఆధ్వర్యంలో సేవాలాల్ మహారాజ్, కొమరం భీం చిత్రపటాలకు జిల్లా అధ్యక్షులు రమేశ్ నాయక్.. విద్యార్థులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు. ఆదివాసీలు, గిరిజనులు అన్ని రంగాల్లో ముందుండాలన్నదే తమ ఆకాంక్ష అని అన్నారు. ఆదిలాబాద్‌లో సీపీఐ(ఎం) నేతలు కొమురం భీమ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళి అర్పించారు.

ప్రజావాణికి 502 దరఖాస్తులు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్‌లో శుక్రవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 502 దరఖాస్తులు అందాయి. రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ చిన్నారెడ్డి, ప్రజాపాలన ప్రత్యేక అధికారి దివ్య కార్యక్రమంలో పాల్గొన్ని దరఖాస్తులు స్వీకరించారు. ప్రజాభవన్‌కు వచ్చిన వారిని సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రెవెన్యూకు 112, పౌరసరఫరాల శాఖకు 69, పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖకు 42, మైనారిటీ వెల్ఫేర్‌కు 71, మున్సిపల్ శాఖకు 35, ఇతర శాఖలకు 173 దరఖాస్తులు అందినట్టు అధికారులు తెలిపారు.

రెడ్ సెల్యూట్ కామ్రేడ్..

(మొదటిపేజీ తరువాయి)

వందలాది మంది అభిమానులతో పాటు రాజకీయ శ్రేణులు, సాధారణ ప్రజలతో పాటు అంతిమ యాత్రలో నడిచారు. ఆయన భౌతికకా యాన్ని కడసారి చూసేందుకు రహదారుల నిండా జనం బారులు తీరారు.

ఆయనెప్పుడూ ఆడంబరాలు కోరుకోలేదు

గన్‌సెల్యూట్‌ను తిరస్కరించిన బుద్ధదేవ్ కుటుంబం

బుద్ధదేవ్ భట్టాచార్య భౌతికకాయానికి గన్ సెల్యూట్ చేసేవిధంగా ఏర్పాట్లు చేయాలన్న పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతాబెనర్జీ ప్రతిపాదనను ఆయన కుటుంబ సభ్యులు తిరస్కరించారు. బుద్ధదేవ్ భట్టాచార్య ఎన్నడూ ఆడంబరాలను కోరుకోలేదని పేర్కొన్నారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి మహ్మద్ సలీమ్ మాట్లాడుతూ బుద్ధదేవ్ చివరి శ్వాస విడిచే వరకూ అత్యంత సాధారణ జీవితాన్నే కోరుకున్నారని, రెండు గదుల ఫ్లాట్‌లోనే నివసించారని చెప్పారు.

వాయనాడ్ కోసం.. నిధుల సేకరణకు మూడు గంటల పాటు భరతనాట్యం

- తమిళనాడుకు చెందిన 13 ఏండ్ల బాలిక ఆలోచన
- రూ.15 వేలు ముఖ్యమంత్రి సహాయనిధికి విరాళం



తిరువనంతపురం : కేరళలోని వాయనాడ్‌లో కొండచరియలు విరిగిపడటంతో వేలాది మంది ప్రజలు నష్టపోయారు. ప్రకృతి ప్రకోపానికి ధన, ప్రాణ నష్టాన్ని ఎదుర్కొన్నారు. మరెందరో నిరాశ్రయులయ్యారు. అయితే, బాధితులను ఆదుకోవటం కోసం ప్రతి ఒక్కరూ చేయి-చేయి కలుపుతున్నారు. నిధులను సేకరిస్తున్నారు. ఇందులో భాగంగా తమిళనాడుకు చెందిన 13 ఏండ్ల బాలిక వినూత్నంగా ఆలోచించింది. భరతనాట్యంతో నిధులను సేకరించాలని నిర్ణయించుకున్నది. అయితే, ఆమె ఏకంగా మూడు గంటల పాటు భరతనాట్యాన్ని ప్రదర్శించింది. సదరు బాలిక తన పొదుపుతో సహా రూ. 15,000ను ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళంగా అందించింది. ఈ విషయాన్ని కేరళ ప్రభుత్వం ఎక్స్ వేదికగా పంచుకున్నది. "తమిళనాడుకు చెందిన 13 ఏండ్ల బాలిక హరిణి శ్రీ.. నిధులను సేకరించేందుకు వరుసగా 3 గంటల పాటు భరతనాట్యం ప్రదర్శించింది. ఆమె తన పొదుపుతో సహా రూ.15,000 సీఎండీఆర్ఎఫ్ విరాళంగా ఇచ్చింది" అని వివరించింది. కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ బాలికను కలుసుకుని ఆశీస్సులు అందజేశారు. కేరళలోని వాయనాడ్‌లోని చూరల్‌మల, ముండక్కైలో గతనెల 30న భారీ కొండచరియలు విరిగిపడి 300 మంది ప్రాణాలు కోల్పోయిన విషయం విదితమే. ఇక ఆర్మీ సిబ్బంది, ఎస్ఓజీ అధికారులు, అటవీ అధికారులతో కూడిన ప్రత్యేక బృందం గురువారం నుంచి అడవిలోని సూజిప్పారాలోని సన్‌రైజ్ వ్యాలీలో సోదాలు నిర్వహిస్తున్నది. వయనాడ్‌లో కొండచరియలు విరిగిపడిన ప్రాంతాల్లో రెస్క్యూ, సెర్చ్ ఆపరేషన్‌లో భాగమైన భారత ఆర్మీ సిబ్బందికి వయనాడ్ జిల్లా యంత్రాంగం వీడ్కోలు నిర్వహించింది. భారత సైన్యం.. పది రోజుల పాటు రెస్క్యూ ఆపరేషన్‌ను పూర్తి చేసింది. భారత సైన్యం వెళ్లటానికి సిద్ధమవుతున్న తరుణంలో.. రెస్క్యూ ఆపరేషన్‌ను ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, ఫైర్ ఫోర్స్, కేరళ పోలీసుల బలగాలకు అప్పగిస్తారు. తిరువనంతపురం, కోజికోడ్, కన్నూర్, బెంగళూరు నుంచి 500 మంది సభ్యులతో కూడిన ఇండియన్ ఆర్మీ బెటాలియన్ తిరిగి వెళ్లటానికి సిద్ధంగా ఉంది.

హైదరాబాద్‌లో గ్రీన్ డేటా సెంటర్

- భారీ పెట్టుబడులకు సిద్ధపడ్డ ఆరమ్ ఈక్విటీ పార్టనర్స్
- ఏఐ ఆధారిత నెక్స్ట్ జెన్ సేవలను అందించే లక్ష్యం
- దశలవారీగా దాదాపు రూ.3350 కోట్ల పెట్టుబడులు

డల్లాస్: సీఎం రేవంత్‌రెడ్డి అమెరికా పర్యటనకు భారీగా స్పందన లభించింది. ప్రముఖ కంపెనీలు రాష్ట్రంలో పెట్టుబడులకు ఆసక్తి ప్రదర్శిస్తున్నాయి. ఇప్పటికే 11 కంపెనీలు ముందుకొచ్చాయి. పలు సంస్థలు ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు, వివిధ ప్రాజెక్టుల్లో భాగస్వామ్యానికి అంగీకరించాయి. తాజాగా ఆరమ్ ఈక్విటీ పార్టనర్స్ రాష్ట్రంలో భారీ పెట్టుబడులకు ముందుకొచ్చింది. హైదరాబాద్‌లో 400 మిలియన్ డాలర్లు (దాదాపు రూ.3350 కోట్లు) పెట్టుబడులకు సిద్ధపడింది. హైదరాబాద్‌లో నెక్స్ట్-జనరేషన్, అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్- పవర్డ్ గ్రీన్ డేటా సెంటర్ నిర్మించనున్నట్లు ప్రకటించింది. దశలవారీగా ఈ పెట్టుబడులు పెట్టనున్నట్టు తెలిపింది. అమెరికా పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబుతో సంస్థ సీఈవో, ఛైర్మెన్ వెంకట్ బుస్సా సమావేశమయ్యారు. అనంతరం తెలంగాణలో తమ విస్తరణ ప్రణాళికలతో పాటు భారీ పెట్టుబడులను కంపెనీ ప్రకటించింది. గత ఏడాది ఆరమ్ ఈక్విటీ పార్టనర్స్ దాదాపు రూ.400 కోట్ల పెట్టుబడులకు తమ వార్షిక ప్రణాళికను ప్రకటించింది. ఇప్పుడు తమ ప్రణాళికలను భారీగా విస్తరించింది. 100 మెగావాట్ల అత్యాధునిక ఏఐ ఆధారిత డేటా సెంటర్‌ను స్థాపించాలని నిర్ణయం తీసుకుంది. దీనికి దాదాపు రూ.3350 కోట్ల పెట్టుబడులకు సిద్ధపడింది. ఈ సమావేశం అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, హైదరాబాద్‌లో ఏఐ ఆధారిత గ్రీన్ డేటా సెంటర్ ఏర్పాటుకు నిర్ణయం తీసుకోవటం సంతోషంగా ఉందన్నారు. దీంతో భారీగా ఉద్యోగాలు లభిస్తాయని అన్నారు. అరమ్ ఈక్విటీ పార్టనర్స్ సంస్థ కొత్త డేటా సెంటర్ ఏర్పాటును మంత్రి శ్రీధర్ బాబు స్వాగతించారు. ఇప్పటికే డేటా సెంటర్ హబ్‌గా ఎదుగుతున్న హైదరాబాద్‌కు ఈ పెట్టుబడులు మరింత వద్దిని తెచ్చిపెడుతాయని అన్నారు. తమ సంస్థ నెలకొల్పే అధునాతన డేటా సెంటర్తో గ్రామీణ, పట్టణ ప్రాంతాల మధ్య డిజిటల్ సేవల మధ్య అంతరం తగ్గుతుందని ఆరమ్ ఈక్విటీ పార్ట్‌నర్స్ సీఈవో, ఛైర్మన్ వెంకట్ బుస్సా అన్నారు. ఈ-సేవ, ఈ-పేమెంట్, ఈ -ఎడ్యుకేషన్ వంటి ప్రభుత్వ సేవలు అందరికీ అందుబాటులోకి వస్తాయని అభిప్రాయపడ్డారు.

గౌరవెల్లి ప్రాజెక్టు కాలువల నిర్మాణం కోసం అనుమతి

- రూ.431 కోట్లు విడుదల

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

ఎస్సారెస్పీ పరిధిలోని గౌరవెల్లి ప్రాజెక్టు పెండింగ్ పనుల కోసం రాష్ట్ర ప్రభుత్వం పరిపాలనా అనుమతులను మంజూరు చేసింది. ఈ మేరకు శుక్రవారం నీటిపారుదల శాఖ ముఖ్యకార్యదర్శి రాహుల్‌బొజ్జా జీవో నెంబరు 209ని జారీచేశారు. గౌరవెల్లి ప్యాకేజీ నెంబరు ఏడులోని పనులు చేయడం ద్వారా హుస్నాబాద్, స్టేషన్‌ఘన్‌పూర్ నియో జకవర్గాల్లోని కరువు ప్రాంతాల్లో 1.06 లక్షల ఎకరాల ఆయ కట్టుకు నీరందించే అవకాశముంటుంది. భూసేకరణతో సంబంధం లేకుండా తాజాగా టెండర్లు పిలవడానికి ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఈ ప్రాజెక్టు అవసరాల కోసం రూ.431.30 కోట్లను విడుదల చేసింది. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన అనుమతులు ఇవ్వడానికి, నిధులు కేటాయిం చడానికి ఇటీవల రాష్ట్ర మంత్రివర్గం అంగీకరించి తీర్మానం చేసిన సంగతి తెలిసిందే.

ఒలింపిక్స్‌లో పతకాలు సాధించిన మనుభాకర్‌కు అభినందనలు

- మంత్రి సీతక్క

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఒలింపిక్స్‌లో మను భాకర్ రెండు పతకాలను గెలుచుకోవడం అభినందనీయమని మంత్రి సీతక్క తెలిపారు. అసాధారణ ప్రతిభ, కృషి, అంకితభావం యావత్ దేశం గర్వించేలా చేశాయని తెలిపారు. 'ఒక మహిళగా, మీ విజయాలు ప్రతిధ్వనిస్తాయి. ఎంతో మందికి ప్రేరణగా నిలుస్తాయి' అని కొనియాడారు. ఆమె విజయం మహిళా శక్తికి నిదర్శనమని తెలిపారు. వారు మరింత ఉన్నత శిఖరాలను సాధించి, భవిష్యత్ తరాలకు స్ఫూర్తినిస్తూ ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

నిమ్స్‌ను సందర్శించిన తమిళనాడు హెల్త్ సెక్రెటరీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తమిళనాడు ఆరోగ్యశాఖ కార్యదర్శి సుప్రియ సాహు శుక్రవారం హైదరాబాద్‌లోని నిమ్స్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలో అందిస్తున్న సేవల గురించి నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ బీరప్పను అడిగి తెలుసుకున్నారు. డయాలసిస్ విభాగంలో టెలి డయాలసిస్ విధానం ద్వారా దూర ప్రాంతాల్లోని గ్రామీణ కిడ్నీ రోగులకు అందిస్తున్న సేవలను డాక్టర్ గంగాధర్ వివరించారు. వెల్‌నెస్ సెంటర్‌లో సివిల్ సర్వెంట్స్‌కు అందిస్తున్న సేవలను బీరప్ప ఆమెకు వివరించారు. సుప్రీం సాహు సందర్శన సందర్భంగా ఆమెతో పాటు తెలంగాణ ఆరోగ్య, కుటుంబ సంక్షేమ కమిషనర్ ఆర్.వి.కర్ణన్, ప్రొఫెసర్ రామమూర్తి, ప్రొఫెసర్ స్వర్ణలత, సీనియర్ వైద్యులు పాల్గొన్నారు.

ప్రాజెక్టులకు నష్టం లేకుండా పూడికతీత

- మట్టిని రైతులకు ఉచితంగా ఇవ్వాలి
- ఇసుకను ప్రాజెక్టుల నిర్మాణానికి వాడుకోవచ్చు : రిజర్వాయర్ల అధ్యయనంపై క్యాబినెట్ సబ్‌కమిటీ నిర్ణయాలు



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

ప్రాజెక్ట్‌లకు ఎలాంటి నష్టం జరగకుండా ఉండేలా పూడికతీత పనులు చేపట్టాలని రాష్ట్ర మంత్రివర్గ ఉపసంఘం సూచించింది. అలాగే ప్రాజెక్ట్‌ల రక్షణలో రాజీ పడొద్దని ఆదేశించింది. ఈ సందర్భంగా వచ్చే సారవంతమైన మట్టిని రైతులకు ఉచితంగా ఇవ్వాలనీ, ఇసుకను ప్రాజెక్టుల నిర్మాణంలో వాడుకోవచ్చని చెప్పింది. శుక్రవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో ఉపసంఘం చైర్మెన్, నీటిపారుదల శాఖామంత్రి యన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఉపసంఘం సమావేశానికి సభ్యులు వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎక్సైజ్ శాఖామంత్రి జూపల్లి కృష్ణారావు హాజరయ్యారు. అలాగే నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా, సహాయ కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, నీటిపారుదల శాఖ సలహాదారుడు ఆదిత్యానాథ్ దాస్, గనులు, భూగర్భవనుల శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్, డైరెక్టర్ సుశీల్‌కుమార్, ఈఎన్సీ జి అనిల్‌కుమార్, డిప్యూటీ ఈఎన్సీ కె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా పూడికతీతపై మంత్రులు విస్తృతంగా చర్చించారు. పలు నిర్ణయాలు చేశారు. ఈసందర్భంగా మంత్రివర్గ ఉపసంఘం చైర్మెన్ ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ప్రాజెక్ట్‌ల పూడికతీతకు కేంద్రం అనుమతులు ఇచ్చిందన్నారు. ఆ సమయంలోనే పర్యావరణ అనుమతులు అవసరం లేదని కూడా స్పష్టం చేసిందని గుర్తు చేశారు. అందుకు అనుగుణంగా ముందుకు పోదామని చెప్పారు. పూడికతీత అంశంపై నీటిపారుదల శాఖ, గనులు, భూగర్భ వనరుల శాఖలు ఒక నిర్ణయానికి రావాలనీ, ఈనెల 14 నాటికి నివేదిక ఇవ్వాలని సూచించారు. పూడికతీత సమయంలో సారవంతమైన మట్టి అందుబాటులోకి వస్తే, రైతాంగానికి ఉచితంగా ఇవ్వాలని సూచించారు. అందుకుగాను రవాణా చార్జీలు రైతులే భరించేలా విధి విధానాలు రూపొందించాలని కోరారు. ఇసుకను ప్రాజెక్ట్‌తోపాటు ఇతర నిర్మాణాలకు వినియోగించాలని ఆదేశించారు. మట్టిని ఎప్పటికప్పుడు ఖాళీ చేయించాలని చెప్పారు. దీని ద్వారా ప్రాజెక్ట్‌ల యథాస్థితిని పునరుద్ధరించాలని అన్నారు. తద్వారా నీటి నిల్వలు పెంపొందించుకోవచ్చని అభిప్రాయ పడ్డారు. ఇప్పటికే పూడికతీతను చేపట్టిన రాష్ట్రాలలో ప్రాజెక్ట్‌ల పురోగతిపై అధ్యయనం చేయాలని ఆదేశించారు.

త్వరలో ఆర్టీసీ కార్మికులకు బాండ్ డబ్బులు

- అడిషనల్ గ్రాంట్స్ మంజూరు చేస్తాం.. : రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
- మంత్రిని కలిసిన టీజీఎస్ఆర్టీసీ ఎస్‌డబ్ల్యూయూ- ఐఎన్‌టీయూసీ నాయకులు

నవతెలంగాణ-సిటీబ్యూరో

టీజీఎస్ ఆర్టీసీలోని మిగిలిన కార్మికులకు త్వరలో బాండ్ డబ్బులు రూ.200 కోట్లు చెల్లిస్తామని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.



టీజీఎస్ఆర్టీసీ ఎస్‌డబ్ల్యూయూ-ఐఎన్‌టీయూసీ ఇన్‌చార్జి జనరల్ సెక్రటరీ సయ్యద్ మహమూద్, అడిషనల్ జనరల్ సెక్రటరీ గొడిశాల అబ్రహం, రాష్ట్ర నాయకులు జక్కుల మల్లేశం, కల్పనా, జయ, సంజీవ శుక్రవారం మంత్రిని హుస్నాబాద్‌లో కలిశారు. ఈ సందర్భంగా వారు ఆర్టీసీ కార్మికులకు రావాల్సిన బాండ్ డబ్బులు, ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం అంశంతోపాటు ఇతర సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. రుణమాఫీ కార్యక్రమం పూర్తవ్వగానే బాండ్ డబ్బులు రూ.200 కోట్లు, ఈ నెలకు సంబంధించిన మహాలక్ష్మి రీయింబర్స్‌మెంట్ రూ.300 కోట్లు విడుదల చేస్తామని మంత్రి హామీచ్చారు. ఆర్టీసీ ప్రభుత్వ విలీన ప్రక్రియ జరుగుతున్నదని, అతి త్వరలో అడిషనల్ గ్రాంట్స్ మంజూరు చేస్తామని చెప్పారు. టీజీఎస్ఆర్టీసీలో గుర్తింపు ఎన్నికల కార్యక్రమంపై ముఖ్య మంత్రితో మాట్లాడి పరిష్కరిస్తామని చెప్పారని, అతి త్వరలోనే ఆర్టీసీ కార్మికుల సమస్యలన్నీ పరిష్కారమయ్యేలా టీజీఎస్ఆర్టీసీ ఎస్‌డబ్ల్యూయూ- ఐఎన్‌టీయూసీ యూనియన్ కృషి చేస్తుందని నాయకులు అన్నారు.

హస్తం ఖాతాలోకి మరో కార్పొరేషన్

పీర్జాదీగూడలో నెగ్గిన అవిశ్వాస తీర్మానం

- పంతం నెగ్గించుకున్న వజ్రేష్‌యాదవ్
- నూతన మేయర్‌గా అమర్‌సింగ్



అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు కాంగ్రెస్

నవతెలంగాణ-బోడుప్పల్

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పీర్జాదిగూడ కార్పొరేషన్ మేయర్ జక్క వెంకట్ రెడ్డిపై కాంగ్రెస్ కార్పొరేటర్లు పెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గింది. శుక్రవారం కీసర ఆర్డీవో వెంకట ఉపేందర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన కౌన్సిల్ సమావేశంలో మేయర్‌పై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టారు. కౌన్సిల్ సమావేశానికి హాజరైన 21 మంది కార్పొరేటర్లు మద్దతు తెలపడంతో తీర్మానం నెగ్గినట్టు ప్రత్యేక అధికారి ప్రకటించారు. అసెంబ్లీ ఎన్నికల్లో మేడ్చల్‌లో బీఆర్ఎస్ గెలిచినా రాష్ట్రంలో ఆ పార్టీ అధికారం కోల్పోవడంతో ఆ రోజు నుంచే మేయర్‌పై అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు కాంగ్రెస్ మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ పంతం పట్టుకుని ఉన్నారు. అందులో భాగాంగానే బీఆర్ఎస్ పార్టీకి చెందిన కార్పొరేటర్లను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవడం ద్వారా నేడు సఫలీకృతం అయ్యారు.

ఫలించని జక్కా ప్రయత్నాలు..

2020 జనవరిలో జరిగిన కార్పొరేషన్ ఎన్నికల్లో బీఆర్ఎస్ 16, కాంగ్రెస్ 3, బీజేపీ ఒకటి, స్వతంత్ర కార్పొరేటర్లు ఆరుగురు చొప్పున గెలిచారు. జక్కా వెంకట్‌రెడ్డి మేయర్‌గా ఎన్నికయ్యారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారం కోల్పోవడంతో ఒక్కసారిగా పరిస్థితులు మారాయి. అప్పటి నుండే మేయర్ వెంకట్‌రెడ్డిపై అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు మేడ్చల్ అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి ప్రయత్నాలు మొదలెట్టారు. అయితే, బీఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు చేజారిపోకుండా మేయర్ వెంకట్ రెడ్డి తనవంతు ప్రయత్నాలు చేశారు. ఒకసారి గోవా, మరోసారి శ్రీలంక, బ్యాంకాక్ ఇలా తన వర్గం కార్పొరేటర్లతో టూరుకు వెళ్లారు మేయర్. అయినా అవిశ్వాస తీర్మానం నుంచి బయట పడలేకపోయారు. మేయర్ వర్గంలో ఉన్న కార్పొరేటర్లను కాంగ్రెస్‌లో చేర్చుకోవడం ద్వారా కాంగ్రెస్ తన పంతం నెగ్గించుకుంది.

నూతన మేయర్‌గా అమర్ సింగ్

మేయర్‌పై అవిశ్వాస తీర్మానం నెగ్గడంతో కాంగ్రెస్ కార్యకర్తలు కార్పొరేషన్ కార్యాలయం ముందు సంబురాలు జరుపుకున్నారు. అనంతరం తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ.. పీర్జాదిగూడలో నేడు ప్రజాస్వామ్యం గెలిచిందని, ఇక నుంచి కార్పొరేషన్ అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు వచ్చేలా సీఎం రేవంత్ రెడ్డి సహకారం అందుకుంటామని తెలిపారు. కార్పొరేషన్ తదుపరి మేయర్‌గా అమర్‌సింగ్‌ను ఎన్నుకుంటామని చెప్పారు. డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు తుంగతుర్తి రవి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మెన్ దర్గా దయాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శ్రీచైతన్య విద్యాసంస్థల గురుకుల్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

శ్రీచైతన్య విద్యాసంస్థల గురుకుల్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్ ద్వారా ఐఐటీ, ఎన్ఐటీ ఇతర ప్రసిద్ధ విద్యాసంస్థల నుంచి 213 మంది నిపుణులను ఎంపిక చేసింది. అత్యుత్తమ ఫ్యాకల్టీ ఎంపిక ద్వారా ప్రతిష్టాత్మక ప్రోగ్రామ్‌ల శిక్షణలో సరికొత్త పంథాను అనుసరిస్తున్నది. ఈ మేరకు శ్రీచైతన్య విద్యాసంస్థల అకడమిక్ డైరెక్టర్ సుష్మ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. కొత్త ఫ్యాకల్టీ సభ్యులకు ప్రత్యేకంగా శిక్షణ ఇవ్వడం ద్వారా జేఈఈ, నీట్, ఐఏఎస్ అకాడమి వంటి ప్రముఖ పరీక్షల్లో ఉత్తమ శిక్షణను అందించేందుకు సిద్ధం చేశామని వివరించారు. సూపర్-60, సీ-ఐపీఎల్, నీట్, జేఈఈ మెయిన్స్, జేఈఈ అడ్వాన్స్‌డ్ కోర్సులకు సరికొత్త ఉత్తేజాన్ని అందిస్తారని తెలిపారు. వారి విద్యా పద్ధతులు, అనుభవం, అంకితభావం విద్యార్థుల విజయానికి మరింత దోహద పడుతుందని పేర్కొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఎల్బీనగర్ -మహేశ్వరం
శనివారం | ఆగస్టు 10, 2024 | www.navatelangana.com

ప్రజా పత్రిక నవతెలంగాణకు శుభాకాంక్షలు



నవతెలంగాణ - చంపాపేట్

ప్రజా పత్రిక నవతెలంగాణకు నా హృదయపూర్వక వార్షికోత్సవ శుభాకాంక్షలు. అంకితభావంతో పని చేస్తున్న విలేకరులు, సిబ్బంది ఈ పత్రికకు ఆయువు పట్టు. సమాజం పట్ల గౌరవంతో, ప్రజల పట్ల నిబద్ధతతో పని చేస్తున్న పత్రిక నవతెలంగాణ. ప్రజా కోణంలో వార్తలు, విశ్లేషణలు అందిస్తూ ఎప్పటికప్పుడు నూతన ఉత్తేజంతో నవతెలంగాణ పాఠకులకు చేరువవుతోంది. 9 సంవత్సరాలు పూర్తి చేసుకుని 10వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా పత్రిక ఉన్నతికి కారణమైన ప్రతి ఒక్కరికీ అభినందనలు. భవిష్యత్‌లో ఈ పత్రిక మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నాను.

-ఓనస్ రోబోటిక్ హాస్పిటల్ ఆర్థోపెడిక్ ఎండి డాక్టర్ ఎం. బాలరాజు నాయుడు

నాగుల పంచమి వేడుకల్లో ఉప్పల శ్రీనివాస్



నవతెలంగాణ - నాగోల్

పెద్ద అంబర్‌పేటలోని ఉప్పల శ్రీనివాస్ గుప్త గోదాములో ఉన్న పుట్ట వద్ద శుక్రవారం నాగుల పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్, అంతర్జాతీయ ఆర్యవైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఐవీఎఫ్ ప్రథమ మహిళ ఉప్పల స్వప్న, ఉప్పల సాయి కిరణ్, ఉప్పల సాయి తేజ, ఉప్పల శ్రీనివాస్ బంధువులు, ఉప్పల గోదాం వర్కర్స్ పాల్గొన్నారు.



కేంద్ర ప్రభుత్వ
కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దాం

- సీఐటీయూ నాయకులు నర్సిరెడ్డి

నవతెలంగాణ-ఎల్బీనగర్

కేంద్ర ప్రభుత్వ కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దామని సీఐటీయూ నాయకులు కిసర నర్సిరెడ్డి, ఎల్లయ్యలు పిలుపునిచ్చారు. ఎల్బీనగర్ రింగ్ రోడ్ వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతూ కార్పొరేట్ ప్రయోజనాల కోసం దేశ స్వాతంత్ర్యాన్ని స్వావలంబనను తాకట్టు పెడుతుందని మండిపడ్డారు. నిత్యం స్వదేశీ జపం చేస్తూ విదేశీ సంస్థలకు సాగిలా పడుతుందన్నారు. మన జాతీయ వనరుల సంపదను లూటీ చేస్తుందని, ఎందరో త్యాగధనులు, పోరాటయోధుల ప్రాణ త్యాగంతో సిద్ధించిన స్వాతంత్ర్యాన్ని నిర్వీర్యం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. మన దేశాన్ని రక్షించుకునేందుకు పోరాటాలను ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. నేడు పాలకవర్గాలు ఒక శాతంగా ఉన్న కార్పొరేట్ శక్తులు, పారిశ్రామికవేత్తలకు అనుగుణంగా వ్యవహరిస్తున్నాయని, తక్షణమే ఆ విధానాలను విడనాడాలని డిమాండ్ చేశారు. కార్పొరేట్ శక్తుల ప్రయోజనాల కోసం కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో లేబర్ కోడ్లను తీసుకువచ్చిందని, తక్షణమే లేబర్ కోడులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని క్విట్ ఇండియా ఉద్యమం సందర్భంగా నిరసన వ్యక్తం చేసినట్టు తెలిపారు. సింగరేణి 61 బొగ్గు బ్లాక్‌లను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టాలని సిద్ధమవుతుందని ఆరోపించారు. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని కోరారు. కనీస వేతనం రూ.26000 తగ్గకుండా ఇవ్వాలని డిమాండ్ చేశారు. నేషనల్ మానిటైజేషన్ పైప్లైన్ పాలసీని రద్దు చేయాలని కోరారు. ఈ నిరసనలో సీఐటీయూ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కీసరి నర్సిరెడ్డి, సీఐటీయూ ఎల్బీనగర్ కన్వీనర్ ఆలేటి ఎల్లయ్య, జిల్లా కమిటీ సభ్యులు కదారి రాములు, ఎల్బీనగర్ అడ్డా అధ్యక్షులు లాట్ల లక్ష్మణ్, టి రామ్మూర్తి, ఊర వెంకటయ్య, ఆర్. కిష్టయ్య, ఎం. నాగరాజు, కె. రవి, పి. రాజు తదితరులు పాల్గొన్నారు.

బండ్లగూడ డిపోను సందర్శించిన ఈడీ



నవతెలంగాణ- నాగోల్

బండ్లగూడ డిపోలో టిజిఎస్ ఆర్టీసీ గ్రేటర్ హైదరాబాద్ ఎగ్జిక్యూటివ్‌డైరెక్టర్ వి. వెంకటేశ్వర్లు శుక్రవారం ఉద్యోగుల పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ అభివృద్ధి కోసం అందరం సమిష్టిగా కృషి చేయాలని కోరారు. అనంతరం డిపో అభివృద్ధి కోసం పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఆర్ఎం జగన్, డిప్యూటీ సిటిఎం శ్రీనివాస్, డిపో మేనేజర్, అధికారులు శాలిని బాలయోగేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

సిటీ కళాశాలలో ఘనంగా తీజ్ వేడుకలు



నవతెలంగాణ-చంపాపేట్

సిటీ కళాశాలలో గిరిజన నాయకులు, విద్యార్థులు తీజ్ పండుగ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు బంజారా వస్త్రాలను ధరించారు. ఈ కార్యక్రమంలో ఐఆర్ఎస్ తారాసింగ్ నాయక్, ఆధ్యాత్మిక గురువు భోజ్ మహారాజ్, వైస్ ప్రిన్సిపల్ శుక్ల, యాదయ్య, భాస్కర్, కళాశాల అధ్యాపకులు డాక్టర్ తిరుపతి, రాజ్ కుమార్, రాజ్, సుజాత, బంజారా పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

దళిత మహిళపై థర్డ్ డిగ్రీ ప్రయోగించిన అధికారిని తొలగించాలి



నవతెలంగాణ-హయత్‌నగర్

దళిత మహిళపై థర్డ్ డిగ్రీ ప్రయోగించిన అధికారిని విధుల నుండి తొలగించాలని బీఎస్పీ నాయకులు డిమాండ్ చేశారు. దళిత మహిళ సునీత పై షాద్ నగర్ స్టేషన్‌లో జరిగిన దాడికి నిరసనగా బహుజన్ సమాజ్ పార్టీ రంగారెడ్డి జిల్లా కమిటీ అధ్యక్షులు పానుగంటి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఎల్బీనగర్‌లో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద శుక్రవారం నిరసన, ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్ మాట్లాడుతూ షాద్ నగర్ పట్టణంలో అట్టడుగు వర్గంగా ఉన్న ఒక దళిత సామాజిక వర్గపు మహిళ సునీతపై దాడి అమానవీయం అని అన్నారు. వివస్త్రను చేసి భర్త, కొడుకు ఎదుట థర్డ్ డిగ్రీ ప్రయోగించిన డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ రామిరెడ్డిని వెంటనే విధుల నుండి శాశ్వతంగా తొలగించాలని డిమాండ్ చేశారు. ఇంత దారుణం జరిగిన ప్రభుత్వం స్పందించకపోవడం, అధికారిపై చర్యలు తీసుకోకపోవడం ఇది కుల, దొర దురాహంకారికి నిదర్శనం అని మండిపడ్డారు. అగ్రవర్ణాల స్త్రీలపై దాడి జరిగితే ప్రభుత్వం, అధికారులు ఇదే విధంగా స్పందిస్తారా అని ప్రశ్నించారు. ప్రజా సంఘాలు (ఎస్సీ, ఎస్టీ) ప్రజా ప్రతినిధులు ఇప్పటికీ నోరు విప్పక పోవడం సిగ్గుచేటన్నారు. ఈ విషయంపై సరైన న్యాయం చేయకపోతే డీజీపీ, దళిత ఎమ్మెల్యేల కార్యాలయాలు ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ నిరసనలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు గుండెల ధర్మేందర్, అడ్వకేట్ నిషాని, రామచంద్రం, రాష్ట్ర కార్యదర్శులు గ్యార జగన్, దయాకరన్, మౌర్య, జిల్లా నాయకులు పల్లాటి రాములు, మాసూరి నాగరాజు పాల్గొన్నారు.

నవతెలంగాణ-బడంగ్‌పేట్



ఎల్బీనగర్ చౌరస్తాలో దళిత మహిళ సునీతపై జరిగిన దాడిని ఖండిస్తూ బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఇబ్రం శేఖర్ ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజురోజుకూ మహిళలపై అఘాయిత్యాలు ంపెచ్చరిల్లిపోతున్నాయని మండిపడ్డారు. మానవత్వం లేకుండా దాడులు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టి దాడులకు పాల్పడిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ నిరసనలో బహుజన్ సమాజ్ పార్టీ బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్, రాష్ట్ర కార్యదర్శిలు, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల పక్షాన నిలుస్తున్న పత్రిక నవతెలంగాణ



నవతెలంగాణ-చంపాపేట్

నవతెలంగాణ దినపత్రిక ప్రజల పక్షాన నిలుస్తుంది. ప్రజలు, కార్మిక వర్గాల సమస్యల పరిష్కారం కోసం చేస్తున్న ఉద్యమాలను ప్రచురిస్తూ.. అటు ప్రజలు, ఇటు ప్రభుత్వానికి వారధిగా నిలుస్తుంది. పాలక ప్రభుత్వంలోని మంచి, చెడులను సమాజానికి వివరిస్తుంది. నిజాలను నిర్భయంగా చెబుతూ ప్రజా గొంతుకగా నిలుస్తున్న ఏకైక పత్రిక నవ తెలంగాణ దినపత్రిక. ప్రజా పక్షం వహిస్తూ, పాలక ప్రభుత్వ విధానాలను నిశితంగా విమర్శిస్తూ.. ప్రతిపక్ష పాత్ర పోషిస్తున్న ఏకైక దినపత్రిక నవతెలంగాణ. ఈ పత్రిక ప్రజలందరిదీ. మరింత అంచెలంచెలుగా ఎదగాలని ఆకాంక్షిస్తున్నాం. నవతెలంగాణ పత్రిక 9వ వార్షికోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు.

- కర్మన్‌ఘాట్ రోడ్డులోని కృష్ణ సాయి మల్టీస్పెషలిస్ట్ ఆస్పత్రి ఎండి డాక్టర్ ఎం. దుర్గాప్రసాద్

75 మీటర్ల జాతీయ జెండాతో ర్యాలీ

నవతెలంగాణ- వనస్థలిపురం

బీజేపీ రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు హర్ ఘర్ తిరంగా అభియాన్ కార్యక్రమంలో భాగంగా బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సౌత్ ఈస్ట్ బేకరీ ఆటో స్టాండ్ నుండి వనస్థలిపురం కాంప్లెక్స్ వరకు 75 మీటర్ల జాతీయ జెండాతో శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి, కార్పొరేటర్లు మొద్దు లచ్చిరెడ్డి, కళ్లెం నవజీవన్ రెడ్డి, కొప్పుల నరసింహారెడ్డి, నాయికోటి పవన్ కుమార్, బద్దం ప్రేమహేశ్వర్ రెడ్డి, చింతల్ అరుణా సురేందర్ యాదవ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వనపల్లి శ్రీనివాస్ రెడ్డి, కళ్లెం రవీందర్ రెడ్డి, ఎల్బీనగర్ అసెంబ్లీ కన్వీనర్ కొత్త రవీందర్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు కొంతం నవ కిశోర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ విష్ణువర్ధన్ రావు పాల్గొన్నారు.



'నేడు ఇందిరా పార్కు వద్ద బీసీల సత్యాగ్రహ దీక్ష'



నవతెలంగాణ-హయత్‌నగర్

ఈ నెల 10న ఇందిరాపార్క్ వద్ద నిర్వహించనున్న బీసీల సత్యాగ్రహ దీక్షను విజయవంతం చేయాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. ఎల్బీనగర్‌లోని మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద పలు సంఘాల నేతలు శుక్రవారం బీసీల సత్యాగ్రహ దీక్ష పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచుతామని, సమగ్ర కులగణన చేపడుతామని ఇచ్చిన కామారెడ్డి డిక్లరేషన్ హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నేడు ఇందిరా పార్కు దగ్గర పలు బీసీ సంఘాలు రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో బీసీల సత్యాగ్రహ దీక్షను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. బీసీల సత్యాగ్రహ దీక్షలో తెలంగాణలోని బీసీలందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ పోస్టర్ ఆవిష్కరణలో బీసీ జనసభ అధ్యక్షులు రాజారాం యాదవ్, హిందూ బీసీ మహాసభ అధ్యక్షులు బత్తుల సిద్దేశ్వర్, సోషల్ జస్టిస్ పార్టీ అధ్యక్షులు చామకూర రాజు, తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి కెవి గౌడ్, బీసీ అంబేద్కర్ ఆజాది సంఘటన్ నరహరి, నవభారత్ సేవా నిర్మాణ్ పార్టీ అధ్యక్షులు కొండల్ గౌడ్, తెలంగాణ వనరుల పరిరక్షణ కమిటీ అధ్యక్షులు గోరా శ్యామ్ సుందర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా స్పోక్స్ పర్సన్ బొంగు వెంకటేష్ గౌడ్, మారోజు రామాచారి, సల్వాచారి తదితరులు పాల్గొన్నారు.

'ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి'

నవతెలంగాణ - చంపాపేట్



ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను తప్పకుండా పాటించాలని సంతోష్ నగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సీఐ నరసింహా నాయక్, ఎస్ఐ వెంకటప్పలు సూచించారు. ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర వైన్స్ సామ నరసింహారెడ్డి గార్డెన్ చౌరస్తా వద్ద సంతోష్ నగర్ ట్రాఫిక్ పోలీసులు శుక్రవారం రాంగ్ రూట్, త్రిబుల్ రైడింగ్ ఉల్లంఘనపై ప్రత్యేక డ్రైవ్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సౌత్ ఈస్ట్ జోన్ ట్రాఫిక్ ఏసీపీ ఆదేశం మేరకు ప్రత్యేక డ్రైవ్‌ను నిర్వహించినట్టు తెలిపారు. ఈ డ్రైవ్‌లో 22 కేసులను నమోదు చేసి, జరిమానాలను విధించినట్టు తెలిపారు. రోడ్డుకు ఇరువైపులా వాహనాలను నిలిపి ట్రాఫిక్ ఇబ్బందులను సృష్టిస్తున్నారని, అదే విధంగా పండ్ల బండ్లతో ట్రాఫిక్ ఇబ్బందుల ఫిర్యాదులు వస్తున్నాయని తెలిపారు. దీనిపై కూడా ప్రత్యేక డ్రైవ్‌ను నిర్వహిస్తామని పేర్కొన్నారు. తల్లీదండ్రులు, యజమానులు ఎట్టి పరిస్థితుల్లోనూ మైనర్లకు వాహనాలు ఇవ్వద్దని సూచించారు. ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ డ్రైవ్‌లో ట్రాఫిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత



నవతెలంగాణ - చంపాపేట్

పర్యావరణ పరిరక్షణ అందరీ బాధ్యత అని కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్ రెడ్డి అన్నారు. యాకత్‌పురా నియోజకవర్గం సైదాబాద్ మండలం ఐఎస్‌సదన్ డివిజన్‌లోని సరస్వతి నగర్ కాలనీలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఇంచార్జ్ వాసిఫుద్దిన్, హార్టికల్చర్ మేనేజర్ యమునా, హార్టికల్చర్ సుష్మ, ఇంజనీరింగ్ ఏఈ అన్సారి, ఎస్ ఎస్ ఫక్రుద్దీన్, జవాన్ కృష్ణ, యుసిడి యాదయ్య , టాక్స్ ఇన్‌స్పెక్టర్ ఇమ్మానియేల్, అశోక్, జీహెచ్ఎంసీ సిబ్బంది, మెగాసిటీ స్కూల్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - వనస్థలిపురం



స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా వనస్థలిపురం డివిజన్ పరిధిలోని అభ్యుదయ నగర్ కాలనీలో శుక్రవారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరీ బాధ్యత అని అన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని పెంచే బాధ్యత తీసుకోవాలని కోరారు. ప్రతి కాలనీలలో కాలనీ సంక్షేమ సంఘ సభ్యులు పార్కులు, కమ్యూనిటీ హాల్స్ నందు మొక్కలు నాటాలన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు ఎం గంగారెడ్డి, సీతారామరాజు, ప్రభాకర్ రాజు, దాసు, అల్లావుద్దీన్, రఘురాం రెడ్డి, కెఆర్‌కె ప్రసాద్, దుర్గాప్రసాద్, గోపాల్ రావు, అనిల్, జస్వంత్, దిలీప్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-హయత్‌నగర్



స్వచ్ఛతనం-పచ్చదనం ఆఖరి రోజు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మన్సూరాబాద్ డివిజన్ హయత్‌నగర్ పరిధిలోని విజయనగర్ కాలనీలో చెత్త వ్యర్థాలను తొలగించారు. ఈ సందర్భంగా జీహెచ్ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహా రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 5 నుంచి 9 వరకు ఐదు రోజుల కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ్య నిర్వహణ, పచ్చదనం పెంపు లక్ష్యాలతో వ్యర్థాల తొలగింపు, దోమల నివారణ, చెరువుల సంరక్షణ, నాలాల క్లీనింగ్, వనమహోత్సవం వంటి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. రోజురోజుకూ కాలనీలు పెరుగుతున్న దృష్ట్యా శానిటేషన్ సిబ్బందిని పెంచాల్సిన అవసరం ఉందన్నారు. గత 15 సంవత్సరాల క్రితం ఉన్న సిబ్బంది మాత్రమే ఇప్పుడు ఉన్నారని, ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని హయత్ నగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ యాదయ్యను కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హయత్ నగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ తిప్పర్తి యాదయ్య, వివిధ శాఖల అధికారులు, అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ దివ్య జ్యోతి, మేధ, తేజశ్రీ, శ్రీనివాస రావు, రాకేష్, కాలనీ అధ్యక్షులు కడారి యాదగిరి, ప్రతాప్ రెడ్డి, సత్తిరెడ్డి అనీఫ్, మోనార్ బిగ్, శివయ్య గోపాల్, మురళీధర్ రెడ్డి కాలనీ వాసులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-హస్తినాపురం



పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని హస్తినాపురం డివిజన్ కార్పొరేటర్ బానోతు సుజాతా నాయక్ అన్నారు. డివిజన్ పరిధిలోని భీమా నగర్ కాలనీలో స్వచ్ఛదనం-పచ్చదనం చివరి రోజు కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రతి ఇంటి ముందు రెండు మొక్కలు నాటి, వాటిని పెంచే బాధ్యత తీసుకొని ఇతరులకు ఆదర్శంగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ జకియా సుల్తానా, భీమా నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు వెంకటేశ్వర రెడ్డి, శ్రీకాంత్, నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నాగోల్



స్వచ్ఛదనం-పచ్చదనంలో కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నాగోలు డివిజన్ పరిధిలోని సహభావన టౌన్షిప్ డి బ్లాక్‌లో వనమహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ యాదయ్య, కార్పొరేటర్ చింతల అరుణా సురేందర్ యాదవ్‌లు మొక్కలు నాటారు.. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ ఏఈ మేధ, డీపీఓ బలరాం, హార్టికల్చర్ సూపర్వైజర్ మానస, ఎంటమాలాజీ ఏఈ రవీంద్రనాథ్ రెడ్డి, వెటర్నరీ ఏఈ యాదగిరి, ఎంటమాలాజీ సూపర్వైజర్ జనార్థన్, నాయకులు సిద్దల ఐలయ్య, కేసీరెడ్డి పద్మ రెడ్డి, రాధిక, నరేందర్ సింగ్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-బడంగ్‌పేట్



వర్షా కాలంలో సీజనల్ వ్యాధుల నియంత్రణకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరీపై ఉందని బీజేపీ ఫ్లోర్ లీడర్ తోట శ్రీధర్ రెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 27వ డివిజన్‌లో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కమిషనర్ రఘు, బీజేపీ ఫ్లోర్ లీడర్ తోట శ్రీధర్ రెడ్డిలు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఏఈఈ వినీల్ గౌడ్, కార్పొరేటర్లు జీ.ఇంద్రసేన, పెద్ద బావి సుదర్శన్ రెడ్డి, నాయకులు నిమ్మల శ్రీకాంత్ గౌడ్, కో ఆప్షన్, శానిటేషన్ అధికారి యాదగిరి, శానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-బడంగ్‌పేట్



రాష్ట్ర ప్రభుత్వం ప్రజల జీవన ప్రమాణాలను మెరుగు పరుచుకునేందుకు స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహించిందని జల్‌పల్లి మున్సిపల్ కమిషనర్ వాణిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ అబ్దుల్లా బిన్ సాధి, వార్డు కౌన్సిలర్లు, మేనేజర్ జ్యోతి, డీఈఈ వెంకన్న, ఏఈ అయేషా, అంగన్ వాడీ టీచర్లు, ఆశా వర్కర్స్, రిసోర్స్ పర్సన్స్, వార్డు ఆఫీసర్లు, ఎన్విరాన్‌మెంట్ అధికారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆదివాసి గిరిజన దినోత్సవం





నవతెలంగాణ - చంపాపేట్

చాంద్రాయణ గుట్ట నియోజకవర్గం పార్వతి నగర్ జంగంమెట్ రవీంద్ర నాయక్ కాలనీ, పలు బస్తీలలో శుక్రవారం ప్రపంచ ఆదివాసి గిరిజన దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. గిరిజన సంఘం హైదరాబాద్ సౌత్ కమిటీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి, జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా గిరిజన సంఘం హైదరాబాద్ జిల్లా కార్యదర్శి యం.బాలు నాయక్ మాట్లాడుతూ... 1994లో ఐక్యరాజ్య సమితి ప్రపంచ వ్యాప్తంగా అన్ని దేశాలలో గిరిజనులు, ఆదివాసులను గుర్తించి..వాళ్ల హక్కుల దినోత్సవం ప్రకటించడం జరిగిందన్నారు. కానీ ఇప్పుడున్న ప్రభుత్వాలు ఆదివాసుల హక్కులను కాలరాసే విధంగా ప్రయత్నాలు కొనసాగిస్తున్నాయని, అడవి సంపదనే నమ్ముకుని జీవిస్తున్న గిరిజన ఆదివాసులను అడవి నుంచి తరలించే విధంగా ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటున్నాయని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు రాంకుమార్, జిల్లా కమిటీ సభ్యులు కృష్ణా నాయక్, కిషన్ నాయక్, శత్రు నాయక్, భీమా నాయక్, లోక్య నాయక్, చాంది భాయి, రవి, శ్రీను, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

290 యూ/ఎఫ్ రూట్‌లో డీలక్స్ బస్సులు



నవతెలంగాణ-హయత్‌నగర్

అబ్దులాపూర్‌మెట్ (రామోజీ ఫిల్మ్ సిటీ) నుండి హయత్ నగర్, ఎల్బీనగర్, నాగోల్, ఉప్పల్ రింగ్ రోడ్డు సికింద్రాబాద్ మీదుగా జేబీఎస్‌కు నూతన డీలక్స్ బస్సులను నడుపుతున్నట్టు హయత్ నగర్ 1 డిపో మేనేజర్ విజయ్ తెలిపారు. అత్యాధునిక హంగులతో, తక్కువ ఛార్జిలతో నూతనంగా ప్రవేశ పెట్టిన బస్సులను వినయోగించుకోవాలని ప్రయాణికులను కోరారు. ఈ బస్సులు ఉదయం మొదటి బస్సు హయత్ నగర్ నుండి 4.00 గంటలకు, చివరి బస్సు 17.15. జేబీఎస్ నుండి మొదటి బస్సు 5.10 లకు, చివరి బస్సు 18.35 ఉంటుందని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోగలరని విజ్ఞప్తి చేశారు.

యువత వ్యాపార రంగంలో రాణించాలి

- అందెల శ్రీరాములు యాదవ్



నవతెలంగాణ- బడంగ్‌పేట్

నేటి సమాజంలో యువత వ్యాపార రంగంలో రాణించి, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇంచార్జి అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు. శుక్రవారం మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాదర్గుల్ పరిధిలోని ఎంవిఎస్ఆర్ కళాశాల సమీపంలో నూతనంగా నిర్మించిన సిజిల్ డిలైట్ కేఫ్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఎంతో మంది ఉన్నత చదువులు చదివి ఉద్యోగాలు రాకపోవడం వలన ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీజేపీ ఫ్లోర్ లీడర్ తోట శ్రీధర్ రెడ్డి, బీజేపీ మాజీ అధ్యక్షులు శ్రీకాంత్ గౌడ్, కార్పొరేటర్ గూడెపు ఇంద్రసేన, బీజేవైఎం అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి, జిల్లా యువ నాయకులు నిమ్మల రవికాంత్ గౌడ్, తోట అరేందర్ రెడ్డి, సంతోష్ రెడ్డి, వెంకటేష్ యాదవ్, గడ్డం శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం



నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ పట్టణంలోని గిరిజన బాలుర వసతి గృహంలో అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవ వేడుకలు శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా మేడ్చల్ జిల్లా డీటీడీవో వినోద్ కుమార్, గిరిజన సంఘం నాయకుడు ధనరాజ్ నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రపంచంలోని 90దేశాల్లో గిరిజనులు వారి హక్కుల సాధనకై ఆగస్టు 9వ తేదీన అంతర్జాతీయ గిరిజనుల దినోత్సవం జరుపుకునేందుకు ఐక్యరాజ్యసమితి నిర్ణయించిందన్నారు. గిరిజనుల అభ్యున్నతి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయడం ఆనందంగా ఉందని తెలిపారు. హక్కుల కోసం కొమురం భీం,సేవాలాల్ చేసిన కృషిని మరువలేదనిదన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుడు సంజీవరావు,హాస్టల్ వార్డెన్ రవీందర్ నాయక్,అధికారులు స్వామి, విద్యార్థులు పాల్గొన్నారు.

పచ్చని మొక్కలు నగర ప్రగతికి మెట్లు

- ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి
- మేయర్ అజయ్ యాదవ్



నవతెలంగాణ-బోడుప్పల్

పచ్చని చెట్లు నగర ప్రగతికి సూచికలని బోడుప్పల్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ అన్నారు. శుక్రవారం బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలోని 7,14,21 డివిజన్లలో జరిగిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో కమిషనర్ జీ.రామలింగంతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అజయ్ యాదవ్ మాట్లాడుతూ.. బోడుప్పల్ నగరాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు తమ వంతు ప్రయత్నాలు చేస్తున్నామని అన్నారు. నగర పరిధిలో అవకాశం ఉన్న ప్రతి ఒక్కరూ అవసరమైన మొక్కలు నాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, పాల్గొన్నారు.

హెయిర్ కటింగ్ సెలూన్ ప్రారంభం



నవతెలంగాణ-కాప్రా

డాక్టర్ ఏఎస్‌రావు నగర్ డివిజన్‌లోని భారత్ పెట్రోల్ పంపు వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన హైయిర్ ఎఫైర్ యూనిసెఫ్ సెలూన్‌ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సెలూన్ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, డివిజన్ మాజీ అధ్యక్షుడు కాసం మహిపాల్ రెడ్డి, మాజీ ప్రధాన కార్యదర్శి కుమార స్వామి, నాయకులు వెంకట హరి మురళి పంతులు, రహీమ్ ఉన్నారు.

బేకరీని ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి



నవతెలంగాణ-కాప్రా

కాప్రా డివిజన్ పరిధిలోని గాంధీ నగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన మిస్టర్ బేకరినీ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్యతిథిగా హాజరై శుక్రవారం ప్రారంభించారు. అనంతరం నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బైరీ నవీన్ గౌడ్, నాయకులు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

పలు చోట్ల నాగుల చవితి వేడుకలు



నవతెలంగాణ-కీసర

కీసర మండలంలో నాగుల చవితి వేడుకలను భక్తులు ఘనంగా జరుపుకున్నారు. చీర్యాల గ్రామంలో పుట్ట వద్ద చీర్యాల ఆలయ చైర్మెన్ మల్లారపు లక్ష్మీనారాయణ దంపతులు పాల్గొన్ని పుట్టలో పాలు పోసి మొక్కులు చెల్లించుకున్నారు. కీసర గుట్టలో మహిళలు పెద్ద ఎత్తున్న పాల్గొన్ని అమ్మవారికి మొక్కులు సమర్పించారు.

ఘట్కేసర్ రూరల్‌లో..



ఘట్కేసర్ రూరల్ మండలంలో నాగుల పంచమి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని ఎదులాబాద్, అంకుషాపూర్, కాజవాని సింగారం, ప్రతాప సింగారం, గణపురం, ఔషాపురి తదితర గ్రామాల్లో ఉండ నాగదేవత ఆలయాలకు ఉదయాన్నే చేరుకున్న మహిళలు అక్కడున్న పుట్టలో పాలు పోసి నాగదేవత విగ్రహాలకు పూజలు నిర్వహించారు.

పాఠశాల విద్యార్థులకు క్రీడా సామాగ్రి పంపిణీ



నవతెలంగాణ-పోచారం

పోచారం మున్సిపల్ పరిధిలోని నారాపల్లిలోని ప్రభుత్వ ప్రాథమి కోన్నత పాఠశాలకు క్రోవిడ్ ప్లస్ ఫౌండేషన్ అనే స్వచ్ఛంద సంస్థ క్రీడా సామాగ్రిని పంపిణీ అందజేసింది. ఈ పాఠశాలలో చదువుకునే విద్యార్థుల కోసం క్రికెట్, షటిల్, బ్యాడ్మింటన్, చెస్, క్యారం, రింగ్ బాల్, స్కిప్పింగ్ తదితర ఆటలకు సంబంధించిన కిట్లను పాఠశాలకు అందజేశారు. ప్రభుత్వ బడులలో చదువుకునే విద్యార్థులు క్రీడల్లో సైతం రాణించాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఫౌండేషన్ అధ్యక్షుడు హరగోపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్యాం ప్రసాద్, ట్రస్టు ప్రతినిధులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

స్లాబ్ పనులు పరిశీలించిన కార్పొరేటర్



నవతెలంగాణ-కాప్రా

మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్‌లోని కృష్ణానగర్‌ల నిర్మిస్తున్న సీనియర్ సిటిజెన్ భవన నిర్మాణ స్లాబ్ పనులను స్థానిక కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభు దాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్‌రెడ్డిలు పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. డివిజన్ పరిధిలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నామని, డివిజన్ ప్రజలకు అవసరమైన సహకారం అందిస్తూ ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్‌స్పెక్టర్ చారి, మల్లారెడ్డి కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

వయనాడ్ బాధితులకు విరాళాల సేకరణ



నవతెలంగాణ-కాప్రా

ప్రకృతి వైపరీత్యాలతో కేరళలోని వయనాడ్ ప్రాతంలో కొండచరియలు విరిగి పడి వందలాది మంది మరణించారు. ఎంతో మంది పిల్లలు అనాథలయ్యారు. తినేందుకు తిండి, కట్టుకునేందుకు బట్టలు, ఉండేందుకు ఇండ్లు లేక అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. ప్రస్తుతం కేరళ ప్రభుత్వం కల్పించిన ఆశ్రమాల్లో తలదాచుకుంటున్నారు. అలాంటి ప్రజలను ఆదుకోవలనే ఉద్దేశంతో చర్లపల్లి, ఈసీనగర్ కాలనీలోని కృపా విజ్ఞాన్ సైంటిఫిక్ స్కూల్ విద్యార్థులు రూ.18,040 విరాళాలు సేకరించి కేరళ ప్రభుత్వాని పంపించి తమ పెద్దమనసు చాటుకున్నారు. కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ శరత్ సుదర్శి, ప్రిన్సిపాల్ సుదర్శి కృపా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పైలెట్ ప్రాజెక్టు కింద భూసర్వే

- కెఎంఎల్ (గూగుల్) మ్యాప్‌లో పొందుపర్చాలి
- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్
- రెవెన్యూ అధికారులతో సమీక్ష



నవతెలంగాణ-సిటీబ్యూరో

జిల్లాలోని ప్రభుత్వ భూముల పరిరక్షణ కోసం భూముల సర్వేను పైలెట్ ప్రాజెక్టు కింద నిర్వహించి, కెఎంఎల్ మ్యాప్ (గూగుల్)లో పొందుపర్చాలని రెవెన్యూ అధికారులను మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెవెన్యూ అధికారులతో జిల్లాలోని భూముల సర్వేపై అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) విజయేందర్‌రెడ్డితో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల మేరకు ఖచ్చితమైన ప్రమాణాలతో జిల్లాలోని నిషేధిత భూములు, రక్షణ శాఖ, అటవీశాఖ, సీలింగ్ భూములు, అసైన్డ్ భూములు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థల భూములను సర్వే చేసి, ఎలాంటి పొరపాటు లేకుండా పక్కాగా సర్వే నిర్వహించి, ఆ భూముల వివరాలను సాంకేతికంగా కేఎంఎల్ మార్కప్ లాంగ్వేజ్ మ్యాప్ (గూగుల్)లో త్వరితగతిన పొందుపర్చాలని ఆదేశించారు. ఎల్ఆర్ఎస్‌లో భాగంగా లేఅవుట్ల రెగ్యులరైజేషన్ బిల్డింగ్ పర్మిషన్స్ టీజీ బిపాస్ ద్వారా దరఖాస్తులు చేసుకున్న వారికి కేఎంఎల్ మ్యాప్‌లో సూచించిన భూముల వివరాల ప్రకారం అనుమతులివ్వడానికి సులభతరం అవుతుందని తెలిపారు. ఈ భూముల వివరాలను మండల స్థాయి, రెవెన్యూ డివిజన్ స్థాయి, జిల్లా స్థాయిలలో శాశ్వత రికార్డులుగా సిద్ధం చేసి భద్రపర్చాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. రక్షణ శాఖ, అటవీశాఖ భూములకు సరిహద్దులను గుర్తించాలని తెలిపారు. ఈ సమావేశంలో ఆర్డీవోలు, ఆయా మండలాల తహశీల్దార్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

జిల్లాలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టరు గౌతమ్ అధికారులను ఆదేశించారు. ఈ నెల 15న కలెక్టరేట్ ఆవరణలో నిర్వహించనున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై శుక్రవారం అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా, విజయేందర్ రెడ్డి, జిల్లా అధికారులతో సమావేశమై దిశానిర్దేశం చేశారు. పోలీస్ గౌరవ వందన స్వీకరణ, బందోబస్తు ఏర్పాట్లను నిర్వహించాలన్నారు. స్టేజ్, సీటింగ్, పీఏ సిస్టమ్, తాగునీరు, పారిశుధ్య చర్యలు చేపట్టాలన్నారు. గౌరవ ముఖ్య అతిథి ప్రసంగం రూపొందించాలనీ, పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలనీ, గ్రౌండ్‌లో మెడికల్ టీమ్‌తో ఎమర్జెన్సీ సేవలు ఏర్పాటు చేయాలనీ, నిరంతరాయ విద్యుత్ సరఫరా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఉత్తమ సేవలందించే ఉద్యోగులను గుర్తించి ఉత్తమ సేవా ప్రశంసా పత్రాల కోసం ప్రతిపాదనలు పంపాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను తెలియజేసే స్టాల్స్ ఏర్పాటు చేయాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ కార్యాలయాన్ని విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించాలని చెప్పారు. జిల్లా స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు నిర్వహించే ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల్లో ప్రోటోకాల్ నిబంధనలను జిల్లా అధికారులు ఖచ్చితంగా పాటించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ, సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

పర్యావరణ రక్షణకు మొక్కలు నాటాలి

- మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి



నవతెలంగాణ-కీసర

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి అన్నారు. శుక్రవారం దమ్మాయిగూడ మున్సిపాలిటీలో స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో పాల్గొన్ని మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొవాలన్నారు. మలేరియా, డెంగ్యూ వ్యాధులు ప్రభలకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇంటి పరిసర ప్రాంతాల్లో పిచ్చి మొక్కలు ఉండకుండా చూడాలని, మురుగు కాలువలో నీరు నిలవకుండా చెత్తను తొలగించాలని పారిశుధ్య సిబ్బందిని ఆదేశించారు. ఇంటింటికీ తిరుగుతూ పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్ గౌడ్ , మున్సిపల్ కమిషనర్, నాగమణి, డీఈ విజయ లక్ష్మి , కౌన్సిలర్లు , బీఆర్ ఎస్ నాయకులు పాల్గొన్నారు.

జాతీయ రహదారిపై ట్రాఫిక్ తిప్పలు



నవతెలంగాణ-పోచారం

హైదరాబాద్ వరంగల్ జాతీయ రహదారిపై నారపల్లి శివారులో ట్రాఫిక్ తిప్పలు తీవ్రంగా మారుతున్నాయి. నారపల్లి సీపీఆర్ఐ సమీపంలో ప్రధాన రోడ్డుపై గుంతలు ఏర్పడ్డాయి. ఇటీవల కురుస్తున్న వర్షాలతో చిన్నపాటి గుంతలు కాస్త పెద్దగా మారి ప్రమాదకరంగా తయారయ్యాయి. ఉప్పల్ వైపు నుంచి వచ్చే వాహనాలు ఈ ప్రాంతానికి రాగానే ఒక్కసారిగా నెమ్మదించి గుంతలకు ఒకవైపు మాత్రమే ప్రయాణం సాగిస్తున్నాయి. ఫలితంగా వాహనాలు ఒక్కసారిగా నిలిచిపోయి తీవ్ర ట్రాఫిక్ జామ్ అవుతుంది. ఈ రోడ్డు జాతీయ రహదారి కావడంతో స్థానికంగా ఉండే అధికారులు గానీ, ప్రజా ప్రతినిధులు పట్టించుకోవడం లేదు. జాతీయ రహదారికి సంబంధించిన అధికారులు పట్టించుకోని గుంతలను పూడ్చి రోడ్డును సరిచేయాలని వాహనదారులు కోరుతున్నారు.

ప్రజలకు అందుబాటులో బీఎస్ఎన్ఎల్ సేవలు

- ఉద్యోగుల అవగాహన ర్యాలీ



నవతెలంగాణ-కాప్రా

అతి తక్కువ ధరలతో బీఎస్ఎన్ఎల్ సేవలు ప్రజలకు అందుబాటులో ఉన్నాయని హైదరాబాద్ హెడ్ క్వార్టర్స్ ఏరియా-1 ఏజీఎం ఎ.బాలకృష్ణ పేర్కొన్నారు. బీఎస్ఎన్ఎల్ సేవలపై శుక్రవారం ఉద్యోగులు నిర్వహించిన ర్యాలీలో ఆయన మాట్లాడారు. టెలికాం రంగంలో ప్రయివేటు సంస్థల కంటే బీఎస్ఎన్ఎల్ మెరుగైన సేవలను అందజేస్తుందన్నారు. ప్రయివేట్ సంస్థలు ధరలు భారీగా పెంచినప్పటికీ, బీఎస్ఎన్ఎల్ పాత రేట్లను కొనసాగిస్తుందన్నారు. నెల రోజుల్లో 2.31 లక్షల మంది బీఎస్ఎన్ఎల్ సేవలను పొందారని పేర్కొన్నారు. మొబైల్ సేవలతో పాటు ఫైబర్ నెట్‌వర్క్‌లో బీఎస్ఎన్ఎల్ సేవలను మరింత విస్తృతపరిచామన్నారు. ఇక ఇంటింటికీ ఫైబర్ నెట్‌వర్క్‌లో 20 ప్లాన్లతో ఇంటర్నెట్ సౌకర్యాలను కల్పిస్తున్నామన్నారు. ప్రతి గ్రామంలో బీఎస్ఎన్ఎల్ సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఆత్మ నిర్భర్ భారత్‌లో భాగంగా బీఎస్ఎన్ఎల్ సరికొత్త పరిజ్ఞానంతో ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా ముందుకు వెళ్తుందన్నారు. ఈ సందర్భంగా ఈసీఐఎల్‌లోని బీఎస్ఎన్ఎల్ కార్యాలయం నుంచి రాధిక చౌరస్తా, ఏఎస్‌రావు నగర్ మీదుగా తిరిగి ఈసీఐఎల్ వరకు ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి ఏజీఎం ఏఎన్‌విప ప్రభాకర్ రావు, ఎస్‌డీఈ శ్రీకృష్ణ, బీఎస్ఎన్ఎల్ అధికారులు కే రాజేశ్వరరావు, చంద్రశేఖర్, రఘునందన్, సంతోష్ బాబు, రాకేష్, సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణగిరి మైసమ్మ ఆలయంలో శిఖర నాగదేవతల విగ్రహ ప్రతిష్ఠ



నవతెలంగాణ-ఘట్కేసర్

మండలంలోని చౌదరిగూడ గ్రామపంచాయతీ పరిధిలోని స్వర్ణగిరి కాలనీలోని స్వర్ణగిరి మైసమ్మ ఆలయంలో శుక్రవారం శిఖర ప్రతిష్ఠ నాగదేవతల ప్రతిష్ఠ జరిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీపీసీసీ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కర్రే రాజేష్, అసోసియేషన్ అధ్యక్షుడు లక్ష్మణ్ గౌడ్, జనరల్ సెక్రెటరీ మాజీ వార్డు సభ్యులు శ్రీనివాస్ గౌడ్ స్వామి దాస్ కాంగ్రెస్ నాయకులు తుంగతుర్తి రవీందర్ పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం అసోసియేషన్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బైరు రమాదేవి, మాజీ ఎంపీటీసీ పులగంటి భాస్కర్ రెడ్డి, మాజీ వార్డు సభ్యుడు సుధాకర్, బండ్లగూడెం నాగేష్, భోజిరెడ్డి, కట్ట ఆంజనేయులు గౌడ్, సుదగోని నరసింహ, వినోద్, శివ, భక్తులు అధిక సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీవో గ్యామ నాయక్‌కు సన్మానం



నవతెలంగాణ-కీసర

ప్రపంచ గిరిజన దినోత్సవ సందర్భంగా మండల ఎంపీడీవో గ్యామ నాయక్‌ను బోగారం మాజీ ఎంపీటీసీ సింగిరెడ్డి వెంకట్‌రెడ్డి శుక్రవారం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పేద కుటుంబంలో పుట్టి కష్టపడి చదువుకొని ఎంపీడీవో స్థాయికి ఎదిగినందుకు చాలా సంతోషం అన్నారు. నేటి యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి కష్టపడి చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ పేద కుటుంబంలో పుట్టిన గిరిజన బిడ్డ ద్రౌపది ముర్మును రాష్ట్రపతిగా చేయడం జాతికి గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ సిబ్బంది, బీజేపీ నాయకులు గోసుల శ్రీనివాస్ దుర్గం వేణుగోపాల్ నాగరాజు చారి తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలి : సీఐటీయూ



నవతెలంగాణ-ఉప్పల్

క్విట్ ఇండియా డే సందర్భంగా కేంద్ర ప్రభుత్వ కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు, కార్మికులకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను నిరసిస్తూ శుక్రవారం ఉప్పల్ రింగ్ రోడ్డులోని అంబేద్కర్ విగ్రహం దగ్గర సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ ఉప్పల్ సర్కిల్ కార్యదర్శి జె. వెంకన్న, మేడ్చల్ జిల్లా మహిళా సంఘం కార్యదర్శి ఎం. వినోద మాట్లాడుతూ..కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా, కార్మికులకు వ్యతిరేకంగా బడ్జెట్ ప్రవేశపెట్టిందన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మికులకు కనీస వేతనం రూ.26 వేల వేతనం ఇవ్వాలన్నారు. బొగ్గు గనుల వేలం ప్రయివేట్ వాళ్లకు అప్పగించవద్దని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెట్రోల్, డీజిల్ నిత్యావసర సరుకుల ధరలను తగ్గించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు భీష్మాచారి ఉపేందర్, వెంకటేష్, రవి, ఎల్లయ్య, మురళీ, ఊర్మిళ, పద్మ, సుగుణమ్మ తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-నేరేడ్ మెట్

గౌతమ్ నగర్ డివిజన్ వెంకటాద్రి నగర్‌లోని నాగదేవత ఆలయంలో శుక్రవారం నాగుల చవితి సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మైనంపల్లి మాట్లాడుతూ అమ్మవారు ప్రజలందరినీ సుభిక్షంగా ఉండేలా చూడాలని కోరినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలోఆలయ కమిటీ సభ్యులు, బీ బ్లాక్ అధ్యక్షులు వెంకటేష్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు జీఎస్‌పీ సతీష్ కుమార్, పిట్టల శ్రీనివాస్, ప్రవీణ్, శిరిగిరి రాజు, పోతుల వినోద్ యాదవ్, ఫరీద్, సయ్యద్ మబ్బు, కొండా గౌడ్, నాగేష్ గౌడ్, నరేందర్ గౌడ్, బాలరాజ్ యాదవ్, ఆగమయ్య, శోభ, ప్రభావతి, సుజాత, శంకర్, పంజా శ్రీనివాస్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

‘స్వచ్ఛదనం-పచ్చదనం’ భాగస్వాములు కావాలి



- మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

యూత్ కాంగ్రెస్ ఫార్మేషన్ డే సందర్భంగా మల్కాజిగిరి గాంధీ పార్కులో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమానికి ముఖ్యతిథిగా మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు పాల్గొని, మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం గాంధీ పార్కులో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మైనంపల్లి మాట్లాడుతూ.. ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛదనం -పచ్చదనం కార్యక్రమం లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు. మొక్కలు నాటిన తర్వాత కూడా వాటిని పరిరక్షించుకునే బాధ్యత మనందరిదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు శ్రవణ్ కుమార్ రెడ్డి, బిబ్లాక్ అధ్యక్షులు వెంకటేష్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు జీఎస్‌పీ సతీష్ కుమార్, పిట్ల శ్రీనివాస్, యూత్ అధ్యక్షులు జీడీ చరణ్ జిత్ గౌడ్, సంతోష్ రాందాస్, జీడీ సంపత్ గౌడ్, పోతుల వినోద్ యాదవ్, సత్యమూర్తి, ఉమేష్ సింగ్, వినోద్ యాదవ్, పంజా శ్రీనివాస్ యాదవ్, వైనాల ప్రవీణ్, ఫరీద్, సయ్యద్ మబ్బు, కొండ గౌడ్, నాగేష్ గౌడ్, నరేందర్ గౌడ్, బ్రమ్మయ్య శోభ, ప్రభవతి, సుజాత, శిరిగిరి రాజు, రఘు యాదవ్, మోహన్ రెడ్డి, సందీప్ గౌడ్, సానాది శంకర్, సురేష్ సింగ్, గోపాల్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.



డ్రై డేను డ్రైడేగా పాటించాలి : కౌకుంట్ల చంద్రారెడ్డి



నవతెలంగాణ-కీసర

ప్రతి ఒక్కరూ డ్రై డే ను డ్రైడేగాడ పాటించాలని నాగారంమున్సిపల్ చైర్మెన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం నాగారం పురపాలక సంఘ పరిధిలో 'స్వచ్ఛదనం-పచ్చదనం' కార్యక్రమంలో భాగంగా 17వ వార్డులోని ఎస్సీ కాలనీ ప్రైమరీ స్కూల్, అంగన్వాడీలను శుభ్రం చేసి ఎండిపోయిన చెట్లను తొలగించారు. డ్రై డేలో భాగంగా పంచర్ షాపులో, పాత సామాన్ల షాపులలోని టైర్లలో, ప్లాస్టిక్ డబ్బాలలో ఉన్న నీటిని తొలగించారు. వనమహోత్సవంలో భాగంగా చెట్లను నాటారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ గ్రౌండ్ వాటర్ ఆఫీసర్ స్పెషల్ ఆఫీసర్ రేవతి , మున్సిపల్ కమిషనర్ జి.రాజేంద్ర కుమార్, మున్సిపల్ వైస్ చైర్మెన్ బండారి మల్లేష్ యాదవ్, మేనేజర్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

తందూరి ఫ్లేమ్స్ రెస్టారెంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-కూకట్‌పల్లి

వివేకానంద నగర్ డివిజన్ పరిధిలో ని కమల ప్రసన్న నగర్ కాలనీలో నూత నంగా ఏర్పాటు చేసిన, తందూరీ ఫ్లేమ్స్ రెస్టారెంట్‌ను కార్పొరేటర్‌తో కలిసి ముఖ్య అతిథిగా ఆరెకపూడి గాంధీ పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నాయి నేనీ చంద్రకాంత్ రావు, జోగిపేట భాస్కర్, శివరాజు గౌడ్, శేఖర్, అష్రాఫ్, రాజు రాము తదితరులు పాల్గొన్నారు.



132 - జీడిమెట్ల డివిజన్ గాయత్రి నగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన 'ఫన్ స్టోన్' ప్లే స్కూల్‌ను శుక్రవారం కుత్బుల్లాపూర్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ మాట్లా డుతూ ప్లే స్కూల్స్ చదువులను ఇష్టంగా ప్రారంభించడంలో ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమం లో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సంపత్ మాధవరెడ్డి, సమ్మయ్య నేత, క్రిష్ణ, మాధవ రెడ్డి, శ్రీదేవి రెడ్డి, విజయ్ హారీష్, అచ్యుత వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

విద్యార్థులు ప్రకృతి విశిష్టతను తెలుసుకోవాలి



- టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సొంటిరెడ్డి పున్నారెడ్డి
- శ్రీ.ఎస్.పి.ఆర్.గ్లోబల్ పాఠశాలలో స్వచ్ఛతనం పచ్చదనం

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

నేటి విద్యార్థులు ప్రకృతి విశిష్టతను తెలుసుకొని రాబోయే తరాలకు వివరించాలని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,శ్రీ ఎస్.పి.ఆర్ గ్లోబల్ పాఠశాల చైర్మెన్ సొంటి రెడ్డి పున్నారెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 'స్వచ్ఛదనం పచ్చదనం' కార్యక్రమంలో భాగంగా వన మహోత్సవం లాంటి కార్యక్రమాలు విద్యార్థులకు పరిశుభ్రమైనటువంటి ఆరోగ్య జీవన విధానానికి ఎంతగానో తోడ్పడతాయన్నారు. సదుద్దేశంతో వీటి పట్ల అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం గాజులరామారం డివిజన్ చిత్తారమ్మదేవి నగర్ లో గల శ్రీ.ఎస్.పి.ఆర్ గ్లోబల్ స్కూల్ ఆవరణలో జీహెచ్ ఎంసీ అధికారులు సంబంధిత కార్యక్రమాలను నిర్వహించారు. విద్యార్థులకు మొక్కలు పంపిణీ చేశారు. విద్యార్థులను కూడా భాగస్వామ్యం చేసి పర్యావరణాన్ని ఎలా కాపాడుకోవాలో వారికి ప్రాక్టికల్‌గా వివరించారు.ప్రతి ఒక్కరు ఇంటింటికి మొక్కలు నాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అకాడమిక్ డైరెక్టర్ సొంటిరెడ్డి చైతన్య పున్నారెడ్డి, జీహెచ్ఎంసీ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

స్వచ్ఛదనం పచ్చదనం నిరంతర ప్రక్రియ

- అందరూ భాగస్వామ్యం కావాలి
- జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి



నవతెలంగాణ-సిటీబ్యూరో

స్వచ్ఛ దనం పచ్చదనం నిరంతర ప్రక్రియ అని, నగరాన్ని స్వచ్ఛ పచ్చ నగరంగా మార్చాలన్న ధ్యేయంతో ముందుకు వెళ్తున్నామని, అందులో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జీహెచ్ ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి పిలుపు నిచ్చారు. స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మాసబ్ ట్యాంక్ లోని యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి కాట, నాంపల్లి ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్‌లు పాల్గొని కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లా డుతూ స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో ఈ ఐదు రోజుల పాటు అన్ని వర్గాల ప్రజలకు పరిశుభ్రత, పచ్చదనంపై పెద్ద ఎత్తున అవగాహన కల్పించామని తెలిపారు. నగరంలోని అన్ని కాలనీలలో, గార్బేజ్ పాయింట్లలో గార్బేజీని, సీ అండ్ డీ వేస్ట్‌ను క్లీన్ చేయడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా నగరంలో ఈ సంవత్సరం 50 లక్షల మొక్కలు నాటడం లక్ష్యం కాగా, ఇప్పటివరకు 13 లక్షల మొక్కలు నాటడం పూర్తయిందని తెలిపారు.

డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కాలుష్య రహిత సమాజానికి పాటుపడాలని కోరారు. గ్రేటర్ లో ఫారెస్ట్ విస్తీర్ణం పెరిగినట్టు తెలిపారు. కమిషనర్ మాట్లాడుతూ, నగరాన్ని పరిశుభ్ర స్వచ్ఛ నగరంగా అభివృద్ధి చేసుకోవడం అందరి సామా జిక బాధ్యతన్నారు. నగర వ్యాప్తంగా విరివిగా మొక్కలు నాటాలన్నారు.పరిశుభ్రతతోనే దోమలను నివారించవచ్చని దోమలతో వ్యాప్తి చెందే వ్యాధులను నియంత్రించగలుగుతామని తెలిపారు. గ్రేటర్‌లో 38 లోకేషన్‌లలో ప్రజా ప్రతినిధులు సహకారంతో మొక్కలు నాటి ప్రజలకు మొక్కలు ఉచితంగా పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు. ఇప్పటి వరకు సుమారు 5.5 లక్షల మొక్కలను ఇంటింటికీ పంపిణీ చేసినట్టు పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులకు, కాలనీ వాసులకు ఈ సందర్భంగా మొక్కలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతి, యూబీడీ అడిషనల్ కమిషనర్ సునంద, యూబీడీ మేనేజర్ శ్రీనివాస్, కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ లక్ష్మణ్ నాయక్, కళాశాల ఉద్యోగులు, విద్యార్థులు, ఎల్‌బిసి ఉద్యోగులు, ఎన్‌సీసీ స్టూడెంట్స్, కార్పొరేటర్లు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

మానవ మనుగడకు మొక్కలే జీవనాధారం

- శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

మానవ మనుగడకు మొక్కలే జీవనాధారమని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని అంబీర్ చెరువు వద్ద వనమహోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, డిప్యూటీ కమీషనర్ కృష్ణయ్య, హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు, అసిస్టెంట్ మున్సిపల్ కమీషనర్ శ్రీ వాత్సవ్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మమతా, ఇతర జీహెచ్ఎంసీ ఉన్నతాధికారులతో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని మొక్కలు పంపిణీ చేశారు. అనంతరం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలన్నారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు ప్రాజెక్ట్ ఆఫీసర్ ఇంద్రసేనా, ఏఈలు రాజీవ్, విశ్వం, ఎస్ఆర్పి సత్యనారాయణ, హార్టికల్చర్ దాసు, ఎంటామాలాజీ సూపర్వైజర్ నరసింహ, వర్క్ ఇన్స్పెక్టర్ రతన్ నాయక్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పట్ల నిర్లక్ష్యం ఎందుకు..!

- అధికారుల పనితీరుపై భగత్ సింగ్ నగర్ వాసుల ఆగ్రహం
- మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్,బస్తీ దవాఖాన నిర్వహణపై కార్పొరేటర్‌కు వినతి పత్రం



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

ప్రజా సమస్యలు పరిష్కరించడంలో అటు అధికారులు, ఇటు ప్రజాప్రతినిధులు ఘోరంగా నిర్లక్ష్యం చేస్తున్నారని అందుకు సామాన్య ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని చింతల్ డివిజన్ భగత్ సింగ్ నగర్ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత కొన్ని నెలలుగా ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన బస్తీ దావఖానకు తీవ్ర సుస్తీ జరిగిందని మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ సామాన్యులకు అందుబాటులో లేకుండా పోయిందని కనీసం అందులో వసతులు కూడా సక్రమంగా లేవని స్థానిక మదర్ తెరిసా వికలాంగుల వితంతువుల వయోవృద్ధుల సంక్షేమ సంఘం అధ్యక్షులు, జై గౌడ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి బీసు వెంకటేష్ గౌడ్ అధికారుల పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు శుక్రవారం పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమానికి హాజరైన స్థానిక కార్పొరేటర్ రషీద మహమ్మద్ రఫీలకు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని స్థానికులతో కలిసి ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద సామాన్య ప్రజల ప్రజారోగ్యం కోసం గత ప్రభుత్వం అట్టహాసంగా ఏర్పాటు చేసిన బస్తీ దావఖాన అధికారుల నిర్లక్ష్యం కారణంగా సమస్యలతో కొట్టుమిట్టాడుతుందని స్థానికులు ధ్వజమెత్తారు. దవఖానకు వచ్చే రోగులకు ఆస్పత్రి సిబ్బందికి మంచినీటి సౌకర్యంతో పాటు మూత్రశాలను కూడా లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న ఈ సమయంలో ఆస్పత్రిలో సరైన వసతులు లేకపోవడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. అంతే కాకుండా మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ శుభకార్యాలకు కాకుండా ఇతర ప్రయివేటు వాహనాల పార్కింగ్‌కు అడ్డగా మారిపోయిందని మండి పడుతున్నారు. రాత్రి వేళల్లో మందుబాబులకు, అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయని వినతిలో పేర్కొన్నారు. తక్షణమే స్పందించి ప్రజలకు ఉపయోగపడే విధంగా సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానికులు చిప్ప రమేష్, సాయికిరణ్ గౌడ్,మడ్డి వెంకటేష్ గౌడ్, కర్రె సాంబయ్య, బస్తీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం..

నవతెలంగాణ-దుండిగల్

గండిమైసమ్మ డి.పిపల్లి ఎస్ ఎస్ -1 కొత్తఫీడర్ సర్వీస్ కనెక్షన్ల నిర్వహణ పనుల కారణంగా నేటి ఉదయం 10.30 గం॥ నుంచి 11.00 గం॥ వరకు ఆంధ్రాబ్యాంక్, రాజారాజేశ్వరి కాలనీ, జి9 కాలనీలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుంది. అలాగే డీపీపల్లి బౌరంపేట్ ఫీడర్ ఉదయం 11.00 గం॥ నుంచి 11.30 నిమిషాల వరకు డి.పిపల్లి గ్రామం, సారెగూడం అలాగే డీపీపల్లి ఇండో ఫ్యాబ్ ఫీడర్, 11 కట్టమైసమ్మ ఫీడర్ బహదూర్‌పల్లి నుండి ఉదయం 11.30 నుంచి 12.00 గంటల వరకు, సూరారం ప్రధాన రహదారి, సూరారం కాలనీ, సూరారం మార్కెట్‌లలో అలాగే డీపీపల్లి టెక్ మహీంద్రా ఫీడర్‌లో మధ్యాహ్నం 12.00 గంటల నుంచి 12.30 నిమిషాల వరకు టెక్ మహీంద్రా రోడ్, అలాగే చైతన్య కాలనీలలో అలాగే గాగిల్లాపూర్ ఫీడర్‌లో మధ్యాహ్నం 01.00 గం॥ నుంచి 01.30 నిమిషాల వరకు గాగిల్లాపూర్ గ్రామం, జగన్ వెంచర్, మోడీ బిల్డర్స్‌లతోపాటు ఎఫ్2 ఫీడర్ గాగిల్లాపూర్ నుంచి మధ్యాహ్నం 01.30 గం॥ నుంచి 02.00 గం॥ వరకు గాగిల్లాపూర్ రోడ్డు, గాగిల్లాపూర్ చర్చి, చైతన్య కాలనీ, 214 ప్రాంతం.. అలాగే ఇందిరమ్మ ఫీడర్ బహదూర్‌పల్లి నుంచి ఉదయం 10:00 గంటల నుంచి 11.30 నిమిషాల వరకు అలాగే మధ్యాహ్నం 3:30 నుంచి 05.00 వరకు బహదూర్‌పల్లి గ్రామం, ఇందిరమ్మ కాలనీలలో కొత్త విద్యుత్ కనెక్షన్ల మరమ్మత్తుల కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఈ విద్యుత్ అంతరాయానికి ప్రజల సహకరించాలని డి.పిపల్లి విద్యుత్ శాఖ, ఏఈ ఎస్ సురేందర్ రెడ్డి తెలిపారు.

జేఎన్‌టీయూహెచ్ వైభవంగా తీజ్ ఉత్సవ వేడుకలు



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

బంజారాల ముఖ్యమైన పండుగ తీజ్ ఉత్సవ వేడుకలు శుక్రవారం జేఎన్‌టీయూ హెచ్‌లో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు జేఎన్‌టీయూ హెచ్ అడ్మిషన్స్ అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ సైదా నాయక్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బంజారా యువతులు ప్రకృతిని ప్రేమిస్తూ తొమ్మిది రోజులు నిష్టగా దుర్గామాతను, సేవాలాల్ మహారాజును పూజిస్తూ ఉపవాస దీక్షను చేపడతారన్నారు. ఇంతటి విశిష్టతను కలిగిన తీజ్ ఉత్సవాన్ని జేఎన్‌టీయూ హెచ్‌లో గోధుమలు నానబెట్టుట అనే కార్యక్రమంతో మొదలుపెట్టారన్నారు. తీజ్ ఉత్సవము 8 నుంచి 16వ తేదీ వరకు నిర్వహిస్తున్నామని నిమజ్జన మహోత్సవానికి గిరిజన ప్రముఖులు విద్యావంతులు పెద్ద ఎత్తున రావాలని బంజారా విద్యార్థులు సంఘం అధ్యక్షులు ధరావత్ వినోద్ నాయక్ తెలిపారు. బంజారా విద్యార్థి సంఘం పూర్వాధ్యక్షులు ఉత్సవ కమిటీ బాధ్యులు ధరావత్ నరేందర్ నాయక్, లాకావత్ భాను ప్రకాష్ నాయక్, బంజారా యువతులు లకావత్ లైలా, ప్రణీత, భానోత్ అనూష, బంజారా విద్యార్థులు, ఆచార్యులు పాల్గొన్నారు.

కేరళ వయనాడ్ వరద బాధితుల కోసం విరాళాల సేకరణ..



- సీఐటీయూ జిల్లా నాయకులు ఎం.చంద్రశేఖర్

నవతెలంగాణ-దుండిగల్

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి ఏరియా సీఐటీయూ ఆధ్వర్యంలో కేరళ వయనాడ్ వరద బాధితుల సహాయార్థం సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా బాచుపల్లిలో షాప్ టు షాప్ విరాళాల సేకరణ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా నాయకులు ఎం చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రకృతి విలయంతో వయనాడులో వందల మంది నిరాశ్రయులయ్యారని ప్రాణాలు సైతం కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల ఆస్తి నష్టం పెద్ద ఎత్తున సంభవించి చెట్టుకొకరు పుట్టకొకరు అయ్యారన్నారు. కేరళ ప్రభుత్వం స్థానిక ప్రజలు ప్రభుత్వ సిబ్బంది సహాయక చర్యలు చేపట్టి అనేకమంది ప్రజల ప్రాణాలను కాపాడి, వందల మందికి వైద్య సేవలు అందిస్తూ ఆశ్రయం కల్పించి ఆహార పానీయాలు అందిస్తున్నారని కొనియాడారు. ఇంతటి ప్రకృతి విపత్తు సంభవించి కష్టాల్లో ఉన్న కేరళ ప్రజానీకానికి మనమందరం అండగా నిలవాలని కోరారు. ప్రతి ఒక్కరూ తమ వంతు సహాయంగా విరాళం అందించి కేరళ ప్రజలకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. స్థానికంగా సహకరించిన దుకాణదారులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. కేరళ ఎల్‌డీఎఫ్ ప్రజా ప్రభుత్వం నిరాశ్రయులైన వందలాది మందికి ఆశ్రయం కల్పించే దానికోసం కాలనీల నిర్మాణం చేస్తామని చెప్పటం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ప్రవీణ్, యాదయ్య, మాణిక్యం, కార్యకర్తలు, తరుణ్, వంశీ, నాని, నితిన్, జితేందర్ పలువురు పాల్గొన్నారు.

ఆగస్టు 9 క్విట్ ఇండియా స్ఫూర్తితో కేంద్ర బడ్జెట్‌నువ్యతిరేకించండి ..

ఆగస్టు 9 కేంద్ర బడ్జెట్‌కు వ్యతిరేకంగా కేంద్ర కార్మిక సంఘాలు ఎస్కేయం పిలుపులో భాగంగా బాచుపల్లి ఏరియా సీఐటీయూ ఆధ్వర్యంలో బాచుపల్లిలో నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా నాయకులు ఎం చంద్రశేఖర్ మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటంలో క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వ కార్మిక కర్షక ప్రజావ్యతిరేక బడ్జెట్‌ను వ్యతిరేకించాలన్నారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలన్నారు కార్మికులందరికీ కనీస వేతనం రూ. 26,000గా నిర్ణయించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రయివేటీకరణ ఆపాలని, నేషనల్ పైపులైని రద్దు చేయాలని కోరారు. ముగ్గు బ్లాకులను వేలం వేయడాన్ని నిలుపుదల చేయాలని సింగరేణికి నేరుగా గనులు కేటాయించాలన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వంలో పని చేస్తున్న స్కీమ్ వర్కర్లను కార్మికులుగా గుర్తించాలని వారికి చట్టాల అమలు చేయాలన్నారు. ఈపీఎఫ్ చెల్లింపులో జాప్యం చేసిన వారికి జరిమానాలను తగ్గించడానికి ఉపసంహరించుకోవాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కార్మికులకు హయ్యర్ పెన్షన్ చెల్లించాలని డిమాండ్ చేశారు. కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు. ఈపీఎఫ్ పెన్షన్ దారులకు కనీస పెన్షన్ 9000 రూపాయలకు తగ్గకుండా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ప్రవీణ్ యాదన్న ప్రతాప్ ప్రసాద్ దుర్గమ్మ మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.



కె.యం. ప్రతాప్‌ను కలిసిన నూతన కార్యవర్గం



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

శ్రీ సాయి నాయి బ్రాహ్మణ సేవా సంఘం కుత్బుల్లాపూర్ వార్డ్ – 1, నూతన కార్యవర్గాన్ని సభ్యులు అందరూ కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు శుక్రవారం రంగారెడ్డి జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, పెద్దలు, కె.యం.ప్రతాప్‌ని కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ప్రతాప్ ...నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. ఐక్యమత్యంగా సభ్యులంతా కలిసి ఉండాలన్నారు. తమ తమ సెలూన్ షాపులను సజావుగా నడుపుకోవాలన్నారు. మీరు ఏర్పాటు చేసుకున్నటు వంటి హద్దులను అతిక్రమించవద్దన్నారు. తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య సలహాదారులు, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అధ్యక్షులు గడిల వెంకటేష్ నాయి, చైర్మెన్ ఈవి.నారాయణ నాయి, అధ్యక్షులు ఎం.సాయినాయి, ప్రధాన కార్యదర్శి వి.రమేష్ నాయి, కోశాధికారి నరేష్ నాయి, కార్యనిర్వాహక అధ్యక్షులు కె.రవి నాయి, సంయుక్త కార్యదర్శి ఎం.శ్రీను నాయి తదితరులు పాల్గొన్నారు.

బుద్ధదేవ్ భట్టాచార్య లేని లోటు తీర్చలేనిది



- సీపీఐ(ఎం) కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు, మాజీ పొలిట్ బ్యూరో సభ్యులు పశ్చిమబెంగాల్ మాజీ ముఖ్యమంత్రి కామ్రేడ్ బుద్ధదేవ్ భట్టాచార్య అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. మృతికి సంతాపంగా సీపీఐ(ఎం) కుత్బుల్లాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో.. షాపూర్ నగర్ కార్యాలయంలో కామ్రేడ్ బుద్ధదేవ్ భట్టాచార్య చిత్రపటానికి పూలమాలవేసి జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) కుత్బుల్లాపూర్ మండల కార్య దర్శి కీలుకాని లక్ష్మణ్ మాట్లాడుతూ.. 'అత్యుత్తమ కమ్యూ నిస్టు నాయకుడు, మాజీ పొలిట్ బ్యూరో సభ్యుడు బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి బుద్ధదేవ్ భట్టాచార్య మరణించారని తెలిపారు. ఆయన లేని లోటు పశ్చిమ బెంగాల్ ప్రజలకే కాకుండా సీపీఐ(ఎం) కూడా పూడ్చలేనిదని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో రాష్ట్రంలో ఉన్న పేదలకు భూసంస్కరణలు అమలుచేసి భూమి లేని పేదలకు భూములు ఇచ్చి పేదల పక్షాన నిలిచా రన్నారు. బెంగాల్ రాష్ట్రంలో లెఫ్ట్ ఫ్రంట్ ప్రభుత్వంలో పేదలకు విద్యా, వైద్యం, ఉపాధి అవకాశాల కల్పనలో ముందు వరుసలో ఉండేవారని పార్టీ పట్ల ఆయనకున్న అంకిత భావం, ఆదర్శాలు అతని ముందు చూపు ఎల్లప్పు డూ తమకు మార్గదర్శకంగా నిలుస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు రావుల స్వాతి, ఈ దేవదానం, ఎస్కే బురాన్, తిమ్మప్ప, సంతోష్, రమణ, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

పీపీఎస్ స్కూల్‌లో శౌచాలయాలు, సీసీ కెమెరాలు




- దారంపూడి నాగిరెడ్డి, కళ్యాణి దంపతుల సహకారంతో..

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్


కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, 130 డివిజన్ పరిధిలోని సుభాష్ నగర్‌ఎం పీపీఎస్ స్కూల్‌లో డివిజన్ జనరల్ సెక్రెటరీ ద్వారంపూడి నాగిరెడ్డి, కళ్యాణి దంపతులు సుమారు రూ.6.5 లక్షల సొంత నిధులతో బాల,బాలికల శౌచాలయాల నిర్మించడం జరిగింది. స్కూల్‌కి సీసీ కెమెరాలు అమర్చారు. ఈ స్కూల్ హెచ్ ఎంకి శౌచాలయానికి సంబంధించిన తాళం చేతులను ముఖ్యఅతిథులు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి శుక్రవారం అందించడం జరిగింది. కార్యక్రమంలో సీసీ కెమెరాలను జీడిమెట్ల సీఐ జి.మల్లేష్ ప్రారంభించారు. అనంతరం స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటి నీరు పోశారు. కుత్బుల్లాపూర్ మున్సిపల్ కమిషనర్ నరసింహ, డివిజన్ అధ్యక్షులు సోమన్నాగారి శ్రీధర్ రెడ్డి, మహిళా ప్రెసిడెంట్ దరిమి శెట్టి తులసి, డీసీసీ ఉపాధ్యక్షులు శ్రావణ్ కుమార్, సుభాష్ నగర్ ఫేస్ -1 అధ్యక్షులు బిజిలి కృష్ణ, మొదలైన వారు మొక్కల ప్రాముఖ్యత తెలియజేశారు. ఈ సందర్భంగా హన్మంత్ రెడ్డి మాట్లాడు తూ..శౌచాలయ నిర్మాణానికి ముందుకు వచ్చిన ద్వారం పూడి నాగిరెడ్డి దంపతులకు అభినందనలు తెలియజే శారు. మిమ్మల్ని స్ఫూర్తిగా తీసుకుని ఇంకొంతమంది దా తలు ముందుకు వచ్చి ప్రభుత్వ నిధుల కోసం ఎదురు చూడకుండా మీమీ కాలనీలోని సమస్యలను పరిష్క రించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ లీడర్స్ కాలనీ అసోసియేషన్ పెద్దలు నాగిరెడ్డి యూత్ మెంబర్స్ కాంగ్రెస్ పార్టీ మహిళా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణకు శుభాకాంక్షలు : డాక్టర్ ముఖర్జీ



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ ఎంఎస్ఎస్ ముఖర్జీ నవ తెలంగాణ 9వ వార్షికోత్సవం సందర్భంగా పత్రిక శ్రేయోభిలాషులందరికీ పత్రికా యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం వారు మాట్లా డుతూ 9 సంవత్సరాల కిందట ఆరంభమైన నవ తెలం గాణ నేడు అనేక సవాళ్లను అధిగమిస్తూ ప్రజాభిప్రాయా నికి పెద్దపీట వేస్తూ గొంతు లేని వాడి గొంతుక అవుతూ ముందుకు సాగుతుందన్నారు. జలాల ప్రాజెక్టులు పరిశ్రమలు వాటి అభివృద్ధి వంటి వాటిపై అటు ప్రభుత్వానికి ఇటు ప్రభుత్వ సంస్థలకు సూచనలు సలహాలు ఇవ్వడం నవతెలంగాణ దినచర్యాన్ని తెలంగాణ గడ్డపై జనుల జీవనానికి సంబంధించిన అన్య అంశాలను అందిస్తుందన్నారు. ప్రజల సమస్యలకు అర్థం పట్టి అధికార యంత్రాంగం దృష్టిని తీసుకెళ్తుందని పరిష్కారాలకు మార్గం చూపిస్తుందని తెలిపారు. ప్రజల సమస్యలను, ఆందోళనలను, ఉద్యోగుల కార్మికుల మహిళల బాధల గాధలను లోకానికి నవతెలంగాణ తెలియజేస్తోందన్నారు. నిధులు నియామకాల లక్ష్య సాధన కోసం ఏం చేస్తున్నాం.. ఏం చేయాలోనే విషయాలను నిర్భయంగా నిజాలను ప్రచురిస్తోందన్నారు. అన్ని వర్గాలకు అండగా నిలబడుతున్నదని తెలిపారు. అన్ని మతాలు తెగలు సాంప్ర దాయాలు సాంస్కృతులను ప్రతిబింబిస్తోందన్నారు. భిన్నత్వ ఏకత్వానికి ప్రతిబింబించే కథనాలు, వార్తలతో ప్రతి ఉదయం ముందుకు వస్తున్న సమగ్ర తెలుగు దినపత్రిక నవతెలంగాణ కొనియాడారు. అందరూ కూడా నవతెలంగాణ ఆదరించండి ..చందా దారులుగా చేరండి అని అన్నారు.



130 సుభాష్ నగర్ డివిజన్ సాయిబాబా నగర్ ముత్యాల బస్తీలో పద్మ గౌడ్, బాలచంద్ర గౌడ్‌ల ఆధ్వర్యంలో... నిర్వహించిన ముత్యాల గుండు ఎల్లమ్మ తల్లి ప్రతిష్టాపన కార్యక్రమానికి ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై ఎల్లమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అమ్మవారి దీవెనలు ఉంటే అష్టైశ్వర్యాలు, సుఖశాంతులు చేకూరుతాయి. ఈ కార్యక్రమంలో సుభాష్ నగర్ డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, రుద్ర అశోక్, పుప్పాల భాస్కర్, సీనియర్ నాయకులు గుబ్బాల లక్ష్మీనారాయణ, యూసుఫ్, జయలక్ష్మి గౌడ్, జి.సత్యనారాయణ గౌడ్, కృష్ణ గౌడ్, సత్తయ్య, గజానంద్, విష్ణు, భరత్ తివారి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

83జే / 272జీ రూట్‌లో ఆర్టీసీ బస్సులు

- గ్రేటర్ హైదరాబాద్ జోన్ ఈడీ వెంకటేశ్వర్లు



నవతెలంగాణ-సిటీబ్యూరో

నగరంలోని కాచిగూడ రైల్వే స్టేషన్ నుంచి నేరుగా గండిమైసమ్మ వరకు.. జీడీమెట్ల మీదుగా అయిదు ఆర్టీసీ(83జే/272జీ) బస్సులను శనివారం (నేటి) నుంచి నడుపుతున్నట్టు గ్రేటర్ హైదరా బాద్ జోన్ ఈడీ వి. వెంకటేశ్వర్లు తెలిపారు. ఉదయం 5.15 గంటల నుంచి ప్రతి పది నిమిషాలకు ఒక బస్సు చొప్పున అవి రాకపోకలు సాగిస్తాయి. రాత్రి 7.15 గంటలకు చివరి బస్సు ఉంటుంది. గండి మైసమ్మ నుంచి ఉదయం 7 గంటలకు.. ప్రతి పది నిమిషాలకు ఒక బస్సు చొప్పున రాత్రి 8.55 గంటల వరకు నడుస్తాయన్నారు. సంబంధిత సర్వీసులన్నీ కాచిగూడ రైల్వే స్టేషన్, నారాయణగూడ, లక్డికాపూల్, మూసాపేట్, బాలానగర్, జీడీమెట్ల, గండిమైసమ్మ మీదుగా రాకపోకలు సాగిస్తాయని తెలిపారు. ఈ మార్గంలో ప్రయాణించే ప్రజలు, ఉద్యోగులు ఈ బస్సులను వినియోగించుకోవాలని కోరారు.

పేదల వైద్య సేవలకు సహకారం : ఎమ్మెల్యే పద్మారావు



నవతెలంగాణ-ఓయూ

నిరుపేదలకు వైద్య సేవలను అందించేందుకు నిరంతరం శ్రమిస్తున్నామని సికింద్రాబాద్ శాసనసభ్యులు తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు. అడ్డగుట్ట లోని లోహియా నగర్‌కు చెందిన క్రీడాకారుడు మణికంట అనారోగ్యంతో సతమతమవు తోండగా, ఆయన కాలికి శస్త్ర చికిత్స నిమిత్తమై రూ.75 వేల మేరకు విలువ చేసే ఎల్.ఓ.సీ. పత్రాన్ని ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి ఎమ్మెల్యే సమకూర్చి శుక్రవారం తన కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఎమ్మెల్సీ ప్రొద్దుటూరి రమేష్‌తో పాటు బీ.ఆర్.ఎస్. నేతలు పాల్గొన్నారు. పేద ప్రజలకు పద్మారావు గౌడ్ చేస్తున్న సేవలను ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కొనియాడారు.

గ్రామోద్యోగ్ వికాస్ యోజన పథకానికి దరఖాస్తులు స్వీకరణ

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



నవతెలంగాణ-సిటీబ్యూరో

గ్రామోద్యోగ్ వికాస్ యోజన పథకం కింద శిక్షణ, సాధనాల కోసం అర్హత కలిగిన వారి నుంచి దరఖాస్తులను స్వీకరించనున్నట్టు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖాదీ, విలేజ్ ఇండస్ట్రీస్ కమిషన్(కేవీఐసీ) దేశవ్యాప్తంగా ఉమ్మడి సౌకర్యాలు, సాంకేతిక ఆధునికీకరణ, శిక్షణ మొదలైన వాటిని అందిం చడం ద్వారా గ్రామ పరిశ్రమల ప్రోత్సాహం, అభివృద్ధికి 'గ్రామోద్యోగ్ వికాస్ యోజన(జీవీవై)' పథకాన్ని అమలు చేస్తుందని తెలిపారు. 2024-25 సంవత్సరానికి గాను, జీవీవై స్కీమ్ కింద అర్హత ఉన్న కళాకారుల నుంచి శిక్షణ, సాధనాల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని కలెక్టర్ చెప్పారు. అందులో భాగంగా అగర్‌బత్తి, పేపర్ ప్లేట్స్, పేపర్ మార్పిడి, మనీ ఆయిల్ తయారి, బీ కీపింగ్, కుండలు, టర్నుడ్, ప్లంబర్, ఎలక్ట్రీషియన్, మొబైల్ రిపేరింగ్, కుట్టు యంత్రాలు, లెదర్/పాదరక్షలు, చేతివృత్తుల వారి నుంచి దరఖాస్తుల స్వీకరణకు ఈనెల 20వ తేదీ లోపు https://www.kvic.gov.in ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని

రూ.316795.55 కోట్లతో వార్షిక రుణ ప్రణాళిక



నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ జిల్లా 2024-25 ఆర్థిక సంవత్సరం వార్షిక రుణ ప్రణాళిక రూ.3,16,795.55 కోట్లతో ఖరారైంది. శుక్రవారం కలెక్టరేట్ మీటింగ్ హాల్‌లో జరిగిన డీసీసీ, డీఎల్ఆర్‌సీ సమావేశంలో బ్యాంక్ అధికారులతో కలిసి వార్షిక రుణ ప్రణాళికను విడుదల చేశారు. ఇందులో ప్రాధాన్యత రంగాలకు రూ.65,736.57, ప్రాధాన్యయేతర రంగాలకు రూ.2,51,058.98 కోట్లు కేటాయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ బ్యాంకుల వారీగా రుణ లక్ష్యాలు, గ్రౌండింగ్‌లను సమీక్షించారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో విద్యా రుణాలు రూ.1108.88 కోట్లు లక్ష్యం కాగా రూ.30.38 కోట్లు మాత్రమే అందించడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. బ్యాంకులు తక్షణమే నిరుపేదలకు విద్యా రుణాలు అందించాలని సూచించారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి జిల్లా వార్షిక క్రెడిట్ ప్లాన్‌లో ప్రాధాన్యత రంగం లక్ష్యం రూ.65736.59 కోట్లు కాగా.. జూన్ 2024 నాటికి రూ. 40610.60 కోట్లు సాధించడం జరిగిందన్నారు. నాన్ ప్రయారీటి రంగం లక్ష్యం రూ. 251059.04 కోట్లు కాగా రూ.102943.66 కోట్లు సాధించినట్టు వివరించారు. చిన్న, సూక్ష్మ మధ్యతరగతి పరిశ్రమలకు రూ.59758.43 కోట్ల రుణాలు లక్ష్యం కాగా జూన్ 2024 నాటికీ రూ. 32878.25 కోట్లు లక్ష్యం సాధించడం జరిగిందన్నారు. బ్యాంకులు నెలవారీగా లక్ష్య నిర్దేశించుకుని రుణాలను అందించాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్‌బీఐ ఏజీఎం రహమాన్, నాబార్డ్ డీడీఎం పి.హర్ష రఘురాం, ఎల్డీఎం జీఎం సుబ్రహ్మణ్యం, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ శాఖ జిల్లా అధికారులు, జిల్లా పరిశ్రమ కేంద్రం జనరల్ మేనేజర్, బ్యాంకర్లు తదితరులు పాల్గొన్నారు.

పాతబస్తీలో
నిరుద్యోగ సమస్య పరిష్కారానికి కట్టుబడి ఉన్నాం

- మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజా నర్సింహా
- సెట్విన్ చైర్మన్‌గా గిరిధర్ రెడ్డి ప్రమాణ స్వీకారం



నవతెలంగాణ-ధూల్ పేట్

హైదరాబాద్ పాతబస్తీ అభివృద్ధికి ఒక ముఖ్యమైన చర్యగా, ఉపాధి ప్రమోషన్, సొసైటీని పునరుద్ధరించడం ద్వారా ఈ ప్రాంతంలో నిరుద్యోగ నిర్మూలనకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని పౌర సరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థ సెట్విన్ ప్రధాన కార్యాలయంలో సంస్థ నూతన చైర్మన్‌గా నియమితులైన ఎన్. గిరిధర్ రెడ్డి బాధ్యతల ప్రమాణ స్వీకారోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నరసింహతో పాటు ఉత్తమ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో వారు మాట్లాడుతూ సెట్విన్‌కు గొప్ప చరిత్ర ఉందన్నారు. పాతబస్తీని అభివృద్ధి చెందిన ప్రాంతంగా మారుస్తామన్న హామీని నెరవేర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కతనిశ్చయంతో ఉందన్నారు. పాతబస్తీలో మౌలిక సదుపాయాలను పెంపొందిం చేందుకు కులీ కుతుబ్ షా అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (కూడా)ని మార్చడంతో పాటు, సెట్విన్, నైపుణ్యాభివృద్ధి శిక్షణను పునరుద్ధరించడం, గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన మైనారిటీ డిక్లరేషన్‌లో చేసిన ప్రధాన హామీలలో ఇది ఒకటి అన్నారు. హైదరాబాద్‌లోని పాతబస్తీ నిరుద్యోగిత రేటు 21శాతం వద్ద ఉందని, 20 నుండి 24 ఏళ్ల మధ్య వయస్సు ఉన్న వారిలో 45శాతానికి పెరిగిందని ఆయన సూచించారు.

టీడీపీ, బీఆర్ఎస్ హయాంలో సెట్విన్ సంస్థ నిర్లక్ష్యానికి గురైందని తెలిపారు. మాజీ సీఎం కేసీఆర్, సెట్విన్ చైర్మన్ ఏనాడూ ఒక్క సమావేశం నిర్వహించి దాని పని తీరును సమీక్షించలేదని విమర్శించారు. సెట్విన్ లక్ష్యాలలో స్కూల్, కాలేజ్ డ్రాపౌట్‌లను నివారించడం, యువతను స్వావలంబనగా మార్చడం, విద్యావంతులైన నిరుద్యోగ యువత, మహిళలు మైనారిటీ వర్గాలకు చెందిన శారీరక వికలాంగులకు ఉపాధి అవకాశాలను కల్పించడం వంటివి ఉన్నాయని ఆయన వివరించారు. సెట్విన్ 1979లో రెండు శిక్షణా కేంద్రాలతో ప్రారంభమై ప్రస్తుతం 38 శిక్షణా కేంద్రాలు, 22 ఫ్రాంచైజీ కేంద్రాలకు విస్తరించి 38 కోర్సులను అందిస్తోందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 2024-25 రాష్ట్ర బడ్జెట్‌లో హైదరాబాద్ అభివద్ధికి చారిత్రాత్మకంగా రూ.10వేల కోట్లు కేటాయించిందని గుర్తు చేశారు. ఈ నిధులు ఖచ్చితంగా సేట్విన్‌చ కూడా సహా నగరంలోని అన్ని సంస్థలను బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు.

సెట్విన్ చైర్మన్ ఎన్. గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా సెట్విన్ సేవలను విస్తరింప చేయడానికి తన వంతు కషి చేస్తానన్నారు. త్వరలోనే జహీరాబాద్, తాండూర్, వికారాబాద్, సంగారెడ్డి ప్రాణీతాలలో సెట్విన్ కేంద్రాలను ఏర్పాటు చేయబోతున్నట్టు వివరించారు. చైర్మన్ గా అవకాశం కల్పినిచ్చిన సీఎం రేవంత్ రెడ్డి కి ప్రత్యేకే ధన్యవాదాలు తెలిపారు. ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కే.వేణుగోపాల్ రావు, టీజీఐఐసీ చైర్మెన్ నిర్మల జగ్గారెడ్డి, నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవ కిష్ట రెడ్డి, ఎమ్మెల్సీ బలమూరి వెంకట్, జహీరాబాద్ సీనియర్ కాంగ్రెస్ నేతలు ఉజ్వల్ రెడ్డి, ఫహీమ్, మహమ్మద్ అజహారుద్దీన్,సెట్విన్ అకౌంట్స్ ఆఫీసర్ సురేష్ బాబు, లీగల్ అడ్వైసర్ ఎంఎ మొయిజ్ తదితరులు పాల్గొన్నారు.

సామాజిక న్యాయం చేసిన పి.శివశంకర్



పి.శివశంకర్

ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, దూరదృష్టి ధృఢ సంకల్పం ఉంటే పేద కుటుంబంలో పుట్టినా అత్యంత శిఖరాలను అందుకోవచ్చని నిరూపించారు పి.శివశంకర్. తెలుగు రాష్ట్రాలలో సామాజిక న్యాయం కోసం సుప్రీం కోర్టులో రిజర్వేషన్‌పై కేసును గెలిపించడంలో ఆయన పాత్ర ముఖ్యమైంది. దీని ఫలితంగానే 1972 నుంచి పూర్వ ఆంధ్ర ప్రదేశ్‌లో 25 శాతం బీసీ రిజర్వేషన్లు అమలైంది. అందుకే ఆయన జీవితం రేపటి బహుజన ఉద్యమాలకు, సామాజిక న్యాయానికి సిలబస్ అని అంటారు. పి.శివశంకర్ జీవితంలో జరిగిన ఘటనలు ఏ నాయకుడుకి జరగకపోవచ్చు. ఆయన జీవితాన్ని ఒక సినిమాగా తీస్తే, ఓ సామాన్యుడి జీవితంలో ఎన్ని మలుపులు ఉంటాయో,అంతకన్నా ఎక్కువే ఆయన జీవితంలో భిన్న కోణాలు దర్శనమిస్తాయి. అతడు మున్నూరు కాపు సామాజిక వర్గంలో ని ఒక పేద కుటుంబంలో జన్మించి.ఉన్నత చదువుల కోసం చెప్పులు కుట్టి, న్యాయ విద్య పూర్తి చేశారంటే, అతనికి ఎంత సామాజిక స్పృహ ఉందో దీన్ని బట్టి అర్థమవుతుంది. తాను ఎక్కవలసిన మెట్లను తానే నిర్మించుకొని, ఒక్కొక్కటిగా ఎక్కుతూ కేంద్ర మంత్రి స్థాయికి ఎదిగిన నేత. రెండు దశాబ్దాల ప్రజా ప్రస్థానంలో కాలం ఆయనకు ఎన్నో అనుభవాలు నేర్పింది. ఎన్నో సౌకర్యాలు ఉండే న్యాయమూర్తి పదవికి 11 నెలల్లోనే రాజీనామా చేశారంటే, అతని గుండె ధైర్యంను మెచ్చుకోవాలి. కింది స్థాయి నుంచి ఎదిగి రాజకీయ నాయకులు అయ్యే వారు చాలా మంది ఉంటారు.కాని బలహీన వర్గాల కుటుంబంలో అది కూడా ఒక పేద కుటుంబంలో పుట్టి దేశ రాజకీయాలలో ముఖ్యపాత్ర పోషించిన వ్యక్తి ఆయన. అది కూడా మాజీ ప్రధాని ఇందిరా గాంధీ లాంటి వారికి సహాయకుడిగా ఉండటం అంటే అంత సులువు కాదు. శివ శంకర్ రాజకీయాలలోకి ప్రవేశించడానికి బలీయమైన కారణాలు ఎన్నో దోహదం చేశాయి. సమాజంలో వెనుకబడిన వర్గాలకు, దళిత కులాలకు జరుగుతున్న అన్యాయాలు చూసినప్పుడు, వాటిని మౌనంగా భరించలేక, ఆధిపత్య కులాలు వేసిన చిక్కుముడులు మనమే విప్పాలని తోటి వారికీ ఆసరా గా నిలిచి వారికీ న్యాయం జరిగేందుకు కృషి చేయాలనే ఉద్దేశ్యంతో ఎన్నికల్లో పోటీచేస్తున్నానని తెలిపారు. పుంజాల శివశంకర్ నాయకత్వ లక్షణాలు గుర్తించి ఇందిరా గాంధీ 1979 లో సికింద్రాబాద్ పార్లమెంటరీ నియోజక వర్గము నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా లోకసభ కు పోటీ చేసె అవకాశం కల్పించారు. ఆ తర్వాత 1980లో జరిగిన ఎన్నికలోనూ తిరిగి పి.శివశంకర్ సికింద్రాబాద్ నుంచి పోటీ చేసి గెలిచారు.కేంద్ర న్యాయశాఖ మంత్రిగా పి.శివశంకర్ చేపట్టిన సంస్కరణ వల్లే, బడుగు బలహీన వర్గాలకు చెందిన పలువురు న్యాయవాదులు హైకోర్టు సుప్రీంకోర్టు న్యాయమూర్తులుగా నియమితులయ్యారు. ఆయన చేసిన మార్పులు న్యాయ వ్యవస్థ చరిత్రలో నిలిచిపోతాయి. భారత దేశంలో న్యాయ వ్యవస్థలో పుంజాల శివశంకర్ చేసిన సంస్కరణల ఫలితాలను అణగారినవర్గాలు ఇపుడు అనుభవిస్తున్నాయి.హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా నియమితులయ్యే వ్యక్తుల దగ్గర నుంచి శాశ్వత న్యాయమూర్తిగా ఇతర హైకోర్టులో పనిచేయడానికి అంగీకారాన్ని తీసుకోవాలని ఆయన ఒక సర్క్యులర్ జారీ చేశారు. అనతికాలంలోనే ఇందిరా కుటుంబానికి అత్యంత సన్నిహితుడైనాడు. శివశంకర్ గొప్ప విజన్ కలిగి ఉండి అపారమైన ప్రజ్ఞ గల , పని విధానం మార్గం తెలిసినవాడు. అందుకే పి శివ శంకర్ ప్రధానమంత్రి తర్వాత దేశములో అత్యంత శక్తివంతమైన వ్యక్తి" అని 1986 లో ఇండియా టుడే పత్రిక తెలిపింది. సమాజంలో అణగారిన వర్గాలు విద్య, పరిశ్రమలు, రాజకీయాలలో అభివృద్ధి చెందాలనేది శివశంకర్ ఆశ..



డాక్టర్ పర్వతం వెంకటేశ్వర్

9177566741

కేరళ వరద బాధితులకు సీపీఐ(ఎం) విరాళాల సేకరణ



నవతెలంగాణ - జూబ్లీహిల్స్

కేరళ వరద బాధితులను ఆదుకోవాలని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో విరాళాలు సేకరించారు. మధురానగర్ నివాసి మానికొండ విజయవాణి పదివేల రూపాయలు చెక్కును వయనాడ్ వరద బాధితులకు ఇవ్వాల్సిందిగా సీపీఐ(ఎం) జూబ్లీహిల్స్ జోన్ కన్వీనర్ రాపర్తి అశోక్‌కు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వయనాడ్ వరదలను కేంద్ర ప్రభుత్వం జాతీయ విపత్తుగా ప్రకటించి ఆర్థికంగా సహకారం చేసి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలందరూ బాధ్యతగా పెద్ద మనసుతో విరాళాలు అందజేసి, వయనాడ్ బాధితులకు మోరల్‌గా, ఆర్థికంగా సహకారం చేసి ఆదుకోవాలని కోరారు.



మొక్కలు నాటిన కార్పొరేటర్ ముద్దం

నవతెలంగాణ-కంటోన్మెంట్

స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఐదో రోజు కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి హెచ్ఏఎల్ పార్కులో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని అందరూ స్వచ్ఛందంగా చేయాలని కోరారు. కాలనీ వాసులు కూడా భారీ సంఖ్యలో పాల్గొని భాగస్వాములయ్యారు. కాలనీవాసులు, రాంబాబు, సత్యనారాయణ, కరుణాకర్, రవి, ప్రసాద్, కనకదాసు, శ్రీనివాస్ రెడ్డి, బుర్రి యాదగిరి, చందు యాదవ్ పాల్గొన్నారు.



ఉన్నత విద్యా రంగంపై బియాని ప్రసంగం

నవతెలంగాణ-ఓయూ

మధ్యప్రదేశ్‌లోని అవదేశ్ ప్రతాప్ సింగ్(ఏపీఎస్) యూనివర్సిటీలో అఖిల భారత విశ్వ విద్యాలయాల ఉద్యోగుల సమాఖ్య(ఏఐయూఈసీ) ఆధ్వర్యములో జరుగుతున్న సెమినార్‌లో "ఉన్నత విద్యారంగంలో జరుగుతున్న మార్పులు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్‌లో విద్యారంగానికి కేటాయిస్తున్న నిధులు, నియామకాలు, శాస్త్రీయ విద్యావ్యాప్తిలో తిరోగమాన చర్యలు,యూజీసీని నిర్వీర్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వ చర్యలు, విశ్వ విద్యాలయాల ఉద్యోగుల పాత్ర" అనే అంశాల మీద ఏఐయూఈసీ సౌత్ జోన్ కార్యదర్శి బి. జ్ఞానేశ్వర్ ప్రసంగించారు.

ఘనంగా నాగ పంచమి వేడుకలు

- అన్నదాన కార్యక్రమం నిర్వహించిన కమిటీ సభ్యులు

నవతెలంగాణ-కంటోన్మెంట్

ఓల్డ్ బోయిన్‌పల్లి మల్లికార్జున కాలనీలోని శ్రీదేవి పోచమ్మ నాగదేవత మాత సహిత ఆలయంలో నాగుల పంచమి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. డివిజన్ పరిధిలోని వివిధ కాలనీల బస్తీల నుంచి మహిళలు పెద్ద ఎత్తున హాజరై నాగమ్మ తల్లికి పంచామత అభిషేకాలతో పాటు పలు ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

విశ్వవిద్యాలయాలకు వీసీలను నియమించాలి

- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మణికంఠ రెడ్డి, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్



నవతెలంగాణ-ఓయూ

తెలంగాణలోని అన్ని ప్రభుత్వ విశ్వవిద్యాలయాలకు రెగ్యులర్ వీసీలను నియమించాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మణికంఠ రెడ్డి కోరారు. ఏఐఎస్ఎఫ్ ఓయూ కౌన్సిల్ ఆధ్వర్యంలో శుక్రవారం ఆర్ట్స్ కళాశాల న్యూస్ సెమినార్ హాల్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు మణికంఠ రెడ్డి, పుట్ట లక్ష్మణ్‌లు మాట్లాడుతూ. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేండ్లుగా నిర్ణీత సమయంలో వీసీల నియమించకుండా ఆలస్యం చేస్తూ అవసరమైన నిధులు కేటాయించకుండా టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులు భర్తీ చేయకుండా ప్రభుత్వ విశ్వవిద్యాలయాల నిర్వీర్యం చేసిందన్నారు. అలాగే మౌలిక వసతులపై దృష్టి సారించకుండా, పేద మధ్యతరగతి విద్యార్థులకు ఉన్నత విద్యను దూరం చేసిందని ధ్వజమెత్తారు. దీనిని గుర్తించిన అన్ని ప్రభుత్వ విశ్వవిద్యాలయాల ప్రొఫెసర్లు, విద్యార్థులు ప్రభుత్వ మార్పులో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవడంలో కీలక భూమిక పోషించారని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నత విద్యను ప్రక్షాళన చేసి విశ్వవిద్యాలయాల సమగ్ర అభివద్ధి పరిచేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి గ్యార నరష్ మాట్లాడుతూ విద్యార్థి నిరుద్యోగులం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంలో క్రియాశీలక పాత్ర పోషించామని తెలిపారు. సమావేశంలో ఏఐఎస్ఎఫ్ ఓయూ కార్యదర్శి నెల్లి సత్య, సహాయ కార్యదర్శి ఆరెకంటి భగత్, హైదరాబాద్ సహాయ కార్యదర్శి అనిల్ పాల్గొన్నారు.

సాధ్యమైన ప్రతి డొమైన్‌కూ ఏఐ టెక్నాలజీ వ్యాపిస్తుంది

- డా.అబ్దుల్ హమీద్



నవతెలంగాణ-ఓయూ

భవిష్యత్తులో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ నమూనాలు సాధ్యమయ్యే ప్రతి డొమైన్‌కూ విస్తరిస్తాయని, వ్యక్తిగతీకరించిన మెడిసిన్, ప్రెసిషన్ సర్జరీ, కస్టమ్ మాన్యుఫ్యాక్చరింగ్ వంటి అనేక అప్లికేషన్లు రానున్నాయని ఓయూ ఇంజనీరింగ్ కళాశాల కంప్యూటర్ సైన్స్ ప్రొఫెసర్ డా.మహ్మద్ అబ్దుల్ హమీద్ అన్నారు. శుక్రవారం జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్ విభాగంలో ఆధ్వర్యంలో విభాగంలో కంప్యూటర్ సైన్స్ అధ్యాపకుడు డాక్టర్ మహ్మద్ అబ్దుల్ హమీద్ మాట్లాడుతూ ఒకప్పుడు అసాధ్యమని భావించిన విషయాలు ఇప్పుడు సర్వసాధారణంగా మారాయన్నారు. ఎ.ఐ. మానవ మెదడును అనుకరిస్తోందని... మానవులు ఆలోచించడానికి, విశ్లేషించడానికి అర్థం చేసుకోవడానికి ఉపయోగించే ప్రక్రియను ఉపయోగించడం ద్వారా ఇది పనిచేస్తుందన్నారు. కార్యక్రమంలో ఉస్మానియా విశ్వవిద్యాలం, ఇంగ్లీష్ అండ్ ఫారిన్ లాంగ్వేజెస్ యూనివర్సిటీ , భవన్స్ వివేకానంద కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్, కామర్స్ అండ్ సైన్స్ నుండి జర్నలిజం విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లో 1956 నుంచి పరిశోధనలు జరుగుతున్నాయని, కానీ ఇటీవలి కాలంలో ఈ రంగం వేగంగా అభివృద్ధి చెందుతోందని డాక్టర్ హమీద్ అన్నారు. త్వరలో ఈ సాంకేతికత ఉద్యోగుల నుంచి పని లాక్కుంటుందని, అనేక ప్రస్తుత ఉద్యోగాలు భవిష్యత్తులో ఉండబోవన్నారు. భావోద్వేగాలు (ఎమోషన్స్) కూడా ఏ. ఐ.తో కూడా సాధ్యం కానున్నాయన్నారు. విద్యార్థులు పలు ప్రశ్నలు లేవనెత్తారు. మానవుల ఇంద్రియ అవగాహన, భావోద్వేగాలు ఏఐ ద్వారా ప్రతిరూపం అయ్యే అవకాశం లేదని, ఒకవేళ అది ఉన్నప్పటికీ, అది ప్రతికూలంగా ఉంటుందని చెప్పారు.డా. హమీద్ ఏ. ఐ. నమూనాలకు శిక్షణ ఇవ్వడంపై పలు విషయాలు వివరించారు. పిల్లలకు విషయాలను బోధించే విధానంతో ప్రారంభించి, ఉన్నత ఆర్డర్ ప్రిడిక్షన్ విధానాలకు వెళ్లడం గురించి చెప్పారు.ఈ కార్యక్రమంలో జర్నలిజం విభాగాధిపతి డాక్టర్ టి.సతీష్ కుమార్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ బి. రామకృష్ణ, డాక్టర్ కె. రామస్వామి, శివ త్రిశూల్, హెచ్ కె. అమృత పాల్గొన్నారు.

గ్రంథాలయాలు సమాజ నిర్మిత కేంద్రాలు

- ఓయూ రిజిస్ట్రార్ ప్రొ. పప్పుల. లక్ష్మీనారాయణ



నవతెలంగాణ-ఓయూ

గ్రంథాలయాలు సమాజ నిర్మిత కేంద్రాలు, ఆధునిక దేవాలయాలు అనిఓయూ రిజిస్ట్రార్ ప్రొ. పప్పుల లక్ష్మీనారాయణ అన్నారు. ఓయూ ఆర్ట్స్ కళాశాల ఈ క్లాస్ రూమ్‌లో లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్ విభాగం, ఓయూ ప్రధాన గ్రంథాలయం ఆధ్వర్యంలో శుక్రవారం లైబ్రేరియన్స్ డే ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా ఓయూ రిజిస్ట్రార్ ప్రొ.పప్పుల లక్ష్మీనారాయణ, ఐఐటీ హైదరాబాద్ చీఫ్ లైబ్రరీ ఆఫీసర్ డాక్టర్ భోజరాజు గుంజాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ మాట్లాడుతూ. విజ్ఞానం అందించడంలో గ్రంథాలయాలు నాటి నుంచి నేటి వరకు కీలకమైన పాత్ర పోషిస్తున్నట్టు చెప్పారు. మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా గ్రంథాలయాలలో మార్పులు రావాలని సూచించారు. ఐఐటీ హైదరాబాద్ చీఫ్ లైబ్రరీ ఆఫీసర్ డాక్టర్ భోజరాజు గుంజాల్ మాట్లాడుతూ. 'రీసెంట్ ట్రెండ్స్ ఇన్ లైబ్రరీస్ అండ్ ద రోల్ ఆఫ్ ఎల్ఐఎస్ ప్రొఫెషనల్స్" అనే అంశంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఐటి రంగంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఆర్ఎఫ్ఐడీ సాంకేతిక పరిజ్ఞానంని సద్వినియోగం చేసుకోవడంపై సమగ్రంగా వివరించారు. గ్రంథాలయాలు ఏర్పాటు చేయడంలో గ్రంథాలయ పితామహుడు డాక్టర్ రంగనాథన్ కషి అభినందనీయమని లైబ్రరీ సైన్స్ మాజీ విభాగాధిపతి ప్రొఫెసర్ విశ్వమోహన్ అన్నారు. గ్రంథాలయం నిర్మిత సమాజం లాంటిదని అంబేద్కర్ మెమోరియల్ లైబ్రరీ చీఫ్ లైబ్రేరియన్ డాక్టర్ అచల మునిగల్ తెలిపారు. గ్రంథాలయాల అభివద్ధి అంటే సమాజ అభ్యున్నతికి చిహ్నంగా ఉంటుందని చెప్పారు. సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించుకొని విజ్ఞాన సంపదను అందరికీ చేరేలా కషి చేయాలని లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్ విభాగాధిపతి డాక్టర్ వివేకవర్ధన్ అన్నారు. ఈ కార్యక్రమానికి కీనోట్ అడ్రస్ డాక్టర్ యాదగిరి చేపట్టగా ఓట్ ఆఫ్ థాంక్స్ డాక్టర్ కె.ఎస్ చక్రవర్తి నిర్వహించారు. కార్యక్రమంలో ఓయూ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్, డీన్ ప్రొఫెసర్ సైదా తలాత్ సుల్తానా, లైబ్రరీ సైన్స్ విభాగాధిపతి డాక్టర్ వివేకావర్ధన్, లైబ్రేరియన్ డాక్టర్ అచల మునిగల్, మాజీ లైబ్రేరియన్లు డాక్టర్ ఎస్ యాదగిరి, డాక్టర్ ఎ ఎస్ చక్రవర్తి, అసిస్టెంట్ రిజిస్ట్రార్ విటల్ నాయక్, లైబ్రరీ అసిస్టెంట్ పురుషోత్తం, జూమ్ లాల్, కుండే శ్రీనివాస్, కుమార్, శైలజ, లింగారెడ్డి, హసన్ మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

పరిశుభ్రత పరిరక్షణ ప్రతి పౌరుని బాధ్యత



- కార్పొరేటర్ విజయా రెడ్డి

నవతెలంగాణ-బంజారాహిల్స్

పరిశుభ్రత పరిరక్షణ ప్రతి పౌరుని బాధ్యత అని ఖైరతాబాద్ డివిజన్ కార్పొరేటర్, టీపీసీసీ ప్రధాన పి, కార్యదర్శి విజయ రెడ్డి అన్నారు. శుక్రవారం ఖైరతాబాద్ నియోజకవర్గం పరిధిలోని స్థానిక డివిజన్‌లో జి. హెచ్.ఎం.సి ఆధ్వర్యంలో విశ్వేశ్వరయ్య పార్క్ లో జరుగుతున్న స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. పార్క్ లో మొక్కలను నాటి, మరికొన్ని మొక్కలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జి. హెచ్.ఎం.సి సర్కిల్ 17 డిప్యూటీ కమిషనర్ జగన్,వార్డ్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ గోపి, ఏ.ఎం.ఓ. హెచ్ ప్రవీణ, శానిటేషన్,ఎంటమాలజీ,అర్బన్ బయోడైవర్సిటీ సిబ్బంది,పొదుపు సంఘాల సభ్యులతో పాటు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
HMDA
శనివారం | ఆగస్టు 10, 2024 | www.navatelangana.com

ఎమ్మెల్యే దానం నాగేందర్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-బంజారాహిల్స్

ఎమ్మెల్యే దానం నాగేందర్ జన్మదినం సందర్భంగా సోమాజిగూడ డివిజన్‌లోని శ్రీ నగర్ కాలనీ డేఫెండం స్కూల్ లో విద్యార్థులతో కలిసి కార్పొరేటర్ వనం సంగీత శ్రీనివాస్ కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. అలాగే కార్పొరేటర్ ఆధ్వర్యంలో మెదక్ ఫారెస్ట్ నరసాపూర్‌లో వానరాలకు అరటి పళ్ళు, ఇతర కూరగాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనరల్ సెక్రెటరీ నాగరాజు, విజయ్ యాదవ్ స్థానికలు తదితరులు పాల్గొన్నారు.

బోరబండలో స్వచ్ఛదనం-పచ్చదనం



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో బాగంగా ఐదో రోజు కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్ బోరబండలోని సైట్ -3, వీకర్ సెక్షన్ లలో ఉర్దూ స్కూలు, నాట్కో స్కూలు పరిసరాలలో మొక్కలు నాటించి అనంతరం పరిశుభ్రత చేయించారు. తర్వాత అధికారులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ లెవెల్ ఆఫీసర్ విశ్వపతి, శానిటేషన్ సూపర్ వైజార్ విజయ్ కుమార్ ఎ.ఈ.- జీహెచ్ఎంసీ భరత్, ఏ.ఈ.- సి.పి.డి.సి.ఎల్-సాయి తేజ, హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ మేనేజర్ రాజేందర్, ఎస్.ఐ తులసి నాయక్, ఎస్ఎఫ్ఏలు, సిబ్బంది పాల్గొన్నారు.



ఆస్పత్రి సీజ్

నవతెలంగాణ-సిటీబ్యూరో

వైద్యాధికారులు ఓ ప్రయివేటు హాస్పిటల్‌ను సీజ్ చేశారు. కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్స చేస్తుండగా ఓ మహిళ మృతి చెందిన ఫిర్యాదుపై మేడ్చల్- జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారులు విచారణ చేపట్టి హాస్పిటల్‌పై చర్యలు తీసుకున్నారు. వివరాల్లోకి వెళ్లితే.. ఉప్పల్ నియోజకవర్గం నాచారంలోని రాఘవేంద్ర కాలనీలో ఉన్న శివ హాస్పిటల్‌లో గత జూలై 26న బండి సంధ్య అనే మహిళకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేశారు. వైద్యం వికటించి ఆ మహిళ మృతి చెందింది. దీంతో కుటుంబ సభ్యులు ఆందోళన చేపట్టి, వైద్యారోగ్యశాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో శుక్రవారం జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ టి.రఘురాథ్‌స్వామి తన బృందంతో కలిసి హాస్పిటల్‌ను పరిశీలించారు. శివ హాస్పిటల్‌లో సీఈపీ చట్టం నిబంధనలకు విరుద్ధంగా కనీస వసతులు, వైద్య ప్రమాణాల్లేకుండా పేషంట్లకు వైద్యం చేస్తున్నట్టు గుర్తించారు. నిబంధనలను ఉల్లంఘించిన శివ హాస్పిటల్‌ను డీఎంఅండ్‌హెచ్ఓ సీజ్ చేశారు.జిల్లా ఉప వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ సత్యవతి, డాక్టర్ వినోద్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

హిమ్‌టెక్స్, ఐపీఈసీ, ఎకో సస్టైన్ ఎక్స్‌పో సెట్..

నవతెలంగాణ-సిటీబ్యూరో

పరిశ్రమ ఆవిష్కరణ, స్థిరత్వం మైలురాయి కలయిక కోసం హైదరాబాద్ సిద్ధమవుతోంది. ఈ నెల 16 నుంచి 19వ తేదీ వరకు హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్ హైదరాబాద్ ఇంటర్నేషనల్ మెషిన్ టూల్ అండ్ ఇంజినీరింగ్ ఎక్స్‌పో 3వ ఎడిషన్ ఇండి యా ప్రాసెస్ ఎక్స్‌పో అండ్ కాన్ఫరెన్స్, ప్రారంభ ఎకో సస్టైన్ ఎక్స్‌పో 8వ ఎడిషన్‌ను నిర్వహిస్తుంది. హిమ్‌టెక్స్-2024 మెషిన్ టూల్స్, ఆటోమేషన్, రోబోటిక్స్, ఇండస్ట్రియల్ ఇంజినీరింగ్‌లో అత్యాధునిక పురోగతిని ప్రదర్శించే 300 మంది ఎగ్జిబిటర్‌లను ప్రదర్శిస్తుంది. హాజరైనవారు తయారీ భవిష్యత్‌ను నడపడానికి సిద్ధంగా ఉన్న సాంకేతికతలు, పరిష్కారాల విస్తృత వర్ణపటాన్ని అన్వేషిస్తారు.



సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి..

- మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అరవింద్ కుమార్

నవతెలంగాణ -సుల్తాన్ బజార్

వర్షాకాలంలో వచ్చే డెంగ్యూ సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి రోగాల బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఫీల్ ఖాన 24 గంటల బేగంబజార్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అరవింద్ కుమార్ అన్నారు. శుక్రవారం ఫీల్ ఖాన బేగంబజార్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 24 గంటల పాటు రోగులకు వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రజలు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు. ఇంటి పరిసర ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నీరు నిల్వ ఉన్నచోట ఆయిల్ బాల్స్ వేయాలన్నారు. డెంగ్యూ పై ప్రజలు ఆందోళన చెందవద్దని సూచించారు. లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యుని సంప్రదించాలన్నారు.

NOTICE
IN THE COURT OF THE HON'BLE VI ADDITIONAL JUNIOR CIVIL JUDGE-CUM-VI ADDL JUDICIAL MAGISTRATE OF FIRST CLASS, RANGAREDDY DISTRICT AT L.B.NAGAR
O.S. No. 781 OF 2023

Between:
KARNATAKA BANK LTD.
Plot No.70, Shiva Ganga Colony, Beside Sree Rala Function Hall L.B. Nagar, Ranga Reddy District -500 074 ...Plaintiff
AND
Mr. MAMINDLA SRAVAN KUMAR ...Defendants
To
1. Mr. Mamindla Sravan Kumr, S/o. M. Kistaiah, H.No. 2-74/13, Kethana Avenue Plot No.4 Part and 5 Part, Mathuguda Road No.2,Thatiannaram Village, Hayathnagar Mandal, Ranga Reddy District-500 068. Telangana.
2. Smt. Panninti Aswini, W/o. M. Sravan Kumar H.No. 2-74/13, Kethana Avenue Plot No.4 Part and 5 Part, Mathuguda Road No.2, Thatiannaram Village, Hayathnagar Mandal, Ranga Reddy District-500 068. Telangana.

Take notice that the Applicant herein filed the above suit for recovery of money of **Rs. 13,95,624-78ps.** against you and the said case stands posted on 19-09-2024 for your appearance. Hence you are hereby directed to appear in person or through an Advocate before the above mentioned Hon'ble VI Additional Junior Civil Judge-Cum-VI Addl.Judicial Magistrate of First Class, Rangareddy District at L.B.Nagar on **19-09-2024 at 10-30 A.M.** without fail, otherwise the matter will be decided against you as per law.

(BY ORDER THE HON'BLE VI ADDITIONAL JUNIOR CIVIL JUDGE-CUM-VI ADDL. JUDICIAL MAGISTRATE OF FIRST CLASS, RANGAREDDY DISTRICT AT L.B.NAGAR)
N.RAMA RAO
Advocate,
"Umamaheswara Nilayam"
Flat No. 104, Gayatri Towers,
H.No.2-2-1109/1/3,
Sharada Noagar, Bagh Amberpet,
Hyderabad-500 013
COUNSEL FOR PLAINTIFF

IN THE COURT OF THE IX ADDL. DISTRICT & SESSIONS JUDGE, RANGA REDDY DISTRICT, AT L.B.NAGAR
O.S.NO. 778 OF 2022

Between:
Baby Miriyanam Shruthi and others ...Plaintiffs
AND
Sri M.Veerappa and others ...Defendants
To
7.M.Chandra Mouli, S/o.Late. M.Challappa, Aged Major, R/o. Plot No.34 & 35, New Gayatri Nagar, Karmanghat, R.R.Dist (Defendant No. 7)

NOTICE

Please take notice that the above mentioned OS.No 778/2022 is filed by the Plaintiffs against you/ Defendant No. 7 Suit for Partition and Separate possession and the same stands posted to **20.08.2024** for your appearance either in person or through your Advocate on the above said date **by 10:30am** before the Hon'ble IX Addl. District & Sessions Judge, Ranga Reddy District at L.B.Nagar, otherwise the case will be decided as per law. Hence, this Notice.

(By order of the Hon'ble Court)
Dr.B.SHAI REDDY
Advocates
Flat No.G-3, SRI SAI NIVAS APTS, H.No. 17-98, Kamala Nagar, Dilsukhnagar, Hyderabad.060.
Cell: 9441186886

IN THE COURT OF THE HON'BLE XIV MM CUM JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT, AT: HAYATHNAGAR
O.S.No.586 OF 2022

Between:
Narendra Govardhan ...Plaintiff
AND
Smt.Akthar Begum ...Defendants

NOTICE

To,
Smt.Akthar Begum D/o MD Kareemuddin, Age 56yrs, Occ: Housewife, R/o H.No.160, CPL Line, Amberpet, Hyderabad. ...Defendant

That the plaintiff filed the above suit against you seeking the relief of Suit for Perpetual Injunction and the summons could not served in the above suit even though summons were sent several times from the above said Hon'ble court. Hence your hereby informed that please take the notice of paper publication and appear before the above Hon'ble court **on 18-09-2024 at 10: 30 am** either by yourselves in person or through your counsel duly instructed by you. Otherwise the matter will be decided at you absence.

//BY ORDER OF THE COURT//
M/s.PALLE LINGAM GOUD
T.Surekha
Advocates
Office at plot no. 157, Anandnagar Main Road, Bandlaguda, Nagole, Hyd-68,
Cell: 9978297673

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE RANGAREDDY DISTRICT: AT: IBRAHIMPATNAM
O.S.NO.558 OF 2021
IN
E.P.NO.15 OF 2023

BETWEEN:
Sri Kotla Madhava Rao & another ...DECREE HOLDER/ PLAINTIFF
AND
M/s. SANITECH ENGINEERS & CONSULTANTS PVT LTD, ...JUDGMENT DEBTOR /DEFENDANT

To,
1.M/s.SANITECH ENGINEERS & CONSULTANTS PVT LTD,Having Regd Office at 7-1-414/19/1/B/5, Srinivasa Nagar (East), Ameerpet, Hyderabad, Rep By its Managing Director Mr.Amit Sharma.
Also at,
2.Mr.Amit Sharma, S/o.M.Imtiaz, Age: 43yrs, Occ: Business. R/o. House No:7-1-53/1, Flat No.201, Sai Kiran Apartmemts, Dharamkaran Road, Hyderabad. ...Defendants

The DHR had filed the above E.P against you for execution of sale deed in O.S.No.558 of 2021 and the said matter is posted **on 19.08.2024** for your appearance. You are therefore hereby directed to appear before this Hon'ble court on the above date **at 10.30 A.M.** either in person or through your counsel, failing which the matter will be decided in your absence as per law.

// BY ORDER OF THE HONOURABLE COURT //
Sd/-
G.PAVAN KUMAR
Advocate
H.No.3-11-473/1, ShivaMahindra Nilayam, Shiva Ganga Colony, L.B.Nagar, Hyderabad - 74.
Mob. 8142601555

IN THE COURT OF HON'BLE PRL. SENIOR CIVIL JUDGE : RANGA REDDY DISTRICT AT : IBRAHIMPATNAM
I.A.No.49 OF 2024
IN
O.S.No.9 OF 2024

BETWEEN:-
MunagalaSudha Rep. by her GPA Holder ...Petitioner/Plaintiff
AND
M.Venkat Narsimha Reddy and others ...Respondents/Defendants

To,
R3.Vikram Kumar Rejintala S/o R.Krishnaiah, Aged:Major, Occ: Business, R/o Plot No.9, Film Nagar, Jubilee Hills, Hyd-500033. ...Respondent/Defendant No.3

Please take notice that the Petitioner/plaintiff has filed the above suit against you and others for perpetual injunction in respect of the suit property, in the said suit Petitioner/ Plaintiff also file above Petition for Interim Injunction and the same is posted for your appearance **on 28-08-2024,** kindly make it convenient to appear either in person or through an advocate in the above said court **at 10-30 a.m.** on the above said date, as otherwise the matter will be decided in your absence.

// By Order of Court//
Sd/-
T.NARSIMHA REDDY
ADVOCATE
H.No.42-593/2/1, Plot No.1 Part, Road No.3, Green Hills Colony, Moula-ali, Hyderabad-040.
Cell: 9849373312

IN THE COURT OF THE IX ADDL.DISTRICT & SESSIONS JUDGE, RANGA REDDY DISTRICT, AT: L.B.NAGAR
I.A.NO.1092 OF 2022
IN
O.S.NO.778 OF 2022

Between:
Baby Miriyanam Shruthi and others ...Petitioners/Plaintiffs
AND
Sri.M.Veerappa and others ...Respondents/Defendants

To,
7.M.Chandra Mouli, S/o.Late. M.Challappa, Aged Major, R/o. Plot No.34 & 35, New Gayatri Nagar, Karmanghat, R.R.Dist (Respondent/Defendant No.7)

NOTICE

Please take notice that the above mentioned IA.No 1092/2022 is filed by the petitioners/Plaintiffs against you/Respondent No.7, Seeking injunction to not to alienate the suit schedule property in OS No.778/2022 and the same stands posted **to 20.08.2024** for your appearance either in person or through your Advocate on the above said date **by 10:30am** before the Hon'ble IX Addl. District & Sessions Judge, Ranga Reddy District at L.B.Nagar, otherwise the case will be decided as per law. Hence, this Notice.

(By order of the Hon'ble Court)
Dr.B.SHAI REDDY
Advocates
Flat No.G-3, SRI SAI NIVAS APTS, H.No.17-98, Kamala Nagar, Dilsukhnagar, Hyderabad.060.
Cell: 9441186886

పేరు మార్పు

నేను, మొగుళ్ల శ్వేత రెడ్డి, తండ్రి, మొగుళ్ల ధర్మరెడ్డి, వృత్తి: మెడికల్ ప్రాక్టీషనర్ నివాసం, హైదరాబాదు, తెలంగాణ, ఇండియా, ఇక్కడ ప్రకటించునది ఏమనగా మా తల్లి పేరు "మొగుళ్ల చంద్రకళ" (ప్రాత పేరు) అను ఆమె పేరును. "మొగుళ్ల సువర్ణ" (కొత్తపేరు) గా మార్చబడినది. కావున నా యొక్క పాస్‌పోర్టులో నా తల్లిపేరును మొగుళ్ల చంద్రకళ నుండి మొగుళ్ల సువర్ణగా మార్చగలరని గౌరవనీయ అధికారికి అభ్యర్థిస్తున్నాను.

IN THE COURT OF HON'BLE MACT CUM XII ADDL DIST JUDGE R.R.DIST: AT:L.B.NAGAR
I.A.No.294 OF 2023
IN
O.P.NO.812 OF 2015

Between:
B.Jagadeshwar ...Petitioner
AND
Mohd.Fayyaz and others ...Respondents

To,
Mohd.Fayyaz S/o.Mohd.Hafeez Ul Rahaman, Aged about: Major, Occ: Owner Cum Driver of Vehicle, No.AP 09 AG 0888, R/o.18-7-304/35, Yakutpura, Aman Nagar, Hyderabad-500002 (Respondent-No.1)

Whereas, B.Jagadeshwar, have instituted the above claim against you for compensation. You are hereby summoned to appear before this Hon'ble Court by person or through an Advocate **on Dated: 28-08-2024 at 10.30 A.m.** to answer the same, failing which the case will be disposed off ex parte.

(BY THE ORDER OF THE HON'BLE COURT)
M.GOVERDHAN RAO,
P. SANGAMESHWAR,
Advocates
106, B-Block, Prajay Alkapuri Apartment, Green Hills Colony, R.RDist

---

IN THE COURT OF THE HON'BLE II ADDL. DISTRICT JUDGE, AT: SANGAREDDY, SANGAREDDY DIST
O.S.No.199 OF 2023

Between:
Sri.Sara Kishan Rao & 7 others Rep.by.their GPA holder, Sri.V.Hanumanth Reddy, ...Plaintiffs
AND
Mr.Ahmed Mohinuddin Khan,& another ...Defendants
To
1.Mr.Ahmed Mohinuddin Khan, S/o.Sri.Muzafaruddin Khan, Aged about: 70yrs, Occ:Business, R/o.H.No.1-59, Akthapur, Rajendranagar, Hyderabad.
2.Mrs.P.Madhavi, W/o.Sri. P.V.Mohan, Aged about: 49 yrs, Occ: Housewife, R/o.H.No.11-46, Madhuranagar, Vengalraonagar Colony, Hyderabad-500 038.

Take notice that the above said O.S.No.199 of 2023 for Declaration and Recovery of Possession against the defendants and the same was posted **on 28-08-2024** for your appearance **at 10.30 AM** before the Hon'ble II ADDL. District Judge, at Sangareddy, Sangareddy District. If you fail to appear accordingly, the case will be heard and decided ex-party.

(BY ORDER OF THE COURT)
P.CHENCHURAMAIAH
ADVOCATE
Off: G-1, Balajinagar
HIGH COURT ADVOCATE
Miyapur X Road Hyderabad-49.
Cell. No. 9391359017.

IN THE COURT OF THE HON'BLE VII MM CUM ADDL. JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT, AT: HAYATHNAGAR
O.S.No. 593 OF 2023

Between:
Smt.M.Tulasi ...Plaintiff
AND
Y N Reddy & another ...Defendants

NOTICE

To,
1.Y N Reddy S/o Malla Reddy, Age 58yrs, Occ:Govt.Employee, R/o H.No.11-13-1156/2, Flat No. G-3, Prashanthi Residency Dwarakanagar, RK Puram, Saroornagar Mandal, R.R.Dist.
2.Mohd.Abdul Sami S/o MA Samad, Age 63yrs, Occ:Pvt. Service, R/o H.No.2-3-603/47, Patel Nagar, Amberpet, Hyd ...Defendants

That the plaintiff filed the above suit against you seeking the relief of Declaration to Declare the Register Sale Deeds as Null and Void and Perpetual Injunction and the summons could not served in the above suit even though summons were sent several times from the above said Hon'ble court. Hence your hereby informed that please take the notice of paper publication and appear before the above Hon'ble court **on 05-09-2024 at 10:30 am** either by yourselves in person or through your counsel duly instructed by you. Otherwise the matter will be decided at you absence.

//BY ORDER OF THE COURT//
M/s.PALLE LINGAM GOUD
T.Surekha
Advocates
Office at plot no. 157, Anandnagar Main Road, Bandlaguda, Nagole, Hyd-68,
Cell: 9978297673

INVITATION FOR BIDS / OFFERS

Tenders are invited from established, reputed and experienced agencies for providing Facility Management Services in Raheja Vistas **DEF Apartments**, Road No:12, IDA Nacharam, Secunderabad-76. All Tender related queries may be addressed & tender documents can be collected from Society office from 10:00 am to 5:00 pm between 10 th to 21st Aug. Tender application cost is Rs.1000/- payable by cash or DD infavour of The Raheja Vistas Tower D E & F FOCMSL. Last date for submission of offers is 21st Aug 2024 at 3:00 pm and opening on 24th Aug at 5:00 pm

PASSPORT LOST

I, **Nandhikanti Jayaramakrishna,** S/o. Late Nandhikanti Shanker Rao, R/o. 3-5-948/A, Narayaguda, Himayath Nagar, Hyderabad-500029, Telangana. Lost My Pass Port Bearing No. **Q375373** while shifting the house from Narayanguda To Harivihar Colony.

IN THE COURT OF THE PRINCIPAL DISTRICT & SESSIONS JUDGE, VIKARABAD DISTRICT: AT: VIKARABAD
O.S.NO.06 OF 2023

BETWEEN:
Smt.Patlolla Srilatha. ...Plaintiff
AND
Lankala Narsimha Reddy &Others ...Defendants

To,
M/s.VR One Builders & Developers LLP., Represented by its Partners:
1)M.SUDARSHAN REDDY, S/o. M.Narayana Reddy, aged about 47 yrs, Occ: Business, R/o. H.No. 8-2-293/82/J111-302, Road No.78 Padmalaya Studio, Jubilee Hills, Hyderabad-500033
2)BAWANT ANAND, S/o.Anand Baint lal, aged about 53yrs, Occ: Business, R/o.Plot No.157, Road No.10/C, MLAs Colony, Jubilee Hills, Hyderabad-500033
Sir,

Please take notice that the plaintiff has filed the above Suit for partition and separate possession against you. That you have been arrayed as party to the above case as defendant No.4, respectively. The notice in the ordinary course could be served on you. Now the case is posted **to 22-08-2024., at 10-30 AM** for your appearance before the above said Court failing which the matter will be decided in your absence.

(BY ORDER OF THE COURT)
Sd/-
M. MEGHANATH REDDY
ADVOCATE.
Vikarabad Town & District,
Ph. No. 9052744117

PROCLAMATION OF SALE OF IMMOVABLE PROPERTY U/O 21 R 66 OF CIVIL PROCEDURE CODE
IN THE COURT OF THE HON'BLE XIX Sr. CIVIL JUDGE, CITY CIVIL IN COURT, AT: SECUNDERABAD
I.A.No.77 OF 2011
IN
O.S.No.505 OF 2011

Between:
1.Smt.C.Durgabal, W/o: Late C. Hanumantha Rao aged about: 61yrs, Occ: House Wife,
2.Smt.C.Shailaja W/o P. Raj Kumar Reddy aged about: 39 yrs, Occ: House wife,
3.Smt.C.Sarika W/o V.Rakesh aged about: 34 yrs, Occ: House wife. All R/o: Plot. no: 126, R.L. Nagar, Rampally Medchal-Malkajgiri District--501301, ...Petitioners/DecrHolders /Plaintiffs
AND
1.Smt.C.Shankuntala W/o Late C.Mallaiah aged about: 86 yrs, Occ: Housewife,
2.C.Gouri Shankar S/o Late C.Mallaiah, aged about: 61yrs, Occ: Railway Employee, Both R/o H.No.12-8-206/5, Plot No.133, Mettuguda, Secunderabad-500020
3.C.Nageshwar Rao S/o Mallaiah aged about: 55yrs, Occ:Business, R/o:29-85, New Vidya Colony, Neredmet R.K.Puram Post, Hyd-56 ...Respondents/Judgment Debtors/Defadents

Whereas the Hon'ble Court has passed orders in above IA No. 77/2019 in OS No.505/2011, dated 22.07.2024, directing to publish notice for Proclamation of Sale with respect to Immovable Suit Schedule Property bearing No.12-8-206/5, in Plot No. 133, covered by Survey No.755 admeasuring 160 sq. yards, situated at Mettu guda, Secunderabad, bounded by:
North: Neighbor's House
South:H.No.12-8-206/6
EAST: 22' Wide Road
West : H.No. 12-8-206/10
The Sub Registrar Market Value of the above Suit Schedule Property (a) Land Value @ 26,700/- per sq. yard x 160 sq.yards= Rs.42,72, 000/- (b) Cost of Structure, Ground Plus Three Floors=Rs.37,40,000/- Total Sub Registrar Market Value as per Valuation Certificate dated 12.07.2023, issued by SRO Marredpally =Rs80,12,000/- General Market Value of Above Suit schedule Property is Rs.1,50,00,000/-
The Sale will be by Public Auction, on 28.08.2024 and the General Public are invited to bid either personally or duly bid through authorized agents, including the above Judgment Debtors/ Respondents/ Defendants. And the successful bidder shall have to deposit 25% of the sale consideration on the same day into the Hon'ble Court

//By the order of the Hon'ble Court //
N.Madan Mohan Murthy,
Advocate
Plot no:396, Defence Colony, Sainikpuri Post
Secunderbad:500094
Mobile no:9849174462

DOCUMENT MISSING

I, **Gaikwad Venkatesh, S/o.Bhaskar Rao,** R/o.H.No.10-7-652/2, Hamal basthi, Chilkalguda, Padmarao Nagar, Secunderabad. I lost original registered Sale Deed bearing **Document No.4575/2019,** dt.23- 08-2019, registered at the office of the Sub-Registrar, Vallabh nagar, Hyderabad while travelling on my motorcycle from Hamalbasthi, Chilkalguda to Near Sai Baba Temple, Padmarao Nagar, Secunderabad to take Xerox copies of the Sale Deed. If found anybody please call me, **7013704667**

GAIKWADVENATESH
ADVOCATE
H.No.10-7-652/2,
Hamalbasthi, Chilkalguda, Padmarao Nagar, Secunderabad
Cell No.7013704667

IN THE COURT OF THE HON'BLE VII MM CUM ADDL. JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT, AT: HAYATHNAGAR
O.S.No.741 OF 2023

Between:
E.Surya Kumar Goud ...Plaintiff
AND
CK Bharathi & another ...Defendants

NOTICE

To,
1.C K Bharathi W/o Krishna Swamy, Age 72yrs, Occ: House wife, R/o H.No.124-11-1880, Amber Nagar, Hyderabad, Rep. by her GPA holder S.Raju S/o S.Ramulu, Age 52 yrs, Occ: Business, R/o H.No.30-1201, Vinayaka Nagar, Neredmet, Malkajgiri, Hyderabad.
2.S.Raju S/o S.Ramulu, Age. 52yrs , Occ: Business, R/o H.No. 30-1201, Vinayaka Nagar, Neredmet, Malkajgiri, Hyderabad ...Defendants

That the plaintiff filed the above suit against you seeking the relief of specific performance and the summons could not served in the above suit even though summons were sent several times from the above said Hon'ble court. Hence your hereby informed that please take the notice of paper publication and appear before the above Hon'ble court **on 05-09-2024 at 10:30 am** either by yourselves in person or through your counsel duly instructed by you. Otherwise the matter will be decided at you absence.

//BY ORDER OF THE COURT//
M/s.PALLE LINGAM GOUD
T.Surekha
Advocates
Office at plot no. 157, Anandnagar Main Road, Bandlaguda, Nagole, Hyd-68,
Cell: 9978297673

IN THE COURT OF THE HON'BLE VIII JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURTS, AT: HYDERABAD
O.S.NO.3289 Of 2023

Between:
1.Bondala Latha, W/o.Bondala Madhu, Aged: 44yrs, Occ: House hold, R/o:18-8-533/B, Kumarwadi, Edi Bazaar, Charminar, Hyd-23.
2.B.Nikitha, D/o.Bondala Madhu, Aged: 21yrs, Occ Student, R/o: 18-8-533/B, Kumarwadi, Edi Bazaar, Charminar, Hyderabad-500023.
3.B.Harshitha, D/o.Bondala Madhu, Aged: 20yrs, Occ:Student, R/o:18-8-533/B, Kumarwadi, Edi Bazaar, Charminar, Hyd-500023
4.B.Sirivennela, D/o.Bondala Madhu, Aged: 15yrs, Occ:Student, R/o:18-8-533/B, Kumarwadi, Edi Bazaar, Charminar, Hyd-500023 Being a Minor is represented by her natural guardian Bondala Latha, W/o. Bondala Madhu ...Plaintiff
And
1.A.Bhoolakshmi W/o.Late Anjalah, (Died as per LRs)
2.Balakrishna C/o.N.Anjaneyulu, Plot No.70, 71, Sree Beerappa Colony, Badangpet, Opp Lane to Rama Enclave, Phase I Arch, Badangpet, K.V.Ranga Reddy, Telangana -500 038.
3.A.Anuradha, W/o.A.Satyam, Aged:53yrs, Occ: Household, R/o:18-1-297/92/2, Shivaji Nagar, Uppuguda, Charminar, Hyd-53
4.Perikal Sujatha, W/o.Perikala Ananthaiah Aged:47yrs, Occ: Household, A Bhoolakshmi R/O: 18-8-442/19/5/A, Lalitha Bagh, Uppuguda, Charminar, Hyd-53
5.Kooriginja Sunitha, W/o.Kooriginja Mahesh, Aged:44yrs, Occ: Household, R/o:9-2-25B, Rajeev Colony, Champapet, Vaishali nagar, Saroornagar, Hyd-500079
6.Mandal Revenue Officer Charminar Mandal, 199/2/P/1, Dabeerpura, Hyderabad-5000023
7.Sub Registrar, Azampura, Saleemnagar, Colony, Malakpet, Hyderabad-500036
8.All concerned. ...Defendants
To
8. All Concerned

Please take notice that the above-named Plaintiffs had filed the above Suit for Declaration of legal Heirs of late Bondala Narayana before the Hon'ble VIII Junior Civil Judge, City Civil Court, At Hyderabad, against the above mentioned Defendants and the same was registered as O.S NO.3289 Of 2024 and the Hon'ble Court has adjourned the above said matter to 19/08/2024 for your appearance. Please be present before the above-named court **on 19/08/2024 at 10.30AM** either in person or through your advocate, failing which the matter shall be decided in your absence and based upon merits.

P.Sumitra
Advocate
II Floor, SVSKL Mansions, 3-6-369/A/18, Street No. 1, Himayatnagar, Hyd-500 029

మహా రాజశ్రీ తిరువూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A.NO: 1034/ 2023
in
O.S.No: 375/ 2023

బిట్విన్:
కొమ్ము రాజరత్నం ...వాది
మరియు
కొమ్ము సురేష్ ...ప్రతివాది

To,
కొమ్ము సురేష్ S/o.రోశయ్య
R/o:VNR విజ్ఞాన జ్యోతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ **(UARJIET)** సివిల్ ఇంజనీరింగ్ డిపార్ట్ మెంట్, ప్రగతినగర్, బాచుపల్లి , హైదరాబాద్

పై నెంబరు దావా నెం. 375/2023 లో ప్రతివాది అయిన మీకు సమన్లు నిమిత్తం ది: 12.09.2004 వ తేదిన వాయిదా అయియున్నది కావున మీరు ది. 12.09.2024 వ తేది న ఉదయం 10:30 గం॥లకు స్వయంగా కానీ లేకా వకీలు ద్వారా గానీ పైన తెలిపిన కోర్టులో వారి యెదట హాజరు కావలసినదిగా తెలియ-జేయడమైనది.

శ్రీకోర్టువారి ఉత్తర్వుల ప్రకారం
వాయిదా తేది: 12.09.2024
తిరువూరు

ఇట్లు
చింతల వెంకట రెడ్డి
అడ్వకేట్, తిరువూరు
NTR.జిల్లా, ఆంధ్ర ప్రదేశ్
సెల్:9440764148

PUBLIC NOTICE

To whomsoever it may concerned, of the general public is hereby informed that my clients are original owners of the land an extent of Ac. 01.26 Gts (out of Ac.0.1.38 Gts) in Survey No.177/B, Situated at Kompally Village, Dundigal-Gandimaisamma Mandal, Medchal-Malkajgiri Dist and the same was devolved my clients ancestors and mutated my clients ancestors names in RoR. After death of my clients ancestors, my clients would enjoy the same. But without my clients consent, one stranger person by his name Sri.R.N. Ramakrishan was mutated in place of my clients ancestors and reflecting sale deed No.2896/1979 as purchased by the R.N.Ramakrishan. Thereafter R.N. Ramakrishan sold one to one persons and finally purchased the said land by way of regd. Sale deed No. 14080/2007 dt: 10-08-2007 without having any rights. According to sale deed No. 2896/1979 document reveled that survey No.197/P, an extent of Ac. 02.35 Gnts, but not the Sy.No.177/B, however R.N. Rama Krishana without having Any rights regarding Sy.No.177/B, sold away my clients land instead of sy.No.197/P. Hence, no one rights creating my clients survey No.177/B. The regd. Sale Deed No. 2896/1979 which is mother document is illegal, subsequently devolved based on that documents, are no legally valid and creating any rights. Thus, subsequently born sale deeds are shall be null and void. Therefore, my clients need not binging on such sham illegal sale deeds (Doc.Nos.1657/1995, 1733/1995, 1734/1995, 17780/1995, 4325/1996, 4326/1996, 4327/1996, 4328/1996, 4328/1996, 4329/1996, 4330/1996, 4331/1996, 4332/1996, 4333/1996, 4334/1996, 4335/1996, 4336/1996, 4343/1996 and 14080/2007) respectively. Hence, the above said land on one rights except my clients. Whoever shall not purchase the above stated land. If had purchase it will be your own risk thereof. My clients are moving to cancel the above said illegal sale deeds. Schedule Property Boundaries; North: Bangaraju, South: Neighbour`s land, East: Bangaraju West: Road & Apartment

V. DINESH YADAV
ADVOCATE
OFF: 2nd FLOOR, VARUNA HOUSE
KPHB, 5th PHASE, KUKATPALLY
HYDERABAD-72
CELL NO.9985952277

IN THE COURT OF SENIOR CIVIL JUDGE AT : SANGAREDDY
IA NO. 936 OF 2022
IN
OS NO 281 OF 2022

Between:
SmtGollaMallamma W/o.Narsimulu & others ... Petitioner/ Plaintiffs
AND
Chimaldari Veeranna S/o.Suraiah& others ...Respondents/ Defendants
To,
2. Rajesh Agarwal S/o. Purshotham Agarwal, Aged 55 years, Occ: Business R/o.H.No. 8-2-293/82/5-111/446, Plot No. 446,Phase-III,Road No.86, Jubilee Hills, Hyderabad.
3. Beeravolu Upender Reddy S/o.Ramana Reddy, Aged 70 years, Occ:Business, R/o.3-6-51/2, P.L.No.160/4, Vivekananda Nagar, Kukatpally, Hyderabad.

That the above-named Petitioners /plaintiffshave filed the suit for partition and separate possession against the Respondents/defendants and to declare the sale deeds as null void and not binding on the Plaintiffs of sale deed in respect of suit schedule property situated at Yavapur Village, Sadasivpet Mandal of Sangareddy District, T.S. against the respondents/defendants and also above IA for Ad intirm inunction .

Please take notice that the case is posted for your appearance on 28-08-2024 At 10:30 A.M., either personally or through counsel, if you fails to attend before the Hon'ble Court the matter will be heard and decided against all of you by setting you Ex-parte.

(BY ORDER OF THE COURT)
JOSHI NARAYAN RAO,
HR ANIL KUMAR
ADVOCATES
Sangareddy

IN THE COURT OF THE PRL DISTRICT JUDGE AT KOTHAGUDEM
D.O.P.NO. 2 OF 2024

Between:
Sujan Nayamoni @ Krishnaveni Payala ...Petitioner
AND
Payala Guruchand ...Respondent

NOTICE

To,
Payala Guruchand S/o Guru Narayana, Age 37 years, Occ: Private Employee, R/o Bahadurupally Village, Near Mallareddy College, Hyderabad, T.S.

That the petitioner filed the above DOP for seeking divorce from you before the Hon'ble Court. The same is posted on 02-09-2024 for your appearance.

Hence you are hereby directed to appear before the above said Court at 10.30 A.M on 02-09-2024 either in person or through your counsel, else matter will be heard in your absence.

// BY ORDER OF THE COURT //
G.V.K. Manohar Rao,
J. Padmanabha Rao,
P. Karunakar
Advocates for Petitioner
Kothagudem

IN THE COURT OF SENIOR CIVIL JUDGE AT : SANGAREDDY
OS NO 281 OF 2022

Between:
SmtGollaMallamma W/o. Narsimulu & others ...Plaintiffs
AND
Chimaldari Veeranna S/o.Suraiah& others ...Defendants
To,
2. Rajesh Agarwal S/o. Purshotham Agarwal, Aged 55 years, Occ: Business, R/o.H.No.8-2-293/82/5-111/446, Plot No.446, Phase - III,Road No.86, Jubilee Hills, Hyderabad.
3. Beeravolu Upender Reddy S/o.Ramana Reddy, Aged 70 years, Occ:Business, R/o.3-6-51/2, P.L.No.160/4, Vivekananda Nagar, Kukatpally, Hyderabad.

That the above-named plaintiffs have filed the above suit for partition and separate possession against the defendants and to declare the sale deeds as null void and not binding on the Plaintiffs of sale deed in respect of suit schedule property situated at Yavapur Village, Sadasivpet Mandal of Sangareddy District, T.S. against the defendants

Please take notice that the case is posted for your appearance on 28-08-2024At 10:30 A.M., either personally or through counsel, if you fails to attend before the Hon'ble Court the matter will be heard and decided against all of you by setting you Ex-parte.

(BY ORDER OF THE COURT)
JOSHI NARAYAN RAO,
HR ANIL KUMAR
ADVOCATES/
Sangareddy

IN THE COURT OF THE X JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURTS: AT HYDERABAD
O.S.NO. 3578 OF 2024

BETWEEN:
1.Dr. Nandini Kausalya Reddy W/o.K. Anantha Srikanth, D/o Late P.Narasimha Reddy, Aged about 52 years, Occ : Doctor, R/O 3-5-199/B/14, Himayathnagar, Hyderabad-500029
2. P.Navanith Reddy, S/o Late P. Narasimha Reddy, Aged 55 years, Occ: Business, R/O 3-5-199/B/14 , Himayathnagar, Hyderabad-500029 ...Plaintiffs
And
1. The Tahsildar (MRO), Himayat nagar Mandal,Hyderabad District.
2. All Concerned ...Defendants
To
All Concerned

The above named Plaintiffs filed the above O.S for grant of legal heir declaration/ certificate declaring that the plaintiffs 1 to 2 herein are the only legal heirs of the deceased Late P.NARSIMHA REDDY and Smt Amulya Reddy, who is the father and mother of the plaintiffs 1&2. The father of plaintiff who died on 31-10-2016 and mother 22-01-2021. The said O.S. stands posted to 29-08-2024 Therefore any person (s) having any objection for the same, they may appear before the Hon'ble court on 29-08-2024 at 10.30 A.M personally or instructed by their counsel, otherwise the matter will be decided as per law.

//BY ORDER OF THE HON'BLE X JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURTS: HYDERABAD//
Sd/-
K.N.V.SUBRAMANIAM,
MOVVA SRINIVAS
K.ARUNA
Advocates
2-2-1144/12/B, First floor, New Nallakunta, Hyderabad-44, Telangana State,
Cell No. 9849734594

తైక్వాండో పోటీలో బంగారు పతకం



నవతెలంగాణ-ముషీరాబాద్

రాష్ట్ర ఓపెన్ చాంపియన్‌షిప్ పోటీలు నగరంలోని మదీనా పబ్లిక్ స్కూల్‌లో నిర్వహించారు. 220 మంది పాల్గొనగా బాగ్‌లింగంపల్లికి చెందిన గడ్డం శ్రీరుద్ర, గాయత్రి బంగారు పతకాలు సాధించగా ..వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుస్సేని వారికి పతకాలు అందజేశారు. బాగ్‌లింగంపల్లి తైక్వాండో అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ.. విద్యార్థుల సంపూర్ణ ఆరోగ్యానికి తైక్వాండో ఎంతో దోహదపడుతోందన్నారు. ఆత్మవిశ్వాసం, ఆత్మ రక్షణకు కవచంగా మారుతోందన్నారు.



మాజీ మంత్రి దానం నాగేందర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ ఖైరతాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి తోలుపునూరి కృష్ణ గౌడ్, పీసీసీ ప్రధాన కార్యదర్శులు అఫ్సర్ యూసుఫ్ జాహీ , లకుపతి యాదగిరి గౌడ్, లేబర్ బోర్డు వైస్ చైర్మెన్ నాగభూషణం, శ్రీమంత్, నరేష్ గౌడ్ తదితర నాయకులు.
-నవతెలంగాణ-అంబర్‌పేట

సూపరింటెండెంట్ కావలెను..!





- అనాథగా నల్లకుంట ఫీవర్ హాస్పిటల్
- ఆర్ఎంఓకే పర్యవేక్షణ బాధ్యతలు
- ఇన్‌చార్జ్‌ని నియమించని సర్కార్
- పరిపాలనాపరంగా ఇబ్బందులు
- ఆస్పత్రికి పెరుగుతున్న రోగుల తాకిడి

నవతెలంగాణ-సిటీబ్యూరో

నల్లకుంట ఫీవర్ హాస్పిటల్ అనాథగా మారిపోయింది. పూర్తిస్థాయి సూపరింటెండెంట్ లేక, ప్రభుత్వం ఇన్‌చార్జ్‌ని కూడా ప్రభుత్వం నియమించకపోవడంతో పరిపాలనా పరంగా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. సీనియర్ ఆర్ఎంకు పర్యవేక్షణ బాధ్యతలు మాత్రమే ఇవ్వడంతో ఎలాంటి కీలక నిర్ణయాలూ తీసుకునే పరిస్థితి లేకుండా పోయింది. దీంతో రోగులతోపాటు ఆస్పత్రి స్టాఫ్, అడ్మినిస్ట్రేషన్ పరంగా సమస్యలు తలెత్తుతున్నాయి. ఒక్క అధికారికే రెండు బాధ్యతలు కట్టబెట్టడంతో.. వారి విధుల తోపాటు అదనపు పనులను సైతం పర్యవేక్షించాల్సి వస్తుండటంతో వైద్య సేవలపై ప్రభావం పడుతోంది. మందుల ఇండెంట్ల ప్రాసెస్ మొదలు పీజీల పర్యవేక్షణ, ఓపీ స్టోర్, డ్యూటీ రోస్టర్, సిబ్బంది పనితీరు పర్యవేక్షణ, మందుల సప్లయ్, అడ్మినిస్ట్రేషన్ విషయాల్లో సమస్యలు వస్తున్నాయి.

సిబ్బంది కొరతతో ఇబ్బంది..

అసలే సీజన్ మారుతోంది.. అందులోనూ ఇటీవల వర్షాలు ఎక్కువగా కురుస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో సీజనల్ వ్యాధుల బాధితులు ఆస్పత్రులకు క్యూ కడుతుంటారు. వైరల్ ఫీవర్స్ చికిత్సకు కేరాఫ్‌గా నిలిచిన నల్లకుంట ఫీవర్ ఆస్పత్రికి రోగుల తాకిడి ఎక్కువగా ఉంటుంది. ఇలాంటి పరిస్థితుల్లో రోగులకు చికిత్స అందించేందుకు ఉన్న సిబ్బందే సరిపోని పరిస్థితి ఉంటుంది. దీనికితోడు ఇటీవల కుక్క కాటు కేసులూ ఎక్కువగా నమోదు అవుతున్నాయి. వీరంతా ఫీవర్ ఆస్పత్రిలోనే వ్యాక్సిన్స్ తీసుకుంటున్నారు. ఇలాంటి పరిస్థితులకు సాధారణ బదిలీల ప్రక్రియ శాపంగా మారింది. సూపరింటెండెంట్ డాక్టర్ శంకర్ సహా ఆర్ఎంఓ, ముగ్గురు ప్రొఫెసర్స్, అసిస్టెంట్ ప్రొఫెసర్, ఏడుగురు ఎంబీబీఎస్ డాక్టర్లు, మరో 11 మంది సాధారణ డాక్టర్లు, దాదాపు 50 మంది వరకు స్టాఫ్ నర్సులను ప్రభుత్వం ఇటీవల బదిలీ చేసింది. కానీ వీరి స్థానంలో ఆర్ఎంఓ, ఒక్క సాధారణ వైద్యుడు, మరో ఇద్దరు ముగ్గురు వైద్యులు మాత్రమే కొత్తగా జాయిన్ కావడంతో ఆస్పత్రిలో ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడ్డాయి. ఉన్న సిబ్బందితో వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించలేని పరిస్థితి నెలకొంది. దీంతో స్టాఫ్ ఒత్తిడికి గురవుతోంది.

జ్వరం.. దగ్గు.. జలుబు..

జ్వరం, దగ్గు, ఒళ్లు నొప్పులు, జలుబు, వాంతులు, విరేచనాలతో ప్రజలు తల్లడిల్లుతున్నారు. ఒకటి, రెండు కంటే ఎక్కువ రోజులుగా వైరల్ ఫీవర్‌తో బాధపడుతూ ఆస్పత్రికి పరుగులు పెడుతున్నారు. నగరంలో సీజన్ వ్యాధులు విజృంభిస్తుండటంతో బస్తీలు, కాలనీల నుంచి రోగులు ఎక్కువగా ప్రభుత్వ ఆస్పత్రులను ఆశ్రయిస్తున్నారు. దీంతో కొద్ది రోజులుగా నల్లకుంట ఫీవర్ హాస్పిటల్‌కు రోగుల తాకిడి పెరుగుతోంది. ప్రధానంగా చిన్నారులు, గర్భిణులు, వృద్ధులు వ్యాధుల బారిన పడుతున్నారు. ఫీవర్ ఆస్పత్రికి గత నెలలో 17,813 మంది ఓపీ విభాగంలో చికిత్స పొందగా, 471 మందిని ఇన్ పేషెంట్లుగా చేర్చుకుని వైద్యం అందించారు. ఈ నెలలో ఇప్పటి వరకు ఓపీలో 6 వేల మందికి పైగా రాగా, ఐపీ రోగులు 100 మందికి పైగా చికిత్స పొందుతున్నారు. ఇక డెంగ్యూ, మలేరియా, డయేరియా, టైఫాయిడ్ బాధితులు సైతం వస్తున్నారు. సాధారణ రోజుల్లో ప్రతి రోజూ 600 వరకు ఓపీ ఉంటే, ప్రస్తుతం ఆ సంఖ్య 700 నుంచి 900 వరకు ఉంటోంది. కుక్కకాటు కేసులు సైతం ప్రతి రోజూ 80 నుంచి 100 వరకు ఉంటున్నాయి. ప్రతి సోమవారం ఓపీ, కుక్కకాటు కేసులు మరో 50 నుంచి 100 వరకు అధికంగా నమోదవుతున్నాయి. ప్రతి రోజూ రెండు డెంగ్యూ కేసులు నమోదవుతున్నాయి. జూన్‌లో 30 వరకు, జులైలో 70 డెంగ్యూ కేసులు బయటపడ్డాయి. డయేరియా కేసులు 15 నుంచి 20 వరకు ఉంటున్నాయి. డయేరియాకు ఫీవర్ ఆస్పత్రిలోనే చికిత్స ఉండటం గమనార్హం.

ఇబ్బందుల్లేకుండా చూస్తున్నాం

-జయలక్ష్మి, ఆర్ఎంఓ, నల్లకుంట ఫీవర్ ఆస్పత్రి

వైద్యుల కొరత ఉన్నా.. రోగులకు ఇబ్బందుల్లేకుండా చూస్తున్నాం. సీజన్ వ్యాధుల రోగులు, కుక్కకాటు బాధితులకు సకాలంలో చికిత్స అందిస్తున్నాం. దగ్గు, జలుబు, జ్వరం, డయేరియా కేసులు ఉంటున్నాయి. ఆస్పత్రికి వచ్చే వారికి జాగ్రత్తలు సూచిస్తున్నాం. అడ్మినిస్ట్రేషన్ పరంగా ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూస్తున్నాం. అన్ని డిపార్టుమెంట్లపై పర్యవేక్షణ ఉంది. ఎప్పటికప్పుడూ ఐపీ వార్డుల్లో రౌండ్స్ వేస్తున్నాం. ఏమైనా సమస్యలు తలెత్తితే పరిష్కరించేందుకు ప్రయత్నిస్తున్నాం. ఇప్పటి వరకైతే ఎలాంటి మేజర్ ఇబ్బందులూ రాలేదు.

ఘనంగా మహేష్ బాబు జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-ముషీరాబాద్

సినీ నటుడు మహేష్ బాబు జన్మదిన వేడుకలు ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని సుదర్శన్ థియేటర్‌లో శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మహేష్ బాబు నటించిన మురారి చిత్రాన్ని ప్రత్యేకంగా ప్రదర్శించారు ఈ వేడుకలకు సూపర్ స్టార్ కృష్ణ మహేష్ సేన జాతీయ అధ్యక్షులు దిద్ది రాంబాబు హాజరై కేక్ కట్ చేసి థియేటర్‌లో పని చేసే స్టాఫ్ కు అన్నదానం చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అలాగే బిర్యానీ ప్యాకెట్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా పలువురు అభిమానులు మాట్లాడుతూ. సూపర్ స్టార్ మహేష్ బాబు చలనచిత్ర పరిశ్రమలో ఎంతోమందికి సహాయ సహకారాలు అందిస్తున్నారని తెలిపారు. ఎంతో మంది చిన్నారు లకు గుండె ఆపరేషన్‌లు చేయించి తన మంచి మనసు చాటుకున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిటీ ప్రెసిడెంట్ రాజిరెడ్డి, రామకృష్ణ, యశ్వంత్, మోజెస్ ఉన్నారు.

విద్యార్థుల భారీ ర్యాలీ



నవతెలంగాణ-అంబర్‌పేట

భారతదేశంలో బ్రిటిష్ పాలనను అంతమొందించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన నిరసన ఉద్యమం క్విట్ ఇండియా ఉద్యమం అని లైన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ జీఈటీ కోఆర్డినేటర్ 320 బి లయన్ డాక్టర్ సర్దార్ హర్‌బిందర్ సింగ్ అన్నారు. శుక్రవారం తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో క్విట్ ఇండియా దినోత్సవాన్ని పురస్కరించుకొని కాచిగూడ నుంచి వై.యం.సి.ఏ మాడపాటి హనుమంతరావు బాలికల ఉన్నత పాఠశాల వరకు విద్యార్థులు నిర్వహించిన ర్యాలీలో ముఖ్యఅతిథిగా ఆయన విచ్చేసి ప్రసంగించారు. క్విట్ ఇండియా ఉద్యమం ప్రారంభమైన ఐదేండ్లకే దేశానికి స్వాతంత్రం వస్తే ఆగస్టు 8వ తేదీ స్వాతంత్రం రావడానికి బలమైన పునాది పడిందిగా చెబుతూ ఉంటారని అన్నారు. నవ్య కళా నికేతన్ ప్రధాన కార్యదర్శి, ప్రముఖ సంఘ సేవకులు లయన్ గోపిశెట్టి ప్రమోద్ మాట్లాడుతూ క్విట్ ఇండియా ఉద్యమంలో అరుణ ఆసిఫ్ అలీ భారత త్రివర్ణ పతాకాన్ని సగర్వంగా ఎగరవేసిందని, త్రివర్ణ పతాకాన్ని బహిరంగంగా ఎగురవేయడం అదే తొలిసారి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాడపాటి హనుమంతరావు బాలికల ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ ఈ. విజితా రెడ్డి, తెలంగాణ భారత స్కౌట్ సైడ్ గైడ్స్ కార్యదర్శి సీజే అరుణ్ కుమార్, టీ దుర్గామాల తదితరులు పాల్గొని ప్రసంగించారు. అంతకుముందు విద్యార్థినిలు జాతీయ జెండాలను చేతబట్టి జాతీయ సమైక్యత ,అభివృద్ధికి పాటుపడుతామని అప్పటి స్వాతంత్ర సమరయోధులు ప్రత్యేకించి మహాత్మా గాంధీ, సర్దార్ వల్లభాయ్ పటేల్, సుభాష్ చంద్ర బోస్, భగత్ సింగ్‌లను స్మరించుకుంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ తీశారు.

గిరిజనుల పట్ల బీజేపీ నిర్లక్ష్యం తగదు..



- సంఘం జిల్లా అధ్యక్షులు రాంకుమార్

నవతెలంగాణ - ధూల్ పేట్

గిరిజనుల పట్ల బీజేపీ నిర్లక్ష్యం తగదని గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు రాంకుమార్ అన్నారు. ప్రపంచ ఆదివాసి గిరిజన దినోత్సవం పురస్కరించుకొని జంగంమెట్ రవీంద్ర నాయక్ కాలనీ, ఇతర బస్తీలలో గిరిజన సంఘం హైదరాబాద్ సౌత్ కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. ఇప్పుడున్న పరిస్థితులు చూస్తుంటే కేంద్రంలో ఉన్న బీజేపీ గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆదివాసుల హక్కులను కాలరాసే విధంగా ప్రయత్నాలు కొనసాగించాయన్నారు. నిరుద్యోగులకు ఎన్నో సంవత్సరాలుగా బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేస్తామంటు మోసం చేస్తున్నారన్నారు. అడవి సంపదనే నమ్ముకుని జీవిస్తున్న గిరిజన ఆదివాసులను అడవి నుంచి తరలించే విధంగా ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటున్నాయని మండిపడ్డారు. అందులో భాగంగానే దట్టమైన అడవులలో ఖనిజ సంపదలు ఉన్నాయని, అనుక్షేపాలు ఉన్నాయని పేరుతో అక్కడ ఉన్న గిరిజనులను బయటికి పంపించే విధంగా ప్రయత్నాలు కొనసాగుతున్నాయన్నారు. గత రెండు సంవత్సరాల కిందట ఇదే ప్రయత్నం కొనసాగిస్తే గిరిజన ఆదివాసులను అందరినీ ఏకం చేసి పోరాటం చేయడంతో తటస్థంగా మారిందన్నారు. గిరిజనుల విద్యార్థులు డిగ్రీలు చేసుకున్నా ప్రభుత్వాలు ఉద్యోగాలు కల్పించడంలో విఫలమయ్యాయన్నారు. రాబోయే రోజుల్లో చేసే పోరాటంలో యువత ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా కమిటీ సభ్యులు కష్టా నాయక్ కిషన్ నాయక్, శత్రు నాయక్, భీమా నాయక్, లోక్య నాయక్, చాంది భాయ్, రవి, శ్రీను, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయ వనరులు విద్యార్థులు భవితకు బాటలు



- ఆచార్య బాల భాస్కర్

నవతెలంగాణ-ధూల్‌పేట్

గ్రంథాలయ వనరులు విద్యార్థుల భవితకు బాటలని సిటీ కళాశాల ప్రాచార్యులు ఆచార్య బాల భాస్కర్ అన్నారు. గ్రంథాలయ శాస్త్రం ప్రభుత్వ సిటీ కళాశాల ఆధ్వర్యంలో భారత దేశ గ్రంథాలయ పితామహుడు డాక్టర్ షియాలి రామమత రంగనాథన్ జన్మదిన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా అధ్యాపక బందంతో కలిసి ఆయన చిత్ర పటానికి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలోని పేరెన్నిక గల గ్రంథాలయం అని అన్నారు. గ్రంథాలయంలో ఉన్న వనరులను ఉపయోగించుకొని విద్యార్థులు ఉన్నత స్థానాలకు ఎదగాలన్నారు. గ్రంథాలయంలో ఉచిత అంతర్జాల సేవలు కల్పిస్తున్నామని తెలిపారు. విప్లవ దత్ శుక్లా, కోయ కోటేశ్వరరావు, భాస్కర్, మల్లికార్జున్, శంకర్ నాయక్, ఆది రమేష్, వరప్రసాద్, నయన వినోదిని, చిత్తరంజన్, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకునిగా గ్రంథ పాలకులు డాక్టర్ రవికుమార్ చేగోని వ్యవహరించారు.

ప్రజలు మొక్కలు నాటాలి : ఎమ్మెల్యే రాజాసింగ్



నవతెలంగాణ -సుల్తాన్ బజార్

ప్రజలు తమ పరిసర ప్రాంతాల్లో మొక్కలు నాటాలని ఎమ్మెల్యే రాజాసింగ్ అన్నారు. శుక్రవారం నాంపల్లి మౌలానా ఆజాద్ మెమోరియల్ ప్రభుత్వ మోడల్ జూనియర్ బాలికల కళాశాల ఆవరణలో గోషామహల్ జీహెచ్ఎంసీ సర్కిల్ -14 డిప్యూటీ కమిషనర్ విద్యాధర్ ఆధ్వర్యంలో స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో భాగంగా కళాశాలలో వనమహోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలో మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ నాటిన మొక్కలను సంరక్షించాలని సూచించారు. కళాశాల మౌలిక వసతుల పై కళాశాల ప్రిన్సిపాల్‌ను అడిగి తెలుసుకున్నారు. అలాగే కళాశాల విద్యాశాఖ, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ దేవసేన మొక్కలు నాటారు. దోమల నివారణ పై రూపొందించిన కరపత్రాన్ని, కుక్క కాటును ఇలా నిర్వహించవచ్చు అనే కరపత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమంలో పారిశుధ్య నిర్వాహణ, నాలాల పూడికతీత, అన్ని ప్రాంతాలలో పరిసరాల శుభ్రత, దోమల నివారణ చర్యలపై చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పచ్చదనాన్ని పెంపొందించేందుకు అన్ని ప్రాంతాలలో మొక్కల పంపిణీ చేసి బస్తీలు, కాలనీలో పాఠశాలలలో అవగాహ న కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. సర్కిల్ -14 డిప్యూటీ కమిషనర్ విద్యాధర్ మాట్లాడుతూ.. గత ఐదు రోజులుగా సర్కిల్ పరిధిలో పలు కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. జాయింట్ కమిషనర్ కృష్ణకుమారి, ఏఎంహెచ్ఓ డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, వెటర్నటీ డాక్టర్ నస్రిన్ అంజుమ్, కళాశాల ప్రిన్సిపల్ హిమబిందు, యూసీడీసీఓ సమ్మయ్య, లెక్చరర్స్ టీజీ శ్రీనివాస్, కె సుమన, ఫిజికల్ డైరెక్టర్ స్నేహలత, లైబ్రేరియన్ సమత, హతి పర్వీన్, సుభాష్, అరుంధతి, భార్గవి, శిరీష ,అంబికా, జైవీర్ ఉన్నిసా, నజియా ,అస్మా తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతోనే వ్యాధుల నివారణ



- కార్పొరేటర్ పావని వినయ్ కుమార్

నవతెలంగాణ-ముషీరాబాద్

వ్యాధులను అరికట్టేందుకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని గాంధీనగర్ కార్పొరేటర్ పావని వినయ్ కుమార్ తెలిపారు. శుక్రవారం అశోక్ నగర్ లో స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా అధికారులతో కలిసి చెత్తాచెదారం తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా చేశారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ అధికారులు చెత్తను తరలించడంలో విఫలమయ్యారన్నారు. డివిజన్‌లో పారిశుధ్య సిబ్బందికి ఎప్పటికప్పుడు చెత్త తొలగించే బండ్లను అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు. ఫ్రైడే డ్రై డే లో భాగంగా ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. సీజనల్ వ్యాధులు సంక్రమించకుండా వ్యక్తిగత శుభ్రత పాటించాలన్నారు. బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్,డివిజన్ అధ్యక్షుడు రత్న సాయి చంద్, అధికారులు జీహెచ్ఎంసీ ఏఎంసీ ప్రవీణ్ చంద్ర, అంటోమొలజీ సూపర్వైజర్ రమేష్, ఇంజనీరింగ్ విభాగం వర్క్ ఇన్స్పెక్టర్ మహేష్, జవాన్లు విజయ్,నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు.

28 బీసీ కులాలను కేంద్ర ఓబీసీలో చేర్చాలి



- బీజేపీ ఓబీసీ మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్న ఈశ్వరప్ప

నవతెలంగాణ -సుల్తాన్ బజార్

రాష్ట్రంలో 28 బీసీ కులాలను కేంద్ర ఓబీసీలో చేర్చాలని కోరుతూ బీజేపీ జాతీయ సంఘటన మహామంత్రి బిఎల్.సంతోష్ జీ, బీజేపీ జాతీయ ఓబీసీ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు లక్ష్మణ్ , కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి, ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఎంపీ ఈటెల రాజేందర్, మాజీ డినోటిఫైడ్ డేవలప్ మెంట్ బోర్డు చైర్మెన్, పద్మశ్రీ భీకురామ్ ఇధాటే, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్యకు వినతి పత్రాలు అందజేసినట్టు బీజేపీ ఓబిసి మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్న ఈశ్వరప్ప శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్రం నుండి 28 బిసి కులాలను కేంద్ర ఓబిసి జాబితాలో చేర్చవలిసిందిగా ఉమ్మడి రాష్ట్రం ఉన్న నాటి నుండి నేటి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జాతీయ బీసీ కమిషన్‌కు నివేదిక పంపించినట్టు తెలిపారు. ఈ కులాలను ఉమ్మడి రాష్ట్రంలో 2009 లో కొన్నిటిని, తెలంగాణ వచ్చాక 2020లో కొన్నిటిని బీసీ కులాలగా ప్రకటించడం జరిగిందన్నారు. జాతీయ బీసీ కమిషన్ ఈ కులాలను గత 2022లో విచారణ జరిపి తగు విధం గా ఈ 28 కులాలను కేంద్ర ఓబీసీ జాబితాలో చేర్చవచ్చ ని కేంద్ర సాధికార మంత్రిత్వ శాఖకు నివేదికను పంపామ ని తెలిపారు. ఈ నివేదికను అనుసరించి 28 కులాలను కేంద్ర కెబినెట్ ద్వారా కేంద్ర ఓబిసి జాబితాలో చేర్చవలసి ఉందన్నారు. తన ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఓబిసి సాధన సమితి అధ్యక్షులు శ్రీనివాస్ తిపిరిశెట్టితో కలిసి గత రెండు రోజుల నుండి ఢిల్లీలో పార్లమెంట్ జరుగుతున్న సందర్భంగా కోరినట్టు తెలిపారు.

పాతబస్తీలో నాగుల పంచమి వేడుకలు



నవతెలంగాణ-ధూల్ పేట్

పాతబస్తీ గొల్లఖిడికి నాగదేవత ఆలయంలో నాగుల పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పూజ కార్యక్రమాల్లో బహదూర్ పూర మండల తహసీల్దార్ కె.చంద్రశేఖర్ గౌడ్, కామటి పుర ఇన్‌స్పెక్టర్ కమల్ కుమార్, పురాణ పూల్ కార్పొరేటర్ సున్నం రాజ్ మోహన్, కార్వాన్ కార్పొరేటర్ స్వామి యాదవ్ దర్శించుకున్నారు. వారిని దేవాలయం తరపున ప్రధాన కార్యదర్శి దోమల మల్లేష్ యాదవ్ శాలువాతో సత్కరించారు. పలువురు రాజకీయ నేతలు, బస్తీ వసూలు పాల్గొన్నారు.

వర్షపు నీరు రోడ్లపై నిల్వకుండా చర్యలు తీసుకుంటాం



- ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్

నవతెలంగాణ - ముషీరాబాద్

ముషీరాబాద్ నియోజకవర్గంలో రోడ్లపైన వర్షం నీరు నిలవకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే ముఠా గోపాల్ తెలిపారు. రాంనగర్ డివిజన్ ఆరోరా కాలేజ్ లైన్‌లో రూ. 30 లక్షల వ్యయంతో రైన్ వాటర్ పైప్ లైన్ పనులను శుక్రవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. నియోజకవర్గంలో భారీ వర్షాలు సంభవించినప్పుడు కొన్ని బస్తీల్లో ప్రధాన రహదారుల్లో వర్షపు నీరు రోడ్లపై నిలుస్తున్నదన్నారు. తద్వారా వాహనదారులు కాలినడకన వెళ్లేవారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వారి సమస్య పరిష్కారానికి రైన్ వాటర్ సాఫీగా వెళ్లడానికి ప్రత్యేక పైప్ లైన్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. పనులు త్వరగా ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు ముఠా జై సింహ, సీనియర్ నాయకులు శంకర్ ముదిరాజ్, దామోదర్ రెడ్డి, కేశపురం అరుణ్, మీడియా ఇన్‌చార్జి ముచ్చ కుర్తి ప్రభాకర్, జనార్దన్, కొండమడుగు మధు, కూరగాయల శ్రీనివాస్, టీవీ రాజు, సత్యనారాయణ, ప్రవీణ్, జీహెచ్ఎంసీ డీఈ గీత, మురళి, శివ, తదితరులు పాల్గొన్నారు.

కామర్స్, మేనేజ్మెంట్ కోర్సులతో ఉపాధి, ఉద్యోగావకాశాలు



- కళాశాల ఆచార్య బాల భాస్కర్
- ప్రభుత్వ సిటీ కళాశాలలో ఘనంగా ముగిసిన కామర్స్ వారోత్సవాలు

నవతెలంగాణ - ధూల్ పేట్

కామర్స్, మేనేజ్మెంట్ కోర్సులు చేసిన విద్యార్థులకు అనేక ఉపాధి, ఉద్యోగ అవకాశాలున్నాయని కళాశాల ఆచార్య బాల భాస్కర్ అన్నారు. ప్రభుత్వ సిటీ కళాశాల కామర్స్ విభాగం విద్యార్థులలో ఉన్న ప్రతిభను గుర్తించటానికి ఆగస్టు 5వ తేదీ నుండి 9వ తేదీ వరకు 'కామర్స్ వారోత్సవాలు' పేరిట ప్రత్యేక కార్యక్రమాలు, వివిధ విభాగాలలో పోటీలు నిర్వహించారు. ముగింపు వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. దశాబ్ద కాలంగా కామర్స్ అనుబంధ కోర్సులలో విద్యార్థుల చేరిక గణనీయంగా పెరిగిందన్నారు. జాబ్ మార్కెట్‌లో అవకాశాలను దృష్టిలో ఉంచుకొని ఈ ఏడాది కొత్తగా బీకాం ఫైనాన్స్ కోర్సును ప్రవేశపెట్టామన్నారు. ప్రధానంగా హైదరాబాద్‌లో టెక్నాలజీ ఆధారిత రంగాలలో అనేక ఉపాధి అవకాశాలున్నాయని, తదనుగుణమైన నైపుణ్యాలను విద్యార్థులు పొందాలని అన్నారు. ఈ వారోత్సవాల్లో భాగంగా ఇన్నోవేషన్, టెక్నాలజీ, స్వయం ఉపాధి అవకాశాలు, సుస్థిరాభివృద్ధి, బిజినెస్ ఐడియా వంటి విభాగాలలో వ్యాస రచన, వక్తృత్వ, పోస్టర్ ప్రెజెంటేషన్, షార్ట్ ఫిల్మ్ తదితర అంశాలపై విద్యార్థులకు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్. విప్లవదత్ శుక్లా, ఐక్యూయేసి కోఆర్డినేటర్ డాక్టర్.నీరజ, విభాగాధిపతి డాక్టర్. మల్లికార్జున రావు, డాక్టర్. ఝాన్సీ రాణి, ఇఫత్ ఉన్నీసా, డాక్టర్.రవీంద్రబాబు, డాక్టర్.శిరీష, లలిత చైతన్య తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛత, పచ్చదనంతో మనుగడ: జోనల్ కమిషనర్



నవతెలంగాణ - ధూల్ పేట్

స్వచ్ఛత, పచ్చదనంతో మానవ మనుగడ, ఆరోగ్యం ఉంటుందని జీహెచ్ఎంసీ చార్మినార్ జోన్ జోనల్ కమిషనర్ టీ.వెంకన్న అన్నారు. స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమం చివరి రోజు సందర్భంగా జీహెచ్ఎంసీ చార్మినర్ జోన్ రాజేంద్రనగర్ సర్కిల్, మలేరియా విభాగాల ఆధ్వర్యంలో శుక్రవారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని అత్తాపూర్, ఆరంఘర్‌లో నిర్వహించిన వనమహోత్సవం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సంపూర్ణ సహకారం అందించి విజయవంతం చేసిన ప్రజలందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఆరంఘర్ చౌరస్తాతో పాటు పలు ప్రాంతాల్లో ఆయన మొక్కలు నాటారు. మలేరియా విభాగం ఆధ్వర్యంలో అత్తాపూర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ సంగీత గౌరీ శంకర్ తో కలిసి మానవహారం నిర్వహించి దోమల నివారణ చర్యలపై రూపొందించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... నగరంలో వృక్ష సంపదని పెంపొందించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమంలో అనేక కార్యక్రమాలు నిర్వహించమన్నారు. రాజేంద్ర నగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ రవికుమార్, మలేరియా విభాగం సీనియర్ ఎంటమాలజిస్ట్ నామాల శ్రీనివాస్, యూబీడీ డిప్యూటీ డైరెక్టర్ అమిన, శానిటేషన్, యూసీడీ విభాగాల అధికారులు, సూపర్వైజర్, పాల్గొన్నారు.

ఘనంగా మహేష్ బాబు జన్మదిన వేడుకలు



నవ తెలంగాణ - ముషీరాబాద్

రామ్ నగర్ చౌరస్తాలో సినీ నటుడు మహేష్ బాబు జన్మదిన వేడుకలు అభిమాని నక్క శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వేడుకలకు ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, సూపర్ స్టార్ కృష్ణ మహేష్ సేన జాతీయ అధ్యక్షులు దిద్ది రాంబాబు హాజరై కేక్ కట్ చేసి మహేష్ బాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. యువ నాయకులు ముఠా జై సింహ, నక్క మహేందర్ గౌడ్ , కృష్ణ గౌడ్, శ్రీధర్ రెడ్డి , బాలరాజ్ గౌడ్ , మచ్చకుర్తి ప్రభాకర్, అభిమానులు సీనియర్ నాయకులు ,తదితరులు పాల్గొన్నారు

ఈరోజుల్లో భార్యా, భర్త ఇద్దరూ ఉద్యోగం చేస్తేనే ఇల్లు గడిచేది. ఇద్దరూ కలిసి సంపాదించినప్పుడు ఇద్దరూ కలిసి ఖర్చుపెట్టడం కూడా తెలిసుండాలి. లేకపోతే ఒకరి డబ్బులు ఇంటి కోసం ఖర్చు పెట్టి మరొకరివి సేవింగ్ చేసుకోవాలి. అప్పడే వారి సంసారం హాయిగా సాగిపోతుంది. భవిష్యత్తులో ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు రాకుండా జాగ్రత్తపడొచ్చు. అంతేగానీ సంపాదించింది ఎవరి ఖర్చు వాళ్లు చేసుకుంటే ఉపయోగం వుండదు. అలాంటి ఓ సమస్యతోనే ఐద్వా అదాలత్‌కు వచ్చింది పద్మ. మరి ఆమె సమస్య పరిష్కారం అయ్యిందో లేదో మీరే చదవండి...

కలిసి నిర్ణయించుకోండి



పద్మకు 28 ఏండ్లు ఉంటాయి. భర్త సుధాకర్. వీరి పెండ్లి జరిగి రెండేండ్లు అవుతుంది. ఇంకా పిల్లలు లేరు. ఇద్దరూ ఉద్యోగస్తులు. తల్లిదండ్రులు ఊరిలో ఉంటారు. వీరు ఉద్యోగరీత్యా సిటీలో ఉంటున్నారు. సుధాకర్ ప్రవర్తన పద్మకు విచిత్రంగా అనిపించేది. ఎందుకంటే 'ఇంట్లో ఇద్దరూ కలిసి ఉంటున్నాం కాబట్టి ఇంటి కిరాయి ఇద్దరం కలిసి చెరిసగం కట్టాలి' అంటాడు. సరుకులు మాత్రం తీసుకొస్తాడు. కానీ పద్మను మాత్రం 'నువ్వు నా కంటే ఎక్కువ తింటున్నావు, సరుకులు మధ్యలో అయిపోతే నువ్వే తీసుకురావాలి' అంటాడు. ఇంటికి ఎవరైనా చుట్టాలు వస్తే 'ఇక ఎప్పుడు పోతారు' అని అడుగుతాడు. సుధాకర్ తల్లిదండ్రులు వచ్చినా పరిస్థితి అంతే. ఇంట్లో బియ్యం, సరుకులు అయిపోతున్నాయి, మీరు ఊరికి వెళ్ళిపోండి' అని పంపించేస్తాడు.

కన్న తల్లిదండ్రులనే ఇలా పంపించేస్తే ఇక తన తల్లిదండ్రులు వచ్చి ఉంటే పరిస్థితి ఎలా ఉంటుందో అని పద్మ ఆందోళన చెందేది. ఇద్దరూ కలిసి ఎక్కడికైనా సరదాగా వెళ్లినా 'నీ డబ్బు నువ్వు ఖర్చు చేసుకో, నావి నేను చూసుకుంటాను' అంటాడు. సినిమాకు వెళ్లినా సుధాకర్ టికెట్ తీసుకుంటే కూల్‌డ్రింక్స్ పద్మ తీసుకురావాలి. పోనీ 'మొత్తం ఖర్చు నేనే పెట్టుకుంటాను' అని పద్మ అన్నా ఆమె మాట వినడు. ఒక రోజు ఇద్దరూ కలిసి హోటల్‌కు వెళ్లారు. అక్కడ సుధాకర్ కంటే పద్మ అదనంగా చికెన్ తెప్పించుకుంది. దాంతో 'దానికి బిల్లు నేను కట్టను' అని అక్కడి నుండి వెళ్లిపోతాడు. ఇలా తన పిసినారి భర్త వింత ప్రవర్తనను భరించలేక పోయింది పద్మ. రేపు పిల్లలు పుడితే పరిస్థితి ఎలా ఉంటుందో అనే భయంతో పిల్లలు పుట్టకుండా జాగ్రత్తలు తీసుకుంటుంది.

ఇలాంటి పరిస్థితుల్లోనే ఆమె ఐద్వా అదాలత్‌కు వచ్చి తన సమస్య చెబుతూ 'ఇంటి ఖర్చులు, కిరాయి, ఎవరైనా బంధువులు వచ్చినా, ఏదైనా ఫంక్షన్‌కి వెళ్ళినా, ఎప్పుడైనా బయటకు వెళ్లాల్సి వచ్చినా ఆ ఖర్చులన్నీ నేను చూసుకుంటాను. సుధాకర్‌కు వచ్చే జీతం మొత్తం సేవింగ్స్ చేద్దాం అంటే అతను ఒప్పుకోవడం లేదు. పోనీ నా జీతం అయినా సేవింగ్స్ చేసి సుధాకర్ డబ్బులు ఖర్చు పెడదామంటే దానికీ ఒప్పుకోడు. ఇలాంటి పరిస్థితుల్లో అతనితో బయటకు వెళ్లాలన్నా భయంగా ఉంది. 'నీ డబ్బులు నువ్వే ఇవ్వు' అని ఆయన అన్నప్పుడు అక్కడ పని చేసే వాళ్లు నావైపు విచిత్రంగా చూస్తున్నారు. నాకు చాలా ఇబ్బందిగా ఉంటుంది. ఇలాంటి పద్ధతి సరైనది కాదని ఆయనతో ఎలాగైనా మీరే మాట్లాడి నా సంసారాన్ని నిలబెట్టండి' అంటూ బాధగా చెప్పింది.

> **'నువ్వు నా కంటే ఎక్కువ తింటున్నావు, సరుకులు మధ్యలో అయిపోతే నువ్వే తీసుకురావాలి' అంటాడు. ఇంటికి ఎవరైనా చుట్టాలు వస్తే 'ఇక ఎప్పుడు పోతారు' అని అడుగుతాడు. సుధాకర్ తల్లిదండ్రులు వచ్చినా పరిస్థితి అంతే. ఇంట్లో బియ్యం, సరుకులు అయిపోతున్నాయి, మీరు ఊరికి వెళ్ళిపోండి' అని పంపించేస్తాడు.**

సుధాకర్‌ను పిలిచి మాట్లాడితే 'ఆమె ఉద్యోగం చేస్తుంది కాబట్టి అన్ని ఖర్చుల్లో సగం పెట్టుకొమ్మని చెబుతున్నాను. అందులో తప్పేముంది. ఇద్దరు స్నేహితులు కలిసి బయటకు వెళ్ళినపుడు ఇద్దరూ కలిసి ఖర్చు చేస్తారు. అలాంటిది మేమిద్దరం కలిసి జీవితాంతం జీవించాలి అనుకుంటున్నాం. అలాంటప్పుడు సగం ఖర్చులు ఆమె పెట్టుకుంటే తప్పేముంది. ఇంట్లో ఇద్దరం ఉంటున్నాం కనుక ఇద్దరం కిరాయి కట్టాలి. అసలు ఇందులో తప్పేముందో నాకేం అర్థం కావట్లేదు' అంటూ వాదించాడు.

దానికి మేము 'మీరిద్దరూ స్నేహితులు కాదు, భార్యాభర్తలు. ముందు అది గుర్తించండి. స్నేహితులు వేరూ భార్యాభర్తలు వేరూ. స్నేహితులు ఈరోజు ఉంటే రోజు మీతో ఉండకపోవచ్చు. కానీ మీ భార్య మీతో జీవితాంతం కలిసి బతకాలి. రేపు మీకు పిల్లలు పుడతారు. అప్పుడు ఆమె కొన్ని రోజులు ఉద్యోగం చేయలేకపోవచ్చు. అప్పుడు మరి పిల్లల ఖర్చులు ఎలా పంచుకుంటారు. మీ ఆలోచన సరైనది కాదు. మీరు దీన్ని జాగ్రత్తా అనుకుంటున్నారు. కానీ మీ ప్రవర్తనతో మీరు మీ జీవితంలో చాలా నష్టపోతున్నారు. సరుకులు అయిపోతున్నాయని కన్న తల్లిదండ్రులను కూడా ఇంటికి రానియ్యకుండా ఆపేస్తున్నారు. ఇదంతా మీకు మంచిది కాదు. మీరు ఇలాగే ప్రవర్తిస్తే పద్మ మీతో జీవితాంతం కలిసి బతకడం కష్టం. భార్యాభర్తలు ఇద్దరూ ఉద్యోగాలు చేస్తూ వచ్చే డబ్బును జాగ్రత్తగా కలిసి ఖర్చు పెట్టుకోవాలి. కానీ ఇలా ఎవరిది వారు సగం సగం పంచుకుంటే మీది భార్యాభర్తల సంబంధం ఎలా అవుతుంది? చూసే వాళ్లు మీ గురించి ఏమనుకుంటారో ఆలోచించండి. ఇద్దరూ కలిసి ఓ నిర్ణయం తీసుకోండి. పద్మ డబ్బు ఇంటి ఖర్చులకు ఉపయోగించి మీ డబ్బును సేవింగ్స్ చేయడమో లేదా మీ డబ్బు ఖర్చు పెట్టి ఆమె డబ్బు సేవింగ్స్ కోసం ఉపయోగిస్తే మంచిది' అన్నాం. దానికి అతని ఒప్పుకోలేదు.

'ఆమె సేవింగ్ చేసి ఇచ్చినా ఆమె నుండి నేను తీసుకోలేను. అది నాకు ఇష్టం లేదు' ఇంకో మార్గం ఏమైనా చెప్పండి అన్నాడు. దానికి మేము 'ముందు మీ ఆలోచనా పద్ధతి మార్చుకోండి. పద్మ ప్రతి నెలా తన జీతంలో కొంత మీకు ఇస్తుంది. ఇంట్లోకి సరుకులు, కిరాయి, బంధువులు వచ్చినా, మీరు బయటకు వెళ్ళినా మొత్తం ఖర్చులు ఇందులో నుండే ఖర్చు చెయ్యండి. ఏమైనా మిగిలితే వచ్చే నెలకు ఉపయోగించుకోండి. ప్రతి దానికి లెక్కలు రాసుకోండి. అలాగే మీరిద్దరూ ఎప్పుడైనా బయటకు వెళితే ఆ బిల్లు మొత్తం ఒకసారి మీరు కడితే మరోసారి పద్మ కడుతుంది. అంతేకానీ అక్కడే కూర్చొని సగం సగం అంటూ లెక్కలు వేయడం మానుకోండి. ముందు పిల్లల గురించి ఆలోచించండి. ఇద్దరూ మిగిలిన డబ్బులు సేవింగ్ చేయండి. అది కూడా ఇద్దరూ చర్చించుకొని ఓ నిర్ణయం తీసుకోండి. ఆర్థిక విషయాల్లో భార్యాభర్తల మధ్య రహస్యాలు ఉండ కూడదు. సంపాదించింది కలిసి ఖర్చు చేయడం, జాగ్రత్త చేసుకోవడం నేర్చుకోండి' అని చెప్పి పంపించాము.

వాళ్లిద్దరూ మళ్లీ ఆరు నెలల తర్వాత ఐద్వా అదాలత్‌కు వచ్చారు. ఇప్పుడు పద్మకు మూడో నెల. ప్రస్తుతం సుధాకర్‌లో బాగా మార్పు వచ్చిందనీ, అంతకు ముందులా ప్రవర్తించడం లేదని సంతోషంగా చెప్పింది.

- వై వరలక్ష్మి, 9948794051

డిన్నర్ ఆలస్యమైతే?

రాత్రి 9:00 గంటల తర్వాత డిన్నర్ చేస్తే.. ఆరోగ్యానికి హాని కలుగుతుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. నిద్రకు, భోజనానికి మధ్యలో కనీసం రెండు గంటల గ్యాప్ ఉండటం చాలా ముఖ్యం. భోజనం తిన్నవెంటనే నిద్రపోతే.. ఆహారం సరిగ్గా జీర్ణం కాదు. అందుకే సాయంత్రం 6 నుంచి రాత్రి 8 గంటల మధ్యలో డిన్నర్ పూర్తి చేయాలని నిపుణులు చెబుతున్నారు.

జీర్ణక్రియ సమస్యలు...

రాత్రిపూట మన ఆహార అలవాట్లు.. జీర్ణక్రియపై ఎఫెక్ట్ చూపుతాయి. రాత్రి పూట ఆలస్యంగా భోజనం చేస్తే.. డైరెక్ట్‌గా వెళ్లి



పడుకుంటాం. భోజనం చేసిన తర్వాత ఎలాంటి యాక్టివిటీ ఉండదు. దీని వల్ల తిన్న ఆహారం సరిగ్గా జీర్ణం కాదు. ఎసిడిటీ, కడుపు ఉబ్బరం, గ్యాస్ట్రిక్, ఇతర జీర్ణవ్యవస్థ సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది.

బరువు పెరుగుతారు..

రాత్రిపూట భోజనం ఆలస్యంగా చేస్తే.. బరువు పెరిగే అవకాశం ఉంది. సమయానికి ఆహారం తీసుకోకపోవడం వల్ల.. శరీరంలో జీవక్రియ మందగిస్తుంది. జీవక్రియ నెమ్మదిగా ఉంటే.. కేలరీలు సరిగ్గా బర్న్ కావు, శరీరంలో ఫ్యాట్ పెరగడం ప్రారంభమవుతుంది.

బీపీ పెరుగుతుంది..

రాత్రి ఆలస్యంగా తినడం వల్ల బీపీ, డయాబెటిస్ వచ్చే ప్రమాదం పెరుగుతుంది. రాత్రి డిన్నర్ ఆలస్యంగా తింటే.. రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు పెరుగుతాయి. రక్తంలో కొవ్వును పెంచుతుంది. దీంతో గుండె జబ్బుల ప్రమాదం మరింతగా పెరుగుతుంది.

నిద్రలేమి సమస్య..

రాత్రిపూట నిద్రసరిగ్గా రావడం లేదని.. చాలా మంది కంప్లైంట్ చేస్తూ ఉంటారు. దీనికి ప్రధాన కారణం.. రాత్రిపూట ఆలస్యంగా తినడం. డిన్నర్ లేట్‌గా తింటే.. ఆహారం సరిగ్గా జీర్ణం కాక నిద్ర కూడా సరిగా పట్టదు.

వక్ఫ్ బిల్లుపై జేపీసీ

కమిటీలో 21 మంది లోక్‌సభ, 10 మంది రాజ్యసభ ఎంపీలు
వచ్చే పార్లమెంట్ సమావేశాల్లోనే రిపోర్టు

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

వక్ఫ్ సవరణ బిల్లుపై ప్రతిపక్షాల డిమాండ్ మేరకు కేంద్ర ప్రభుత్వం జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) ఏర్పాటు చేసింది. మొత్తం 31 మంది సభ్యులతో ఏర్పాటు చేసిన జేపీసీలో 21 మంది లోక్‌సభ, 10 మంది రాజ్యసభ ఎంపీలు ఉన్నారు. శుక్రవారం ఈ మేరకు కేంద్ర మైనార్టీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజుజు లోక్‌సభలో జేపీసీ సభ్యుల పేర్లను ప్రకటించారు. జేపీసీ సభ్యులుగా బీజేపీ ఎంపీలు జగదాంబికా పాల్, నిషికాంత్ దూబే, తేజస్వి సూర్య, అపరాజిత సారంగి, సంజయ్ జైస్వాల్, దిలీప్ సైకియా, అభిజిత్ గంగోపాధ్యాయ, డికె అరుణ, కాంగ్రెస్ ఎంపీలు గౌరవ్ గొగోయ్, ఇమ్రాన్ మసూద్, మొహమ్మద్ జావేద్, ఎస్‌పి ఎంపీ మౌలానా మొహిబుల్లా నాద్వి, టీఎంసీ ఎంపీ కళ్యాణ్ బెనర్జీ, డీఎంకే ఎంపీ ఎ రాజా, టీడీపీ ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు, జేడీయూ ఎంపీ దిలేశ్వర్ కమైత్, శివసేన (ఠాక్రే) ఎంపీ అరవింద్ సావంత్, ఎన్‌సిపి (శరద్ పవర్) ఎంపీ సురేష్ గోపీనాథ్, శివసేన (షిండే) నరేష్ గణపత్, ఎల్‌జెపి ఎంపీ అరుణ్ భారతి, ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ పేర్లను ప్రతిపాదించారు. అదేవిధంగా జేపీసీ కోసం పది మంది సభ్యుల పేర్లను సిఫారసు చేయాలని రాజ్యసభను కోరారు. కేంద్ర ప్రతిపాదనను లోక్‌సభ ఆమోదించింది. జేపీసీ సమావేశం నిర్వహించేందుకు కోరం మొత్తం సభ్యుల్లో మూడో వంతు సభ్యులుండాలి. వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో మొదటి వారం చివరి రోజున సభలో కమిటీ రిపోర్టును ప్రవేశపెట్టనున్నట్టు తెలిపారు.

ఆ భూములపై పెద్దల కన్ను

(మొదటిపేజీ తరువాయి)

పరిధిలోని సర్వే నెంబర్ 281లో 357 ఎకరాల భూమి ఉంది. ఇందులో సుమారు 50 నుంచి 60 ఎకరాల వరకు మాత్రమే పట్టా భూమి ఉన్నట్టు సమాచారం. మిగతా భూమిలో కొందరు సీలింగ్ పట్టాదారులు ఉండగా.. సుమారు 70 ఎకరాలు ప్రభుత్వ భూమిగా రికార్డుల్లో ఉంది. ఈ భూముల మీద కన్నేసిన ఓ బడా నేత.. ప్రభుత్వంలోని కీలక నేతలతో చేతులు కలిపి ఆ భూములను కాజేసే కుట్రకు తెరలేపుతున్నట్టు తెలిసింది. రెండు నెలలుగా ప్రభుత్వ భూమిని చదును చేస్తూ.. రోడ్లు వేస్తున్నారు. ఈ ప్రాంతంలో పెద్ద పెద్ద కొండలు, గుట్టలు ఉండటంతో వీటిని పెద్ద పెద్ద మిషన్లతో తొలగిస్తున్నారు. బ్లాస్టింగ్‌లు కూడా జరుపుతున్నారు. ఇక్కడ ఇంత జరుగుతున్నప్పటికీ.. రెవెన్యూ అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్టు వ్యవహరిస్తున్నారు. హైదరాబాద్ చుట్టుపక్కల ప్రాంతాలతో పాటు రాష్ట్రంలోని ముఖ్యమైన ప్రాంతాల్లోనూ ఇదే దందా కొనసాగుతున్నట్టు అధికారవర్గాల సమాచారం.

అసైన్డ్ భూమిలో దర్జాగా రోడ్డు నిర్మాణం

ప్రభుత్వ పెద్దల అండదండలు ఉండటంతో రియల్ ఎస్టేట్ వ్యాపారులకు తిరుగు లేకుండాపోయింది. అసైన్డ్ భూముల్లో నుంచి సుమారు 10 ఎకరాల్లో రోడ్ల నిర్మాణం చేపట్టారు. ఈ విషయం వెలుగులోకి వచ్చినా అధికారులు చర్యలు తీసుకోకుండా కాలయాపన చేస్తున్న పరిస్థితి నెలకొంది. ఇదే ఇప్పుడు అనేక అనుమానాలకు తావిస్తోంది. ఇక్కడ రియల్ ఎస్టేట్ వ్యాపారులు రోడ్లు వేశారు. కానీ అధికారులు వారిపై చర్యలు తీసుకోకుండా అసైన్డ్‌దారులకు పీవోటీ కింద నోటీసులు జారీ చేస్తామని చెప్పడం విడ్డూరం. ప్రభుత్వ అధికారులకు అమాయకులైన అసైన్డ్‌దారులకు నోటీసులు ఇచ్చేందుకు ధైర్యం ఉంది కానీ, ప్రభుత్వ భూముల్లో రోడ్లు వేసిన వారిపై చర్యలు తీసుకోవడానికి ఎందుకు జంకుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. అసలు ఈ వ్యవహారం వెనుక ఎవరు ఉన్నారో లెక్క తేల్చాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. తక్షణమే ఆ రోడ్ల నిర్మాణాలు నిలిపివేసి, ఆ భూములను ప్రభుత్వం ఆధీనంలోకి తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

కలం బలం నిరూపిస్తున్న పత్రిక

(మొదటిపేజీ తరువాయి)

దినపత్రిక నవ తెలంగాణ. ప్రజా సమస్యలను ప్రజలలోకి వెళ్లి, ఉన్నది ఉన్నట్టుగా రాసే గుండెనిబ్బరం ఉన్న విలేకరులతో, అది ఏ పార్టీ అయినా ప్రజల పక్షాన ఉందో లేదో తెలియజేస్తూ , కార్పొరేట్ రంగంలో జరుగుతున్న పొరపాట్లను కలం బలంతో నిరూపిస్తూ తొమ్మిది వసంతాలు పూర్తి చేసుకుని నూరు వసంతాల వైపుకి అడుగులు వేస్తున్న నవతెలంగాణ దినపత్రిక ఇలాగే స్ఫూర్తిమంతంగా కొనసాగాలని కోరుకుంటూ అభినందనలు తెలియజేస్తున్నాను.

తెలంగాణ ఫ్యూచర్ స్టేట్..

(మొదటిపేజీ తరువాయి)

నిలవాలని ఆయన ఆకాంక్షించారు. అమెరికాలోని కాలిఫోర్నియాలో ఇండియన్ కాన్సులేట్ జనరల్ నిర్వహించిన 'ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ బిజినెస్' రౌండ్‌టేబుల్‌లో టెక్ యూనికార్న్ సీఈవోలను ఉద్దేశించి సీఎం మాట్లాడారు. ఐటీ యూనికార్న్ ప్రతినిధులందరూ తెలంగాణకు రావాలంటూ ఆయన ఈ సందర్భంగా ఆహ్వానించారు. 'మీ భవిష్యత్తును ఆవిష్కరించు కోండి, అందరం కలసికట్టుగా సరికొత్త భవిష్యత్తును తీర్చిదిద్దుదాం...' అని పిలుపునిచ్చారు. ఇప్పటి వరకూ తమ బృందం న్యూయార్క్, న్యూజెర్సీ, వాషింగ్టన్ డీసీ, టెక్సాస్‌లో పర్యటించిందని రేవంత్ ఈ సందర్భంగా తెలిపారు. ఇప్పుడు కాలిఫోర్నియాలో అడుగుపెట్టామని చెప్పారు. అమెరికాలో ప్రతీ రాష్ట్రానికి ఒక ప్రత్యేక లక్ష్యముందనీ, దాన్ని సూచించే నినాదమూ ఉందని అన్నారు. 'అవుటాఫ్ మెనీ.. వన్' అనేది న్యూయార్క్ స్టేట్ నినాదం, టెక్సాస్‌ను లోన్ స్టార్ స్టేట్ అని పిలుస్తారు, కాలిఫోర్నియాకు యురేకా అనే నినాదముందని వివరించారు. మన దేశంలో మాత్రం రాష్ట్రాలకు ఇలాంటి నినాదాలేవీ లేవన్నారు. అందువల్ల ఇప్పటి నుంచి తెలంగాణకు అలాంటి ఒక లక్ష్యాన్ని, నినాదాన్ని ట్యాగ్‌లైన్‌గా రూపొందించాలని వ్యాఖ్యానించారు. అదే 'తెలంగాణ..ఫ్యూచర్ స్టేట్...' అని తెలిపారు. ప్రపంచ టెక్ పరిశ్రమలకు తెలంగాణలో అనుకూలమైన వాతావరణం ఉందని సీఎం బృందంలోని సభ్యుడైన మంత్రి శ్రీధర్‌బాబు చెప్పారు. పెట్టుబడులకు అనుకూలమైన విధానాలను తమ ప్రభుత్వం అనుసరిస్తోందని వివరించారు. ఒకసారి హైదరాబాద్‌కు వచ్చి తమ పాలసీలను పరిశీలించాలంటూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యూనికార్న్ కంపెనీ వ్యవస్థాపకులను ఆయన ఆహ్వానించారు. పెట్టుబడులకు ఉన్న అవకాశాలు, సదుపాయాలను పరిశీలించాలని ఆయన వారిని కోరారు.

శంతను నారాయణ్‌తో సీఎం రేవంత్ భేటీ

ప్రఖ్యాత అడోబ్ సిస్టమ్స్ సీఈవో శంతను నారాయణ్‌తో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భేటీ అయ్యారు. రాష్ట్రానికి పెట్టుబడులను ఆహ్వానించేందుకు వీలుగా అమెరికాలో పర్యటిస్తున్న సీఎం, అక్కడి కాలిఫోర్నియాలో పలువురు గ్లోబల్ బిజినెస్ లీడర్లతో సమావేశాలు, చర్చలు జరుపుతున్న సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా అడోబ్ సీఈవోతో ఆయన సమావేశమయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన హైదరాబాద్ 4.0 ఫ్యూచర్ సిటీ నిర్మాణం, యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సిటీ ఏర్పాటు తదితరాంశాలను నారాయణ్‌కు ఆయన ఈ సందర్భంగా వివరించారు. వాటిపట్ల శంతను కూడా ఆసక్తి కనబరిచారు. ఆయా ప్రాజెక్టుల్లో భాగస్వామ్యాన్ని పంచుకునేందుకు అంగీకరించారు. టెక్ విజనరీ అయిన నారాయణ్‌ను కలుసుకోవటం ఆనందంగా ఉందని ఈ సందర్భంగా సీఎం తెలిపారు. భేటీలో రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుతో పాటు పలువురు ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు.

ఆ ప్రమాదానికి సీఎం రేవంతే పూర్తి బాధ్యత వహించాలి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సుంకిశాల ప్రాజెక్టు పంప్‌హౌజ్ నీట మునిగిన ఘటనకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డే పూర్తి బాధ్యత వహించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ డిమాండ్ చేశారు. పురపాలక శాఖను కూడా పర్యవేక్షిస్తున్న సీఎం అసమర్థత, చేతగానితనం వల్లే ఆ ఘటన జరిగిందని ఆయన విమర్శించారు. ఈ విషయంలో ప్రభుత్వ తప్పిదం లేకుంటే వారం రోజులపాటు దాన్ని ఎందుకు పెట్టారని నిలదీశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, మహమూద్ అలీ, తలసాని శ్రీనివాస యాదవ్ తదితరులతో కలిసి కేటీఆర్ మాట్లాడారు. అసెంబ్లీ సమావేశాలు కొనసాగుతున్న సమయంలోనే సుంకిశాల ఘటన సంభవించిందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ విషయాన్ని సభలో ప్రకటించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంటుందని చెప్పారు. కానీ రేవంత్ సర్కారు అలా చేయలేదని విమర్శించారు. అంటే ప్రమాదం జరిగిన విషయమే ప్రభుత్వానికి తెలియదా? లేక తెలిసినా తెలియనట్టు నటించారా..? అని ప్రశ్నించారు. సంఘటన గురించి తెలిసినా కావాలనే గోప్యంగా ఉంచారని దుయ్యబట్టారు. హడావుడిగా పనులు ప్రారంభించటంతోనే ఈ దుస్థితి దాపురించిందంటూ అధికారులు చెబుతున్నారని వాపోయారు. అదృష్టవశాత్తూ కూలీలు షిఫ్టు మారిన సమయంలో ఈ ప్రమాదం జరిగిందనీ, లేదంటే పెద్ద ఎత్తున ప్రాణ నష్టం సంభవించేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి వాస్తవాలను మరుగుపరిచిన ప్రభుత్వం, తమ మీద, తమ పార్టీ మీద తప్పుడు ప్రచారం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి తన బాధ్యతను తాను నెరవేర్చకుండా బీఆర్ఎస్‌పై నిందలు మోపటం సిగ్గుచేటని విమర్శించారు. ఘటనపై పూర్తిస్థాయి న్యాయ విచారణకు ఆదేశించాలని ఆయన డిమాండ్ చేశారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ నేతలు ఓట్ల కోసం కాళేశ్వరంపై అడ్డగోలు వాదనలు చేశారని గుర్తు చేశారు. ఆ తర్వాత అవన్నీ పసలేనివిగా తేలాయంటూ ఎద్దేవా చేశారు.

33 జీవోను ఉపసంహరించాలి

స్థానికుల హక్కులను కాపాడాలి : సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని డిమాండ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

విద్యార్థుల స్థానికతకు సంబంధించిన నిబంధనలను సవరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 33 స్థానికులకు నష్టం చేస్తుందనీ, ఈ జీవోను తక్షణమే ఉపసంహరించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సవరణ ప్రకారం తెలంగాణ బిడ్డలనే స్థానికేతరులుగా పరిగణించే ప్రమాదముందని తెలిపారు. స్థానికతకు సంబంధించిన ఆదేశాలు స్థానికుల హక్కులు పరిరక్షించేవిగా ఉండాలి తప్ప స్థానికులకే నష్టం చేయకూడదని పేర్కొన్నారు. 33 జీవో ఫలితంగా స్థానికులు నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం వైద్య విద్యకు పరిమితం చేసినా తర్వాత కాలంలో అన్ని రంగాలకూ ఇవే నిబంధనలు వర్తింపజేయనున్నారని వివరించారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత అమల్లోకి వచ్చిన జీవో నెంబర్ 114 (2017, జులై 5న)లో పొందుపరిచిన నిబంధనలను పునరుద్ధరిస్తూ తక్షణం ఆదేశాలు జారీ చేయాలని కోరారు. వైద్య రంగంతోపాటు అన్ని రంగాలకూ అది వర్తించేవిధంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఆయన సూచించారు.

33 జీవోను వెనక్కి తీసుకోవాలి
పాఠశాలలో చదివిన కాలాన్ని స్థానికతగా నిర్ణయించాలి : ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ డిమాండ్

రాష్ట్రంలో మెడికల్ ప్రవేశాలకు (ఎంబీబీఎస్, బీడీఎస్) స్థానికత నిర్ణయించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం జీవోనెంబర్ 33ను జారీ చేసిందనీ, దాని వల్ల తెలంగాణ విద్యార్థులు కూడా తమ స్థానికతను కోల్పోయే అవకాశముందని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) రాష్ట్ర కమిటీ విమర్శించింది. విద్యార్థులకు నష్టం కలిగించే 33 జీవోను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేసింది. ఈ మేరకు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి, కార్యదర్శి టి నాగరాజు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ విద్యార్థులు కూడా ఇతర రాష్ట్రాల్లో తొమ్మిది నుంచి 12వ తరగతి వరకు చదివే అవకాశముందని తెలిపారు. 33 జీవో వల్ల తెలంగాణ విద్యార్థులు కూడా స్థానికేతరులుగా మారే ప్రమాదముందని పేర్కొన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఆరు నుంచి 12వ తరగతి వరకు ఏడేండ్లలో నాలుగేండ్లు చదివి ఉంటే స్థానికులుగా పరిగణించారని గుర్తు చేశారు. ప్రస్తుతం తొమ్మిది నుంచి 12వ తరగతి వరకు చదివితేనే స్థానికులనడం వల్ల విద్యార్థులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు.

కేసీఆర్ మానస పుత్రిక సుంకిశాల

(మొదటిపేజీ తరువాయి)

నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు అన్నారు. నల్లగొండ జిల్లా పెద్దవూర మండలంలో సుంకిశాల ప్రాజెక్టులో కూలిన రక్షణ గోడ, గేట్లను శుక్రవారం శాసన మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డితో కలిసి మంత్రులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. కేసీఆర్ పాలనలో ఎస్ఎల్బీసీ సొరంగ పనులు పూర్తి చేసి ఉంటే సుంకిశాల ప్రాజెక్టు అవసరమే ఉండేది కాదని చెప్పారు. ఏఎంఆర్పీ నుంచి హైదరాబాద్‌కు తాగునీళ్లు సక్రమంగా అందుతున్నా కమీషన్ల కోసం రూ.2,200 కోట్లు వెచ్చించారని విమర్శించారు. సుంకిశాల నిర్మాణ డిజైన్ చేసింది, కాంట్రాక్టుకు ఇచ్చింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని అన్నారు. సుంకిశాల నష్టం రూ.10 నుంచి 15 కోట్లు ఉంటుందని, దాన్ని కాంట్రాక్టు సంస్థే భరిస్తుందని, ప్రభుత్వానికి ఎలాంటి నష్టమూ లేదని చెప్పారు. ఎస్ఎల్బీసీ సొరంగం పనులు మొత్తం 44 కిలోమీటర్లు కాగా.. ఇప్పటికి 35 కిలోమీటర్లు పూర్తి అయిందన్నారు. మరో 9 కిలోమీటర్లు పూర్తి చేసి రెండు లక్షల ఎకరాలకు సాగునీరు, హైదరాబాద్‌కు తాగునీటిని అందిస్తామని తెలిపారు.మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ.. సుంకిశాల ప్రాజెక్టును 2021 జులైలో నాటి కేసీఆర్ ప్రభుత్వం కాంట్రాక్ట్ సంస్థతో అగ్రిమెంట్ చేసుకుందన్నారు. టన్నెల్ సైడ్ వాల్‌ని జులై 2023లో పూర్తి చేశారని చెప్పారు. సుంకిశాల ప్రాజెక్టు కాంగ్రెస్ కట్టింది కాదు.. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్లతో పాటు సుంకిశాల కూడా బీఆర్ఎస్ పాపమే.. బీఆర్ఎస్ హయాంలో మొదలు పెట్టిన మిగిలిన నిర్మాణాల పరిస్థితి కూడా భవిష్యత్‌లో తేలుతుందని అన్నారు. కాంగ్రెస్ రాగానే కూలిందంటూ.. గత పాలకులు సుంకిశాల పాపాన్ని తమపై నెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రాజెక్టును అందరూ వ్యతిరేకించి నా బీఆర్ఎస్ ప్రభుత్వం కేవలం కమీషన్ల కోసమే ప్రారంభించిందని విమర్శించారు. సుంకిశాల పంప్‌హౌస్ ప్రాజెక్టు పనులను 2021లో రూ.2,200 కోట్లకు మేఘా సంస్థ కాంట్రాక్టు దక్కించుకోగా.. ఇప్పటి వరకు రూ.1,500 కోట్లు ఖర్చు పెట్టారని వివరించారు. ఇన్‌టెక్ వెల్‌లో సంపు, పంపుహౌస్, 3 టన్నెళ్లు, సూపర్ స్ట్రక్చర్ నిర్మిస్తున్నారని తెలిపారు. పంపింగ్ మెయిన్స్‌లో 50 కిలోమీటర్ల మేర 3 వరుసల 2,325 ఎంఎం డయా పైపులైన్లు ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. ప్రాజెక్టు ఇన్‌టెక్ వెల్ పనులు ఇప్పటి వరకు 60 శాతం, పంపింగ్ మెయిన్ పనులు 70 శాతం, ఎలక్ట్రో మెకానికల్ పనులు 40 శాతం పూర్తయ్యాయన్నారు. అయితే, సాగర్ రిజర్వాయర్‌లోకి భారీ వరద చేరుకోవడంతో ఒత్తిడికి తట్టుకోలేక రిటెయినింగ్ వాల్ కూప్పకూలిం దన్నా రు. సాగర్‌లోకి భారీ స్థాయిలో వరద వస్తుందని ఊహించలేకపోయామని జలమండలి అధికారులు చెప్తున్న తీరు అనుమానాలకు తావిస్తున్నదన్నారు. శ్రీశైలం నుంచి సాగర్‌లోకి వరద జులై నెలాఖరు నుంచి మొదలైందన్నారు. ఆగస్టు 1న సాగర్ నీటిమట్టం 530 అడుగులు మాత్రమే ఉందన్నారు. 590 అడుగుల నుంచి 450 అడుగుల వరకు నీటి మట్టాలు పడిపోయినా సొరంగ మార్గం ద్వారా సుంకిశాల పంపుహౌస్‌లోకి నీటిని తరలించే విధంగా డిజైన్ చేశారన్నారు. కానీ 530 అడుగుల మేర 169 టీఎంసీల నీటి ధాటినే రిటెయినింగ్ వాల్ తట్టుకోలేకపోవడం నిర్మాణంలోని లోపాలను ఎత్తి చూపుతున్నదని అన్నారు. వాస్తవానికి పంపుహౌస్‌లో మోటార్లు బిగించిన తర్వాత సొరంగం పనులు పూర్తి చేయాల్సి ఉండగా ఇక్కడ అధికారులు మోటార్లు బిగించకముందే మూడు సొరంగ మార్గాల్లో మూడో మార్గాన్ని ఓపెన్ చేసి పెట్టారని చెప్పారు. రిటెయినింగ్ వాల్, గేట్ల నిర్మాణం పూర్తి కావడం, సొరంగ మార్గాన్ని తెరిచే ఉంచడంతో ఈ ప్రమాదం జరిగిందని అన్నారు. సాగర్‌లో 530 అడుగులకు నీరు చేరగానే సొరంగం గుండా పంపుహౌస్‌లోకి నీరు ప్రవేశించే క్రమంలో ఒత్తిడికి గురై, రిటెయినింగ్ వాల్ కూలిపోయింని తెలిపారు. వాటర్ లీక్ అవుతున్నట్టు అక్కడ పనిచేస్తున్న సిబ్బంది అధికారులకు సమాచారం ఇచ్చినా పట్టించుకోలేదనే ప్రచారం జరిగిందన్నారు.

సైడ్ వాల్ ఘటన దురదృష్టకరం: గుత్తా

సుంకిశాల ప్రాజెక్టు సైడ్ వాల్ కూలిపోవడం దురదృష్టకరమని శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు డెడ్ స్టోరేజీకి వెళ్లిన సమయంలో, అలాగే వర్షాభావ పరిస్థితులు, వేసవిలో సైతం ఎలాంటి ఇబ్బందీ లేకుండా హైదరాబాద్ మహానగరానికి తాగునీటిని సరఫరా చేసేందుకు 2021లో గత ప్రభుత్వం ఈ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టినట్టు తెలిపారు. 2014 నుంచి 2022 వరకు సుంకిశాల ప్రాజెక్టు పనులు జరగలేదని, 2022 డిసెంబర్ వరకు ఈ ప్రాజెక్టుపై 875 కోట్ల రూపాయలు ఖర్చు చేశారని వివరించారు. సాగర్‌లోకి వచ్చిన భారీ వరద ఒత్తిడి వల్ల ఈ ప్రమాదం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ నారాయణ రెడ్డి, ఎస్పీ శరత్ చంద్రపవార్, డీపీఆర్ఓ వెంకటేశ్వర్ రావు, సాగర్ డ్యామ్ ఎస్ఈ వెంకటేశ్వర్లు, మెట్రో వాటర్ ఎస్ఈ సుదర్శన్, జెడ్పీ మాజీ వైస్ చైర్మెన్ కర్నాటి లింగారెడ్డి, డీసీసీ అధ్యక్షులు శంకర్ నాయక్, ఇరిగేషన్ అధికారులు ఉన్నారు.



కథ అద్భుతం

ఎన్టీఆర్ ముని మనవడు, హరికృష్ణ మనవడు, జానకిరామ్ తనయుడు నందమూరి తారక రామారావు చిత్ర సీమలోకి గ్రాండ్ ఎంట్రీ ఇస్తున్నారు. వైవిఎస్ చౌదరి రచన, దర్శకత్వం వహిస్తున్న ఈ ప్రాజెక్ట్‌ని 'న్యూ టాలెంట్ రోర్స్ ఏ' బ్యానర్‌పై యలమంచిలి గీత నిర్మించనున్నారు.
హీరో మహేష్ బాబు బర్త్‌డేని సెలబ్రేట్ చేసుకుంటూ శుక్రవారం మేకర్స్ ఈ ప్రాజెక్ట్‌కి సంబంధించిన క్రేజీ అప్డేట్స్ అనౌన్స్ చేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ వైవిఎస్ చౌదరి మాట్లాడుతూ,'ఈ కథని నేను రాసుకున్నాను. దీనికి అర్థవంతమైన మాటలు రాయడానికి సమర్థవంతమైన సాయి మాధవ్ బుర్ర లాంటి మాటల రచయిత కావాలి. ఈ సినిమాతో ఆయనతో పని చేయడం చాలా ఆనందంగా ఉంది. సినిమాకి సంగీతం, సాహిత్యం ప్రాణంగా భావిస్తుంటాను. కీరవాణి యుగపురుషుడు లాంటి వారు. అలాంటి మహానుభావుడితో ఈ సినిమా చేసిన చేయడం చాలా సంతోషంగా ఉంది. చంద్రబోస్ సాహిత్యం మహా అద్భుతంగా ఉండబోతోంది. నేను పరిచయం చేసిన ఎంతో మంది హీరోయిన్స్ స్టార్స్‌గా వెలిగారు. ఈసారి మన తెలుగు అమ్మాయి వీణ రావుని కథానాయికగా పరిచయం చేస్తున్నాం. తను మంచి కూచిపూడి డ్యాన్సర్. ఈ మూవీలో అతిరథ మహారథులు ఇంకెందరో ఉంటారు. అలాగే కొత్త ట్యాలెంట్‌ని కూడా ప్రోత్సహిస్తున్నాం. సోషల్ మీడియా వేదికగా వివరాలు చెబుతాం. మేము చెప్పిన ప్రమాణాలు అనుగుణంగా మీ ట్యాలెంట్స్‌ని మాకు పంపించవచ్చు.దాని నుంచి కొంతమందిని ఎంపిక చేస్తాం' అని అన్నారు.
'న్యూ టాలెంట్ రోర్స్ బ్యానర్‌లో వైవిఎస్ చౌదరి, కీరవాణి, చంద్రబోస్ లాంటి మహామహులతో కలిసి పని చేసే అవకాశం ఇచ్చిన నిర్మాత యలమంచిలి గీతకి ధన్యవాదాలు. కథ విన్నాను, చాలా మంచి కథ. బ్యానర్‌లానే ప్రతిబింబించే ప్రతిభ గర్జిస్తే ఎలా ఉంటుందో సినిమా కూడా అలానే ఉంటుంది. మంచి డైలాగ్స్ రాసే అవకాశం ఉన్న కథ. ప్రాణం పెట్టి ఈ సినిమాకి పని చేస్తాను' అని డైలాగ్ రైటర్ సాయి మాధవ్ బుర్రా చెప్పారు.

నవచిత్రం

ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో..


ఎన్టీఆర్

ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో ఓ భారీ పాన్ ఇండియా మూవీ తెరకెక్కనుంది. 'కెజియఫ్, సలార్' చిత్రాల తర్వాత నీల్ డైరెక్షన్‌లో తెరకెక్కుతోన్న ఈ మూవీకి ఎన్టీఆర్ నీల్ అనే వర్కింగ్ టైటిల్‌ను పెట్టారు. ఎప్పుడో అధికారికంగా ప్రకటించిన ఈ చిత్రం అందరి ఆశలను నిజం చేస్తూ శుక్రవారం లాంఛనంగా ప్రారంభమైంది.
హైదరాబాద్‌లో ఈ చిత్ర పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎన్టీఆర్, ఆయన కుటుంబ సభ్యులతో పాటు డైరెక్టర్ ప్రశాంత్ నీల్, పలువురు సినీ ప్రముఖులు హాజరయ్యారు. అభిమానులకు ఆనందాన్నిచ్చేలా 'ఎన్టీఆర్ నీల్' ప్రాజెక్ట్‌ను జనవరి 9, 2026లో విడుదల చేస్తున్నట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. తెలుగు, తమిళ, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో సినిమా వరల్డ్ వైడ్ గ్రాండ్ రిలీజ్ కానుంది.
బ్లాక్ బస్టర్ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్స్‌తో మెప్పించిన దర్శకుడు ప్రశాంత్ నీల్ ఇప్పుడు ఎన్టీఆర్ వంటి మ్యాన్ ఆఫ్ మాసెస్‌ను నెక్ట్స్ రేంజ్‌లో ప్రాజెక్ట్ చేస్తారనటంలో సందేహం లేదు. ఈ విషయం ఫ్యాన్స్‌లో మరింత ఆసక్తిని పెంపొందిస్తోంది. మైత్రీ మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్స్‌పై నందమూరి కళ్యాణ్ రామ్, నవీన్ ఎర్నేని, రవి శంకర్ ఎలమంచిలి, హరికృష్ణ కొసరాజు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.
ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: భువన్ గౌడ, సంగీతం: రవి బస్రూర్, ప్రొడక్షన్ డిజైన్: చలపతి.

హైదరాబాద్‌లో కీలక షెడ్యూల్


అజిత్

హీరో అజిత్ కుమార్‌తో మైత్రీ మూవీ మేకర్స్ రూపొందిస్తున్న బిగ్గెస్ట్ ఎంటర్‌టైనర్ 'గుడ్ బ్యాడ్ అగ్లీ'. ఈ తెలుగు-తమిళ ద్విభాషా చిత్రానికి ఆదిక్ రవిచంద్రన్ రచన, దర్శకత్వం వహిస్తున్నారు.
ఇప్పటికే విడుదలైన ఈ సినిమా ఫస్ట్ లుక్‌కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. అజిత్ కుమార్‌ని మూడు డిఫరెంట్ ఎక్స్‌ప్రెషన్స్‌లో ప్రజెంట్ చేసిన ఈ పోస్టర్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. ప్రస్తుతం హైదరాబాద్‌లో ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది.
ఈ షెడ్యూల్‌లో అజిత్ కుమార్, ఇతర నటీనటులపై కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. ఈ చిత్రం 2025 సంక్రాంతికి విడుదల కానుంది. అజిత్ అభిమానులకు, ఆడియన్స్‌కు గ్రేట్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్‌ని అందించడానికి ఈ సినిమా రెడీ అవుతోంది. ఈ చిత్రానికి రచన - దర్శకత్వం: ఆదిక్ రవిచంద్రన్, డీవోపీ: అభినందన్ రామానుజం, సంగీతం: దేవి శ్రీ ప్రసాద్, ఎడిటర్: విజయ్ వేలుకుట్టి, ప్రొడక్షన్ డిజైనర్: జి ఎం శేఖర్, స్టంట్స్: సుప్రీం సుందర్, కలోయన్ వోడెనిచరోవ్.



తల్లి మనసు ప్రారంభం

ప్రముఖ దర్శకుడు ముత్యాల సుబ్బయ్య సమర్పణలో ఆయన తనయుడు ముత్యాల అనంత కిషోర్ నిర్మాతగా తొలిసారి సినీ రంగంలోకి అడుగుపెట్టి నిర్మిస్తున్న చిత్రం 'తల్లి మనసు'. రచిత మహాలక్ష్మి, కమల్ కామరాజు, సాత్విక్, సాహిత్య ప్రధాన పాత్రధారులు. ముత్యాల మూవీ మేకర్స్ పతాకంపై తెరకెక్కనున్న ఈ చిత్రం ద్వారా వి.శ్రీనివాస్ (సిప్పీ) దర్శకుడిగా పరిచయమవుతున్నారు. శుక్రవారం అన్నపూర్ణా స్టూడియోలో ఈ చిత్ర షూటింగ్ ప్రారంభోత్సవం జరిగింది. ముహూర్తపు సన్నివేశానికి నిర్మాత పోకూరి బాబురావు క్లాప్ నివ్వగా, ఏషియన్ గ్రూప్ ఎం.డి.భరత్ నారంగ్ కెమెరా స్విచ్ ఆన్ చేశారు. హాస్య నటుడు బ్రహ్మానందం, దర్శకుడు భీమనేని శ్రీనివాసరావు తదితరులు పూజా కార్యక్రమాలలో పాల్గొని, చిత్ర బృందానికి శుభాకాంక్షలు అందజేశారు.
చిత్ర సమర్పకులు ముత్యాల సుబ్బయ్య మాట్లాడుతూ, 'నా దగ్గర ఎంతో మంది సహాయ, కో- డైరెక్టర్లుగా పనిచేశారు. వి.శ్రీనివాస్ (సిప్పీ)లో అద్భుతమైన టాలెంట్ చూసి, ఆయనకు అవకాశం కల్పించాం' అని అన్నారు. 'ఓ మధ్య తరగతి తల్లి చుట్టూ తిరిగే చక్కటి కుటుంబ కథా చిత్రమిది. ఆమె మనోవేదన, సంఘర్షణను ఇందులో ఆవిష్కరిస్తున్నాం' అని దర్శకుడు వి.శ్రీనివాస్ (సిప్పీ) చెప్పారు. నిర్మాత ముత్యాల అనంత కిషోర్ మాట్లాడుతూ,'నాన్న పేరు నిలబెట్టేలా ఈ సినిమా ఉంటుంది. ప్రారంభం రోజు నుంచి యాభై రోజుల పాటు నిర్విరామంగా జరిగే షెడ్యూల్‌తో షూటింగ్ పార్ట్ పూర్తి చేస్తాం. నవంబర్ లేదా డిసెంబర్‌లో ఈ సినిమాను విడుదల చేస్తాం' అని చెప్పారు.

బ్యూటీఫుల్ క్యారెక్టర్ చేశా..


భాగ్యశ్రీ బోర్సే

రవితేజ, డైరెక్టర్ హరీష్ శంకర్ కాంబినేషన్‌లో రాబోతున్న చిత్రం 'మిస్టర్ బచ్చన్'. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై నిర్మాత టి.జి.విశ్వ ప్రసాద్ నిర్మించిన ఈ చిత్రం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఈనెల 15న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సే శుక్రవారం మీడియాతో ముచ్చటించారు.

- మాది మహారాష్ట్రలోని ఔరంగాబాద్. మా నాన్న ఉద్యోగ రీత్యా లాగోస్ (నైజీరియా) షిఫ్ట్ అయ్యారు. బిజినెస్ మేనేజ్‌మెంట్ కోసం ముంబై వచ్చినప్పుడు మోడలింగ్‌లోకి ఎంట్రీ ఇచ్చాను. తర్వాత కొన్ని కమర్షియల్స్ చేశాను. మంచి అవకాశం ఎదురు చూస్తున్నప్పుడు ఈ సినిమా కోసం ఇచ్చిన ఆడిషన్‌లో ఎంపికయ్యాను. నా తొలిసినిమానే రవితేజతో నటించడం ఎగ్జైటింగ్‌గా అనిపించింది.
- ఇందులో నా పాత్ర పేరు జిక్కీ. తెలుగు మార్వాడి గర్ల్. చాలా క్యూట్, లవబుల్. డైరెక్టర్ ఈ క్యారెక్టర్‌ని చాలా బ్యూటీఫుల్‌గా తీర్చిదిద్దారు. బచ్చన్ లైఫ్‌లో జిక్కీ చాలా ఇంపార్టెంట్ రోల్ ప్లే చేస్తుంది. ఇందులో క్యాసెట్ రికార్డింగ్ షాప్‌లో ఓ సీన్ ఉంటుంది. ఆ సీన్ చేసిన తర్వాత 'ఐయాం ప్రౌడ్ అఫ్ యూ' అని డైరెక్టర్ అన్నారు. అది నాకు ఎప్పటికీ గుర్తుండిపోతుంది.
- తొలి సినిమాకే తెలుగులో డబ్బింగ్ చెప్పడం, పాటల్లో నా డ్యాన్స్ మూమెంట్స్ ట్రెండింగ్‌లో ఉండటం చాలా ఆనందంగా ఉంది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ ప్రొడక్షన్ హౌస్‌తో వర్క్ చేయడం గ్రేట్ ఎక్స్ పీరియన్స్.

సరికొత్తగా రాధే కృష్ణ


సైదులు, భ్రమరాంబికా

ఎస్ వి క్రియేషన్స్ బ్యానర్ పై ఇస్మాయిల్ షేక్ దర్శకత్వంలో ఎస్.ఎస్.సైదులు హీరోగా భ్రమరాంబిక, అర్పిత లోహి హీరోయిన్లుగా ఊడుగు సుధాకర్ నిర్మిస్తున్న చిత్రం '1980 రాధే కృష్ణ'. ఎం ఎల్ రాజా సంగీత దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమాని తెలుగు, బంజారా భాషల్లో విడుదల చేస్తున్నారు. శుక్రవారం ఈ చిత్ర టీజర్ లాంచ్ ఈవెంట్ గ్రాండ్‌గా జరిగింది. ఈ వేడుకలో ముఖ్య అతిథులుగా నిర్మాత బెక్కం వేణుగోపాల్, నిర్మాత రామ్ తాళ్లూరి, హీరో సోహెల్, ఆటో రాంప్రసాద్ హాజరై, చిత్ర విజయాన్ని ఆకాంక్షించారు.
ఈ సందర్భంగా నిర్మాత ఊడుగు సుధాకర్ మాట్లాడుతూ, 'రామ్ తల్లూరి ముందు నుంచి నన్ను సపోర్ట్ చేస్తూనే ఉన్నారు. అలాగే బెక్కం వేణుగోపాల్ చెప్పిన మార్పుల్ని బడ్జెట్ చూసుకోకుండా చేశాం. టీజర్‌కి వాయిస్ ఓవర్ ఇచ్చిన తనికెళ్ల భరణికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు. ప్రేక్షకులు ఈ సినిమాని మంచి సక్సెస్ చేయాలని కోరుకుంటున్నాను' అని అన్నారు.
'ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో మంచి సర్‌ప్రైజ్ ఉంది. కచ్చితంగా అందరికీ సినిమా నచ్చుతుందని ఆశిస్తున్నాను' అని హీరో ఎస్ ఎస్ సైదులు చెప్పారు. హీరోయిన్ భ్రమరాంబికా మాట్లాడుతూ, '1980లో రాధే కృష్ణ అప్పటి పరిస్థితులకు తగినట్టు ఈ సినిమాని తీశారు డైరెక్టర్ ఇస్మాయిల్. విజువల్‌గా పాషా ఇంకా బాగా చూపించారు. మ్యూజిక్, సాంగ్స్‌కి మంచి రెస్పాన్స్ వస్తోంది' అని తెలిపారు. 'తనికెళ్ల భరణిని అప్రోచ్ అవ్వడానికి సపోర్ట్ చేసిన మహేంద్ర సింగ్ మాస్టర్‌కి కృతజ్ఞతలు. భరణి వాయిస్‌తో టీజర్‌కి ఒక కొత్త ఫీల్ వచ్చింది. అదేవిధంగా బెక్కం వేణుగోపాల్ క్లైమాక్స్‌కి చేసిన సజెషన్స్ బాగా హెల్ప్ అయ్యాయి. తప్పకుండా ప్రేక్షకుల్ని అలరిస్తుంది' అని దర్శకుడు ఇస్మాయిల్ షేక్ చెప్పారు.

ఆటలు

ట్రాక్‌లో నిరాశే!

- పతక పరుగుకు చేరని రిలే జట్లు
- నిరాశపరిచిన అమ్మాయిలు, అబ్బాయిలు

పారిస్ 2024 ఒలింపిక్స్

పారిస్ ఒలింపిక్స్‌లో గురువారం ఒక్కరోజే రెండు పతకాలతో మెరిసిన టీమ్ ఇండియా.. శుక్రవారం పోటీల్లో పతక వేటలో నిరాశపరిచింది. ట్రాక్ అండ్ ఫీల్డ్‌లో భారత స్ప్రింటర్లు అంచనాలను అందుకోలేదు. పరుగు పందెంలో రిలే జట్లు పతక పోరుకు అర్హత సాధించలేదు. ఒలింపిక్స్‌లో శనివారం భారత్‌కు పతకాలేమీ రాలేదు.

నవతెలంగాణ-న్యూఢిల్లీ

జావెలిన్ త్రోలో నీరజ్ చోప్రా సిల్వర్ మెడల్.. హాకీలో మెన్స్ జట్టు కాంస్యం సాధించటంతో పారిస్ ఒలింపిక్స్‌లో భారత పతక వేట వేగవంతమైంది. కానీ ఆ తర్వాతి రోజు భారత్‌కు ఒక్క మెడల్ సైతం దక్కలేదు. రెజ్లింగ్‌లో ఆమన్ షెరావత్ కాంస్య పతక రేసులో నిలువటం మినహా శుక్రవారం పోటీల్లో భారత్ ఆశాజనక ఫలితాలు అందుకోలేదు. పారిస్ ఒలింపిక్స్‌లో భారత్ ఇప్పటివరకు ఐదు పతకాలు సాధించింది. ఓ సిల్వర్, నాలుగు కాంస్య పతకాలు ఖాతాలో వేసుకున్నాయి. నీరజ్ చోప్రా సిల్వర్‌కు పరిమితం కావటంతో ఈ సారి ఒలింపిక్స్‌లో భారత్‌కు పసిడి పతకం దక్కటం కష్టమే.

నాల్గో స్థానంతో సరి

ట్రాక్ అండ్ ఫీల్డ్‌లో టీమ్ ఇండియా పేలవ ప్రదర్శన కొనసాగుతుంది. నీరజ్ చోప్రా మినహా అథ్లెటిక్స్‌లో భారత్‌కు పతక అవకాశాలు దాదాపుగా లేనట్టే!. పురుషుల 4 (400) మీటర్ల రిలే రేసులో భారత్ హీట్స్‌తో నాల్గో స్థానంతో సరిపెట్టుకుంది. రెండో హీట్‌లో పోటీపడిన భారత్ 3.00.58 సెకండ్లతో నాల్గో స్థానంలో నిలిచింది. అమోజ్ జాకబ్, రాజేశ్ రమేశ్, సంతోశ్ కుమార్, మహ్మద్ అజ్మల్‌లు అంచనాలు అందుకోలేదు. తొలుత సంతోశ్ తన రేసును 45.79 సెకండ్లలో ముగించగా.. మహ్మద్ అజ్మల్ 44.55 సెకండ్లలో, జాకబ్ 45.03 సెకండ్లలో, రమేశ్ 45.21 సెకండ్లలో పూర్తి చేశారు. ఈ హీట్స్‌లో ఫ్రాన్స్ (2.59.53), బెల్జియం (2.59.84), ఇటలీ (3.00.26) టాప్-3లో నిలిచి సెమీఫైనల్స్‌కు అర్హత సాధించాయి.



ఆఖరు స్థానంలో

మహిళల రిలే జట్టు హీట్స్‌లో అట్టడుగు స్థానానికి పరిమితం అయ్యింది. మహిళల 4(400) మీటర్ల రిలే రేసులో జమైకా, నెదర్లాండ్స్, ఐర్లాండ్, కెనడా, ఇటలీ, పొలాండ్, జర్మనీలతో కలిసి పోటీపడిన భారత అమ్మాయిలు హీట్స్‌లో ఎనిమిదో స్థానంలో నిలిచారు. జ్యోతిక, కిరణ్ పహల్, పూవమ్మ రాజు, విథియ రామరాజ్‌లు 3.32.51 సెకండ్లలో రేసును పూర్తి చేశారు. విథియ 53.46 సెకండ్లలో, జ్యోతిక శ్రీ 51.30 సెకండ్లలో, పూవమ్మ రాజు 54.80 సెకండ్లలో, కిరణ్ పహల్ 52.95 సెకండ్లలో తమ రేసును ముగించారు. జ్యోతిక శ్రీ మినహా మిగతా ముగ్గురు స్థాయికి తగ్గ ప్రదర్శన చేయలేదు. జమైకా, నెదర్లాండ్స్, ఐర్లాండ్‌లు హీట్ 2 నుంచి సెమీఫైనల్స్‌కు అర్హత సాధించాయి.

కాంస్య పోరుకు ఆమన్

రెజ్లింగ్‌లో భారత్ మరోసారి మెడల్ రేసులో నిలిచింది. పురుషుల ఫ్రీస్టయిల్ 57 కేజీల విభాగంలో ఆమన్ షెరావత్ కాంస్య పతకం ముంగిట నిలిచాడు. ఈ విభాగం ప్రిలిమినరీ రౌండ్‌లో 10-0తో వ్లాదిమిర్‌పై ఆమన్ విజయం సాధించాడు. క్వార్టర్‌ఫైనల్లో 12-0తో జెలిమ్‌ఖాన్‌ను ఓడించాడు. సెమీఫైనల్లో జపాన్ రెజ్లర్ హిగుచి 10-0తో ఆమన్ షెరావత్‌పై విజయం సాధించి ఫైనల్‌కు చేరాడు. రిపిచేజ్‌లో ఆమన్ షెరావత్ నేరుగా కాంస్య పతక మ్యాచ్‌లో తలపడే అవకాశం దక్కించుకున్నాడు. కరీబియన్ ద్వీపం ప్యూర్టోరికోకు చెందిన రెజ్లర్ టోయ్‌తో ఆమన్ షెరావత్ కాంస్య పతక బౌట్‌లో తలపడనున్నాడు.

పింక్‌బాల్‌తో ఓ వార్మప్

- రెండు రోజుల ప్రాక్టీస్ మ్యాచ్
- ఆసీస్ పర్యటనలో భారత షెడ్యూల్‌లో మార్పు

ముంబయి : బోర్డర్-గవాస్కర్ టెస్టు సిరీస్ షెడ్యూల్‌లో స్వల్ప మార్పులు చోటుచేసుకున్నాయి. ఆస్ట్రేలియా పర్యటనలో టీమ్ ఇండియా టెస్టు సిరీస్ విజయాలు సాధించి నవ చరిత్ర సృష్టించినా.. డే నైట్ (పింక్ బాల్) టెస్టులో మాత్రమే పైచేయి సాధించలేదు. ఈ ఏడాది ఆఖర్లో కంగారూ గడ్డపై మరోసారి పోటీపడనున్న టీమ్ ఇండియా సిరీస్‌తో పాటు డే నైట్ టెస్టు విజయంపై దృష్టి సారించింది.
తొలి రెండు టెస్టుల నడుమ విరామంలో టీమ్ ఇండియా.. ఆసీస్ రాజధాని కాన్‌బెర్రా వేదికగా రెండు రోజుల వార్మప్ మ్యాచ్ ఆడనుంది. ఈ మేరకు భారత్, ఆస్ట్రేలియా టెస్టు సిరీస్ షెడ్యూల్‌లో స్వల్ప మార్పులు చేశారు.



భారత్, ఆస్ట్రేలియా తొలి టెస్టు నవంబర్ 22-26న పెర్త్‌లో జరుగనుండగా.. డిసెంబర్ 6-10న అడిలైడ్‌లో రెండో టెస్టు (డేనైట్) జరుగనుంది. రెండో టెస్టు ముంగిట నవంబర్ 30, డిసెంబర్ 1న భారత్ కాన్‌బెర్రాలో ప్రైమ్ మినిస్టర్ ఎలెవన్‌తో రెండు రోజుల డే నైట్ మ్యాచ్‌లో ఆడనుంది.
సుమారు 20 ఏండ్ల విరామం తర్వాత భారత జట్టు ఆసీస్ ప్రధానమంత్రి ఎలెవన్‌తో పోటీపడనుంది. చివరగా 2004లో ఆసీస్ ప్రైమ్‌మినిస్టర్ ఎలెవన్‌కు స్టీవ్ వా నాయకత్వం వహించగా.. భారత జట్టుకు రాహుల్ ద్రవిడ్ కెప్టెన్సీ వహించాడు. ఇక భారత్, ఆస్ట్రేలియా మూడో టెస్టు డిసెంబర్ 14-18న బ్రిస్బేన్‌లో, బాక్సిండ్ డే టెస్టు మ్యాచ్ మెల్‌బోర్న్‌లో డిసెంబర్ 26-30న జరుగనున్నాయి.
న్యూ ఇయర్ టెస్టు జనవరి 3-7న సిడ్నీలో జరుగుతుంది. ఈ మేరకు బీసీసీఐ, క్రికెట్ ఆస్ట్రేలియా పర్యటన షెడ్యూల్‌లో మార్పులు చేశాయి.

క్విట్ ఇండియా స్ఫూర్తితో
బీజేపీ విధానాలకు అడ్డుకట్ట
కార్మిక, ప్రజావ్యతిరేక బడ్జెట్‌ను సవరించాలి

- ఉపాధి హామీకి నిధులు కేటాయించాలి : రాష్ట్ర వ్యాప్తంగా సంయుక్త కిసాన్ మోర్చా, కార్మిక సంఘాల నిరసన
- ప్రధాని మోడీ, బడ్జెట్ ప్రతుల దహనం



నవతెలంగాణ- హిమాయత్ నగర్/ మొఫసిల్ విలేకరులు

దేశాన్ని, వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు తాకట్టుపెట్టే బీజేపీ ప్రభుత్వ విధానాలను క్విట్ ఇండియా ఉద్యమస్ఫూర్తితో అడ్డుకోవాలని సంయుక్త కిసాన్ మోర్చా, కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయి. బడ్జెట్‌ను సవరించి సామాన్యులకు రాయితీలు ఇవ్వాలని డిమాండ్ చేశాయి. సంయుక్త కిసాన్ మోర్చా, కార్మిక సంఘాల జాతీయ పిలుపులో భాగంగా రాష్ట్రంగా శుక్రవారం నిరసన కార్యక్రమాలు జరిగాయి. ప్రధాని మోడీ, కేంద్ర బడ్జెట్ ప్రతులను దహనం చేశారు.
హైదరాబాద్‌లోని నారాయణగూడ చౌరస్తాలో పది కేంద్ర కార్మిక సంఘాలు, సంయుక్త కిసాన్ మోర్చా నేతల ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన జరిగింది. కార్పొరేట్లకు అనుకూలంగా ఉన్న కేంద్ర బడ్జెట్‌ను సవరించాలని, ఉపాధిహామీ చట్టానికి నిధులు పెంచాలని, విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరించాలని, ఎరువుల సబ్సిడీకి కోతలు నివారించి నిధులు పెంచాలని నాయకులు డిమాండ్ చేశారు. నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, కనీస వేతనం రూ.26000లు నిర్ణయించాలని, కార్పొరేట్ విత్తన కంపెనీలకు ప్రభుత్వ నిధులు కేటాయించొద్దని నినాదాలు చేశారు. ఈనెల 14 వరకు ఈ కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ఈ సందర్భంగా సంయుక్త కిసాన్ మోర్చా రాష్ట్ర కన్వీనర్లు టి.సాగర్, పశ్య పద్మ, బి.రాము, మండల వెంకన్న, జక్కుల వెంకటయ్య, ఆర్.వెంకట్రాములు, ప్రసాదన్న, శంకర్ మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం విదేశీ కార్పొరేట్ సంస్థలకు 5% పన్ను రాయితీ ఇచ్చిందని, బడా కార్పొరేట్ కంపెనీలకు విత్తన పరిశోధన సంస్థ నుంచి నిధులు కేటాయించేందుకు సిద్ధపడ్డారని అందులో భాగంగానే అమెజాన్, సిన్‌జెంటా, బేయర్ లాంటి కంపెనీలకు కేంద్ర వ్యవసాయ పరిశోధన సంస్థ ద్వారా నిధులు ఇచ్చేందుకు నిర్ణయించారని అన్నారు. రైతు సంఘాలతో మాట్లాడకుండా విద్యుత్ సవరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టబోమని హామీ ఇచ్చి ఇప్పుడు పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిందని అన్నారు. ఉపాధి హామీ చట్టానికి నిధుల్లో కోత పెట్టిందని, ఎరువుల సబ్సిడీకి కూడా కోత పెట్టిందని అన్నారు. మూడు వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా జరిగిన పోరాటం ఫలితంగా ఆయా రాష్ట్రాల్లో బీజేపీకి గుణపాఠం చెప్పినా పాఠాలు నేర్చుకోవడం లేదని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం తన విధానాలను మార్చుకోకపోతే దేశవ్యాప్తంగా ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.
కార్మిక సంఘాల నాయకులు బాల్‌రాజ్, వెంకటేష్, బోస్, శివబాబు, యూసుఫ్, చంద్రశేఖర్, అంజద్‌ఖాన్, వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. కనీస వేతనం రూ.26000 నిర్ణయించాలని ఆందోళన చేసిన పట్టించుకోలేదని, పనిగంటలను పోరాడి సాధించుకుంటే వాటిని కేంద్ర ప్రభుత్వం కాలరాసిందని అన్నారు. కేంద్ర బడ్జెట్‌ను పేదలకు అనుకూలంగా సవరించాలని, బొగ్గు బ్లాక్‌లను వేలం వేయడాన్ని ఆపాలని, అటవీ హక్కుల చట్టం ప్రకారం అర్హులైన అందరికీ హక్కు పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొప్పని పద్మ, సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రమేష్, నగర అధ్యక్షులు కుమార్, ప్రజా సంఘాల నాయకులు ప్రదీప్, రామకృష్ణ, రామ్‌చందర్, జి.వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. దమ్మపేటలో బడ్జెట్ ప్రతులను దహనం చేశారు. రంగారెడ్డి జిల్లా ఆమనగల్ పట్టణంలో సీపీఐ(ఎం), సీఐటీయూ, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో శ్రీశైలం-హైదరాబాద్ జాతీయ రహదారిపై రాజీవ్ చౌక్ వద్ద ఆందోళన చేశారు. రాజేంద్రనగర్ కాటేదాన్ చౌరస్తాలో రాస్తారోకో చేశారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ యార్డు వద్ద కేంద్ర బడ్జెట్ ప్రతులను దహనం చేశారు. ములుగు జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో నిరసన చేపట్టారు. ఉమ్మడి నల్లగొండలో వివిధ రూపాల్లో నిరసనలు జరిగాయి. నల్లగొండ జిల్లా కేంద్రంలోని సుభాష్ సెంటర్‌లో ప్లకార్డులు, నల్ల బ్యానర్ ప్రదర్శిస్తూ నిరసన తెలిపారు. ఐద్వా ఆధ్వర్యంలో క్లాక్‌టవర్ సెంటర్‌లో నిరసన తెలిపారు. సూర్యాపేటలో ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దహనం చేశారు.
కరీంనగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. జాయింట్ ప్లాట్‌ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ధర్నాచౌక్‌లో కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మ దహనం చేశారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో నిరసనలు చేపట్టారు. మెదక్ జిల్లా కౌడిపల్లి బస్టాండ్ వద్ద, సిద్దిపేట జిల్లా నారాయణరావుపేటలో నిరసన ప్రదర్శన తీశారు. వనపర్తిలో ర్యాలీ నిర్వహించారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

ఎనిమిది రైల్వే ప్రాజెక్టులకు కేంద్రమంత్రి వర్గం ఆమోదం

- తెలంగాణ,ఏపీకి ఒక్కో ప్రాజెక్టు
- పీఎంఏవై-యూ 2.0కి ఆమోదం

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ఎనిమిది రైల్వే ప్రాజెక్టులకు కేంద్ర మంత్రి వర్గం ఆమోదం తెలిపింది. ఈ మేరకు శుక్రవారం నాడిక్కడ ప్రధాని మోడీ అధ్యక్షతన జరిగిన ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ, కేంద్ర మంత్రివర్గ సమావేశాల్లో పలు నిర్ణయాలు తీసుకున్నారు. రైల్వే మంత్రిత్వ శాఖకు సంబంధించిన ఎనిమిది ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది. ఆ ప్రాజెక్టు మొత్తం అంచనా వ్యయం సుమారుగా రూ. 24,657 కోట్లని పేర్కొంది. ఎనిమిది ప్రాజెక్టుల్లో ఒకటి మల్కన్‌గిరి - పాండురంగాపురం (భద్రాచలం మీదుగా) 173.61 కిలో మీటర్ల మేర కొత్త మార్గం ఉంటుంది. ఇది తూర్పు గోదావరి, భద్రాద్రి కొత్తగూడెం, మల్కన్ గిరి (ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఒడిశా) జిల్లాలను కవర్ చేస్తుంది.

కొత్త లైన్ ప్రతిపాదనలు ప్రత్యక్ష కనెక్టివిటీని అందిస్తాయని, ఇండియన్ రైల్వేలకు మెరుగైన సామర్థ్యాన్ని అందిస్తాయని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. ఏడు రాష్ట్రాల్లోని 14 జిల్లాలు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఒడిశా, మహారాష్ట్ర, జార్ఖండ్, బీహార్, పశ్చిమ బెంగాల్‌లను కవర్ చేస్తూ ఎనిమిది ప్రాజెక్టులకు కేంద్ర మంత్రి వర్గం ఆమోదం తెలిపింది. ఇండియన్ రైల్వే ప్రస్తుత నెట్‌వర్క్ మరో 900 కిలో మీటర్ల పెరుగుతుంది. ఈ ప్రాజెక్టులతో 64 కొత్త స్టేషన్ల నిర్మాణం అవుతాయని, ఆరు వెనుకబడిన జిల్లాలకు భద్రాద్రికొత్తగూడెం, రాయగడ, తూర్పు సింగ్‌బం, మల్కన్‌గిరి, కలహండి, నబరంగ్‌పూర్‌కు కనెక్టివిటీని మెరుగుపరుస్తుందని తెలిపింది. 510 గ్రామాలు, దాదాపు 40 లక్షల జనాభా వీటి పరిధిలోకి వస్తారని పేర్కొంది.

పీఎంఏవై-జి కింద మైదాన ప్రాంతంలో రూ.1.20 లక్షలు... హిల్స్ ప్రాంతంలో రూ.1.30 లక్షలు

2024-25 నుంచి 2028-29 మధ్యకాలంలో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన - గ్రామీణ (పీఎంఏవై-జి) అమలు" కోసం గ్రామీణాభివృద్ధి శాఖ ప్రతిపాదనకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ప్రస్తుతం ఉన్న రెండు కోట్ల ఇండ్ల నిర్మాణానికి ఆర్థిక సహాయం కింద మైదాన ప్రాంతాలలో రూ.1.20 లక్షలు, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, జమ్ము కాశ్మీర్, లడఖ్, ఈశాన్య రాష్ట్రాలు వంటి హిల్ స్టేట్స్, కేంద్ర పాలిత ప్రాంతాలోని రూ.1.30 లక్షలు అందించనున్నట్టు తెలిపింది. 2024-25 నుంచి 2028-29 వరకు రెండు కోట్ల ఇండ్ల నిర్మాణానికి ఖర్చు చేసే రూ.3,06,137 కోట్లలో కేంద్ర వాటా రూ.2,05,856 కోట్లు, రాష్ట్ర వాటా రూ.1,00,281 కోట్లు ఉంటుందని తెలిపింది.

పిఎంఎవై-యు 2.0కి మంత్రివర్గం ఆమోదం

ప్రధాన మంత్రి ఆవాస్ యోజన-అర్బన్ (పిఎంఎవై-యు) 2.0కి కేంద్ర మంత్రి వర్గం ఆమోదం తెలిపింది. దీని కింద రాష్ట్రాలు, కేంద్రం కలిసి కోటి ఇండ్లు నిర్మాణాల కోసం పట్టణ పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించబడుతుంది. ఐదేండ్లలో పట్టణ ప్రాంతాల్లో సరసమైన ధరతో ఇల్లు నిర్మించడం, కొనుగోలు చేయడం లేదా అద్దెకు తీసుకోవడం వంటివి చేసుకోవచ్చని ప్రభుత్వం తెలిపింది. ఈ పథకం కింద రూ. 2.30 లక్షల కోట్ల ఖర్చు చేస్తుంది. పిఎంఎవై-యూ కింద 1.18 కోట్ల ఇండ్లు మంజూరు కాగా, ఇప్పటికే 85.5 లక్షలకు పైగా ఇండ్లను నిర్మించి లబ్ధిదారులకు అందించారు.

సీపీపీ ఆమోదం

కేంద్ర వ్యవసాయం, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ ప్రతిపాదించిన హార్టికల్చర్ సమగ్ర అభివృద్ధి మిషన్ కింద క్లీన్ ప్లాంట్ ప్రోగ్రామ్ (సీపీపీ)కి కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రూ.1,765.67 కోట్ల గణనీయమైన పెట్టుబడితో దేశంలో ఉద్యానవన రంగాన్ని విప్లవాత్మకంగా మార్చడానికి సిద్ధంగా ఉంటుందని ప్రభుత్వం తెలిపింది. జీవ ఇంధనాల రంగంలో తాజా పరిణామాలకు అనుగుణంగా, మరిన్ని పెట్టుబడులను ఆకర్షించేందుకు ప్రధాన మంత్రి జీ-వ్యాన్ యోజనకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

15న రైతులను రుణ విముక్తులను చేస్తాం

- గోదావరి జలాలను జాతికి అంకితం చేయనున్న సీఎం : డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

నవతెలంగాణ -వైరా

దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన ఆగస్టు 15న వైరాలో నిర్వహించే రైతు బహిరంగ సభ నుంచి తెలంగాణలోని రైతులను సంపూర్ణ రుణవిముక్తులం చేస్తామని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఖమ్మం జిల్లా వైరా మండలంలో శుక్రవారం ఆయన విస్తృతంగా పర్యటించి రూ.122 కోట్లతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం తన స్వగ్రామమైన స్నానాల లక్ష్మీపురం గ్రామంలోని వైరా ప్రాజెక్టు కమిటీ మాజీ చైర్మెన్ దొడ్డా పుల్లయ్య ఇంటివద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల15న సీఎం రేవంత్ రెడ్డి చేతులమీదుగా సీతారామ ప్రాజెక్టు నుంచి గోదావరి జలాలను విడుదల చేసి జాతికి అంకితం చేస్తారని తెలిపారు. ఆ తర్వాత వైరాలో నిర్వహించే రైతు బహిరంగ సభలో రూ.2 లక్షల రుణమాఫీతో రాష్ట్రంలోని రైతులను రుణ విముక్తుల్ని చేస్తామని, అందరూ సంబరాలు చేసుకోవాలని సూచించారు. ఇప్పటివరకు రెండు విడతల్లో రూ.1.50 లక్షలలోపు రుణమాఫీని 16.29 లక్షల కుటుంబాలకు అందించామని తెలిపారు. 17.01 లక్షల రైతుల ఖాతాల్లో రూ.12,283 కోట్ల రుణమాఫీ నిధులను జమచేశామన్నారు. రుణమాఫీతో పాటు వ్యవసాయ, వ్యవసాయేతర అనుబంధ రంగాలకు బడ్జెట్‌లో రూ.72వేల కోట్లు తొలిసారి కేటాయించినట్టు చెప్పారు. రైతుబీమా కింద రూ.1540కోట్లు, పంటల బీమా కింద రూ.1350 కోట్లను ప్రభుత్వమే చెల్లిస్తుందని తెలిపారు.

న్యూఢిల్లీలో ఇండియా వాటర్‌వీక్

జాతీయ, అంతర్జాతీయ ప్రతినిధుల రాక

- 'సమ్మిళిత జలాభివృద్ధి, నిర్వహణా భాగస్వామ్యాలు, సహకారం' లక్ష్యం
- సెప్టెంబరు 17-20 తేదీల్లో నిర్వహణ



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

జల వనరులను ఒక సమీకత విధానంలో ఉపయోగించుకొనే, సంరక్షించే జల సంబంధ అవగాహనను పెంచే ప్రయత్నాలను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్నాయి. ఇందులో భాగంగా కేంద్ర ప్రభుత్వ జలశక్తి మంత్రిత్వ శాఖకు చెందిన జలవనరులు, నదీ వికాసం, గంగా శుద్ధి విభాగం ఎనిమిదో ఇండియా వాటర్ వీక్ - 2024 (ఐడబ్ల్యూడబ్ల్యూ-2024)ను న్యూఢిల్లీలో సెప్టెంబరు 17 నుంచి 20 వరకు చేపట్టనుంది. ఈమేరకు సన్నాహక సమావేశాన్ని హైదరాబాద్ కవాడిగూడలోని సీజీవో టవర్స్‌లో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు (జీఆర్ఎంబీ) చైర్మెన్ ముకేశ్ కుమార్ సిన్హా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో న్యూఢిల్లీలో జరగనున్న ఎనిమిదో ఇండియా వాటర్ వీక్-2024 అంతర్జాతీయ ప్రమాణాలతో ఉంటుందని చెప్పారు. ఇది 'సమ్మిళిత జలాభి వృద్ధి-నిర్వహణల కోసం భాగస్వామ్యా లు-సహకారం అనేది ఐడబ్ల్యూడబ్ల్యూ-2024కు ఇతివత్తంగా ఉంటుందని చెప్పారు. విధాన రూపకర్తలు, వాటర్ మేనేజర్లు, సమాజంలో ఆయా వర్గాలకు చెందిన వత్తి నిపుణులు సహా జల రంగంలో పని చేస్తున్న సంబంధిత వర్గాల వారందరికీ జల సంబంధిత అంశాలను చర్చించడానికి ఒక వేదికను సమకూర్చడమే ఈ కార్యక్రమ ప్రధానోద్దేశ్యమని వ్యాఖ్యానించారు. నేషనల్ వాటర్ డెవలప్‌మెంట్ ఆథారటీ (ఎన్‌డబ్ల్యూడీఏ) డైరెక్టర్ జనరల్ బోపాల్ సింగ్ మాట్లాడుతూ ఐడబ్ల్యూడబ్ల్యూ-2024 కార్యక్రమాన్ని గురించి సమగ్రంగా వివరించారు. నీటికి సంబంధించిన అంశాలన్నింటినీ దేశీయ, అంతర్జాతీయ స్థాయి ఉమ్మడి వేదికపై విస్తృతంగా చర్చించి, ప్రభుత్వాలతో ఏకాభిప్రాయాన్ని సాధించడం ద్వారా తగిన పరిష్కారాలను కనుగొంటామని చెప్పారు.

బుందేల్‌ఖండ్‌లో కరవు ప్రాంతాన్ని సద్వినియోగ పరచుకోవడానికి కేంద్రం ఆర్థిక సహాయాన్ని అందిస్తూ, మధ్యప్రదేశ్, ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రాల మధ్య కెన్-బేట్వా అంతర్రాష్ట్ర అనుసంధానాన్ని సాకారం చేసిన సంగతిని ఆయన గుర్తు చేశారు. దేశంలో నదుల అనుసంధానాన్ని అమలు చేయాల్సిందిగా రాష్ట్రాలకు ఎన్‌డబ్ల్యూడీఏ నిరంతరంగా చెబుతూ వస్తున్నదన్నారు. కష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డ్ (కేఆర్ఎంబి) చైర్మెన్ పోలవరం ప్రాజెక్టు ఆథారిటీ (పీపీఏ) ముఖ్య కార్యనిర్వహణ అధికారి (సీఈవో) అతుల్ జైన్ మాట్లాడుతూ త్వరలో జరుగనున్న ఐడబ్ల్యూడబ్ల్యూ-2024లో పాల్గొనడానికి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు ఇప్పటికే అంగీకరించాయని అన్నారు. ప్రారంభ కార్యక్రమం ముగిశాక సంబంధిత తరగతులు, జల సంబంధ పరిశ్రమల ప్రతినిధులు పలువురు ఎన్‌డబ్ల్యూడీఏ డైరెక్టర్ జనరల్‌తోను, ఇతర ప్రముఖులతోను తమ, తమ సందేహాలను అడిగి నివత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌డబ్ల్యూడీఏ చీఫ్ ఇంజినీర్ (సౌత్) పి. దేవేందర్ రావు ఎన్‌డబ్ల్యూడీఏ డిప్యూటీ డైరెక్టర్ కె. లలిత, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సహా, వివిధ రాష్ట్రాల అధికారులతో సహా ఆయా కేంద్ర సంస్థల అధికారులు పాల్గొన్నారు.

నేపథ్యం:

8వ ఇండియా వాటర్ వీక్ -2024 (ఐడబ్ల్యూడబ్ల్యూ-2024) సమావేశాలు ఢిల్లీలో జరగనున్నాయి. మొదటి మూడు రోజులు సదస్సులు, ప్రదర్శన నిర్వహిస్తారు. తర్వాతి రెండు రోజులు క్షేత్రస్థాయి పర్యటనలు చేపడతారు. 2012లో ప్రారంభించిన నాటి నుంచి జరుగు తున్న ఎనిమిదో కార్యక్రమం ఇది. నీటికి సంబం ధించిన అన్ని అంశాలు చర్చించి, పరిష్కారా లను గుర్తిం చేందుకు నీటిరంగంలో పని చేస్తున్న విధాన రూపకర్తలు, వాటర్ మేనేజర్లు, వృత్తి నిపు ణులు, విద్యాసంస్థలకు చెందిన వారు, సమాజం లోని వివిధ వినియోగదారుల బఖీందాలకు చెందిన వారికి ఒక వేదిక కల్పించడమే ఐడబ్ల్యూడబ్ల్యూ ప్రధాన లక్ష్యం. నీటి రంగంలోకి అంతర్జాతీయ అనుభ వాలను తీసుకురావడంతో పాటు ఆసక్తిగల దేశాలకు భారత్‌లో జరిగిన పనిని పంచుకోవడానికి ఇండియా వాటర్ వీక్ దోహదపడనుంది. కీలకమైన వనరైన నీటి రంగంలో అభివృద్ధి, నిర్వహణకు సంబంధించి సహకారం, భాగస్వామ్యం ప్రాము ఖ్యతను గుర్తిస్తూ "సమ్మిళిత నీటి అభివృద్ధి, నిర్వహణ కోసం భాగస్వామ్యాలు, సహకారం" అనే ఇతివత్తంతో ఐడబ్ల్యూడబ్ల్యూ-2024 నిర్వహించ నున్నారు. ఈ కార్యక్రమంలో సదస్సులు, ప్యానల్ డిస్కషన్లు, సైడ్ ఈవెంట్లు తదితర అనేక కార్య క్రమాలు జరగనున్నాయి. రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర ప్రభుత్వంలోని మంత్రిత్వ శాఖలు, అంతర్జాతీయ సంస్థలు, భాగస్వామ్య దేశాలు, సంబంధిత సంస్థలు, దేశంలోని ఎన్‌జీఓలు వంటి వివిధ భాగ స్వాముల సహకారంతో ఈ కార్యక్రమం జరగ నుంది. ఇతివృత్తానికి తగ్గట్టుగా ఐడబ్ల్యూ డబ్ల్యూ-2024లో భాగంగా నీటి రంగంలోని వేర్వేరు అంశాల్లో అందుబాటులోకి వచ్చిన సాంకేతికతలు, తాజా పరిణామాలు, పరిష్కారాల ప్రదర్శన ఉండ నుంది. న్యూఢిల్లీలోని ప్రగతి మైదాన్ హాల్ నెంబర్ 12(ఏ)లో జరగనున్న ఐడబ్ల్యూడబ్ల్యూ-2024 సదస్సు వద్దనే 4,800 చదరపు మీటర్ల ప్రాంతం లో ఈ ప్రదర్శన నిర్వహిస్తారు. భారత్‌తో పాటు విదేశాల నుంచి దాదాపు 3,000 మంది వృత్తి నిపు ణులు ఈ కార్యక్రమానికి హాజరవుతారని అంచనా. వివిధ మంత్రిత్వ శాఖలు అవలంబిస్తున్న ఉత్తమ పద్ధతులపై కూడా దృష్టి పెంచాలని ఈ ఏడాది లక్ష్యంగా పెట్టుకున్నారు.

సీతారామ ప్రాజెక్ట్ విషయంలో.. రైతాంగాన్ని మోసం చేస్తున్న ప్రభుత్వం

తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసాని

నవతెలంగాణ-అశ్వాపురం

సీతారామ ప్రాజెక్ట్‌ను పూర్తిచేయకుండానే ప్రారంభం పేరుతో రాష్ట్ర ప్రభుత్వం రైతాంగాన్ని మోసం చేస్తుందని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసాని ఐలయ్య అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం అమ్మగారిపల్లి పంచాయతీలోని కుమ్మరిగూడెం, బిజీ కొత్తూరు గ్రామాల వద్ద నిర్మిస్తున్న ప్రాజెక్టు పనులను శుక్రవారం రైతు సంఘం రాష్ట్ర బృందం పరిశీలించింది. అనంతరం విలేకర్లతో కాసాని మాట్లాడారు. కుమ్మరిగూడెం వద్దనున్న గోదావరి నదిపై నిర్మిస్తున్న సీతారామ ప్రాజెక్టును పూర్తి చేయలేదని ఆరోపించారు. ప్రజల చిరకాల వాంచ అయిన సీతారామ ప్రాజెక్టు పూర్తి చేయకుండానే ప్రారంభోత్సవం పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం జిల్లా ప్రజలతో చెలగాటమాడు తుందని అన్నారు. ఈ ప్రాజెక్టు గోదావరి బ్యాక్ వాటర్‌ను నిల్వచేసేందుకు నిర్మించిన ఈ ప్రాజెక్టు పనులు ఇంకా పూర్తి కాలేదని, లాక్‌లు ఏర్పాటు చేయలేదని అన్నారు. కేవలం వర్షపు నీటి ఆధారంగా రెండో పంప్ హౌస్ వద్ద 15వ తేదీన ముఖ్యమంత్రి చేతులమీదుగా ప్రారంభోత్సవానికి ప్రభుత్వం సిద్ధపడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టు కింద మూడున్నర లక్షల ఎకరాలు సాగులోకి రావాల్సి ఉండగా నేడు 40 నుంచి 50 వేల ఎకరాలు మాత్రమే పరిమితం చేశారన్నారు. జిల్లాలోని 8 మండలాల నుంచి ప్రాజెక్టు కాలువలు ప్రవహిస్తున్నా ఈ జిల్లా భూభాగానికి నీరు రాకపోవడం దారుణమని తెలిపారు. జిల్లా మంత్రి అయిన తుమ్మల నాగేశ్వరరావు ఆయన వ్యక్తిగత స్వార్థంతో జిల్లా ప్రజలకు ద్రోహం చేసి ఇతర ప్రాంతాలకు నీటిని తరలించడం రైతులను మోసం చేయడమేనని అన్నారు. భద్రాద్రి జిల్లాకి జరుగుతున్న సాగునీటి వనరుల అన్యాయంపై జిల్లా రైతాంగం ఆలోచించాలని పిలుపునిచ్చారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచించి సీతారామ ప్రాజెక్టు లాకులు ఏర్పాటు చేసి ఈ జిల్లాలో మూడున్నర లక్షల ఎకరాలకి సాగునీరు అందించిన తర్వాతనే మిగిలిన జలాలను ఇతర ప్రాంతాలకు తీసుకుపోవాలని డిమాండ్ చేశారు. లేకుంటే రైతాంగాన్ని సమీకరించి నీటి విడుదలను అడ్డుకుంటామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎలమంచి వంశీకృష్ణ, అన్నవరపు సత్య నారాయణ, సహాయ కార్యదర్శి కొండబోయిన వెంకటేశ్వర్లు, సాంబశివరావు, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు గద్దల శ్రీనివాస్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.


పంప్ హౌస్‌ను పరిశీలిస్తున్న రైతు సంఘం

అమెరికా మాంద్యంలో ఉంది

ఫెడరల్ రిజర్వ్ మాజీ సలహాదారు



అమెరికా సాదాసీదా మాంద్యంలో ఉందనిపిస్తుందని డల్లాస్ ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ మాజీ సలహాదారు డేనియల్ డిమార్టినో బూత్ సోమవారం సీఎన్బీసీకి చెప్పింది. అమెరికా ఆర్థిక వ్యవస్థ బలహీనపడుతోందన్న భయంతో ప్రపంచ స్టాక్ మార్కెట్లు కుదేలవుతున్న నేపథ్యంలో ఈ ప్రకటన వెలువడింది. చక్రీయ లేదా సాదా వనిల్లా మాంద్యం అనేది డిమాండ్-ఆధారిత మాంద్యం రెండు రకాల్లో ఒకటి. ఇవి సాధారణంగా అధిక డిమాండ్ లేదా ద్రవ్యోల్బణం సమస్యలను అణిచి వేసేందుకు ఉద్దేశించిన కఠిన పాలసీ కాలాలను అనుసరిస్తాయి.

క్విల్ ఇంటెలిజెన్స్ సీఈఓ, ముఖ్య వ్యూహకర్త డిమార్టినో బూత్ ప్రకారం మాంద్యం గత అక్టోబర్‌లో ప్రారంభమైంది. జాబ్ మార్కెట్ బలహీనపడటం, చాప్టర్ 11 దివాలా దాఖలాలు పెరగడాన్ని ఆమె సూచించింది. అదనంగా గృహాల ధరలు క్షీణించడం, అపార్ట్ మెంట్ల సరఫరా పెరగడంతో ఈ ట్రెండ్ కొనసాగవచ్చని ఆమె భావిస్తోంది. జూలైలో అమెరికా ఆర్థిక వ్యవస్థ ఊహించని ఎదురు దెబ్బకు గురైంది. నియామకాలు బాగా పడిపోయాయి. నిరుద్యోగం రేటు వరుసగా నాలుగో నెలలో పెరిగింది. పెరిగిన వడ్డీ రేట్లు వ్యాపారాలు, గృహాలపై ప్రభావం చూపుతాయి.

నిరుద్యోగిత రేటు గత నెలలో 4.1 శాతం నుంచి 4.3 శాతానికి పెరిగిందని బ్యూరో ఆఫ్ లేబర్ స్టాటిస్టిక్స్ శుక్రవారం ప్రకటించింది. 2020లో కోవిడ్ మహమ్మారి ప్రారంభమైనప్పటి నుండి ఈ సంఖ్య అత్యధికం. అమెరికా అంతటా నిరుద్యోగుల సంఖ్య 352,000 పెరిగి 7.2 మిలియన్లకు చేరుకుంది. ఇది ఏడాది క్రితం 5.9 మిలియన్లుగా నమోదైంది. నిరుద్యోగిత రేటు 3.5 శాతంగా ఉంది.

ఫెడరల్ రిజర్వ్ రేట్లు తగ్గించడానికి చాలా కాలం వేచి ఉందన్న ఆందోళనలకు శుక్రవారం నివేదిక మరింత ఆజ్యం పోసింది. అమెరికా మాంద్యం ఆందోళనలు సోమవారం ప్రపంచ మార్కెట్లను కుదిపేశాయి. గత బుధవారం ఫెడ్ తన బెంచ్‌మార్క్ వడ్డీ రేటును 5.25 శాతం -5.50 శాతం శ్రేణిలో ఉంచాలని ఎంచుకుంది. ఇది ఒక ఏడాది కంటే ఎక్కువ కాలంగా ఉంది. ఫెడ్ చైర్ జే పావెల్ పోస్ట్-పాండమిక్ యుగంలో మొదటి రేటు తగ్గింపు సెప్టెంబర్‌లో రావచ్చని సూచించింది. డిమార్టినో బూత్ సీఎన్బీసీతో మాట్లాడుతూ "వడ్డీ రేటు విధానం ఒక మొద్దుబారిన సాధనం" అని పేర్కొంటూ, అధిక స్థాయి ద్రవ్యోల్బణానికి ఫెడ్ పూర్తిగా బాధ్యత వహించదని చెప్పింది.

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)ని ఖర్చులను తగ్గించుకోవాలని చూస్తున్న యజమానులకు కీలకమైన సాధనమని మాజీ ఫెడ్ ఇన్‌సైడర్ సూచించింది. "రాబోయే ఆరు నుండి 18 నెలల వరకు ఉద్యోగుల తొలగింపులకు ఏఐ సామూహిక విధ్వంస ఆయుధంగా మారుతుంది" అని డిమార్టినో బూత్ భావిస్తోంది.

రష్యాలోకి ఉక్రేనియన్ చొరబాటు



మంగళవారం తెల్లవారుజామున ఉక్రేనియన్ సైన్యం రష్యాలోని కుర్స్క్ ప్రాంతంపై భారీ దాడిని ప్రారంభించింది. అనేక ప్రదేశాల్లో సరిహద్దును ఛేదించింది. సరిహద్దుకు 9 కిలోమీటర్ల దూరంలో ఉన్న సుడ్జా పట్టణంపై దాడి జరిగింది. నేమ్‌సేక్ జిల్లా పరిపాలనా కేంద్రంగా ఉన్న పట్టణం నిరంతర విచక్షణారహిత ఫిరంగి, డ్రోన్ దాడులకు గురైంది. రష్యా సైనిక అంచనాల ప్రకారం 1,000 మంది వరకు ఉక్రేనియన్ సైనికులు దాడిలో పాల్గొన్నారు. వివిధ రకాల ట్యాంకులు, అమెరికా-నిర్మిత స్ట్రైకర్ ఆర్మర్డ్ పర్సనల్ క్యారియర్‌లు, ఇతర సాయుధ కార్లు, సామగ్రితో సహా డజన్ల కొద్దీ భారీ హార్డ్‌వేర్‌ను ఉపయోగించారు.

రష్యా సైన్యం ముందుకు సాగుతున్న ఉక్రేనియన్ బలగాలపై ఫిరంగి, వైమానిక, బాలిస్టిక్ క్షిపణి దాడులను నిర్వహించడంతో ఈ పోరాటం బుధవారం వరకు కొనసాగింది. ఆక్రమణ దళం 300 మంది సైనికులను, కనీసం ఆరు ట్యాంకులతో సహా 54 సాయుధ వాహనాలను కోల్పోవడంతో చొరబాటు ఆగిపోయిందని రష్యా జనరల్ స్టాఫ్ చీఫ్ వాలెరీ గెరాసిమోవ్ బుధవారం అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌కు చెప్పాడు. పౌరులు, నివాస భవనాలు, అంబులెన్స్‌లపై ఉక్రేనియన్ మిలిటరీ "విచక్షణారహితంగా దాడులు" చేయడంతో పుతిన్ "పెద్ద-స్థాయి రెచ్చగొట్టే చర్య"గా అభివర్ణించిన దాడిని మాస్కో ఖండించింది. రష్యా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి మరియా జఖరోవా ఈ దాడిని కీవ్ తన "ఘోరమైన సమీకరణను" పొడిగించేందుకు ఒక పొగ తెరగా ఉపయోగించారని సూచించింది. డ్రైవ్‌ను మరో మూడు నెలలు పొడిగించే చట్టాన్ని ఉక్రెయిన్‌కు చెందిన వ్లాదిమిర్ జెలెన్స్కీ బుధవారం నిశ్శబ్దంగా సంతకం చేశారని ఆమె పేర్కొంది.

కీవ్ రష్యన్ మిలిటరీ ద్వారా కొత్త సరిహద్దు దాడిని ఊహించినట్లు కనిపిస్తోంది. కుర్స్క్‌తో సరిహద్దుగా ఉన్న ఉక్రెయిన్‌లోని సుమీ రీజియన్‌లోని అధికారులు బుధవారం సరిహద్దుకు 10 కిలోమీటర్ల లోపు ప్రాంతాల నుంచి పౌరులను ఖాళీ చేయమని ప్రకటించారు. డ్రుజ్బా పైప్‌లైన్ ద్వారా ప్రవహించే సహజ వాయువు పరిమాణం ఇప్పటికే తగ్గింది. రష్యాలోని కుర్స్క్ ప్రాంతంలోని సుడ్జా వద్ద స్టేషన్‌ను ఉక్రేనియన్ దళాలు స్వాధీనం చేసుకున్నాయని మాజీ స్లోవాక్ ఆర్థిక మంత్రి కారెల్ హిర్మాన్ ఆరోపించాడు. "స్లోవేకియా వైపు ఉక్రెయిన్ ద్వారా రష్యా గ్యాస్ సరఫరాలు తీవ్రంగా ప్రమాదంలో ఉన్నాయి" అని హిర్మాన్ ఫేస్‌బుక్ పోస్ట్‌లో గురువారం తెలిపాడు. గ్యాస్ సరఫరా ప్రవాహం 37.25 మిలియన్ క్యూబిక్ మీటర్లకు పడిపోయిందని, ఇది మే 2023 నుంచి కనిష్ట రోజువారీ వాల్యూమ్ అని ఆయన పేర్కొన్నాడు. గతంలో 42 మిలియన్ క్యూబిక్ మీటర్ల వద్ద పైప్‌లైన్ స్థిరంగా ఉందని హిర్మాన్ చెప్పాడు. మాజీ ఆర్థిక మంత్రి బుధవారం బ్రాటిస్లావాలో తన ప్రెస్ కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ పోరాటం ఫలితంగా ఉక్రెయిన్ ద్వారా రష్యన్ సహజ వాయువు ప్రవాహాన్ని "పూర్తిగా ఆపివేయవచ్చు" అని హెచ్చరించాడు.

అమెరికా ఉక్రేనియన్ సైన్యంలోని నియో-నాజీల గొలుసును తొలగించాలని, ఉక్రెయిన్‌కు ఆయుధాల సరఫరాను నిలిపివేయాలని వాషింగ్టన్‌లోని రష్యా రాయబారి అనటోలీ ఆంటోనోవ్ అన్నాడు. ఫిబ్రవరి 2022లో రష్యా-ఉక్రెయిన్ శత్రుత్వం చెలరేగిన తర్వాత కూడా గాజ్‌ప్రోమ్ ఉక్రేనియన్ భూభాగం ద్వారా ఇంధనాన్ని పంపడం కొనసాగించింది. ఉక్రెయిన్ యుద్ధ ప్రయత్నాలకు ఆజ్యం పోసిన కీవ్‌కు రవాణా రుసుము చెల్లించింది. అయితే రష్యా ఎగుమతులన్నింటినీ నిలిపివేయాలని ఉక్రేనియన్ ప్రభుత్వం ఇటీవల పట్టుబట్టింది. సుడ్జా ఉక్రెయిన్, రష్యా మధ్య ఆపరేషన్‌లో ఉన్న చివరి గ్యాస్ మీటరింగ్ స్టేషన్. 2022 ప్రారంభంలో ఉక్రెయిన్ డాన్‌బాస్‌లోని సోఖ్రానోవ్కా స్టేషన్‌ను మూసివేసింది. ఆ సంవత్సరం ఆగస్టులో అన్ని గ్యాస్ ప్రవాహాలను సుడ్జా ద్వారా మళ్లించాలని కీవ్ కోరింది. దానిని మాస్కో తిరస్కరించింది.

భారత బొమ్మలకు డిమాండ్ లేమి

- ఎగుమతుల్లో పతనం



న్యూఢిల్లీ : అంతర్జాతీయ మార్కెట్‌లో భారత బొమ్మలకు డిమాండ్ తగ్గింది. ఆర్థిక సంవత్సరం 2023-24లో భారత బొమ్మల ఎగుమతులు 152.34 మిలియన్ డాలర్లకు తగ్గాయి. 2022-23లో 153.89 మిలియన్ డాలర్లతో పోల్చితే స్వల్పంగా తగ్గాయి. 2021-22లో 177 మిలియన్లుగా నమోదయ్యాయి. గడిచిన ఆర్థిక సంవత్సరంలో గ్లోబల్ డిమాండ్ తగ్గడమే ఇందుకు కారణమని అధికార వర్గాలు భావిస్తున్నాయి.

"భారత్ ప్రధానంగా అమెరికా, బ్రిటన్, జర్మనీ దేశాలకు అధికంగా బొమ్మలను ఎగుమతి చేస్తోంది. ఆయా దేశాలకు బొమ్మల ఎగుమతులు 16-20 శాతం క్షీణించాయి. 2023-24లో 65 మిలియన్ డాలర్ల బొమ్మల దిగుమతులు జరిగాయి." అని వాణిజ్య, పరిశ్రమల శాఖ సహాయ మంత్రి జితిన్ ప్రసాద రాజ్యసభకు లిఖితపూర్వకంగా తెలిపారు.

అంతర్జాతీయంగా నెలకొన్న ప్రతికూలతలు, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, ఎర్ర సముద్ర సంక్షోభానికి తోడు బొమ్మలకు ప్రపంచ వ్యాప్తంగా డిమాండ్ క్షీణించడంతో ఎగుమతులు స్వల్పంగా తగ్గాయని మంత్రి జితిన్ పేర్కొన్నారు. బొమ్మల ఎగుమతులను పెంచడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. ఈ రంగానికి ఆర్థిక సహాయం, ప్రోత్సాహక పథకాలను అందించే ప్రతిపాదనలను అధికారులు సిద్ధం చేస్తున్నారన్నారు.

ఈక్విటీ ఎంఎఫ్ పెట్టుబడుల్లో తగ్గుదల



న్యూఢిల్లీ : ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్‌ల్లో పెట్టుబడులు తగ్గాయి. ప్రస్తుత ఏడాది జులైలో తొమ్మిది శాతం తగ్గి రూ.37,113 కోట్లుగా నమోదయ్యాయి. ఇంతక్రితం జూన్‌లో రూ.40,608 కోట్ల ఈక్విటీ ఎంఎఫ్ పెట్టుబడులు చోటు చేసుకున్నాయి. అయినప్పటికీ ఈక్విటీ ఫండ్స్‌లో వరుసగా 41వ నెలలో నికర పెట్టుబడులు నమోదయ్యాయని అసోసియేషన్ ఆఫ్ మ్యూచువల్ ఫండ్స్ ఇన్ ఇండియా (ఎఎంఎఫ్ఐ) తెలిపింది.

జులైలో పెరిగిన ట్రక్కుల అద్దెలు

- శ్రీరామ్ మొబిలిటీ వెల్లడి

న్యూఢిల్లీ : ప్రస్తుత ఏడాది జులైలో దేశంలో వాణిజ్య వాహనాల అమ్మకాలు సహా అద్దెలు కూడా పెరిగాయని శ్రీరామ్ మొబిలిటీ బులెటిన్ తెలిపింది. గడిచిన నెలలో యూజ్డ్ కమర్షియల్ వాహనాల ధరలు కూడా భారీగా పెరిగాయని తెలిపింది. ప్యాసింజర్ వాహనాల ధరలు తగ్గాయని పేర్కొంది. ద్విచక్ర వాహన ధరలు స్థిరంగా ఉన్నాయని వెల్లడించింది. ఉపయోగించిన వాణిజ్య వాహనాల ధరలు 5 శాతం నుండి 47 శాతం మధ్య పెరిగాయని పేర్కొంది. కోల్‌కతా-గౌహతి-కోల్‌కతా మార్గంలో ట్రిప్ అద్దెలు 3.9 శాతం పెరిగాయని వెల్లడించింది.

ఆకాశ ఎయిర్ 1.10 కోట్ల మందికి సేవలు

న్యూఢిల్లీ : విమానయాన సంస్థ ఆకాశ ఎయిర్ భారత్‌లో తన రెండవ వార్షికోత్సవాన్ని నిర్వహించుకున్నట్లు శుక్రవారం వెల్లడించింది. గడిచిన రెండేళ్లలో 1.10 కోట్ల మంది ప్రయాణికులను గమ్యానికి చేర్చినట్లు తెలిపింది. ప్రజలు, సంస్కృతులు, ప్రాంతాలను కలపడం ద్వారా విమాన ప్రయాణం కోసం పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చే తమ ప్రయత్నానికి అనుగుణంగా మూడంకెల వృద్ధిని నమోదు చేసినట్లు ఆ సంస్థ సిఇఒ వినయ్ దూబె తెలిపారు. ఆకాశ ఎయిర్ ప్రస్తుతం దేశంలో 22 గమ్య స్థానాలు, అయిదు అంతర్జాతీయ నగరాలకు సేవలందిస్తోందన్నారు.

స్కింప్లిపై రూ.80 కోట్ల నిధుల సమీకరణ

న్యూఢిల్లీ : స్పెషాలిటీ కెమికల్స్ పరిశోధన, తయారీదారు స్కింప్లిపై 9.5 మిలియన్ డాలర్లు (దాదాపు రూ.80) నిధులు సమీకరించినట్లు వెల్లడించింది. ఆగస్టు8న సీరిస్-ఎ రౌండ్‌లో ఫండింగ్‌ను పొందినట్లు పేర్కొంది. ఈ రౌండ్‌కు ఓమ్నివోర్‌తో పాటుగా బెర్టెల్స్‌మన్ ఇండియా ఇన్వెస్ట్‌మెంట్స్ నాయకత్వం వహించగా ఇప్పటికే ఉన్న పెట్టుబడిదారులు 3వన్4 క్యాపిటల్, బీనెక్స్ట్ కీలక మద్దతును అందించాయని ఆసంస్థ ఫౌండర్లు సలిల్ శ్రీవాస్తవా, సచిన్ సంతోష్ తెలిపారు.

ఐటిసి సన్‌ఫీస్ట్ నుంచి 'ఎగ్ మిల్క్ బిస్కెట్'

హైదరాబాద్ : పోషకాహార బిస్కెట్ 'సూపర్ ఎగ్ అండ్ మిల్క్' బిస్కెట్‌ను విడుదల చేసినట్లు ఐటిసి సన్‌ఫీస్ట్ తెలిపింది. పాలు, గుడ్లను పిల్లలకు మరింత ఆకర్షణీయంగా చేయాలనే ఉద్దేశ్యంతో దీన్ని ఆవిష్కరించినట్లు పేర్కొంది. దీనిపై నెక్ ఛైర్మన్ మదన్ మోహన్ మైతీ, ఐడిఎ ఈస్ట్ జోన్ వైస్‌ఛైర్మన్‌దులాల్ చంద్ర సేన్, క్లినికల్ న్యూట్రిషనిస్ట్ లైఫ్ స్టైల్ కన్సల్టెంట్ డాక్టర్ అనన్య భౌమిక్ తదితరులతో చర్చాగోష్ఠిని నిర్వహించినట్లు తెలిపింది. విటమిన్లు ఎ, డి, ఇ, ఐరన్ మొదలైన అనేక ఇతర పోషకాలతో కూడిన ప్రోటీన్‌లకు దోహదం చేస్తాయన్నారు. వివిధ ప్యాకెట్ ధరలను రూ.5, రూ.10, రూ.30గా నిర్ణయించింది.

హైదరాబాద్‌లో 46,000 నివాసాల రిజిస్ట్రేషన్

- నైట్‌ఫ్రాంక్ వెల్లడి

హైదరాబాద్ : నగరంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం సానుకూలంగా ఉందని రియాల్టీ కన్సల్టెంట్ సంస్థ నైట్‌ఫ్రాంక్ ఇండియా ఓ రిపోర్ట్‌లో పేర్కొంది. 2024లో జులై నెలాఖరు వరకు హైదరాబాద్‌లో 46,368 నివాసాలు రిజిస్ట్రేషన్ అయ్యాయని తెలిపింది. గతేడాది ఇదే కాలంతో పోలిస్తే 17 శాతం పెరిగాయి. రెవెన్యూ పరంగా 40 శాతం పెరిగిందని పేర్కొంది. గడిచిన జులైలో రూ.4,266 కోట్ల విలువ చేసే నివాసాలు రిజిస్ట్రేషన్ అయ్యాయి. ఇది గతేడాది ఇదే సమయంతో పోలిస్తే 48 శాతం పెరుగుదల చోటుచేసుకుంది. సంఖ్యాపరంగా 28 శాతం వృద్ధితో 7,124 నివాసాలు నమోదయ్యాయి.

సిగ్నేచర్ గ్లోబల్ రెవెన్యూలో 135% వృద్ధి

హైదరాబాద్ : ప్రస్తుత ఆర్థిక సంవత్సరం జూన్‌తో ముగిసిన తొలి త్రైమాసికం (క్యూ1)లో 135 శాతం వృద్ధితో రూ.400 కోట్ల రెవెన్యూ సాధించినట్లు రియాల్టీ డెవలపర్ సిగ్నేచర్ గ్లోబల్ వెల్లడించింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.170 కోట్ల రెవెన్యూ నమోదు చేసినట్లు పేర్కొంది. గడిచిన క్యూ1లో ముందస్తు అమ్మకాలు 255 శాతం పెరిగినట్లు తెలిపింది. 2024-25లో రూ.10,000 కోట్ల అమ్మకాలు చేరాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపింది.

టైర్-2 నగరాల నుంచే అధిక కొనుగోళ్లు : మీషో

న్యూఢిల్లీ : ఇ-కామర్స్ కొనుగోళ్లలో 33 శాతం మంది 25 ఏళ్ల లోపు వారేనని మీషో ఓ రిపోర్ట్‌లో తెలిపింది. నాలుగో శ్రేణీ నగరాల నుంచి ఆన్‌లైన్ కొనుగోళ్లకు డిమాండ్ పెరుగుతుందని పేర్కొంది. ఆన్‌లైన్ కొనుగోళ్లలో 80 శాతం మంది మాస్ వినియోగదారులేనని వెల్లడించింది. అన్ని కేటగిరీల్లో 80 శాతం మంది వినియోగదారులు టైర్-2 నగరాల నుంచే నమోదవుతున్నారని తెలిపింది. ఈ ప్రాంతాల నుంచే ప్రతీ ఏడాది 15 కోట్ల లావాదేవీలు జరుగుతున్నాయని వెల్లడించింది.